ol. IX

o. 3

23rd July, 1986.
(Wednesday)
1 Sravan, 1908 S. E.

THE ANDHRA PRADESH
Legislative Assembly Debates
OFFICIAL REPORT

CONTENTS

	PAGES.
Oral Answers to Questions.	.. 271
Short Notice Questions and Answers.	.. 297
Matters Under Rule 304 :	
re : Lease of Tanks, Canals, Rivers and Reservoirs to the Fisherman Co-operative Societies.	.. 308
re : Repair works of High Level Canal in Anantapur District.	.. 316
Calling Attention to Matters of Urgent Public Importance :	
re : Sanction of Pattas to Harijans and Weaker Section under Sreeramsagar Project.	.. 319
re : Attack of Whitefly on Cotton in Guntur, Prakasam and Khammam Districts etc.	.. 320
Papers laid on the Table.	.. 324
Government Bills :	
Andhra Pradesh Mandal Praja Parishads and Zilla Pranalika Abhivrudhi Mandala Bill, 1>86. (Introduced.)	.. 326
Andhra Pradesh Gram Panchayats (Third Amendment) Bill, 1986 (Introduced.)	.. 326

[Contd. on 3rd Cover.

Printed by the Director of Printing, Government of Andhra Pradesh
at Legislative Assembly Press, Hyderabad.
1986

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

PRINCIPAL OFFICERS

Speaker :	.. Sri G. Narayana Rao.
Deputy Speaker :	.. Sri A. V. Suryanarayana Raju.
Panel of Chairmen :	.. Sri G. Butchiah Chowdary.
	.. Sri C. Ananda Rao.
	.. Sri K. Yerran Naidu.
	.. Sri M. Rajaiah.
	.. Sri P. Ramachandra Reddy.
	.. Sri R. Ravindranath Reddy.
Secretary :	.. Sri E. Sadasiva Reddy.
Deputy Secretaries :	.. 1. Sri A.V.G. Krishna Murthy.
	.. 2. Sri C. Venkatesan.
	.. 3. Sri N. Pattabhi Rama Rao.
Assistant Secretaries :	.. 1. Sri P. Satyanarayana Sastry.
	.. 2. Sri P.V.K.L.N.V. Raghavasarma.
	.. 3. Sri V.V. Subrahmanyam.
	.. 4. Sri K. R. Gopal.
	.. 5. Sri T. Muralidhara Rao.
	.. 6. Sri V. V. Bhaskara Rao.
	.. 7. Sri S. Suryanarayana Murthy.
	.. 8. Sri B. K. Rama Rao.
	.. 9. Smt. G. Sumitra Bai.
	.. 10. Sri A. Iswara Sastry.
Chief Reporter :	.. Smt. M. V. S. Jayalakshmi.

CONTENTS—Contd.

PAGES

Government Bills : (Contd.)

The Bobbili and Seethanagaram (Acquisition and Transfer of Sugar Undertakings) Bill, 1986. (Passed.) .. 326

The Andhra Pradesh Gram Panchayats (Second Amendment) Bill, 1986. (Passed.) .. 356

The Andhra Pradesh Appropriation (No. 3) Bill, 1986. (Passed.) .. 369

The Andhra Pradesh Shops and Establishments Bill, 1986. (Passed.) .. 387

Announcement :

Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 1986. .. 421

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

Eighth Day of the Fifth Session of the
Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday, the 23rd July, 1986.

The House met at Half-past Eight of the Clock
(Mr. Speaker in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS

COTTAGES AT TIRUMALAI

61—

*5554–Q.-Sri C. Narsi Reddy (Makthal):—Will the Minister for Endowments be pleased to state :

(a) the number of cottages and rooms available at present for piligrims at Tirumalai ; and

(b) the basis on which they are let out to pilgrims ?

దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ ఎన్. యతిరాజారావు):—

(ఎ) కాటేజీలు	—	511
గదులు	—	1567
		2078

(బి) తిరుమలలో కాటేజీలను కేటాయించడంలో 'వచ్చిన వారికి వచ్చినట్టుగా' అంటే, ముందు వచ్చిన వారికి ముందుగా కేటాయించే ప్రాతిపదికను అనుసరిస్తున్నారు. కాటేజీలను ముందుగా రిజర్వుచేసుకునే సదుపాయం కూడా ఉన్నది

డోనర్ కాటేజీల విషయంలో, వాటిని కేటాయించేటప్పుడు, డోనరుకు లేదా ఆయన బంధువులకు ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతున్నది

---

* An asterisk before the name indicates confirmation by the Member.

శ్రీ సి. నర్సిరెడ్డి :—ఈ కాటేజస్‌లో ఎన్ని రకాలు ఉన్నాయి ? కాటే
8-30 p.m. జస్‌లో సౌకర్యాలు ఏర్పరచడంలో ఏమైనా వేరువేరుగా ఉన్నాయా ? అన్నిటిలోను సమానమైన సదుపాయాలు ఉన్నాయా ?

శ్రీ ఎన్. యతిరాజారావు :—మొత్తం పదిరకాల కాటేజీలు ఉన్నాయి. పది రూపాయలనుంచి 750 రూపాయలవరకు అద్దె ఉన్నది.

శ్రీ సి. నర్సిరెడ్డి :—సాధారణంగా మామూలు కాటేజస్‌లో కూడా గెస్టు హౌసు ప్రక్కనఉండే కాటేజస్‌కి ఇతర కాటేజస్‌కి అందులో ఉండే సదుపాయాలలో తేడాలు ఉన్నాయి. ఆ తేడాలకు కారణాలు ఏమిటి ? ఎక్కువ సదుపాయం ఉన్న కాటేజీలు ఎవరికి ఇస్తారు, తక్కువ సదుపాయం ఉన్న కాటేజీలు ఎవరికి ఇస్తారు ?

శ్రీ ఎన్. యతిరాజారావు :—ఎవరు ముందుగా రిజర్వేషన్ చేయించుకుంటే వారికి ముందుగా ఇచ్చే పద్ధతి ఉంది. కాటేజీలు చాల రోజులనుంచి నిర్వహించబడుతున్నాయి. డోనార్సు కట్టించిన కాటేజీలు ఉన్నాయి. టి.టి.డి. కట్టిన కాటేజస్ ఉన్నాయి. టి.టి.డి కట్టినవాటిలో చాల శ్రద్ధ తీసుకోవడం జరిగింది. డోనార్సు కట్టిన కాటేజస్‌లో వారు ఇచ్చిన విరాళాన్ని బట్టి సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగింది. వాటిలో అన్నిటికి ఒకేరకం సౌకర్యం కలిగించడం జరిగింది.

శ్రీ సి. నర్సిరెడ్డి :—ఒకేరకమైన కాటేజస్‌లోనే ఏర్పాటుచేసిన సదుపాయాలు భిన్నముగా ఉన్నాయి. రెంట్సు మాత్రము అన్నిటికి ఒకేలాగ వసూలు చేస్తున్నారు. ఎలాట్‌మెంటులో తేడా జరుగుతూ ఉంది. వి.ఐ.పి. లకు ఎక్కువ సౌకర్యాలు ఉన్న కాటేజ్ ఇవ్వడం జరుగుతోంది. రెంటుమాత్రము సౌకర్యాలు ఎక్కువ ఉన్నవాటికి తక్కువ సౌకర్యాలు ఉన్నవాటికి ఒకేలాగ ఉన్నది.

శ్రీ ఎన్. యతిరాజారావు :—కాటేజస్‌లో ఉన్న సౌకర్యాలనుబట్టి రెంటు కలెక్టు చేయబడుతుంది. సౌకర్యాలు తక్కువగా ఉండి రేటు ఎక్కువగా ఉండదు. పద్మావతి గెస్టు హౌసుకి 750 రూపాయలు అద్దె ఉన్నది. అవసరమైన యాత్రికులు ఎవరైనా ముందుగా రిజర్వు చేయించుకుంటే వారికి ఇస్తారు.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కారవాన్) :— నేను స్వయంగా తిరుపతి తిరుమలకు వెళ్ళాను. కల్యాణానికి 2000 కాటేజీకి 50 రూపాయలు ముందుగా కట్టి రిజర్వు చేయించుకున్నాను నాకు రిజర్వుచేసిన కాటేజీ నాకు ఇవ్వలేదు. చాల కష్టపెట్టారు. ఆ 50 రూపాయలు కూడా ఇంతవరకు తిరిగి ఇవ్వలేదు. ఎం.ఎల్.ఏ.లను మాకే రిజర్వేషను దొరకకపోతే ఎవరికి దొరకుతుంది ?

మిస్టర్ స్పీకర్ :—ఇండివిడ్యువల్ కేసు. అది మంత్రిగారి దృష్టికి తీసుకురండి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి :—రిజర్వేషను పద్ధతి సక్రమంగా లేకపోతే ఏమి చేయాలి ?

శ్రీ ఎన్. యతిరాజారావు :—వెంకటేశ్వర గెస్టు హౌసులో శాసన సభ్యులకు సగము రేటుమీద సూట్సు ఇవ్వడానికి నిర్ణయించబడింది. దానిలో 22 గదులు ఉంటాయి దాదాపు 16 గదులు వేకెంటుగా ఉంటాయి. అవి రాష్ట్ర శాసన సభ్యులకు పార్లమెంటు సభ్యులకు కేటాయించబడతాయి. అవి ఇస్తారు.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు (అమలాపురం) :— డోనార్స్ ముందుకు వస్తే మేచింగు గ్రాంట్సు ఇచ్చి ఇదివరకు కాటేజస్ నిర్మించడం జరిగింది. ఇప్పుడు ఆ సిస్టమ్ ఉన్నదా ? లేక తీసివేశారా ?

శ్రీ ఎన్. యతిరాజారావు :— ఇప్పుడు ఇండిపెండెంటుగా కాటేజి కట్టడానికి స్థలం కేటాయించడం లేదు ఫస్టుఫ్లోరు మీద ఎవరైనా కట్టుకోడానికి వస్తే అనుమతి ఇస్తున్నాము. నిర్మాణం ఖర్చు వారే భరించాలి.

శ్రీ ఆర్. చెంగారెడ్డి (నగరి) -తిరుపతిలో స్పెషల్ కాటేజీలు ఉన్నాయి డోనార్సు కట్టినవి. వాటిని ఖాళీగానే ఉంచుతారు. ఎవరు ఉత్తరం వ్రాసినా ఇవ్వరు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు ఆధీనంలో పెట్టుకుని వారికి ఇష్టమైనవారికే ఇవ్వడం జరుగుతోంది. అవి రాష్ట్రంలో ఉండే వి.ఐ.పిలకేనా దేశంలో ఉండే వి.ఐ.పిలకు ఎవరికైనా ఇస్తారా ?

శ్రీ ఎన్. యతిరాజారావు:—అలాంటి నిబంధనలు ఏమీ లేవు. కాని కొన్ని కాటేజీలు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, జాయింటు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు అనుమతి లేనిదే రిజర్వు చేయరాదు. ఎవరైనా వి.ఐ.పి.లు వ్రాస్తే అవి జాయింటు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుకి పంపి కేటాయింపు చేయడం జరుగుతుంది.

శ్రీ మహమ్మద్ రజబాలీ (సుజాతా నగర్):— ఎం.ఎల్.ఏ.లు వ్రాసిన ఉత్తరాలకు, మా నుంచి తీసుకు వెళ్లిన ఉత్తరాలు ఉన్న వారికి అనుమతి ఇవ్వడం లేదని అంటున్నారు. అటువంటి వారికి చాల ఇబ్బంది కలుగుతున్నది అని అంటున్నారు. ఉత్తరాలు వ్రాసి పంపితే అనుమతి ఇచ్చే పద్ధతి ఇప్పుడు తీసివేశారా ?

శ్రీ ఎన్ యతిరాజారావు:—ఎం.ఎల్.ఏ. లకు అవసరమైతే ఇస్తున్నారు గాని వారు ఉత్తరాలు వ్రాసి పంపిన వారికి ఇవ్వడంలేదు. మంత్రిగా నేనే ఉత్తరాలు వ్రాసి పంపడం లేదు.

Abolition of Bonded Ware House System

62—

*5537–Q.–Sarvasri M. V. Mysoora Reddy (Kamalapuram), R. Chenga Reddy and G. Pratap Reddy (Allagadda):—Will the Minister for Excise be pleased to state :

(a) whether it is a fact that 'Bonded Ware House' system is in force in Andhra Pradesh ;

(b) whether it is also a fact that due to the said system some companies are evading Excise Tax ; and

(c) if so, whether the said system will be abolished ?

ఆబ్కారీ శాఖ మంత్రి (శ్రీ ఎం. పద్మనాభం):—(ఎ) అవునండీ.

(బి) అవునండీ.

(సి) అవునండీ.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:—అన్నిటికీ అవునండి అని కూడా అవునండిలు చెప్పారు, ఎక్కడ ఏర్పాటు చేస్తున్నారు, ఎప్పుడు ఏర్పాటు చేస్తున్నారు?

శ్రీ ఎం. పద్మనాభం: - మన రాష్ట్రంలో 11 బాండెడ్ వేర్ హౌజులు ఉన్నాయి. హైదరాబాదు, సికిందరాబాదు ప్రాంతాలలో 8, విజయవాడ ప్రాంతంలో 3 ఉన్నాయి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రికల్):—ఆ పద్ధతి వల్ల కొన్ని కంపెనీలు ఆబ్కారీ సుంకం ఎగవేస్తున్న మాట నిజమే అన్నారు. ఎంత సుంకాన్ని ఎగవేసినట్టు ప్రభుత్వం అంచనా వేసింది? ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

శ్రీ ఎం. పద్మనాభం:—సికింద్రాబాదులో దక్కన్ వైన్ స్టోర్స్ వారు ఎగవేసినది 14 లక్షలు, ఆర్.ఆర్. యాక్టు క్రింద కట్టించడం జరుగుతుంది, అది సి.బి.సి.ఐ.డి.కి రిఫర్ చేయడం, సి.బి.సి.ఐ.డి. వారు కేసు పెట్టడం జరిగింది. కేసు ట్రయల్ లో ఉంది.

8-40 a.m. శ్రీ డి. చిన్నమల్లయ్య (ఇదుర్తి):— మంత్రిగారు 'బాండెడ్ వేర్ హవుస్' పద్ధతి రద్దు చేస్తారా అంటే అవునండీ అన్నారు. ఈ విధంగా ఎందుకు రద్దు చేస్తామంటున్నారు.

శ్రీ ఎం. పద్మనాభం:— ఈ పద్ధతి వల్ల చాలా అవకతవకలు జరుగుతున్నాయనేది ప్రభుత్వ దృష్టికి వచ్చింది. అందువల్ల 1-10-1986 నుంచి యీ బాండెడ్ వేర్ హవుస్ పద్ధతిని రద్దుచేయాలని ప్రభుత్వం ఆలోచన చేసినది

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి):—ఆబ్కారీ పన్ను విషయంలో లైసెన్సింగు విధానం లోపం ఉండడంవల్ల హైదరాబాదు సమీపంలోని చెక్‌పోస్టు దగ్గరనే ప్రభుత్వానికి రావలసిన ఆదాయం రాకుండా పోతున్నది. ఈ లైసెన్సింగు విధానం జనాభా ప్రాతిపదికమీద నిర్ణయించడంవల్ల, హైదరాబాదులో ఎక్కువ జనాభా ఉన్నందువల్ల హైదరాబాదులోనే యీ బిజినెస్ ఎక్కువ జరిగి యిక్కడే ప్రభుత్వానికి ఎక్కువ నష్టము వస్తున్నది కాబట్టి ప్రభుత్వం యీ మల్టిపుల్ టాక్స్ క్రింద 15 కోట్ల రూపాయలవరకూ నష్టపోవడం జరిగింది. కాబట్టి ప్రభుత్వం యీ మాన్యుఫ్యాక్చరింగ్ పాయింటులోనే డ్యూటీ వేసే విధానం ఆలోచన చేస్తున్నట్లు పేపర్లలో వచ్చింది. ఆ ఆలోచన ఎంతవరకూ వచ్చింది?

శ్రీ ఎం. పద్మనాభం:— గౌరవసభ్యులు చేసిన సూచనలను వ్రాతపూర్వకంగా నాకు అందజేస్తే దానిమీద చర్య తీసుకుంటాను. ఈ శాసన సభలో ప్రశ్న రూపంలో తీసుకువచ్చినా దానికి రిప్లయి యిస్తాను.

BAN ON OPENING OF LIBRARIES

63—

*4909-Q.—Sarvasri S. Chandramouli (Chirala), A. Madhava Reddy (Bhongir) and B. Janardhan (Chennur) :—Will the Minister for Youth Service, Sports & Technical Education be pleased to state :

(a) whether there is any ban on opening of Libraries in rural areas ; and

(b) if so, whether the Government consider to lift the same ?

యువజన సర్వీసులు క్రీడలు, సాంకేతిక విద్యాశాఖామంత్రి (శ్రీ సి.హెచ్. అయ్యన్నపాత్రుడు) :— (ఎ) అవునండీ.

(బి) లేదండీ. అయితే ప్రభుత్వం జారీచేసిన నిషేధ ఉత్తరువులను సడలిస్తూ మండల ప్రధాన కార్యస్థానాలలో 1985-86లో 60, 1986-87లో 566 శాఖా గ్రంథాలయాలను ప్రారంభించటానికి అనుమతించటం జరిగింది.

డా. ఎస్. చంద్రమౌళి:— గ్రామీణ ప్రాంతాలలో గ్రంథాలయాలు ప్రారంభించడంపై ఉన్న నిషేధాలు ఎత్తివేసే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందా? ఇపుడు ప్రతి జిల్లాలో మూడు ప్రాంతాలలో యీ గ్రంథాలయాలు ప్రారంభించడానికి ప్రభుత్వం జి.ఓ. యిచ్చింది. కాని యీ నిషేధంవల్ల గ్రామాలలో లైబ్రెరీలు ప్రారంభించడాని చాలా యిబ్బంది అవుతున్నది మండల్ ఏరియాలలో యీ గ్రంథాలయాలను ఇన్ఫర్మేషన్ మరియు పబ్లిక్ రిలేషన్స్ ద్వారా చేస్తున్నారు. అటువంటి వాటిని జిల్లా పరిపాలన పరిధిలోనికి తీసుకు వస్తారా?

శ్రీ సి.హెచ్. అయ్యన్నపాత్రుడు:—గ్రామీణ ప్రాంతాలలో గ్రంథాలయాలు ప్రారంభించడానికి నిషేధం ఉన్న మాట వాస్తవమే, జిల్లా పరిపాలనక్రింద ఉన్న గ్రంథాలయాలలో ఎక్కడయితే గ్రామీణప్రాంతాలలో గ్రంథాలయాలు ప్రారంభించ బడుతున్నాయో వాటిలో బుక్స్, ఫర్నిచర్ లేకుండా ఉంటున్నాయి. కాబట్టి గ్రామీణ ప్రాంతాలలో ఆర్థిక వనరులు ఉండవని ఉద్దేశ్యంతో యీ బాన్ పెట్టాము. రాష్ట్రంలో 1985 సంవత్సరంలో 66 లైబ్రెరీలు వుంటే 1986 సంవత్సరం వచ్చేసరికి 566 లైబ్రెరీలు ఓపెన్ చేయడం జరిగింది. అందువల్ల యీ విధానంవల్ల ఏమీ యిబ్బందిలేదు. జిల్లాకు 3 లైబ్రెరీల చొప్పున మొత్తం 69 లైబ్రెరీలు కూడా శాంక్షన్ చేయడం జరిగింది.

శ్రీ బి. జనార్ధన్:— మన రాష్ట్రంలో ప్రతి మండలంలోనూ ఒక లైబ్రెరీ పెట్టాలనే ఆలోచన ప్రభుత్వం చేస్తుందా?

శ్రీ సి.హెచ్. అయ్యన్న పాత్రుడు:— ఇపుడు రాష్ట్రంలో ఉన్న ప్రతి మండలంలోనూ గ్రంథాలయాలను ఏర్పాటుచేయడం జరిగింది.

శ్రీ పి. సాంబశివరాజు (సత్తివాడ) :—మంత్రిగారు ప్రతి మండలంలోనూ ఒక గ్రంథాలయం ప్రారంభించామన్నారు. కాని విజయనగరం జిల్లాలో

బాదంగిలో మాత్రమే యీ గ్రంథాలయం ఉంది మిగతా మండలాలలోనూ గంట్యాడలోనూ యీ గ్రంథాలయాలు ప్రారంభిస్తారా?

శ్రీ సి హెచ్. అయ్యన్నపాత్రుడు :—విజయనగరం జిల్లాలో మూడు ప్రాంతాలలో యీ గ్రంథాలయాలను ఏర్పాటు చేయడానికి ఉత్తర్వులు యివ్వడం జరిగింది

శ్రీ డి. చినమల్లయ్య :—ప్రతి హైస్కూలు వద్ద ప్రతి మండలంలోనూ గ్రంథాలయం ఉండేట్లుగా మంత్రిగారు ఉత్తర్వులు యిస్తారా?

(జవాబులేదు.)

శ్రీ మహమ్మద్ జాని (గుంటూరు-I):—మా గుంటూరు జిల్లాలో గ్రంథాలయాలు ప్రారంభించారు గాని వాటికి నిధులు మంజూరు అయినా ప్రభుత్వం నిధులు రిలీజ్ చేయలేదు. వెంటనే నిధులు రిలీజ్ చేయడానికి మంత్రిగారు కృషి చేస్తారా?

శ్రీ సి హెచ్. అయ్యన్నపాత్రుడు :—గుంటూరు జిల్లాలో కొత్తగా ప్రారంభించిన గ్రంథాలయాలకు త్వరలోనే నిధులు రిలీజ్ చేస్తామని మనవి చేస్తున్నాను.

డా. ఎస్. చంద్రమౌళి :—మంత్రిగారు ఆంధ్రప్రదేశ్ లో మొత్తం 566 గ్రంథాలయాలను ఏర్పాటు చేసామన్నారు. కాని వాటిని ఇన్ ఫర్ మేషన్ మరియు పబ్లిక్ రిలేషన్స్ శాఖవారు సమర్థవంతంగా నడపడంలేదు కాబట్టి యీ గ్రంథాలయాల నిర్వహణను జిల్లా పరిపాలన క్రిందకు తీసుకువచ్చే విషయం పరిశీలన చేస్తారా?

శ్రీ సి హెచ్. అయ్యన్నపాత్రుడు :—ఇదివరకు ఉన్న గ్రంథాలయాలనే యీ ఇన్ ఫర్ మేషన్ డిపార్టుమెంటువారు రన్ చేస్తున్నారుగాని ప్రత్యేకంగా వారు యీ లైబ్రేరీస్ ను జిల్లాలలో ఏర్పాటు చేయలేదు.

శ్రీ పి. వెంకటపతి (సత్తెనపల్లి) :— మంత్రిగారు గ్రామీణ ప్రాంతాలలో యీ గ్రంథాలయాలు ప్రారంభించడం నిషేధించామన్నారు. అంటే గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థులు పుస్తకాలు చదవకూడదా? మంత్రిగారి సమాధానం ఏమీ బాగాలేదు. ఈ గ్రామీణ ప్రాంతాలలో గ్రంథాలయాలు ప్రారంభించడానికి ఉన్న నిషేధాన్ని ఎత్తివేయాలి. గ్రామాలలో అనేకచోట్ల విద్యార్థులు ఉత్సాహంతో యీ గ్రంథాలయాలను ఏర్పాటుచేసుకొని ప్రభుత్వం వారి సహాయం కోరుతున్నారు. మా జిల్లాలో ఆ విధంగా మొత్తం 50 గ్రంథాలయాలు వరకూ ఉన్నాయి. అంతేకాకుండా ఏ గ్రంథాలయంలో అయితే పుస్తకాలు లేవో అక్కడ పుస్తకాలు యీ ప్రభుత్వం యిచ్చే ఏర్పాటు చేస్తే విద్యార్థులకు చాలా ఉపయోగం ఉంటుంది. ఈ విషయాన్ని మంత్రిగారు పరిశీలిస్తారా?

శ్రీ సి హెచ్. అయ్యన్నపాత్రుడు :—జిల్లాలలో ఉన్న గ్రామీణ ప్రాంతాలలో ఆర్థికస్థోమత లేకపోయినా గ్రంథాలయాలను ప్రారంభించడంవల్ల

గ్రంథాలయాలలో పుస్తకాలు ఉండడంలేదు. అందువల్లనే ప్రభుత్వం యీ నిషేధం పెట్టింది. జిల్లాలో గ్రామాలకు యీ గ్రంథాలయాలకు పుస్తకాలు కూడా ఇవ్వలేని విధంగా వారి ఆర్థిక పరిస్థితి ఉంది. ఊరికే బోర్డులు గ్రంథాలయాల బిల్డింగులకు పెట్టుకొని ఖాళీగా ఉంచుతున్నారు.

శ్రీ పి. వెంకటపతి :— గ్రంథాలయాల బిల్డింగ్సుకు లక్షల రూపాయలు వెచ్చిస్తున్నపుడు యీ ప్రభుత్వం ఆ గ్రంథాలయాలకు 10 పుస్తకాలయినా సప్లయి చేయలేదా ?

శ్రీ సి.హెచ్. అయ్యన్నపాత్రుడు :— ఈ విషయంలో జరిగిన మీటింగులో ఒక నిర్ణయం తీసుకున్నాము. 8,000 జనాభా ఉన్న గ్రామాలలోనూ, ప్రాంతాలలోనూ ఒక లైబ్రెరీని ఏర్పాటుచేయాలని ఉంది. త్వరలోనే ఆ విధంగా గ్రంథాలయాలను ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ ఎ. మాధవరెడ్డి : — అధ్యక్షా, లైబ్రరీ సెస్సు 8 పైసల చొప్పున 8-50 a.m.
వసూలు చేయడం జరిగింది. 8 పైసల చొప్పున రాష్ట్రంలో మొత్తం సెస్సు ఎంత వసూలు అయింది ? అందులో నుంచి లైబ్రరీస్‌కు ఎంత డబ్బు ఖర్చు చేస్తున్నారో మంత్రిగారు తెలపాలని కోరుతూ, అలాగే, ఇప్పుడు తాలూకా హెడ్ క్వార్టర్స్‌లో ఉన్న గ్రంథాలయాలలో అటెండరు, లైబ్రేరియన్ తప్ప మిగతా పోస్టులు కావాలంటే గవర్నమెంటు బేన్ పెట్టారని, దానితో కొత్త పోస్టులు మంజూరు చేయడం జరగలేదని అంటున్నారు. బేన్ ఎప్పుడు లిఫ్టు చేస్తారు ?

శ్రీ సి.హెచ్. అయ్యన్నపాత్రుడు :— అధ్యక్షా, బేన్ లిఫ్టు చేయవలసిన అవసరం లేదు. ప్రతి లైబ్రరీకి లైబ్రేరియన్, అటెండరు పోస్టులను ఇవ్వడం జరిగింది ప్రభుత్వ పరంగా, సెస్సు గురించి మాట్లాడడం జరిగింది. అది సెపరేట్ క్వశ్చన్.

CONSTRUCTION OF FIVE STAR HOTEL

64—

*54[illegible]-Q.—Sarvasri G. Mallesh (Asifabad), C. Vittal Reddy (Narsapur) and M. Omkar (Narasampet):—Will the Minister for Municipal Administration be pleased to state :

(a) whether it is a fact that the five star hotel named 'Bhaskara Palace' is under construction at Banjara Hills Road No. 1, Hyderabad in violation of the Rules ;

(b) if so, the action taken thereon ?

మున్సిపల్ పరిపాలనాశాఖ మంత్రి (శ్రీ కె. కళా వెంకటరావు) :— (ఎ) బంజారా హిల్స్ రోడ్ నెం. 1లో 'భాస్కర ప్యాలెస్' అనే పేరు గల అయిదు నక్షత్రాల హోటలు నిర్మాణంలో వుంది. మంజూరుచేసిన ప్లాను ప్రకారంగాను, 1981, పలు అంతస్థుల భవనాల నిర్మాణ నిబంధనావళికి అనుగుణంగాను దాన్ని నిర్మిస్తున్నారు.

(బి) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్షా, ఫైవ్ స్టార్ హోటల్స్ ఒక విలాస వంతమైన హోటల్స్‌గా ఉంటున్నాయి. అధికారులను బాగా ప్రలోభపెట్టి చట్టానికి భిన్నంగా కూడా వారు నిర్మాణాలు సాగిస్తున్నారు. మామూలువారు నిర్మిస్తే, వాటిని కూలగొడుతున్నారు. ఫైవ్ స్టార్ హోటల్స్ లాంటి వాటిని ముట్టుకోవడం లేదు. భాస్కరరావు గారి ప్యాలేస్ కూడా ఆ విధంగానే మీ టౌన్ ప్లానింగు సూత్రాలకు, మిగతా సూత్రాలకు భిన్నంగా వారు నిర్మించారని అంటున్నారు. ఇప్పటికి అయినా, దానిమీద విచారణ జరిపిస్తారా ?

శ్రీ కె. కళా వెంకటరావు — 1981 మల్టీస్టోరీడ్ బిల్డింగ్స్ రెగ్యులేషన్ ప్రకారం దానికి పర్మిషన్ ఇవ్వడం జరిగింది. గౌరవ సభ్యులు ప్రశ్న వేసిన తరువాత చీఫ్ సిటీ ప్లానర్‌ను అక్కడికి పంపించి, ఆ ప్లాన్ ప్రకారం కాకుండా ఏమైనా డీవియేషన్స్ ఉన్నాయా అవి చూడమని చెప్పి పంపడం జరిగింది. అక్కడికి వారు వెళ్ళి చెక్ చేసి రావడం జరిగింది ఇచ్చినటువంటి ప్లాను ప్రకారం ఆ హోటల్ కట్టడం జరుగుతున్నదని గౌరవసభ్యులకు తమ ద్వారా మనవి చేస్తున్నాను

శ్రీ జి. మల్లేష్ :— అధ్యక్షా, ఈ ఫైవ్ స్టార్ ప్యాలేస్ హోటల్ యాజమాన్యం పేరు ఏమిటి ? ఎంతో విలువైన ఫైవ్ స్టార్ హోటల్ మొదటినుంచీ మునిసిపల్ నిబంధనలకు విరుద్ధంగా కడుతున్నారు. ఆ విషయంలో యాజమాన్యం వారు అధికారులను లోబరుచుకోవడం వల్ల అట్లా జరుగుతున్నటువంటి మాట వాస్తవమా ? ఫైవ్ స్టార్ హోటల్ యాజమాన్యం వారు తెలుగుదేశం పార్టీకి సానుభూతిపరుడుగా ఉన్న మాట నిజమా ?

శ్రీ కె. కళా వెంకటరావు — అధ్యక్షా, ఆయన ఎవరికీ సానుభూతి పరుడు అనేది ప్రభుత్వానికి అనవసరం ఇప్పుడే చెప్పాను. గౌరవ సభ్యులు ప్రశ్న వేసిన తరువాత ఇచ్చినటువంటి ప్లాను ప్రకారం కాకుండా డీవియేషన్ ఏమైనా జరిగిందా యని చెప్పి సిటీ చీఫ్ ప్లానర్‌ను పంపించి చెక్ చేయడం జరిగింది. ఇచ్చిన ప్లాన్ ప్రకారమే ఆయన కన్‌స్ట్రక్షన్ చేస్తున్నారని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ జి. మల్లేష్ :— అధ్యక్షా, ఆ యాజమాన్యం పేరు ఏమిటి ?

శ్రీ కె. కళా వెంకటరావు :— భాస్కరరావు అనే ఆయన యాజమాన్యం అని తెలుపుతున్నాను.

Sri Basheeruddin Babu Khan (Bodhan) :— The Minister has said that the permission has been given as per the multi-storeyed buildings regulations. There is also Zonal Regulation brought into force in 1981, and Banjara Hills area is predominantly a residential zone, as per the regulation. How is it that hotels like Bhaskara Palace, Oberio, Continental have been permitted? It is a residential area. Whether any other hotel has been permitted or proposed to be constructed?

శ్రీ కె. కళా వెంకటరావు :— అధ్యక్షా, 25–1–83న [illegible] ప్రభుత్వం దీనికి పర్మిషన్ మంజూరు చేయడం జరిగింది. వారు పర్మిషన్ మంజూరు చేసే సమయమేమైనా అబ్జెక్షన్స్ కాని, ఏమైనా రిజెక్షన్ గాని [illegible] వస్తాయేమోనని అప్పుడు అబ్జెక్షన్స్ కాల్ ఫర్ చేయడం జరిగింది. కాని, అక్కడి రెసిడెంట్స్ ఎవరూ కూడా ఏవిధమైన అభ్యంతరం చెప్పలేదు. కాబట్టి, ప్రభుత్వం వారికి పర్మనెంట్ పర్మిషన్ మంజూరు చేయడం జరిగిందని తెలియచేస్తున్నాను.

ORGANISATION OF CHITS BY RAGHAVENDRA SILVER MART SATHENAPALLY

65—

*5585-Q.—Sarvasri P Venkatapathi, N. Raghava Reddy, B. Venkateswara Rao (Madhira) and Jakka Venkaiah (Alluru):—Will the Minister for Revenue be pleased to state :

(a) whether it is a fact that Messrs Raghavendra Silver Mart and Kusumahara Fertilizers of Sathenapally, Guntur District have duped the public to an extent of nearly Rs. 40 lakhs through bogus chits and other means recently; and

(b) if so, the action taken against them?

రెవిన్యూ శాఖమంత్రి (శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి):— (ఎ,బి,) కుసుమ హరనాధ ఫర్టిలైజర్స్ యజమాని శ్రీ మట్టా సత్యనారాయణ కుమారుడైన శ్రీ మట్టా వెంకట రమేష్ బాబు, ఇతర కుటుంబసభ్యులు, సత్తెనపల్లిలోని రాఘవేంద్రా లక్కీ సీము అనే పేరుతో ఒక లాటరీ స్కీమును నడిపినట్లు శాఖాపరమైన విచారణలో వెల్లడైంది. ఆ పై వ్యక్తులు ప్రజలను మోసం చేశారని ఆరోపిస్తూ తెనాలి పోలీసు స్టేషన్లో పైన తెలిపిన వ్యక్తులపై ఒక ప్రయివేటు ఫిర్యాదు దాఖలు అయింది. ఆ కేసు దర్యాప్తులో ఉంది.

శ్రీ పి. వెంకటపతి:—అధ్యక్షా, ఇటువంటి చిట్ ఫండ్ కంపెనీలు రాష్ట్రంలో పుట్టగొడుగుల్లాగా పుట్టుకువస్తున్నాయి. వీరు ఆస్తులు కలవారు. రు. 40 లక్షలు వసూలు చేసి ఈ డబ్బు అంతా వేరే ఏర్పాటు చేసే వారి ఆస్తులను ముందుగానే అమ్మేసి, వారు దివాళా తీసినట్లుగా ప్రకటన చేసి ఉన్న ఆస్తులు అప్పుదారులందరూ కట్టుకోవాలని చెప్పారు. ఈ ఆధునిక యుగంలో, మనం 21 వ శతాబ్దంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పెద్ద మనిషి దివాళా తీయడం అంటే కొన్ని వేల మంది దివాళా తీయడమే అన్నమాట. పెద్దవారు దివాళా తీయడం అటుంచి, పెద్దవారు మరింత కోటీశ్వరులు అవడానికి వీలు [illegible] మారి దీనికి చట్టాలు ఎక్కడయినా అడ్డం వస్తే వాటిని సవరించడానికి ప్రయత్నం చేయలేకపోతున్నారు. వారు అవతల చిలుకలూరిపేటలో వ్యాపారం పెట్టుకున్నారు. లైసెన్సు తీసుకున్నాడు. బంగారం వ్యాపారం, అనేక వ్యాపారాలు చేస్తున్నాడు ప్రయివేటు కేసు దాఖలు చేయడం కాకుండా

ఈ విషయం పత్రికల్లో చాలా పెద్ద ఎత్తున వచ్చింది. నేను గవర్నమెంటుకు కూడా రాసినప్పటికి దాని మీద ప్రభుత్వం చట్టపరంగా జోక్యం చేసుకోలేదు. అందుకు చట్టపరంగా అవకాశం లేదా? అటువంటి పరిస్థితి ఎందుకు ఏర్పడింది? ఎవరయినా దోపిడీ చేయడానికి లైసెన్సులు పుచ్చుకోవడానికి అవకాశం ఇచ్చేట్లుగా చట్టాలు వుంటే అర్జంటుగా వాటిని మార్చవలసిన అవసరంలేదా అని అడుగుతున్నాను.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి:—అధ్యక్షా, ఇది చిట్ ఫండ్ కంపెనీ చట్టం క్రింద రిజిస్ట్రేషన్ కాలేదు. ఇది లక్కీ స్కీమ్ అనే పేరుతో నడిచింది. ఇది లక్కీ స్కీమ్ కాబట్టి రెవెన్యూ డిపార్టుమెంటుకు సంబంధం లేకపోయినప్పటికీ నాకు ఈ ప్రశ్న వచ్చింది కాబట్టి నేను పోలీసుల దగ్గర ఇన్ఫర్మేషన్ సేకరించడం జరిగింది. వీళ్ళు మట్టా వెంకట రమేశ్ బాబు, వారి సోదరులు వీరందరూ మట్టా సత్యనారాయణ గారి కుమారులు వీరు రాఘవేంద్రా లక్కీ స్కీమ్ అని సత్తెనపల్లిలో పెట్టి మెంబర్సును ఎన్‌లిస్టు చేయడం జరిగింది. ఒక్కో మెంబరు దగ్గర నెలకు రు. 200 చొప్పున వసూలు చేశారు. 32 గ్రాముల బంగారంగాని, రు 6 వేల నగదు కాని 32వ ఇన్‌స్టాల్‌మెంటు తరువాత ఇచ్చేటట్లుగా వీరందరికీ నచ్చచెప్పి మెంబర్ల దగ్గర అక్రమంగా వసూలు చేసిన మాట యథార్థమని తెలుస్తున్నది. తరువాత, ఇది చిట్ ఫండ్ కంపెనీ ఏక్టు క్రింద రిజిష్టరు కాలేదని మనవి చేస్తున్నాను. ఇది చిట్ ఫండ్ కంపెనీ మాత్రం కాదు. అందువల్ల దీనిని చిట్ ఫండ్ ఏక్టు అన్వయించదు. పెరుమాళ్ళ లక్ష్మణ్ అను అతను సత్తెనపల్లి పోలీసు స్టేషనులో నా దగ్గర 19 ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో మూడు వేల ఎనిమిది వందల రూపాయలు కలెక్టు చేశారనీ, అబ్‌స్కాండ్ అయ్యారని కంప్లయింటు చేశారు. ఇది, తరువాత పోలీసులు ఏమి చేశారంటే, పెరుమాళ్ళ లక్ష్మణ్ దగ్గర, అరవెపల్లి కోటి, బాల, ముత్తా రాఘవేంద్ర దగ్గర, ముత్తా ఝాన్సీ రాణి దగ్గర కొన్ని వివరాలు సేకరించడం జరిగింది. ఎక్యూజ్డ్ మీద దాడి చేశారు. వారి దగ్గర ఏమీ డాక్యుమెంట్స్ దొరకలేదు. తరువాత, ఈ ఎక్యూజ్డు సెషన్స్ జడ్జి దగ్గర, హైకోర్టు దగ్గర ఏంటిసిపేటరి బెయిలు కొరకు వెడితే నిరాకరించడం జరిగింది. వారు అబ్‌స్కాండ్ అయ్యారు. వీరు రైతాంగం దగ్గర, ఇంకా ఇతర బిజినెస్ మెన్ దగ్గర చేబదులు తీసుకున్నట్లుగా కూడా ఆధారాలు కనిపిస్తున్నాయి. వీళ్ళు, డి. వెంకట సుబ్బారావు అండ్ అదర్స్‌కు సత్తెనపల్లి టౌన్‌లో జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ ఇచ్చి ఒక కమిటీగా ఏర్పాటు చేసి వారు తమ ఆస్తులను, అప్పులను తీర్చేట్లు ఏర్పాటు చేయాలని చెప్పినట్లుగా తెలుస్తున్నది అప్పుడు పోలీసులు ఏమి చేశారంటే, వారిని అరెస్టు చేయడానికి ప్రయత్నం చేశారు. ఇంకా డి. వెంకట సుబ్బారావు అండ్ అదర్స్ దగ్గర ఇన్ఫర్మేషన్ సేకరించడానికి ప్రయత్నం చేస్తున్నారు. వీలయినంత తొందరలో వారిని అరెస్టు చేయాలని సిన్సియర్‌గా ప్రయత్నం చేయాలని పోలీసులకు ఆదేశాలు ఇస్తాము. వారిని ఎట్లాగయినా, తొందరగా పట్టుకుని తగిన శిక్షలు విధించేట్లుగా ఏర్పాటు చేయాలని ప్రాసిక్యూట్ చేయాలని అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

శ్రీ పి. వెంకటపతి :—అధ్యక్షా, వారు ఎంతో సిన్సియర్‌గా సత్తెనపల్లి లోనే తిరుగుతున్నారు. సిన్సియర్‌గా అరెస్టు చేస్తున్నారో లేదో తెలియదు. 9-00 a.m.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—మంత్రిగారు తమ సమాధానంలో కేసు నమోదు చేసినట్లు, అరెస్టు చేయడానికి ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. సమస్య వాస్తవమనే అన్నారు. తమకు సంబంధించిన ప్రశ్న కాకున్నా, ఏవో తంటాలు పడి సమాచారం తెప్పించామన్నారు. అసలు మేము ప్రశ్న వేసినది ముఖ్య మంత్రిగారికి. మంత్రిగారికి ప్రశ్న పంపడం డిపార్ట్‌మెంట్ తప్పు కానీ మాది కాదు. జరిగినది వాస్తవం కనుక కలెక్టివ్ రెస్పాన్సిబిలిటీ ప్రభుత్వానికి ఉంది. ఎప్పుడు కేసు రిజిస్టర్ చేశారు. అప్పటి నుంచి పట్టుకోవడం ఎందుకు జరగలేదు? పోలీసు వారి కొల్యూషన్ కూడా ఉందా? డిపార్ట్‌మెంట్ కొల్యూషన్ ఉందా? బహిరంగంగా తిరుగుతున్నా, ఎందుకు వారిని అరెస్టు చేయడం లేదు? ప్రశ్న ఇచ్చి రెండు, మూడు నెలలు అయినా, కనీసం ప్రశ్న వేసిన తరువాత అయినా వారిని అరెస్టు చేసే ప్రయత్నం ఎందుకు చెయ్యలేదు. ఈ రకంగా ఉంటే ప్రభుత్వం సిన్సియర్‌గా ప్రయత్నం చేస్తున్నామని సమాధానం చెబితే మాకు అర్థం కావడం లేదు. అరెస్టు విషయం, వారి ఆస్తుల విషయం మంత్రిగారు చెబుతారా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—అధ్యక్షా, ఇన్స్‌పెక్టర్ ఆఫ్ క్రైంస్ నుంచి సమాచారం తెప్పించాము. దొరకలేదు. తీవ్రంగా గాలిస్తున్నామనే సమాచారం వచ్చింది. తప్పకుండా గట్టి చర్యలు తీసుకోమని ఆదేశించడం జరుగుతుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—క్రింది పోలీసు అధికారులు కొల్యూడ్ అయి, దొరకలేదంటే, అదే వారు వ్రాస్తే, సమాధానం చెబుతున్నారు. ఏ తేదీన కేసు నమోదు చేశారు? పోలీసుల అసమర్థతగా ఉంది.

శ్రీ పి. వెంకటపతి :—పోలీసుల అసమర్థత కాదు. సమర్థులే వారు. సత్తెనపల్లి పోలీసులకు వారు దొరకరు. అదే పోలీసు యంత్రాంగం అక్కడున్నంత వరకూ వారు దొరకరు. దొరకరు, కనబడడం లేదు అని కాదు, అక్కడే ఉంటారు. వారి పేరు ఇది కాదు అనిచెబుతారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—పోలీసులకు దొరకకపోతే, ప్రజలే పట్టుకొంటే, వారిని శిక్షిస్తారా?

మిస్టర్ స్పీకర్ :—సిటిజన్స్ కూడా అరెస్టు చేయవచ్చు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఎట్లా చేస్తారండీ?

మిస్టర్ స్పీకర్ :—మీరే అన్నారు కదా!

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—అధ్యక్షా, వారిని పట్టుకోవడానికి గట్టి చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశించడం జరుగుతుంది.

శ్రీ పి. వెంకటపతి :—చాలా ఆస్తిని వారు కాజేశారు. దానిని బయటకు తీసుకొని వచ్చే ప్రయత్నం చెయ్యాలి. స్పెషల్‌గా ఏదైనా చర్య తీసుకోవాలి.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :—రూ. 40 లక్షల విలువ గల ఆస్తి. స్పష్టంగా ఎంక్వయిరి చేయాలి.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—ప్రత్యేకంగా ఎంక్వయిరీ చేసి, వారిని పట్టకొనే ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తాము. రికవరి చేయడానికి కూడా ప్రయత్నం చేస్తాము.

శ్రీ బి. వెంకటేశ్వరరావు :—ఇదే కంపెనీ వారు 'కుసుమ హారా' అనే పేరు మీద ఫర్టిలైజర్స్ కంపెనీ నడిపిన మాట వాస్తవమా ? దానికి వ్యవసాయ శాఖ వారు పర్మిషన్ ఇచ్చారా? లేక ఈ కంపెనీ వారు "కుసుమ హారా" కాకుండా "హార కుసుమ" పేరుతో మరొక చోట లైసెను సంపాదించారా ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—లైసెన్సు విషయం తెలియదు. వ్యవసాయ శాఖని అడగవలసింది నన్ను అడుగుతున్నారు; ఎట్లా? 'కుసుమ హార' అనే పేరు గల కంపెనీ ఉన్నది వాస్తవం.

శ్రీ పి. వెంకటపతి :—ఇటువంటి సమస్య ఉంటుందనే ముఖ్యమంత్రికి ప్రశ్న వేశాము.

శ్రీ బి. వెంకటేశ్వరరావు :—ఉందనే మాట వాస్తవమే అని అంటున్నారు వ్యవసాయ శాఖ వారు లైసెన్సు ఇచ్చారా అనేది తెలియదంటే ఎట్లా? మొత్తం పరిశీలించి తెప్పించవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—ప్రశ్న వేసేప్పుడు ఒక మంత్రికి సంబంధించినదే వెయ్యాలి.

శ్రీ పి. వెంకటపతి :—ఒక మంత్రికి సంబంధించినది అయితే సరే. అట్లా కాకుండా వాళ్ళు అందరి శాఖలకి సంబంధించేట్లు చేశారు.

శ్రీ మహమ్మద్ జానీ :—గుంటూరు జిల్లాలో ఉమ్మడిగూర్స్‌కి సంబంధించిన సంస్థ వారు ఫిక్స్‌డ్ డిపాజిట్లను సుమారు రూ. 50 60 లక్షలు సేకరించి, అక్కడి ప్రజలని మోసం చేశారు. ఇట్లా చాలా ఉన్నాయి. వాటన్నిటి మీద చర్య తీసుకోవాలి. రియో ఫైనాన్స్, మొదలైనవి చాలా ఉన్నాయి అవకతవకలుంటే స్వాధీనం చేసుకోడానికి అవకాశం ఉందా ?

(జవాబు లేదు.)

Deposit of Rupees One Lakh by Heera Mandalam Panchayat for Constuction of Darins

66—

*5497-Q.—Sri D. Narayana Rao (Pathapatnam):—Will the Minister for Road and Buildings be pleased to state :

(a) whether it is a fact that Heeramandalam village Panchayats in Srikakulam district have paid nearly one lakh of rupees to the

Executive Engineer, Roads and Buildings Department for constructing Pucca drains on both the sides of the "Alikam-Bathili" road two years back;

(b) whether it is a fact that the work has not been taken up so far; if so, the reasons therefor;

(c) whether the said work is going to be taken up and completed during 1986-87?

రోడ్డు, భవనాల శాఖ మంత్రి (శ్రీ కె. జానారెడ్డి):— (ఎ) అలికం-బతిలి రోడ్డు (ఎం.డి.ఆర్.) లో 33/0 కి.మీ. నుండి 33/0 + 180 మీటర్ల వరకు రోడ్డుకు ఇరువైపులా పక్కా మురుగు కాల్వలను నిర్మించటానికి గాను హీర మండలం గ్రామ పంచాయతి సర్పంచు శ్రీ కదకంపాణి రోడ్డు, భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పేరిట కొత్తూరు సబ్ ట్రెజరీలో 6-6-84న నెం.90 చలానాలో రూ. 85,000/-ల మొత్తాన్ని జమ చేశారు.

(బి) ఆ పనిని అప్పగించడం జరిగింది. కాని హిరమండలం గ్రామ సరిహద్దులలో ఆక్రమణలు తొలగించకపోవటంవల్ల పనిని చేపట్టడం జరగలేదు.

(సి) రెవిన్యూ శాఖ ఈ ఆక్రమణలను తొలగించటానికి కృషి చేస్తున్నది. అవి వాటిని తొలగించినట్లయితే, 1986-87లో ఆ పనిని చేపట్టి పూర్తి చేయటం జరుగుతుంది.

శ్రీ డి. నారాయణరావు :—అధ్యక్షా, రెండు సంవత్సరాల క్రితం పంచాయతి నిధులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుకి చెల్లిస్తే, ఇంత వరకూ పనిని ప్రారంభించలేదు. ఇది శోచనీయం. రెవిన్యూ వారు ఆక్రమణలు తొలగించలేదు అంటే, గ్రామ పంచాయతీ నష్టపడడం న్యాయం కాదు. జిల్లా కలెక్టరు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఉన్నారు. మురుగు కాల్వలను సత్వరం పూర్తి చేయించాలని, ప్లాన్ అప్రూవ్ అయింది కనుక దాటవేయకుండా నిర్ణీత కాలంలో పూర్తి చేస్తారా అని అడుగుతున్నాను. ఆ మేరకు హామీ ఇస్తారా ?

శ్రీ కె. జానారెడ్డి :—ఈ శాఖపరంగా ఎక్కడా ఆలస్యం జరగలేదు. డిపాజిట్ చేసిన వెంటనే ఓ నెలలో టెండర్లు పిలిచి, కంట్రాక్టర్లకి ఇచ్చాము. ఆ తరువాత అనేక సార్లు, ఆర్.డి.వో. గ్రామ పంచాయతి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కూడా కరస్పాండ్ చేస్తూ, వెంటనే సహకరించి, ఆ ఆక్రమణలను తొలగించి, భూమిని అప్పచెప్పమని అడిగాము. ఈ విషయంలో సంబంధిత శాఖ వారికి ఆదేశాలు పంపాము. ఇంకా ప్రయత్నం చేసి, ఆ పనిని చేపట్టడం జరుగుతుంది.

Fading of Dresses Supplied to Welfare Hostel Students

67—

* 4887-Q.—Sri K. Adenna (Santhanuthalapadu) :—Will the Minister for Scheduled Caste Welfare and Cultural affairs be pleased to state ;

(a) whether it is a fact that the dresses supplied to the welfare hostel students in the State are fading for first wash and unsuitable for wearing ;

(b) whether there is any proposal to increase the dress material allowance to improve the quality ; and

(c) if so, the details thereof and the action taken thereon ?

సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి కె. ప్రతిభా భారతి):—

(ఎ) లేదండీ.

(బి) లేదండీ.

(సి) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ కె. ఆరెన్న :— అధ్యక్షా, కనీసం మంత్రిగారు పరిశీలిస్తామని చెప్పినా కొంత సంతోషంగా ఉండేది. అసలు ఆ ప్రశ్నకే తావు లేదు అంటున్నారు. ప్రశ్న వేయడం అనవసరం అనిపిస్తుంది. ఈ సోషల్ వెల్ ఫేర్ కి సంబంధించి, విద్యార్థులకు ఇచ్చిన బట్టలు చూస్తే, ఇంగ్లీషు సినిమాలలో టార్జాన్ గోచీ పెట్టుకున్నట్లుటుంది. గుడ్డ సరఫరా చేస్తున్నారా? బట్టలు కుట్టి, సరఫరా చేస్తున్నారా? ఈ గుడ్డలు వెలసిపోతున్నాయి. మా జిల్లాలో ఈ రకంగా ఉంది. పరిశీలించి మంత్రిగారు చెబుతారా? లేక మామూలుగా చెబుతారా? అవి చూస్తుంటే చాలా అసహ్యంగా ఉంటున్నాయి చర్య తీసుకొనే విషయంలో మంత్రిగారు హామీ ఇస్తారా?

9-10 a.m.

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— పరిశీలించే చెప్పడం జరుగుతోంది. ఈ బట్టలు అనేటటువంటివి వంద రూపాయలకు రెండు డ్రెస్సులు ఇవ్వడం జరుగుతోంది. ఈ బట్టలకు క్లాత్ ఆప్కో నుంచి కొనడం జరుగుతోంది. ఆప్కోలో సప్లయి లేకపోతే ఎన్. టి. సి నుంచి మెటీరియల్ తీసుకోవడం జరుగుతోంది డిపార్ట్ మెంటల్ డ్రెస్ మేకింగ్ సెంటర్స్‌లో సైజులు తీసుకొని డ్రెస్సులు ఆ సైజుల ప్రకారంగా కుట్టించి ఇవ్వడం జరుగుతోంది కాని అవి వేసుకుంటే వారు చెప్పినట్లు ఇంగ్లీషు సినిమాలలో మాదిరిగా ఏమీ లేదు. అలా కాకుంటే వెంటనే డిపార్టుమెంటల్‌గా ఎంక్వయిరీ చేసి ఏక్షన్. తీసుకోవడం జరుగుతోంది. ఈ వసతి గృహాలలో వారికి డ్రెస్సులు కట్టించే దానికి పర్చేజ్ కమిటీ ఉంది. దానికి డైరక్టర్ ఆఫ్ హాండ్‌లూమ్స్ అండ్ టెక్స్‌టయిల్స్ ఛైర్‌మెన్‌గా ఉన్నారు. డైరక్టర్ ఆఫ్ ట్రయిబుల్ వెల్ఫేర్, డైరక్టర్ ఆఫ్ సోషల్ వెల్ఫేర్, డైరక్టర్ ఆఫ్ బేక్‌వర్డ్ క్లాసెస్, మేనేజింగ్ డైరక్టర్, ఆప్కో, ఆప్రోన్ మెంబర్స్‌గా ఉండడం జరుగుతోంది.

శ్రీ ఎ. నరేంద్ర (హిమాయత్ నగర్) :— పరిశీలించిన తరువాతనే ఈ సమాధానం చెపుతున్నామన్నారు. మొదటి ప్రశ్నకు లేదండి అన్నారు. నేను గత బడ్జెట్ సమావేశములో ఇదే సభలో మంత్రిగారికి బట్టలు ఏ విధంగా ఉన్నాయో చూడండని చెప్పి ప్రజంటేషన్ గా ఇచ్చాను. కొంచెము నీళ్లలో వేసి తీస్తే ముక్కలుగా ఊడిపోవడం జరుగుతోందని చెప్పి వారికి పరిశీలించడానికి బహుమతిగా ఇచ్చాను.

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— బహుమానాలు ఇస్తే తీసుకోడానికి నేను సిద్ధంగా లేను.

శ్రీ ఎ. నరేంద్ర :— నేను బట్టలు ఖరీదు చేసి తీసుకొచ్చాను. గత సంవత్సరం నుంచి పరిస్థితి అలాగే ఉంది. ఆ వసతి గృహాలలో బట్టల పరిస్థితి ఇలాగే ఉన్నమాట వాస్తవం. మరోకసారి దానిని పరిశీలించండి. మీరు ఆప్కో నుంచి, ఎన్. టి. సి. నుంచి బట్టలకు గుడ్డలు ఖరీదు చేసి తీసుకుంటున్నామన్నారు. వారు తీసుకుని ఎవరికయితే కుట్టడానికి ఇస్తున్నారో అక్కడ ఏమైనా ఈ గుడ్డ మారుతోందా ? దీనికి ఎవరు బాధ్యులు ? ఆప్కో నుంచి ఎన్. టి. సి. నుంచి తీసుకుంటే ఈ పరిస్థితి ఉండదు. తమరు ఇంకొకసారి పరిశీలించి ఇందులో కుంభకోణం గాని, గూడుపుఠాణి గాని ఉంటే బయట పెడతారా ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— గౌరవ సభ్యులు ఏదైతే తెలియజేశారో వారిపైన ఎంక్వైయిరీ చేయటం జరిగింది. సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో రెండు స్కీమ్స్ ఉన్నాయి. హాస్టల్స్‌లో ఉండే బోర్డర్స్‌కి ఒకటి, ఒకటి రెండు తరగతులు రాష్ట్రం మొత్తంమీద చదివే ఎస్.సి స్టూడెంట్స్‌కి ఇచ్చేది ఒకటి. ఒకటి, రెండు తరగతులు చదివే వారికి రు. 30 లకు రెండు డ్రెస్సులు ఇవ్వడం జరుగుతోంది. ఈ రు. 30 లకు ఇచ్చేది బాగుండదనే మాట వాస్తవం. దానికి డబ్బు ఇంక్రీజ్ చేసే దానికి ప్రయత్నం చేస్తాము. హాస్టల్స్‌లో ఉండే బోర్డర్స్‌కి రు. 100 లకు రెండు డ్రెస్సులు ఇవ్వడం జరుగుతోంది. ఆప్కో నుంచి తీసుకోవడం జరుగుతోంది. డ్రెస్సు కుట్టించే విషయములో టెండర్స్ కాల్ ఫర్ చేసి ప్రైవేటు వారికి ఇస్తే అవకతవకలు జరగవచ్చని ప్రైవేటు పీపుల్‌కి ఇవ్వకుండా ప్రభుత్వానికి సంబంధించిన డ్రెస్ మేకింగ్ సెంటర్స్ వారికి ఇవ్వడం జరుగుతోంది. గౌరవ సభ్యులు బహుమతులు ఇచ్చాము అన్నారు. బహుమతులు తీసుకొనే అలవాటు వారికి ఉందేమో కాని మాకు లేదు.

శ్రీ డి. శ్రీపాదరావు (మంథని) :— నీళ్లలో వేయగానే ఈ బట్టలు వెలిసి పోతున్నాయి. గవర్నమెంటు కుట్టే వారికి ఇస్తున్నారు. దీనిలో ఎంతమంది ఉన్నారు అనేది ఒక ప్రశ్న. వారు ఎక్కడ కుడుతున్నారు. రెండవది మీరు ఈ కలర్స్ మార్చి బట్టకు స్పెసిఫిక్ కలర్స్ పెడుతున్నారా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— ఈ బట్టల రంగులు పోతున్నాయని గౌరవ సభ్యులు అన్నారు. మెరుగుపరిచే దానికి తప్పకుండా కృషి చేస్తాము. కలర్స్ కమిటీ వారే సెలెక్ట్ చేస్తారు.

డాక్టర్ జి. కుతూహలమ్మ (వేపంజరి) :— గౌరవ మంత్రిణి గారు డ్రెస్ మేకింగ్ సెంటర్స్‌లో కుట్టడానికి ఇస్తున్నామన్నారు. వారు ముందుగా క్లాత్‌ను తడుపుతారా ? లేకుండా అలాగే కుడితే తరువాత బట్టలు బిగితు అవుతాయి. ఆ సెంటర్స్‌లో నీళ్లలో ముందుగా బట్టను తడిపి కుట్టే పద్ధతి అమలు చేస్తున్నారా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— అవలంబిస్తున్నాము.

శ్రీ బి. హనుమంతు (పాలేర్) :— పిలల పేరు మీద బట్టలు ఇచ్చినట్లేకాని వారికి అందులో వావలా వస్తు మాత్రమే వారికి ఉపయోగ పడుతోంది. ఈ సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు వారు బట్టలకు బదులు డబ్బులు ఇస్తే వారే కుట్టించుకుంటారు. అలాగ చేసే బాగుంటుందని వారు చెబుతున్నారు. బట్టల విషయములో రంగు పోవడమే కాకుండా, కట్లు ఊడి పోవడం చాలా దుర్వినియోగం జరుగుతోంది. దీనికి తగిన చర్యలు తీసుకోమని చెప్పి, ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

(సమాధానం లేదు)

మిస్టర్ స్పీకర్ :— వారు సజెషన్ ఇచ్చారు.

శ్రీ కె వి. సుబ్బారెడ్డి (నెల్లూరు) :— ఈ బట్టలు కుట్టించే దానికి టెండర్స్ పిలిచి హరిజన, గిరిజన, వెనుక బడిన తరగతుల పిల్లలకు డ్రెస్సులు ఇచ్చే పద్ధతి గతములో ఉండేది. ఇప్పుడు దానికి తిలోదకాలు ఇచ్చారు. మీరు ఎస్ టి. సి ద్వారా క్లాత్ తీసుకుంటున్నారు. మీరు ఇలా కుట్టడానికి ఇవ్వనందువల్ల ఇందులో శిక్షణ పొందిన అనేక వేల మంది స్త్రీలు ఉపాధి కోల్పోయిన మాట వాస్తవమేనా? నెల్లూరు ప్రజా, కాకా ఏర్డు వారు ఇటువంటి తీర్మానం చేసిన మాట వాస్తవమేనా? మీరు హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతుల స్త్రీలకు కుట్టు పనిలో శిక్షణ ఇచ్చి, ఆ తరువాత జీవనోపాధికి వారికి కుట్టు మెషీన్స్ కూడా ఇచ్చారు.

Mr. Speaker :—This question does not arise.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి —ఇప్పుడు ఈ సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు వారు పనికి రాని గుడ్డలు ఇస్తున్నారని తెలుస్తోంది. అలా కాకుండా డబ్బు వారికి ఇచ్చే పద్ధతి ఏర్పాటు చేస్తే వారే కొనుక్కుంటారు లేకపోతే కనీసం దీనికి జిల్లా లెవెల్లో ఒక కమిటీ పెట్టి స్టాండర్డ్ బట్టలు ఇప్పించే ఏర్పాటు చేస్తారా? గవర్నమెంటు పిల్లలకు బట్టలు ఇచ్చామన్నది మాత్రమే మిగులుతోంది.

మిస్టర్ స్పీకర్ —డబ్బు ఇస్తే కలర్ మేచ్ కాదు. యూనిఫారమ్‌గా ఉండదు. దానికి మీరన్నట్లు కమిటీ వేసి...

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—కమిటీ వేసి స్టాండర్డు క్లాత్ తీసుకొని చేయాలి. లేకపోతే కమీషన్ కోసం వారిష్టం వచ్చినట్లు చేస్తారు దానివల్ల ప్రభుత్వం ఇచ్చే డబ్బు వృధాగా పోతుంది.

శ్రీమతి కె. ప్రతిభా భారతి —ప్రైవేటు వారి ద్వారా ఎక్కడా తీసుకోలేదు. డిస్ట్రిక్టు సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్స్‌కి బాధ్యత అప్పగించామని దానికు ముందే తెలియజేశాను స్టేట్ లెవెల్లో ఆప్కో నుంచి క్లాత్ పర్చేజ్ చేయడం జరుగుతోంది. అక్కడ క్లాత్ లేకపోతే ఎస్. టి. సి నుంచి క్లాత్ పర్చేజ్ చేస్తున్నాము డ్రెస్‌లు కుట్టించడం గురించి స్పెసిఫిక్‌గా గౌరవ సభ్యులకు యింతకు ముందే తెలియజేశాను. గవర్నమెంటు డిపార్టుమెంటు డ్రెస్ మేకింగ్ సెంటర్స్ ద్వారానే కుట్టిస్తాం. ప్రైవేటు వారు స్టిచింగ్ చేయడం లేదు.

ప్రైవేటు వ్యాపారుల దగ్గర కొనడం లేదు. పర్చేజింగ్ కమిటీ వుంది. దానికి డైరెక్టర్ ఆఫ్ హాండ్‌లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ చైర్మన్‌గా వుంటారు. కమిటీలో డైరెక్టరు సోషల్ వెల్‌ఫేర్, మేనేజింగ్ డైరెక్టరు ఆప్కో వుంటారు. వారు ఈ గ్రేస్ క్లాత్ సెలక్టు చేస్తారు. దానిని గవర్నమెంటు డ్రెస్ మేకింగ్ సెంటర్స్ ద్వారా కట్టించడం జరుగుతుంది. సుబ్బారెడ్డిగారు చెప్పిన 1, 2 తరగతుల పిల్లలకు యిస్తున్న డ్రెస్‌లకు సంబంధించిన స్టిచింగ్ ఎ. టి. పి. దగ్గర యిస్తున్నారు. మాకు సంబంధం లేదు.

DEGREE COLLEGE AT PEDDAPALLI

68—

* 4499-R-Q.—Sarvasri K. Ramachandra Reddy (Peddapalli), D. Sripada Rao and S. Vishwanath (Buggaram):—Will the Minister for Education be pleased to state :

(a) whether the Government have any proposal to sanction Degree College at Peddapalli in Karimnagar District ;

(b) if so, when the Government is going to start the said College ?

(c) whether it has come to the notice of Government that the Constituency M.L.A. has represented many times regarding sanction of Degree College at Peddapalli ?

విద్యాశాఖ మంత్రి (శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు) :—(ఎ) లేదండి.

(బి) ఈ ప్రశ్నకు తావు లేదు.

(సి) అవునండి.

శ్రీ కె. రామచంద్రారెడ్డి :—40, 50 వేల జనాభా గలిగిన పెదపల్లిలో డిగ్రీ కళాశాల లేదు. సమీపములో వున్న జూనియర్ కాలేజీ విద్యార్థులకు డిగ్రీ చదువులకు దూరం పోవలసి వస్తున్నది. 8 సంవత్సరాల క్రితం 5 లక్షలు ప్రజల నుంచి విరాళాలుకూడా వసూలు చేసి యిచ్చాం. 10 ఎకరాల స్థలం యివ్వడానికి సిద్ధముగా వున్నాం. ముఖ్యమంత్రి గారు సూత్రప్రాయంగా అంగీకరించారు కళాశాల యివ్వడానికి. కాబట్టి అక్కడ డిగ్రీ కళాశాల ఈ సంవత్సరం ఏర్పాటు చేసే అవకాశం వుందా ?

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :— కొత్తగా కాలేజీలు పెట్టే విషయంలో నిర్ణయం తీసుకోలేదు. నిర్ణయం తీసుకొన్న తరువాత పెద్దపల్లి గురించి ఆలోచిస్తాం.

శ్రీ కె. రామచంద్రారెడ్డి :—విద్యార్థులు అనేక యిబ్బందులు పడుతున్నారు. డిగ్రీ కళాశాలలకు ఆంక్షలను సడలించి పెద్దపల్లిలో డిగ్రీ కళాశాల పెట్టే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీపాదరావు:-2 సంవత్సరాల క్రితం 5 లక్షలు విరాళమిస్తే డిగ్రీ కళాశాల యిస్తామని వాగ్దానం చేశారు. ఈ 2 సంవత్సరాలలో కొన్ని చోట్ల డిగ్రీ కళాశాలలు యిచ్చారు. పెద్దపల్లి డివిజనల్ హెడ్ క్వార్టర్స్ పెద్ద జనాభా వుంది. దీని దృష్టిలో పెట్టుకొని స్పెషల్‌గా ట్రీట్ చేసి టాప్ ప్రయారిటీలో వుంచుతారా?

శ్రీ బి. ముద్దు కృష్ణమనాయుడు :—శాసనసభ్యులు ప్రదేశంలో డిగ్రీ కాలేజీ కావాలంటున్నారు. ఓపెన్ యూనివర్శిటీ స్టడీ సెంటరును అక్కడ ఓపెన్ చేయడం జరిగింది. డిగ్రీ కాలేజీలు, జూనియర్ కాలేజీల విషయంలో నిర్ణయం తీసుకొనలేదు. తీసుకొన్నప్పుడు దాన్ని గురించి ఆలోచిస్తాం.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి) :— చిన్న చిన్న ప్రాంతాల లోనే కాలేజీలు వున్నాయి. పెద్దపల్లిలో రైల్వే స్టేషన్ వుంది. మంత్రిగారు, అధికారులు వాగ్దానం చేయుటవల్ల ప్రజలు రాశింగా 5 లక్షలు సేకరించారు. దీనికి టాప్ ప్రయారిటీ యిస్తు ఈ సంవత్సరం ఓపెన్ చేయడానికి చర్య తీసుకొంటారా?

(జవాబు లేదు)

APPROVAL OF PRELIMINARY VALUATION STATEMENTS OF SRIRAM SAGAR PROJECT

69—

*3845-A-Q.–Sri C. Ananda Rao (Karimnagar) :—Will the Minister for Major and Medium Irrigation be pleased to state :

(a) whether there are any gu delines for approval of preliminary valuation statements by the Special Collector, Sri Ram Sagar Project;

(b) whether it is a fact that no method is followed in approving preliminary valuation statements and payment or deposit of compensation and according favoured treatment is the only basis ;

(c) whe her the Government considered to issue instructions to pay compensation with reference to dates of notification under section 4 (1) of the Land Acquisition Act or with reference to dates of taking possession of the Lands ?

పెద్దతరహా, మధ్యతరహా సిటిపారుదల శాఖ మంత్రి (శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి) :—(ఎ) అవునండి.

(బి) లేదండి.

(సి) భూసేకరణ చట్టాన్ని కేంద్రప్రభుత్వం చేసింది. ఆ చట్టంలోని 4(1) విభాగం క్రింద ప్రకటన ప్రచురితమైన తేది ఆధారంగా నష్టపరిహారం చెల్లించే విషయంలో భూసేకరణ నియమ సంపుటిలో మార్గదర్శక సూత్రాలు ఉన్నాయి.

శ్రీ సి. ఆనందరావు :—అవును, కాదనే పద్ధతిలో మంత్రిగారు సమాధానం చెప్పారు. ఈ కాంపెన్సేషన్ అవార్డులు ఏ పద్ధతిలో పాస్ చేయబడుతున్నాయి? ఏ పద్ధతిలో యివ్వబడుతున్నది? సరియైన సమాధానం యివ్వలేదు. అక్విజేషన్ ఎప్పుడు వచ్చింది? ఎప్పుడు తీసుకొన్నారు? కాంపెన్సేషన్ అవార్డు ఎప్పుడు పాస్ అయింది? ఎప్పుడు యిచ్చారు? అనే రికార్డు వుందా? ఉంటే సభ ముందు పెడతారా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— యివ్వడానికి అభ్యంతరం లేదు. లాండ్ అక్విజిషన్ మార్గదర్శక సూత్రాలున్నాయి. దాని ప్రకారం నోటిఫికేషన్ 4 1 క్రింద యిచ్చినపుడు స్పెషల్ కలెక్టరుకు కమీషనర్, లాండ్ రెవెన్యూ నుంచి ఆదేశాలివ్వడం జరిగింది డ్రాఫ్టు డిక్లరేషన్ యిచ్చిన తరువాత 3 సంవత్సరాల లోగా అక్కడకు వెళ్లి, ఇన్‌స్పెక్షన్ చేసి లాండ్ గ్రామానికి దగ్గరగా వుందా, ఆ 3 సంవత్సరాలలో లాండ్ సేల్ ఏవిధంగా జరిగింది అనేవి లాండ్ అక్విజిషన్ సూత్రాలను బట్టి పి.వి స్టేటుమెంటు తయారుచేయడం జరుగుతుంది దాని ప్రకారం చర్య తీసుకొంటారు. లాండ్ అక్విజిషన్ మార్గదర్శక సూత్రాలను స్టేటుమెంటు ద్వారా యివ్వడానికి అభ్యంతరం లేదు.

శ్రీ వి శ్రీరాములు (వర్ధన్నపేట) :— శ్రీరామ్‌సాగర్ క్రింద స్టేజి 1లో గత 40 సంవత్సరాలనుంచి కాంపెన్సేషన్ రాని విషయం ముఖ్యమంత్రి గారికి, ఇరిగేషన్ మంత్రిగారికి ఏప్రిల్‌లో చెప్పాము. కాంపెన్సేషన్ లేక భూములు కొనుక్కోలేని పరిస్థితి వుంది. ఈ సంవత్సరం కాంపెన్సేషన్ గురించి యిచ్చిన డబ్బు ఎంత? దీనిని స్టేజి 1, 2 కి డివైడ్ చేయాలని నా మనవి. పొజిషన్ తీసుకొనేటప్పుడు కాంపెన్సేషన్ చెల్లించడం జరుగుతుంది. డి అండ్ డి క్లియరేషన్ చేసిన తరువాత చెల్లిస్తాం. అనేక లక్షల రూపాయలు నష్టపోతారు. కాంపెన్సేషన్ 271 నుంచి 284 కి.మీ. వరకు వచ్చే విధంగా ఫైనాన్సు డిపార్టుమెంటు నుంచి డబ్బు రిలీజ్ చేయిస్తారా? పొజిషన్ డేట్ నుంచి పేమెంటు యిస్తారా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— గవర్నమెంటు జి.ఓ. 111 యివ్వడం జరిగింది. 28-4-86 వ తేదీన జి.ఓ. యిచ్చారు దాని ప్రకారం చీఫ్ ఇంజనీరు, శ్రీరామ్‌సాగర్ ప్రాజక్టు, స్పెషల్ కలెక్టరు శ్రీరామ్‌సాగర్ ప్రాజక్టు జాయింటు సెక్రటరీ ఇరిగేషన్ ఈ ముగ్గురితో కమిటీని ఫారమ్ చేసి ఏ గ్రామాలకైతే మొదట్లో కాంపెన్సేషన్ యివ్వబడుతుందో ఆ గ్రామాల పట్టిక తయారుచేయాలని చెప్పడం జరిగింది. ఈ సంవత్సరం 40 లక్షల వరకు కాంపెన్సేషన్ క్రింద డిపాజిట్ చేయడం జరిగింది. వారు చెప్పిన 284 కి.మీ. వరకు ఆ గ్రామాలు వస్తే ఈ సంవత్సరంలో చెల్లించబడుతాయి ప్రయారిటీ బేసిస్ ప్రకారం కమిటీ తయారుచేసి దాని ప్రకారం చెల్లింపు చేయబడుతుంది.

శ్రీ ఎస్. వేణుగోపాలాచారి (నిర్మల్) :— అధ్యక్షా, ముఖ్యంగా మా 9-30 a.m నిర్మల్ సమితిలో దాదాపు 48 గ్రామాలలో సబ్‌మర్జ్ అవుతున్నాయి. వా నియోజక వర్గంలో 42 గ్రామాలకు గాను 27 గ్రామాలలో ల్యాండ్ కాంపెన్సేషన్ కాలేదు. మూడు సంవత్సరాలు కావస్తున్నది. ఆ గ్రామస్థులు కేవల్ పనులు కాకుండా, కోర్టుకి పోయి, మనీ పేమెంట్ అయ్యేదాకా నిర్మాణం పని

కావడం లేదు. లా అండ్ ఆర్డర్ పరిస్థితి ఏర్పడుతోంది. అంతేకాక, నర్సాపూర్‌లో డి అండ్ డి పబ్లికేషన్‌కని చెప్పి మూడు సంవత్సరాలయింది. మళ్లీ ఎంక్వయిరీ చేయిస్తే, అక్కడ ఆస్థి కూడా లేదు. దాని విషయంలో స్పష్టంగా ఏమైన మంజూరు చేస్తుందా ప్రభుత్వం ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— కమిటీ ఎప్పుడో వర్షియా పటి లిస్టును గ్రామాలకు గాను తయారు చేసింది. ఆ ప్రకారం చేయడం జరుగుతుంది.

శ్రీ డి. వెంకటరావు :— కాలువల క్రింద భూములు పోయిన వారికి కాంపెన్సేషన్ ఇవ్వడానికి వాటని స్వాధీనం చేసుకోవడానికి మార్గదర్శక సూత్రాలు ఉన్నాయి అని మంత్రిగారన్నారు. ఆ ప్రకారంగా చేయడం లేదు మార్గదర్శక సూత్రాలు పెట్టారే కానీ ఆఫీసర్ల వద్ద ఎవరు పైరవీ చేసుకొంటే వాంకే కాంపెన్సేషన్ ఇస్తున్నారు. నిర్ణయించిన మార్గదర్శక సూత్రాల ప్రకారంగా స్వాధీనం చేసుకొన్నప్పటి నుంచీ కాంపెన్సేషన్ ఇచ్చిన భోగట్టాని టేబుల్ మీద పడితే బాగుంటుందని కోరుతున్నాను. దానివల్ల మంత్రిగారికే అర్థం అవుతుంది. ఆ సూత్రాల ఆధారంగా చేశారా, లేదా అనేది తెలుస్తుంది.

మిస్టర్ స్పీకర్ :— అటువంటివి ఉంటే మంత్రిగారి దృష్టి తీసుకురండి.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— ఇంతకు ముందు ఇటువంటి అవకతవకలు జరిగాయనే 89 మ దిని సస్పెండ్ చేశాము. అటువంటివి జరగకుండా, కమిటీ వేశాము. కమిటీ విలేజెస్‌ని సెలెక్ట్ చేయడం జరిగింది. ఆ ప్రకారంగా కాంపెన్సేషన్ ఇచ్చాము.

శ్రీ డి. చినమల్లయ్య :— ఇది గత ప్రభుత్వంలో జరిగింది. గట్టు కలిసిన పక్క రైతుకు తక్కువ ఇవ్వడం ప్రక్కన ఉన్న వారికి ఎక్కువ ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ దృష్టికి అప్పుడే నేనూ, రాజేశ్వరరావుగారు తెచ్చినాము. ఎక్వయిరీ చేయిస్తామని అన్నారు. ఇంకా తేలలేదు. ఇప్పుడు కూడా అట్లాగే ఉంది. మార్గదర్శక సూత్రాలను పాటించడం లేదు. ఇప్పుడైనా ఆ కమిటీకి కట్టుదిట్టమైన చర్యలు తీసుకొనే అనుమతి ఇస్తారా ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— అలాగే చేస్తామండీ.

శ్రీ డి. శ్రీపాదరావు :— అధ్యక్షా, ఈ విషయం రెవెన్యూ శాఖకి చెందినది స్పెషల్ కలెక్టరు ల్యాండ్ ఎక్విజిషన్ సెక్షన్ 4 (1) పెట్టుకొంటూ, రెవెన్యూ వారు ఆన్సర్ చెయ్యకుండా ఉన్నారు. ఈ శాఖ మార్గదర్శక సూత్రాలు పెడతారు. సస్పెండ్ అయ్యేది రెవెన్యూ అధికారులు. రెవెన్యూ మంత్రిగారయితే దీనికి బాగా జవాబు చెప్పగలరు.

మిస్టర్ స్పీకర్ :— వారు సహకరిస్తారు. పాలసీ వీరే డిసైడ్ చేస్తారు.

శ్రీ డి. శ్రీపాదరావు :— తప్పు చేసేదొకరు. సస్పెండ్ అయ్యేది మరొకరు. "గోకులాష్టమినాడు పిడిమియా పూజ చేసినట్లు" ఉంది. వారు తెసె మార్గదర్శక సూత్రాలకు, రెవెన్యూ వారిని ఎందుకు సస్పెండ్ చేయాలి?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— ప్రజల సొమ్ము దుర్వినియోగం అయితే ఎవరైనా చర్య తీసుకోవచ్చును.

శ్రీ పి. రామచంద్రారెడ్డి (సంగారెడ్డి) :— ల్యాండ్ ఎక్విజిషన్ యాక్ట్ 1982లో ఎమెండ్ అయింది. ప్రెసిడెంట్ ఆమోదం సెప్టెంబర్, 1982లో అయింది. పాత కేసులు సెప్టెంబరు 1986 లోగా పూర్తి కాకపోతే లాప్స్ అవుతాయి. తిరిగి ఫ్రెష్ నోటిఫికేషన్, ఫ్రెష్ వాల్యుయేషన్ చేయాలి. దానివల్ల మార్కెట్ వాల్యూ పెరుగుతుంది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, ఇతర ప్రాజెక్టుల క్రింద ఏమైనా ఏర్పాటు చేసుకొని రెడీ అవుతున్నారా? ప్రిలిమినరీ వాల్యుయేషన్ యాక్ట్‌లో ఎక్కడాలేదు. ఎడ్మినిస్ట్రేషన్ కన్వీనియన్స్ కోసం ల్యాండ్ ఎక్విజిషన్ ఆఫీసర్ కలెక్టరుతో అప్రూవల్ తీసుకుంటాడు. స్టాట్యుటరీ వాల్యూ లేదు. చాలా పెంచారు. ఎంత డిలే అయితే అంత ఎక్స్‌చెకర్ మీద భారం పడుతుంది. దానివల్ల పాలసీ స్టేట్‌మెంటుగా, ఇన్‌స్ట్రక్షన్లు ఏమైనా ల్యాండ్ ఎక్విజిషన్ ఆఫీసర్‌కి ఇచ్చారా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— గౌరవ సభ్యులు చెప్పిన విషయాలు పరిశీలనలో ఉన్నాయి. సెప్టెంబరు ఆఖరి వరకూ ల్యాండ్ ఎక్విజిషన్‌కి చేయకపోతే గవర్నమెంటు మీద చాలా భారం పడుతుంది. వాస్తవమే. దాని క్రింద సకల చర్యలు ప్రభుత్వం తీసుకుంటుంది. ఇప్పటి వరకూ దాదాపు రూ. 77 కోట్లు మొత్తం శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకి సంబంధించిన ల్యాండ్ ఎక్విజిషన్‌కి చెల్లించడం జరిగింది. గౌరవ సభ్యుని సూచనలను తప్పనిసరిగా పరిశీలిస్తాము.

THANDAVA RESERVOIR

70—

*5241-Q.-Sarvasri T. S. I. Naicker (Sampara), G. Buchaiah Chowdary and Sajja Chandramouli :-Will the Minister for Major and Medium Irrigation be pleased to state :

(a) whether it is a fact that the Thandava Reservoir was constructed at the cost of Rs. two crores ;

(b) if so, the extent of land brought under cultivation ; and

(c) whether it is also fact that water is available for two crops for the entire land ?

పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదల శాఖ మంత్రి (శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి) :—(ఎ) 1984-85 షెడ్యూలు రేట్ల ప్రకారం తాండవ రిజర్వాయరు అంచనా వ్యయం రూ. 15.19 కోట్లు.

(బి) ప్రతిపాదన ఆయకట్టు 20,836 హెక్టార్లు కాగా 1986, మే చివరి నాటికి 15,964 హెక్టార్లకు నీటిపారుదల సౌకర్యం కల్పించుట జరిగింది.

(సి) లేదండి.

శ్రీ టి.ఎస్.ఎల్. నాయకర్ :—ఈ తాండవ రిజర్వాయరు నిర్మాణంలో క్రింది భాగం రైట్ కెనాల్ టేలెండ్ ఏరియాకు నీరు అందడం లేదు. అయితే నిర్మాణంలో సాంకేతిక లోపాలున్నందున టేలెండ్‌కు నీరు రావడంలేదని రైతులు ఆందోళన చెందుతున్న విషయం వాస్తవమా? ఆ సాంకేతిక లోపాలను సరి చేయడానికి ప్రభుత్వం ఏదైనా చర్య తీసుకొంటుందా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :—వారు చెప్పిన విషయం పరిశీలించడం జరుగుతుంది. రైట్ కెనాల్‌కి లైనింగ్ చేయాలనే ఉద్దేశం ప్రభుత్వానికి ఉంది. దానికి రూ. 313 లక్షలు శాంక్షన్ అయింది. పనిని ఇంకా చేపట్టలేదు. ఇదికాక నేషనల్ వాటర్ మేనేజిమెంట్ ప్రోగ్రాంలో ప్రపంచ బ్యాంకు సహాయం క్రింద కూడా ఈ తాండవ రిజర్వాయరుని చేర్చాలనే ఉద్దేశం ప్రభుత్వానికి ఉంది. చర్య తీసుకోవడం జరుగుతుంది.

L. A. Qs. Postponed from 21-7-1986

Chakalırevu Kona Tank in Koduru, Cuddapah District

58—

*4595- Q.—Sarvasri T. Penchalaiah (Kodur), C. Ramachandraiah (Cuddapah), M. Gopalakrishna (Kakinada) and Ch. Ramachandra Rao (Tallarevu) :— Will the Minister for Minor Irrigation be pleased to state :

(a) whether the sluice well and approach platform of Chakalirevu Kona tank in Kodur, Cuddapah District has been collapsed; and

(b) if so, the steps taken to restore the tank ?

చిన్నతరహా నీటి పారుదల శాఖ మంత్రి (శ్రీ టి. నాగేశ్వరరావు) :—
(ఎ) అవునండి.

(బి) మురుగు కాలువను పునర్ నిర్మించడానికి గాను సవివరమయిన అంచనాలు తయారు చేసేందుకు చిన్న తరహా నీటి పారుదల శాఖా ఛీఫ్ ఇంజినీరు అవసరమయిన చర్య తీసుకుంటున్నారు. ఈ లోగా బ్యారల్ నుండి నీరు ప్రవహించకుండా నిరోధించి దానివల్ల మరింత నష్టం కలుగకుండా చూడడానికి గాను గోడ కూలిపోయిన చోట మురుగు కాలువ బ్యారలుకు అడ్డువేసే ఏర్పాట్లు చేయడానికి తగు చర్యలు కూడ తీసుకుంటున్నారు. 1986 డిసెంబరు నాటికి ఈ మొత్తం పనిని పూర్తి చేయడం జరుగుతుంది.

శ్రీ టి. పెంచలయ్య :— అధ్యక్షా, ఈ చాకలిరేవు కోన రూ. 67 లక్షల ఖర్చుతో 1981 వ సంవత్సరంలో మొదలు పెట్టబడి 1984 లో పూర్తి అయింది. 1984 లో కట్టిన కట్టడం, 1986 కల్లా కూలిపోయింది అంటే ఆ కట్టడం ఎంత బలంగా ఉందో ఆలోచించమనే సభ్యులకు ఈ విషయం తెలియచేస్తున్నాను. నాసిరకమైన ఈ కట్టడాన్ని కట్టిన కంట్రాక్టరుపైనకానీ, సంబంధిత అధికారులపైకానీ ఏ శాఖా చర్యను ప్రభుత్వం తీసుకుంటుందా? రెండు పంటల ఎకరాల రబీ, ఖరీఫ్

ంటలకు రెండు చిల్లిస్‌కి నీరు అందించడానికి ఈ ట్యాంకుని ఇంత నిర్లక్ష్యంగా కట్టిన అధికారులపై చర్య తీసుకొంటూరా? ఏదైనా కమిషన్ వేస్తారా?

శ్రీ టి. నాగేశ్వరరావు:— 1982 డిసెంబరు నాటికి పూర్తి అయింది. 1982–83–84 లో సర్‌ప్లస్ వాటర్‌తో బాగానే ఉంది. జనరల్ 86 కి కూలి పోయింది. ఈ సంవత్సరం ఆఖరుకు పూర్తి చేసి ఆయకట్టుదారులకు నష్టం కలుగకుండా చేస్తాము.

శ్రీ సి. రామచంద్రయ్య:— మంత్రిగారు మూడుసార్లు ఈ ట్యాంక్ ఫిల్ అయినట్లు చెప్పారు. మంత్రిగారికి తప్పుడు ఇన్‌ఫర్మేషన్ ఇచ్చినట్లు వుంది. కట్టినప్పటినుంచి ఇప్పటివరకు ట్యాంక్ ఫిల్ కాలేదా? ఆ ట్యాంక్‌లోకి నీరు బ్రీచ్ చేస్తున్నారు. ఆ ట్యాంక్‌కు వున్న గండ్లలో నుంచి వాటరు వెళ్ళిపోయింది. రైతులకు నీరు సప్లయి చేసే అవకాశం లేదు. అది ఫిల్ అయ్యే ప్రశ్నే లేదు. ఈ సబ్ స్టాండెడ్ పనుల వల్ల ఈ రకంగా జరుగుతోంది. ఎర్ర్‌రెన్‌బాండ్ కన్‌సాలిడేషన్‌కు ఆరు లక్షల రూపాయలు అడిషనల్‌గా వాటర్‌కు ఇచ్చినారు. అయినా కూడా ఎర్ర్‌రెన్‌బండ్‌లో వోల్స్ ఫారమ్ అయ్యాయి. దాని ద్వారా నీరు పోతున్నది. ఇంతవరకు రైతులకు ఏమాత్రం వుపయోగపడలేదు. ఆ విషయం పైన ఎంక్వయిరీ వేసి ఆ అధికారులపైన ఏమయినా చర్య తీసుకొంటూరా? కడప జిల్లాలో మైనర్ ఇరిగేషన్‌లో కరప్షను కేసులు ఎక్కువగా వున్నవి. 10 కరప్షను కేసులు పట్టుకొన్నారు. ఆ 10 కేసులలో ఇది ఒకటి. దీనిపైన తగు చర్య తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి. నాగేశ్వరరావు:— ట్యాంకు నిర్మాణంలో కానీ, కంటాక్టులో కానీ అధికారులు కుమ్మక్కై పొరపాటు చేయడం, లేకపోతే ద్రోహం చేయడం జరిగితే సంబంధిత అధికారులతో ఎంక్వయిరీ చేయించి చర్య తీసుకోడానికి ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం లేదు.

శ్రీ ఎం. గోపాలకృష్ణ:— ఈ ట్యాంకు కన్‌స్ట్రక్షన్ ఒరిజినల్ కాస్ట్ 40 లక్షల రూపాయలయితే రివైజ్డు ఎస్టిమేట్ 67 లక్షలు చేసి బిల్లులు పే చేయడం నిజమేనా? కడప జిల్లాలో చాలా పనులు పేపర్ మీద తప్పితే ఫీల్డు మీద వుండవు. అలాంటి పరిస్థితులలో ఇది నిజంగా కట్టిన తరువాత కూలిపోయిందా? లేకపోతే కట్టకుండా పేమెంట్ ఇచ్చివేసిన తరువాత అది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

శ్రీ టి. నాగేశ్వరరావు:— దీని సాంక్షన్ ఎస్టిమేషన్ 36 లక్షల 49 వేల రూపాయలు, రివైజ్డు ఎస్టిమేషన్ 1982వ సంవత్సరంలో 67లక్షల 84 వేలరూపాయలు చేయడం జరిగింది. కాకపోతే కట్టిన తరువాతనే కూలిపోవడం జరిగింది. కట్టకుండా బిల్లులు పే చేయడం జరగలేదు. కట్టడంలో అవకతవకలు వుంటే సంబంధిత అధికారులపైన చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ టి. పెంచలయ్య:— ట్యాంక్ కట్టాము కట్టిన తరువాత నీరు నిలవదు. నీరు నిలవడం లేదని 5 లక్షల రూపాయలకు ఎస్టిమేషన్ వేసి మరల టెండర్లు పిలిపించిన మాట వాస్తవమేనా?

9-40 a.m.

శ్రీ టి. నాగేశ్వరరావు :— ఆ ట్యాంక్ నుంచి లీకేజ్ వున్న మాట వాస్తవం. నీరు నిలబడడం లేదు. దానిని లే ఆఫ్ చేసి సీ ఫేజ్ లేకుండా చేయడం కోసం మరల రివైజ్డు ఎస్టిమేషన్ 10 లక్షల రూపాయలతోటి ట్యాంక్ నీరు నిలిచేదానికి చర్యలు తీసుకోవడం జరుగుతూ వున్నది.

శ్రీ వడ్డె రంగారావు (బందరు) : — అధ్యక్షా, ఇది చాలా శోచనీయమైన విషయం. ట్యాంక్ కట్టి రెండు సంవత్సరాలు కాకుండానే పడిపోయినట్లు నిర్దిష్టంగా తెలుస్తూ వుంటే ఇంకా విచారిస్తున్నాము, కమిటీని వేస్తున్నాము. లోపాలు వుంటే పట్టుకుంటామనే మాట చెబితే మరి ఈ రాజ్యాన్ని ఎవరు కాపాడగలుగుతారు ? ఆ ట్యాంక్ కట్టిన ఇంజనీర్స్‌ను 24 గంటల లోపల సస్పెండ్ చేస్తారా? చెయ్యరా ? ఈ ప్రభుత్వానికి అలాంటి హక్కు వుందా, లేదా ? దీనికి ఒక అరుపు, ఆజ్ఞ అంటూ లేదా ?

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్. టి. రామారావు) :— గౌరవ సభ్యులు వారి బాధను వ్యక్తం చేశారు. ఈ విధమైన దగాకోరు కన్‌స్ట్రక్షన్ వల్ల కానీ, కాంట్రాక్టర్స్ వల్ల కానీ, వారితో కుమ్మక్కైన అధికారుల వల్ల కానీ ప్రజలకు నష్టం కలుగుతోందనే విషయంలో నేను ఏకీభవిస్తున్నాను. డి. జి. విజిలెన్స్‌ను, ప్రత్యేకమైన ఇంజనీర్స్ స్క్వాడ్ ద్వారా ఇన్వెస్టిగేషన్ చేయించి వారి మీద తప్పకుండా తగు చర్య తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

Sale of Burial Grounds

59—

*4132-Q-Sri B. Bal Reddy:—Will the Minister for Revenue be pleased to state:

(a) whether it is a fact that burial grounds have been sold out in Hyderabad City by some persons;

(b) if so, the action taken to prevent the same; and

(c) whether any enquiry conducted into the unauthorised occupations and selling of burial grounds at Ramantapur and Nallavagu?

రెవిన్యూ శాఖ మంత్రి (శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి) —(ఎ) అటువంటి సంఘటనలు ప్రభుత్వ దృష్టికి రాలేదండి.

(బి) ఉత్పన్నము కాదండి.

(సి) స్మశాన వాటికల పై ఆక్రమణలు, విక్రయాలు లేవు కనుక విచారణ ప్రసక్తి లేదండి. రంగారెడ్డి జిల్లాలో నల్లవాగు అను స్థలము లేదు.

శ్రీ బి. బాల్‌రెడ్డి:—అధ్యక్షా, మంత్రిగారు కూడా భాగ్యనగరంలో వుంటారు కాబట్టి వారికి కూడా తెలుసు ఈనాడు హైదరాబాద్‌లో వున్న హిందూ స్మశాన వాటికలను, ముస్లిం స్మశాన వాటికలను కానీ, ఎంతో మంది భూ బకాసురులు ఆక్రమించుకొన్నారు. బొందలగడ్డలన్నిటిని త్రవ్వివేసి ప్లాట్లు చేసి అమ్ముకొంటున్న సంఘటనలు ఎన్నో వున్నాయి. మంత్రిగారు న్యాయవాదిగా వున్నప్పుడు

స్వయంగా చాంద్రాయణగుట్టలో వున్న నల్లవాగు ప్లాను కేసును చేపట్టారు. హిందూ స్మశాన వాటిను ఆక్రమించుకున్న భూ బకాసురుడయిన ఎం. సి. హెచ్., ఎంప్లాయి ఆక్రమించుకొని ఇండ్లు కట్టిన విషయం అందరికి తెలుసు గవర్నమెంటు నుంచి స్టే . చివరకు ఇప్పటికి కూడా అదే విధంగా కొనసాగిస్తున్నాడు. రంగారెడ్డి జిల్లాలోవున్న రామచంద్రపురం గ్రామంలో సర్వే నంబరు 69 పుప్పల్ లో వున్న స్మశాన వాటికను ఆక్రమించుకున్న వున సర్పించి ధ్వంసం చేసి అమ్ముకున్న విషయాన్ని గ్రామ పంచాయతీ సభ్యుడయిన ఎం పంది సర్వేగారు మన కలెక్టర్ గారికి, మంత్రిగారికి విజ్ఞాపన పత్రాన్ని పెట్టుకొన్నారు. కాని దాని గురించి ఇంతవరకు ఏ చర్యా తీసుకోలేదు. పట్టాలు ఇచ్చినది ప్రభుత్వమే స్వయంగా ఒప్పుకుంటున్నది ఆ పట్టాలు స్మశాన వాటిక స్థలంలోనే ఇవ్వవలసిన అవసరం వుందా? చివరకు ఒక హరిజనుని 80 కుంటల దింపుడు స్థలాన్ని కూడా ఆక్రమించుకొన్నారు. అదే గాకుండా నా నియోజక వర్గమైన మెహిదీపట్నంలోవున్న టోలి చౌకి, రేతిబౌలి దగ్గర సర్వే నంబరు 292/1, 292/2, 293/2, 298/2 మరియు 299/2 స్థలాలను ఆక్రమించుకొన్నారు. 1986వ సంవత్సరం నాటికి గుడిమల్కాపురంలో వున్న సర్వే నంబరులో 11 ఎకరాలు వున్నది. అయితే గవర్నమెంట్ 1980వ సంవత్సరం సర్వే చేసినప్పుడు 7 ఎకరాలే వుంది 1986వ సంవత్సరం వచ్చేసరకు ఆ స్థలము 4 ఎకరాలే వుండిపోయింది ఈ రకంగా 11 ఎకరాలున్న భూమి ఇప్పుడు 4 ఎకరాలకు దిగజారిపోయింది అంటే ఇది భూ ఆక్రమణదారులు అమ్ముకుంటున్నది కాదా? నేను ఎం. ఎల్. ఎ., ను అయిన తరువాత ప్రభుత్వానికి ఎన్నిసార్లు విజ్ఞప్తి పత్రం పెట్టుకొన్నా, చివరకు ముఖ్యమంత్రి గారి దగ్గరకు 10 సార్లు పోయి చెప్పినప్పటికి ఫలితం కనపడలేదు. మరి కొండలు గడ్డను కూల్చివేసి పట్టాలు చేసి అమ్ముకొంటున్న ఈ భూ బకాసురులైన ఇంతవరకు ప్రభుత్వం ఎలాంటి చర్య తీసుకొన్నది మంత్రిగారు వివరాలతో సెలవివ్వాలి.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులరెడ్డి:— అన్సర్ టు ఏ-ఏమిటంటే స్మశాన వాటికలలో అమ్మకాలు జరిగినవి సిటీలో బరియల్ గ్రౌండ్స్ లో అమ్మకాలు జరగలేదని చెప్పాము. కాని చంద్రాయణగుట్ట దగ్గర వున్న బరియల్ గ్రౌండ్స్ లో కొంత ఆక్రమణలు వున్నట్లు ప్రభుత్వ దృష్టికి వచ్చింది. మనవిచేస్తున్నాను ఇక రామచంద్రపురంలో దింపుడుకళ్లం సర్వే నంబరు 92. అది మాఫీ ఇనాం. అది హరిజనులకు సంబంధించిన భూమి కాబట్టి వారి స్వాధీనంలో వున్నది. వాళ్లు ఏమి చేసుకున్నను మనం ఏమీ చేయడానికి వీలులేదు. అది స్మశాన వాటిక కాదు దింపుడుకళ్లం మీకందరికి తెలుసు దింపుడు కళ్లం అంటే శవాన్ని అక్కడదించి ఆయన తిరిగి బ్రతికివస్తాడనే నమ్మకంతో చెవిలో పేరుపెట్టి పిలుస్తారు. శవానికి ఆఖరు దింపుడు కళ్లం అంటారు. దింపుడు కళ్లంకు మనం ఏమీ చేయలేము. ఇక పోతే రామచంద్రపురంలోవున్న సర్వే నంబరు 69 ట్యాంక్ బెడ్ ల్యాండ్. ట్యాంక్ బెడ్ ల్యాండ్ క్రింద 49 ఎకరాల ఆయకట్టు వుంటే అంతా ఇండ్లు కట్టివేశారు. 19 ఎకరాలు చిల్లర ట్యాంక్ బెడ్ ల్యాండ్ వుంది. దానిలో ఒక ఎకరం ఇప్పుడే

బరియల్ గ్రౌండుగా వాడుతున్నారు. ఇంకా మూడు ఎకరాలు కూడా బరియల్ గ్రౌండుకు యివ్వాలనుకున్నాము. ధోబీ గాట్ కు రెండు ఎకరాలు యివ్వాలను కొన్నాము. అందువలన అక్కడున్న బరియల్ గ్రౌండును అమ్మిన సంఘటనలు ఏమీ లేవు. సర్వే నంబర్ 681లో ఒక ఎకరం ఇన్ ట్యాంక్ లాండ్ అలాగే వుంది ఇంక మూడు ఎకరాలు కూడా హరిజనులకు అయితే ఏమి, ఇతర కులాల వారికి అయితే ఏమి, బరియల్ గ్రౌండుకు యివ్వాలనే ప్రతిపాదన ప్రభుత్వం దగ్గర వుంది. ధోబీ గాట్ కు రెండు ఎకరాలు ఇస్తాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—బరియల్ గ్రౌండుకు కూడా కులాలవారిగా ఇస్తున్నారా ?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులరెడ్డి:—వీరందరికి కలిపి నాలుగు ఎకరాలని చెప్పాను. విడి, విడిగా చెరి రెండు ఎకరాలని చెప్పకుండా మొత్తం నాలుగు ఎకరాలని చెప్పాను.

శ్రీ ఎ. నరేంద్ర:—అధ్యక్షా, బరియల్ గ్రౌండు అమ్మకం కాలేదు కానీ ఆక్రమణ మాత్రం అయిందని మంత్రిగారు ఒప్పుకున్నారు. కనుక ఆక్రమణ దారులను తొలగించేందుకు ప్రభుత్వం ఏమయినా చర్య తీసుకుంటున్నదా? ముఖ్యంగా పాత పట్టణంలో ఈ రోజు వరకు ఎన్ని ఎకరాల భూమి కబ్జాలో వున్నది? ఆక్రమణ జరిగిందంతా ఎక్కువ భాగం పాత పట్టణంలోనే. అనేకమైన బరియల్ గ్రౌండ్స్ అక్కడ లేకుండా పోయినవి. దానిని కాపాడడానికి మేము కూడా అనేక సార్లు క్రియ చేసి గోడలు కట్టుకోవడం జరిగింది. మంత్రి గారు కూడా ఆ ప్రాంత విషయం గురించి అనేకసార్లు మా డెస్క్ కు వచ్చారు. ఆ బరియల్ గ్రౌండ్స్ ను కట్టి చేందుకు, వాటిని రక్షించేందుకు ఏమయినా ప్రణాళికలు ప్రవేశ పెడతారా?

9-50 a.m. శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—ఒక్క చాంద్రాయణగుట్టలో కొంత వరకు బరియల్ గ్రౌండ్ ఆక్రమణలో వున్నదని విచారణలో ప్రభుత్వ దృష్టికి వచ్చింది. దానిపై ఏమి చర్య తీసుకోవాలో ఆలోచిస్తాం.

శ్రీ బి. బాల్ రెడ్డి:—మెహిదీపట్నంలో సర్వే నెంబర్లతో సహా నేను మనవి చేశాను. దాని విషయంలో మీరు ఏమి చర్య తీసుకున్నారు ?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— అది ప్రశ్నలో లేకపోయినా, ఇప్పుడు గౌరవ సభ్యులు చెప్పారు. దానిపై ఒక రిప్రజెంటేషన్ యిస్తే వెంటనే ఎంక్వయిరీకి ఆర్డర్ చేస్తాము.

శ్రీ పి. జనార్ధనరెడ్డి (ఖైరతాబాద్) :— బంజారాహిల్స్ లో వున్న గ్రేవ్ యార్డులో పెద్ద పెద్ద వారు కాంపౌండ్ వాల్స్ కట్టి స్థలాన్ని ఆక్రమించారు, అది మంత్రిగారి దృష్టికి వచ్చిందా ? వస్తే, ఏమి చర్య తీసుకున్నారు ?

(జవాబు లేదు)

శ్రీ పి. చంద్రశేఖర్ (మహబూబ్‌నగర్):— మంత్రిగారు యీ బరియల్ గ్రౌండ్స్ ఆక్రమించుకొని అమ్మలేదంటున్నారుగాని, రెవిన్యూ రికార్డ్సులో కొన్ని ఎకరాలు బరియల్ గ్రౌండ్ అని నోటిఫై అయివుంటుంది, అలా లేని సైరాన్ భూమి వుంటే, దానిని కూడా కొంత మంది ఆక్రమించుకోవడం జరుగుతున్నది. సైరాన్ భూములు సాధారణంగా ప్రజలు బరియల్ గ్రౌండ్‌గా వాడుతూవుంటారు; అటువంటి భూములను, ఎవరికీ సంబంధం లేదని సైరాన్ అని కొంతమంది అమ్ముకుంటున్నారు, ఇప్పుడు జనార్ధన రెడ్డిగారు చెప్పినట్లుగా బంజారా హిల్స్‌లో, యాక్చువల్‌గా నేను కూడా చూశాను, పోలీసు కేసులు కూడా వున్నవి; కొంత మంది దానిని అమ్ముకున్నారు; ప్లాట్స్ వేసి అమ్ముకుంటున్నారు. అక్కడ ఇళ్లు కడుతున్నారు, గోల్కొండ తహసిల్దారును అడిగితే మొత్తం రికార్డు వస్తుంది, అక్కడక్కడ కొత్తగా క్రియేట్ అయిన బరియల్ గ్రౌండ్స్‌లో, వాటిపై ఎవరి ఖబ్జా వున్నదని అడిగితే మొత్తం రికార్డు వస్తుంది. దీనిపై యింకో రిప్రెజెంటేషన్ అవసరం లేదు. పోలీసు కేసు కూడా ఫైల్ అయినది. ఆ సంగతి నాకు కూడా తెలుసు. గోల్కొండ తహసిల్దారును అడిగితే మొత్తం వివరాలు తెలుస్తాయి.

(జవాబు లేదు)

Short Notice Questions and Answers

Seizure of Bullet Motor Cycle by Vigilence Cell on 21–11–1985

80-A—

SNQ. No. 5934–L: Sri N. Narasimha Reddy:—Will the Chief Minister be plesed to state:

(a) whether it is a fact that Bullet Motor Cycle No. ATU 4423 was seized by the Vigilence Cell on 21–11–1985;

(b) if so, the reasons therefor ?

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్. టి. రామారావు):— (ఎ) ఎ.టి.యు. 4428 నెంబరు బుల్లెట్ మోటార్ సైకిల్‌ను 2-12-1985 తేది రాత్రి 7 గంటల 40 నిముషాల సమయంలో స్వాధీనం చేసుకున్నారు. ప్రశ్నలో పేర్కొన్న విధంగా 21-11-1985 తేదీన కాదు.

(బి) నగర నిఘా విభాగంలో రిజిస్టరైన నేరం 71/85 కేసులో నిందితుడు శ్రీ కమాల్ సింగ్ అనే ఆ వ్యక్తి అరెస్టు కాకుండా తప్పించుకు తిరుగుతుండగా, 2-12-1985 తేదీ రాత్రి 7 గంటల 40 నిముషాల సమయంలో హైదరాబాదులో పురానాపూల్ గాంధి విగ్రహం సమీపంలో నిఘా విభాగం అధికారులు అతనిని వెంటాడారు. ఆయన ఆ మోటార్ సైకిల్‌ను అక్కడ వదిలివేసి పారిపోగా వారు దానిని స్వాధీనం చేసుకున్నారు. ఆ మోటారు సైకిల్‌ను స్వాధీనం చేసుకున్న విషయాన్ని హైదరాబాదు 8 వ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టుకు తెలియజేయడం జరిగింది.

శ్రీ నాయని నరసింహారెడ్డి (ముషీరాబాద్) — అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు చెబుతున్నట్లుగా-యీ బండిని అరెస్టు చేసింది 21-11-85 తేదీన; కాని విజిలెన్స్ వారు తప్పు సమాచారం యిచ్చారు. ఈ మోటారు సైకిల్ రాజ్‌కుమార్ అనే స్టూడెంటుది, అతను ఎ.వి కాలేజీలో (ఈవినింగ్) బి. కాం. చదువుతాడు. ఆ కుర్రవాడి పేరుమీద వుంది యీ బండి. అతను పురానా పూల్ వ్యాయామశాలకు గాను వెళ్లి అక్కడ బండి పెట్టి వ్యాయామం చేసుకునే సమయంలో విజిలెన్స్ వారు వచ్చి యీ బండి తీసికెళ్లారు. ఈ బండికి, విజిలెన్స్ వారు కోరుతున్న వ్యక్తికి ఏ విధమైన సంబంధమూ లేదు. బండి ఎవరి పేరుపై వుంది? ఎవరయితే వ్యక్తిని మీరు అనుమానిస్తున్నారో ఆ వ్యక్తి పేరుపై వుందా? లేనప్పుడు, బండిని సీజ్ చేసే అధికారం విజిలెన్స్ వారికి ఎక్కడవుంది?

శ్రీ ఎన్.టి. రామారావు:— మోటారు సైకిల్ ఎవరిది అయినప్పటికి, నేరానికి వుపయోగించబడిన సంకు గనుక స్వాధీనం చేసుకోబడింది. రాజ్‌కుమార్ గారు హోం మినిస్టరు గారి ద్వారా యీ సైకిల్ నాది, నాకు యిప్పించండి అని కోరడం జరిగింది. కాని అది కోర్టులో ఆ రోజునే అప్పగించబడింది కాబట్టి కోర్టు ద్వారా వారు రిలీజ్ ఆర్డర్ తెచ్చుకుంటే యిప్పించడానికి ఎటువంటి అభ్యంతరమూ వుండదని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ నాయని నరసింహారెడ్డి:— కోర్టుకు మేమెందుకు పోవాలి? కోర్టు ద్వారా వారే యిప్పించాలి ఈ సైకిల్ మోటార్ పైన ఏ విధమైన నేరం చేశారు? సైకిల్ మోటార్ తీసుకుని ఆయన ఏమైనా నేరం చేస్తే చెప్పండి. నేరం చెయ్యకపోతే, సైకిల్ మోటార్ తీసికెళ్ళడానికి వీలులేదు. మీరు అను మానిస్తున్న నేరస్తుడికి, యీ సైకిల్ మోటార్‌కు ఏ విధమైన సంబంధమూ లేదు. కావాలని చిత్రించి పోలీసు వారు చెబుతున్నారు. దీనిపై విచారణచేసి, ఆ కుర్రవాడికి మోటార్ సైకిల్ యిప్పించే ప్రయత్నం చేస్తారా? ఆ విధంగా ఆ కుర్రవాడికి న్యాయం చేకూరుస్తారా?

శ్రీ ఎన్.టి. రామారావు — సైకిల్ మోటార్ ఎవరిదైనప్పటికి. వాడినది ఒక నేరస్థుడు. పారిపోవడానికి ప్రయత్నించి, పోలీసులు వెంటబడితే దానిని అక్కడ వదిలివేసి పారిపోయాడు అది నేరస్థుడి చేత వుపయోగించబడింది కాబట్టి స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఇది నాది, యీ కేసుతో నాకు సంబంధం లేదు అని వారు కోర్టులో వాదించి రిలీజ్ ఆర్డర్ తెచ్చుకుంటే యివ్వడానికి అభ్యంతరం లేదని మనవి చేస్తున్నాను

శ్రీ నాయని నరసింహారెడ్డి — అధ్యక్షా, మీరు న్యాయం చెయ్యాలి ముఖ్యమంత్రిగారు-యిది నేరస్థుడు వుపయోగించినది-అంటున్నారు. నేరస్థుడు యీ సైకిల్ మోటార్‌పై ఏమి నేరం చేశాడు? ఏమీ చెయ్యలేదు. వారికి ఏ వ్యక్తి అవసరంవున్నాడో అతను యీ మోటార్ సైకిల్‌పై పోయినాడు-అని కావాలని కల్పిస్తున్నారు. ఈ మోటార్ సైకిల్ పురానాపూల్‌లో వ్యాయామ శాల ముందు వుంటే తీసికెళ్ళారు, తప్పుడు సమాచారం యిస్తున్నారు పోలీసు వారు కాబట్టి, ముఖ్యమంత్రి గారు పోలీసు వారు (విజిలెన్స్ వారు) యిచ్చిన తప్పుడు రిపోర్టుపై కాకుండా, విచారణచేసి న్యాయం చెయ్యాలి. అక్కడ ఆ

స్టూడెంట్‌ను కావాలని హెరాస్ చేస్తున్నారు, ఆ విద్యార్థిపోయి పోలీసు వారిని అడిగితే—మా అప్పారావు వున్నంతవరకు ఎవరు నన్ను ఏమీ చెయ్యలేరు; మా అప్పారావు ఒక్కరే మమ్మల్ని రక్షిస్తారు, నీ మోటార్ సైకిల్ లేదు, నిన్ను కూడా కేసులో వేస్తామని ఆ విద్యార్థిని బెదరిస్తున్నారు ఇది న్యాయం కాదు, ఒక విద్యార్థిని యీ విధంగా హెరాస్ చెయ్యడం మంచిది కాదు. వారికి న్యాయం చెయ్యమని, వారి సైకిల్ మోటార్ వారికి యిప్పించవలని నేను ముఖ్యమంత్రి గారిని కోరతున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు :—2-12-85 తేదీన ఆ రాత్రి కమాల్‌సింగ్ గులాబ్ సింగ్ ఆ ఇంట్లో వున్నారు. అక్కడ నేరస్థులు తప్పించుకు తిరుగుతున్నారు; సిమెంట్ స్కాండల్ కేసులో అని తెలసి పోలీసులు ఆ ఇంటిపై దాడి చేసినప్పుడు, పోలీసులను చూసి కమాల్‌సింగ్ ఈ మోటార్ సైకిల్ పై పారిపోయాడు. ఈ విధంగా అతను యీ మోటార్ సైకిల్ వుపయోగించినట్లు కనిపిస్తూనేవుంది. ఇంతవరకు అన్యాయం జరగలేదు, కాకపోతే దీనితో నాకేమీ సంబంధం లేదు, నా మోటార్ సైకిల్ నాకు యిప్పించమని వారు కోర్టులో పిటిషన్ దాఖలు చేసుకుని రిలీజ్ ఆర్డర్ తెచ్చుకోమనండి, ఇందులో తప్పేముంది. అల్ రెడీ కేసు పెట్టబడింది, కేసులో యీ మోటర్ సైకిలు సంగతి కూడా వివరించబడి ది. కేసు ఫర్దు మెట్రోపాలిటన్ కోర్టులో వుంది.

మిస్టర్ స్పీకర్ :—ఇందులో, అసలు మోటార్ సైకిల్ ఎక్కడయితే దొరికిందో ఇల్లు కూడా అక్కడనే వుంది; వేరే లేదు. కాబట్టి, అది తీసుకుపోయే సమస్యే లేదు. దీనిలో విజిలెన్స్ వారికి సంబంధం లేదు, అక్రమంగా తీసుకుపోవడం జరిగిందనివారు అంటున్నారు.

శ్రీ ఎన్.టి. రామారావు :—అధికారికంగా వున్న వివరాలు చెప్పాను. కేసులో పొందుపరచబడిన వివరాలు యివి. దీనిలో ఏమైనా పొరపాటు వుంటే, వాకు అన్యాయం జరిగింది, అని వారు కోర్టులో రిప్రజెంట్ చేసుకోవచ్చు, దానికేమీ అభ్యంతరం లేదు.

శ్రీ నాయిని నరసింహారెడ్డి :—కోర్టుకు వారెందుకు పోవాలి? విజిలెన్స్ వారు తప్పు కేసు పెడితే మమ్మల్ని కోర్టుకు పొమ్మనడం ఏమి న్యాయం ? మేము ముఖ్యమంత్రిగారికి రిప్రజెంట్ చేస్తున్నాము, మీరు న్యాయం చెయ్యండి.

మిస్టర్ స్పీకర్ :—కోర్టుకు వెళ్లమనడం, కోర్టు ద్వారా తీసుకోవచ్చునని, అక్రమంగా చేశారనుకుంటే అప్పారావుగారిపై కూడా ప్రొసీడ్ కావచ్చు.

శ్రీ నాయిని నరసింహారెడ్డి :— విజిలెన్స్ వారు తప్పుడు కేసు పెడితే, మమ్మల్ని కోర్టుకు పొమ్మంటున్నారు. మేమెందుకు వెళ్లాలి కోర్టుకు? పోలీసు ఆఫీసర్సు తప్పు చేస్తే వారిని వెనకేసుకొస్తున్నారు. తప్పు చేసిన వారిపై యాక్షన్ తీసుకోమని చెప్పండి. ఒకవేళ ఆ కుర్రవాడికి సంబంధం లేదని తెలితే ఆ పోలీసు ఆఫీసర్సుపై యాక్షన్ తీసుకుంటారా ?

(జవాబులేదు)

10-00 a.m. శ్రీ సి. నర్సిరెడ్డి :— అధ్యక్షా, అసలు ఈ మోటర్ సైకిల్‌ను ఉపయోగించిన నేరస్థుడు ఏమి నేరం చేశాడు, ఈ మోటర్ సైకిల్ పైన ? అది ఏమయినా తెలుసా ? ఈ మోటర్ సైకిల్‌ను ఏ నేరానికి ఉపయోగించాడు ? అది చాలా ముఖ్యం. మోటర్ సైకిల్ ఉపయోగించిన నేరం ఏమిటో ముఖ్యమంత్రి గారు చెబుతారా ?

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, నా సప్లిమెంటరీ చాలా సూటిగా వుంది. నేరస్థుడు ఈ మోటర్ సైకిల్‌ను ఏ నేరానికి ఉపయోగించింది తెలియకపోతే ఎలా ? సమాధానం కావాలి. ఎందువల్ల సీజ్ చేశారో చెబుతారా ?

Sri P Ramachandra Reddy (Sangareddy) :— Under Essential Commodities Act, if vehicle is used, for transporting essential commodities against the rules, it can be seized but not when an offender simply used it. Suppose if an offender travels in an R.T.C. bus, can you seize the bus ? You cannot. So, let there be a clarification whether the vehicle was used in transporting essential commodities.

Mr. Speaker :—Now that the vehicle has been seized rightly or wrongly and deposited in the Court, he can proceed against the officer if he has committed unauthorised seizure.

శ్రీ నాయని నరసింహారెడ్డి :— అధ్యక్షా, నర్సిరెడ్డిగారు అడిగిన దానికి సమాధానం రాలేదు.

శ్రీ సి. నర్సిరెడ్డి :— అధ్యక్షా, ఈ మోటర్ సైకిల్‌ను నేరస్థుడు ఏ నేరం చేయడానికి ఉపయోగించాడో చెప్పాలి. ఇది రిలవెంట్ సప్లిమెంటరీ, అధ్యక్షా.

శ్రీ యన్.టి. రామారావు:—అధ్యక్షా, అరెస్టు వారెంట్ వుండగా, ఒక నేరస్థుడు పోలీస్‌ల వారి నుండి తప్పించుకు పారిపోవడానికి ఉపయోగించిన ఆ యొక్క వాహనాన్ని సిఆర్‌పిసి క్రింద స్వాధీనం చేసుకోవచ్చు. సెక్షన్ 102 క్రింద దాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగింది. కోర్టువారికి దాన్ని అప్పగించడం జరిగింది.

శ్రీ నాయని నరసింహారెడ్డి :—అధ్యక్షా, నా వాహనాన్ని సీజ్‌చేసి 8 మాసాలు అవుతున్నది. 8 మాసాల నుండి కోర్టులో వుంచడం అన్యాయం.

(ఇంటరప్షన్స్)

ముఖ్యమంత్రి గారు అనవసరంగా విద్యార్థి యొక్క మోటర్‌సైకిల్‌ను యిరికించారు.

శ్రీ సి. నర్సిరెడ్డి :—అధ్యక్షా, నా సప్లిమెంటరీ ఏమంటే, యితరుల మోటర్‌సైకిల్‌ను ఎక్కడ నుంచి దొంగ తీసుకొని పారిపోతూ వుంటే సీజ్ చేయడం జరిగింది. ఆ విధంగా ఎలా చేశారు ? ఇందాక రామచంద్రారెడ్డి గారు చెప్పినట్లు బస్‌లో వెడుతూ వుండగా, బస్ ఆగిపోయి, నేరస్థుడు పారిపోయి

పట్లయితే ఆ బస్‌ను సీజ్ చేస్తారా? బయట మా కార్లు వున్నాయి. దొంగ ఎవరో తీసుకొని పారిపోతాడనుకుందాము. ఎక్కడనో వదిలిపెట్టి పారిపోతే వాటిని సీజ్ చేసి మాకు యివ్వకపోతే ఎట్లా?

శ్రీ నాయని నరసింహారెడ్డి :—'యాదగిరి' హెలికాప్టర్‌ను దొంగ ఉపయోగిస్తే. ఆ హెలికాప్టర్‌ను విజిలెన్స్ వారు సీజ్ చేస్తారా?

(ఇంటరప్షన్స్)

ముఖ్యమంత్రిగారి కారును దొంగ, దొంగిలిస్తే దాన్ని సీజ్ చేస్తారా? తప్పు కదా.

MISAPPROPRIATION FUNDS BY DEPUTY EXECUTIVE ENGINEER IRRIGATION, BADVEL

70-B.—

S. N. Q. No. 5935–U:–Sarvasri M. V. Mysoora Reddy, Y. S. Rajasekhar Reddy, G. Pratap Reddy, C. Ramachandraiah, T. Penchalaiah, M. Gopalakrishna, S. Raghurami Reddy, Ch. Ramachandra Rao, G. Butchaiah Chowdary, G. Nagi Reddy and I. S. Raju :—Will the Minister for Major and Medium Irrigation be pleased to state :

(a) whether it is a fact that many allegations were levelled against the Deputy Executive Engineer, Irrigation, Badvel about the misappropriation to a tune of Rs. 40 lakhs;

(b) whether any enquiry conducted duly suspending the officer;

(c) if so, the findings of the enquiry and action taken thereon?

పెద్ద తరహా, మధ్యతరహా నీటిపారుదల శాఖా మంత్రి (శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి) :—(ఎ) అవునండీ, పైకం దుర్వినియోగం చేసి దానికి సంబంధించి బద్వేలు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుపై కొన్ని అభియోగాలు మోపుతూ 1985, ఆగస్టులో ఒక కరపత్రం ప్రచురించడం జరిగింది.

(బి, సి) చెన్నంపల్లి చెరువు గండి పూడ్చే పనికి సంబంధించిన అభియోగాల విషయమై 12-9-1985 తేదీగల మెమో నెం. 818 జి.ఓ.లో సి.సి.ఎ. నియమావళి క్రింద శాఖా పరమైన విచారణకు ఉత్తర్వులు చేయడం జరిగింది. ఇతర అభియోగాలకు సంబంధించి నీటి పారుదల శాఖలోని చీఫ్ టెక్నికల్ ఎగ్జామినరు 1985 అక్టోబరులోను, 1986 మేలోను పనులను తనిఖీ చేశారు. ఈయన చేసిన విచారణ ప్రకారంగా పనులను విభజించడం, నామినేషనుపై యివ్వటానికి సంబంధించి కొన్ని అవకతవకలు ఉన్నాయి. నామినేషనుపై అప్పగించిన పనుల విలువ 1983-84 లో రూ. 2.66 లక్షలు, 1984-85 లో రూ. 2.71 లక్షలు, 1985-86 లో అక్టోబరు 1985 నాటికి రూ. 1.41 లక్షలు. నిధుల దుర్వినియోగానికి సంబంధించిన అభియోగాలు రుజువు కాలేదు. విచారణాధికారి నివేదిక అందిన మీదట చర్య తీసుకోవడం అవుతుంది. మామిడి కాల్వ పనికి సంబంధించి అవినీతి నిరోధక శాఖ డైరెక్టరు సిఫారసు ఆధారంగా

క్రమశిక్షణా చర్యలు ట్రిబ్యునలుకు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుపై అభియోగాలను విచారణకోసం పంపడమయినది

శ్రీ యం. వి. మైసూరారెడ్డి :—అధ్యక్షా, ఈ అధికారి యొక్క అవినీతిని గురించి వ్రాసినట్లయితే చిన్న సైజ్ మహాభారతం అంత అవుతుంది, ఆయన మీద ఆరోపించబడిన అభియోగాలను అన్నిటినీ చదవాలంటే ప్రత్యేకంగా అసెంబ్లీ సమావేశాలు జరిగితే తప్ప చదవడానికి కూడా వీలు లేదు. ఇంతకు ముందు మినిస్టర్‌గారు చెప్పినట్లు ఇన్ని అవినీతి కార్యక్రమాలు చేసి వుంటే ఈ ఉద్యోగిని సస్పెన్షన్‌లో పెట్టకుండా, ఉద్యోగంలో వుంచి విచారణ జరుపాలని చెప్పడంలో ఔచిత్యం ఏమిటి? ఇంతకుముందు ఒకమారు సస్పెండ్ చేసినప్పుడు, తిరిగి రీఇన్‌స్టేట్ కూడా చేశారు అధ్యక్షా, రీఇన్‌స్టేట్ చేయవలసిన అవసరం ఎందుకు ఏర్పడింది? అప్పుడు, మామిడి కాల్వలో కూడా అవకతవకలు చేసిన ఉద్యోగిని రీఇన్‌స్టేట్ చేశారు. రీఇన్‌స్టేట్ చేయవలసిన అవసరం ఎందుకు ఏర్పడింది? తరువాత అగ్రిమెంట్ నంబర్ 468—,80—81 లో యం. 693— లోని ఎల్. యస్. పి. కాల్వ లైనింగ్ 11 0'0 నుండి 12, 20 వరకు, డిసెంబర్ 8 లో 1981 లో అగ్రిమెంట్ చేసుకున్నారు. తరువాత అగ్రిమెంట్ లేదని ఎక్కువ రేట్ ఇచ్చి, పని చేయకుండానే 1984 లో పూర్తి చేసినట్లుగా బిల్లు చేశారు. దీని విషయం కలెక్టర్ గారు దర్యాప్తు కూడా చేశారు. దర్యాప్తులో పని చేయనట్లుగా తేలింది. అట్టి వారిని సస్పెండ్ చేస్తారా? ఈ కార్యక్రమాలు అన్నింట మీదా, ఆయనను సస్పెండ్ చేసిన తరువాత విచారణ జరిపిస్తారా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :—అధ్యక్షా, ఈ ఉద్యోగిని సస్పెండ్ చేసిన తరవాత, ఎందుకు రీఇన్‌స్టేట్ చేయవలసివచ్చిందని గౌరవసభ్యులు అడిగారు. ఏ.సి.బి. రికమెండేషన్స్ ప్రకారం ఈ ఉద్యోగిపైన డిసిప్లినరీ ప్రొసీడింగ్స్ చేయడానికిగాను ట్రిబ్యునల్‌కు పంపించడం జరిగింది. వారు యిప్పుడు చేసినటువంటి అభియోగం ఈ యొక్క పోన మామిళ్ళ కాల్వపనిని కలెక్టర్ గారు తనిఖీ చేయడం జరిగింది. అసలు వర్క్ జరుగలేదని చెప్పారు. ఆ విషయం వారు గతంలో యిచ్చినటువంటి ఎలిగేషన్స్‌లో లేదు. ఇది ప్రభుత్వం నోటీస్‌కు రాలేదు. ఒకవేళ అవినీతికి డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పాల్పడి వుంటే తప్పక ఎంక్వయిరీ జరిపించి చర్య తీసుకోవడానికి, ఎటువంటి అభ్యంతరం లేదు.

శ్రీ యం. వి. మైసూరారెడ్డి :—అధ్యక్షా, అది ప్లానింగ్ బోర్డులో రెయిజ్ చేశాను. అది ప్రభుత్వం దృష్టికి రాలేదంటే ఎలా, అధ్యక్షా. కలెక్టర్ గారు కూడా దర్యాప్తు చేసి పని జరగలేదని చెప్పారు.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :—గత నెల ప్లానింగ్ బోర్డులో జరిగినట్లు తెలిసింది. ఇంతవరకు నా నోటీస్‌కు రాలేదు. ఎంక్వయిరీ చేయించిన విచారణ జరిపిన తరువాత ఒకవేళ డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అవినీతికి పాల్పడినట్లయితే వెంటనే చర్య తీసుకోవడం జరుగుతుంది. ఇంతకు ముందు వచ్చిన ఎలిగేషన్స్ మీద ఎంక్వయిరీ కొరకు ఏ.సి.బి. ని నియమించాము ఆయన

కూడా రిపోర్టు యివ్వడం జరిగింది, డిపార్టుమెంటల్ ఎంక్వయిరీ జరుగుతోంది రెండూ వచ్చిన పిదప యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది.

డాక్టరు యం. వి. మైసూరా రెడ్డి :—అక్కడ పని నగా[ప్రము క ప్లీటు అయినట్లుగా బిల్లు చేసి తరువాత దానిమీద పిటిషను పెట్టారు. పిటిషను పెట్టిన తరువాత పని కంప్లీటు చేశామని చెప్పడానికి ... టాక్టర్లను పెట్టి యింజనీరు స్వంత జేబునుండి డబ్బు పెట్టుకొని ... పని చేయిస్తున్నారని ప్లానింగు బోర్డులో యీ సమస్యను రేజ్ చేశాము. ఆయన ఆ పని ... చేయిస్తున్నారు, ఎంక్వయిరీ జరిగినా న్యాయం జరుగదు ... 24 న ... కలెక్టరు వెళ్ళి దానిని ... చేయాలని చెప్పాము. చెప్పిన తరువాత కలెక్టరు గారికి ఫొటోలు కూడా చూపించడం జరిగింది. అక్కడ పని జరుగుతున్నదని దర్యాప్తులో ... దాని మీద ఏమి యాక్షను తీసుకుంటారు? 10-10 a.m

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :—ఇంతవరకు ఎలిగేషను ... లేదు. ఇప్పుడు సభ దృష్టికి తెస్తున్నారు. తప్పనిసరిగా దానిమీద యాక్షను తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

డాక్టరు వై. ఎస్. రాజశేఖర రెడ్డి :—ఎ. సి. బి. దర్యాప్తులో యీ రామిరెడ్డిగారు తప్పు చేశారని తేలింది. మంత్రిగారు అన్నారు. ఎ.సి.బి. రిపోర్టు వచ్చిన తరువాత ఆయన గారికి వున్న స్పెషల్ ప్రివిలేజ్ ఏమిటి? ఆయనను ఎందుకు సస్పెండు చేయలేరు? మిగిలిన అధికారులు మీ ఎ.సి.బి. రిపోర్టు యిచ్చి ప్రైమాఫెసియా కేసు వుందంటే సస్పెండు చేస్తున్నారు కదా, మరి యీయనకు వున్న స్పెషల్ స్టేటస్ ఏమిటి, స్పెషల్ ప్రొటెక్షను ఏమిటి అని అడుగుతున్నాను. రెండవది ఆ ఛానల్ గురించి మైసూరా రెడ్డిగారు చెప్పారు. లక్ష 80 వేలు అయితే, కొండల్సు యిచ్చినట్టు ... చేస్తున్నారు ... చూపిస్తున్నారు. యాక్చువల్‌గా అక్కడ పని చేసి రైతాంగానికి వాడలా కూడా లేదు. ఎంక్వయిరీ అన్నప్పుడు ఎక్వయిరీ జరిగితే ... బయటపడుతుందని ఆ యింజనీరు అక్కడికి తరలి వచ్చి కాంట్రాక్టర్లను పెట్టుకొని పనులు చేయించడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఎక్వయిరీలో వారి తప్పులు బయట పడకుండా వుండడానికి—దాని గురించి ప్లానింగు బోర్డులో రేజ్ చేస్తే అధ్యక్షులైన మంత్రి రామచంద్రరావుగారు కలెక్టరు గారికి ఆదేశించడం జరిగింది. ఎంక్వయిరీ చేసి, రెండు మూడు సంవత్సరాల క్రితం జరిగిన పనులు యిప్పుడు జరుగుతున్నాయని రిపోర్టు కూడా యివ్వడం జరిగింది. ఇది మంత్రిగారి దృష్టికి వస్తే వెంటనే యాక్షను తీసుకోవాలని కోరుతున్నాను. పోతే కడప జిల్లాలో మామూలుగా కొంత మంది యింజనీర్లు కొంత మంది రాజకీయ నాయకులు కలసి రకరకాల మోసాలు చేయడానికి మొదలుపెట్టారు. ఇది చాలా రోజుల నుండి జరుగుతున్నది.

Mr. Speaker :—It is altogether a different question.

Dr. Y.S. Rajasekhara Reddy :—I am producing a photo-state copy of the letter written by one Legislator. He has written a letter to the Assistant Engineer asking him to send cement for his own building work.

Mr. Speaker :—It is nothing to do with this question.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి :—దీనికి సంబంధించినదే. తమరు తొందర పడుతున్నారు. ఒక యం.ఎల్.ఎ. యీ పర్టిక్యులర్ డిప్యూటి ఎగ్జిక్యూటివ్ యింజనీరు క్రింద పని చేసే అసిస్టెంటు యింజనీరుకు లెటరు వ్రాశారు ఏమని? కాలేజీ బిల్డింగుకు అంటే తమ స్వంత బిల్డింగుకు—నా కాలేజీ బిల్డింగుకు శనివారం నాడు కాంక్రీటు వేయవలసిన అవసరము వుంది, మీరు దయచేసి శుక్రవారం రాత్రి లోపల 200 బస్తాల సిమెంటును పంపించేది ఇంతకుముందు తీసుకున్న సిమెంటు, యీ సిమెంటు మొత్తం అంతా కలిపి వారం రోజుల్లో వెనక్కు యివ్వడానికి ప్రయత్నం చేస్తానని. దానిపైన యిరిగేషను డిపార్టుమెంటు నుండి వచ్చిన సిమెంటును యీ ప్రయివేటు జూనియరు కాలేజీలో లెక్చరరుగా పని చేస్తున్నతను తీసుకున్నట్లుగా సంతకాలు వున్నవి. ఒక రోజు 30, ఒక రోజు 25, ఒక రోజు 5 ఒక రోజు 150, ఒక రోజు 80 యిట్లా తీసుకున్న సంతకాలు వున్నవి కె.వి. రెడ్డి, జూనియరు లెక్చరరు, బద్వేల్.

Mr. Speaker :—Now the question is that an amount of Rs. 40 lakhs has been misappropriated but you are giving particulars for Rs 30 lakhs You are diluting the issue.

డాక్టరు వై.ఎస్. రాజశేఖర రెడ్డి :– మీరు పొరపడుతున్నారు. I am passing on the letter to you Sir. ఈ 40 లక్షల కేసు ఒక్కటే కాదు. అన్ని కలిపితే మహాభారతం వ్రాయవచ్చు. 40 లక్షల కంటే ఎక్కువ అవుతుంది సిమెంటు యిట్లా మిస్సప్రోప్రియేషను చేస్తున్నారని ఫోటోస్టేట్ కాపీస్ చూపిస్తే ప్రభుత్వం కాదనుకుంటే చేయగలిగింది ఏమీ లేదు. Sir, for your perusal, I am passing on this letter to you. దానిలో యివి అన్ని చెప్పి క్రింద వ్రాశారు-ఇట్లు, బి. వీరారెడ్డి, యం.ఎల్.ఎ. బద్వేల్ అని అది తమకు పంపిస్తున్నాను. మామూలు ఎంక్వయిరీలు వేస్తే లాభం లేదు. ఖచ్చితంగా హౌస్ కమిటీని వేసి ఎంక్వయిరీ చేసి మొత్తం కడప జిల్లాలో జరుగుతున్నటువంటి అక్రమాలను అరికట్టడానికి ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను. ఈ పిటిషనును కూడ మీకు పంపిస్తున్నాను.

(పిటిషనును మిగతా కాగితాలను అధ్యక్షుల వారికి పంపించిరి)

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :—గౌరవ సభ్యులు చెప్పినట్టుగా ఆ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ యింజనీరుకు ప్రత్యేకమైనటువంటి స్టేటస్ ఏమీ లేదు. ఎవరైనా అక్రమాలు చేస్తే తగు చర్య తీసుకోవడం జరుగుతుంది. ఎ.సి.బి. వారు యీ డి.ఇ.ఇ. మీద మామిడి కాలవ పని గురించి డిసిప్లినరీ ప్రొసీడింగ్స్ తీసుకోవాలి ట్రిబ్యునల్‌కు పంపించాలని రికమండు చేయడం జరిగింది ట్రిబ్యునల్‌కు పంపించడం జరిగింది వారు డిసిప్లినరీ యాక్షను ఏది తీసుకోవాలంటే అది ప్రభుత్వం అమలు చేస్తుందని మనవి చేస్తున్నాను. రెండవ విషయం కలక్టరు గారిని యినస్ట్రక్ట్ చేశారన్నారు ఒక కాలవ గురించి ఇంతవరకు నా నోటీసుకు రాలేదు దాని గురించి పరిశీలించి వెంటనే తగు చర్య తీసుకోవడం జరుగుతుంది. మూడవ విషయం, యీ ప్రశ్నకు సంబంధం లేదు. వారు మీకు యిచ్చారు

డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి :—దీనికి సంబంధించిందే టోటల్‌గా యీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ యింజనీరుకు సంబంధించిందే- ఈ సభలో వున్న ఒక శాసనసభ్యుడు అడిగితే యీ డి. ఇ. ఇ. దగ్గర వున్న ఒక అసిస్టెంటు యింజనీరు యిచ్చిన సిమెంటుకు సంబంధించి ...

శ్రీ సి. రామచంద్రయ్య :—40 లక్షల మిస్‌అప్రోప్రియేషను అని యిది ఒక్కటే కాదు. ఇంకా చాలా వున్నవి. డీటేల్సు చెప్పాలంటే, వారు చెప్పినట్లుగా మహాభారతం వ్రాయవలసిందే. ఇప్పుడు జరిగిందేమంటే- కంటిన్యూస్‌గా వర్క్సును స్ప్లిటప్ చేసి నామినేషన్స్ మీద యివ్వడం, అట్లా నామినేషన్సు మీద ఎందుకు యివ్వాలి? అంత అర్జంట్ ఫుటింగ్ మీద చేయవలసిన పనులు వున్నవా, ఏమి లేవు. ఈ సందర్భములో గుర్తించవలసింది- అక్కడ కొంత మంది ఎం. ఎల్. ఎ. లు, ట్రెజరీ బెంచెస్‌లో వున్నారు కాంగ్రెస్ బెంచెస్‌లో వున్నవారు. యిద్దరు చేస్తున్నారు- దాని ప్రపోర్షన్‌లో ఆ విధంగా వుంది. It has become the talk of the district. కరప్షన్ చార్జెస్ వున్న ఆఫీసర్సును పూర్తిగా ప్రొటెక్ట్ చేస్తున్నారు. ఎవరైన ఇండిపెండెంట్ ఆఫీసరు వస్తే They are forcing them to protect these people. సభ దృష్టికి తెస్తున్నాను. అటువంటి పరిస్థితులు ఆ జిల్లాలో ఏర్పడి వున్నవి. ప్లానింగు బోర్డు మీటింగులో చెప్పడం జరిగింది. ఇప్పుడు సభ దృష్టికి తీసుకువస్తున్నాను. 17వ తేదీనాడు కొంతమంది యం. ఎల్. ఎ. లు యీ విధంగా జరిగిందని కంప్లెంటు యిస్తే దాని మీద మినిష్టరుగారు ఎంక్వయిరీ ఆర్డరు వేస్తే ఎంక్వయిరీ ఆఫీసరుకు పోకపోగా ఆ కాపీ యిక్కడ వున్న లాబీ ద్వారా కడప చేరింది. ఎంక్వయిరీ ఆఫీసరుకు అక్కడ చేరకముందే, ఏ పని అయితే కంప్లీటు గాకుండా బిల్లు డ్రా చేశారో, ఆ పనిని మొదలు పెట్టారు. ప్రభుత్వ పర్మిషనుతో ఆ పనులు చేస్తున్నారా అంటే లేదు. అక్కడ యం ఎల్ ఎలు, కొంతమంది అడిగితే కాంట్రాక్టర్సు తమ స్వంత కాస్ట్‌తో చేయిస్తున్నారన్నారు. ఇంజనీర్లు, ఆఫీసర్లు నిలబడి చేయిస్తున్నారు ఆ పనిని. అట్లు జరిగిందేమంటే, దాదాపు 11 అడుగుల రివెట్‌మెంటు వేయాలంటే నాలుగైదు అడుగులు వేసి 11 అడుగులకు బిల్లు డ్రా చేశారు. ఆఫీసర్సు యిండిపెండెంట్‌గా వుంటే కోహెర్సివ్ మెజర్స్ ద్వారా, కడపలో వుండడానికి వారికి ఏదైనా వీక్‌నెస్ వుంటే, దానిని ఆసరగా తీసుకొని వారిని థ్రెటెన్ చేసి ఆ పనులు చేయిస్తున్నారు. ఇదొకటే సింగల్ ట్రాన్సాక్షను కాదు. ఇటువంటివి చాలా వున్నవి. మొత్తం సభ దృష్టికి తీసుకురావాలంటే అయిదారు రోజులు పడుతుంది. కాబట్టి మేము మంత్రిగారిని అడిగేది- ఎ. సి. బి. రికమండు చేసిన తరువాత మళ్ళీ రియిన్‌స్టేట్ చేసుకునేంత యిన్‌ఫ్లూయన్స్ యీనాడు ఆఫీసర్లకు వుంటే, అక్కడ న్యాయం ఎట్లా జరుగుతుంది? ఎ. సి. బి. సస్పెండు చేసిన ఆఫీసర్సును రియిన్‌స్టేట్ చేసి ప్రమోషన్సు ఇచ్చిన కేసులు కడపలో వున్నవి. ఇక న్యాయం ఎక్కడ జరుగుతుంది? ఇండిపెండెంట్‌గా వుండే ఆఫీసరును కడప జిల్లాలో వుండనిచ్చే పరిస్థితి లేదు. ఎస్పెషల్లీ యిన్ యిరిగేషను డిపార్టుమెంటు. కలక్టరు ఎంక్వయిరీ చేశారు, రిపోర్టు అక్కడ వుంది, ఎందుకు రాలేదంటే దాని

10-20 a.m. అర్థం తమకు తెలియాలి. ఇప్పుడు సభ దృష్టికి తెస్తున్నాము. ఇక్కడనుండి ఎంక్వయిరీకి ఆర్డరు వేస్తే ఎంక్వయిరీ ఆఫీసరు ఎపాయింటు చేయబడలేదు. ఎంక్వయిరీ ఆఫీసరు అక్కడికి వెళ్ళలేదు. కాని అక్కడేమో వర్కు జరుగుతున్నది. లోకల్‌గా ప్లానింగు బోర్డు చైర్మన్ శ్రీ కరణం రామచంద్రరావుగారు ఎంక్వయిరీ ఆర్డరు చేయమని ఒకటే మీటింగునుంచి ఒత్తిడి, పంచాయితీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు లేచిపోయారు. పోయి రిపోర్టు చేసారు, ప్రెస్‌లో వచ్చింది. ఫోటోలు తీసుకొని వచ్చారు ఇవన్నీ ప్రభుత్వం దృష్టికి తీసుకొనిరావడం జరిగింది కాని ప్రభుత్వం దృష్టికి రాలేదని ఇప్పుడు మంత్రిగారు చెబుతున్నారు. అక్కడ ప్రయిమాఫసే కేసు ఉంటే ఎగ్జిక్యూటివ్ ఇంజనీరును, డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరును వెంటనే సస్పెన్షనులో పెట్టి తరువాత ఫుల్‌ఫ్లెడ్జిడు ఎంక్వయిరీకి ఆర్డరు చేస్తారా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :—అక్రమాలు చేసేవారిని ప్రభుత్వం ప్రోత్సాహించదు. ఎసిబి రికమెండేషన్సు ప్రకారం ఇన్‌స్టిమెంటు చేయడం జరుగుతున్నది. మొదట ఇచ్చిన ఎలిగేషన్సులో వారు చెప్పిన విషయం లేదని మనవిచేసాను. వీలైతే కలెక్టరునుంచి ఆ రిపోర్టు తెప్పించుకొని అక్రమాలు చేసి ఉంటే తగిన యాక్షను తీసుకోబడుతుంది. ఎన్నో ఎలిగేషన్సు ఇచ్చారు. సిబిఐ రిపోర్టు 22-7-86న అందినది మాకు. డిపార్టుమెంటల్ ఎంక్వయిరీ కూడా జరుగుతున్నది. రెండు రిపోర్టులు వచ్చిన తరువాత తగిన చర్య తీసుకోబడుతుంది.

శ్రీ సి. రామచంద్రయ్య :—డిస్ట్రిక్టు మెజిస్ట్రేట్ ఒక ఎంక్వయిరీ ఆర్డరు చేసారు. దానిలో ప్రయిమాఫేసియా కేసు ఉందని తేలింది. డిస్ట్రిక్టు మెజిస్ట్రేట్ మీద ప్రభుత్వానికి నమ్మకం లేదా? ప్రయిమా ఫేసియా కేసు ఉందని తేలింది కనుక వెంటనే వారిమీద యాక్షను తీసుకోవాలని, వారిని వెంటనే సస్పెండు చేయాలని కోరుతున్నాను.

(జవాబు లేదు)

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి :—ఈవేళ ఇదే సభలో కడప జిల్లాలో జరుగుతున్న పనుల గురించి మనం రెండవసారి చర్చిస్తున్నాము. కడప జిల్లాలో జరుగుతున్న పనుల విధానం ఏ విధంగా ఉందో సమగ్ర విచారణ అవసరం ఏ పార్టీ వారికి సంబంధించినవారైనా— వారు ఇన్‌వాల్వు అయి మొత్తం ప్రభుత్వ ధనం దుర్వినియోగం చేయబడుతున్నదనే అభిప్రాయం ప్రజలలో ఉంది. ఈ విషయంలో సమగ్ర విచారణ చేసి స్థానికంగా ఎవరి బంధువులు అయినా — ఏ పార్టీకి చెందిన వారు అయినా ఆ అధికారులనందరినీ ఆ జిల్లా నుంచి ఇతర జిల్లాలకు ట్రాన్స్‌ఫర్ చేస్తారా, లేదా? స్థానికంగా ఉన్నటువంటి అధికారులనందరిని ట్రాన్స్‌ఫర్ చేసి అక్కడ వర్కు సక్రమంగా జరగడానికి చర్యలు తీసుకుంటారా, తీసుకోరా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :—డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరును ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. ఆయన ఇప్పుడు అక్కడ లేరు. కలెక్టరునుంచి రిపోర్టు వచ్చిన తరువాత యాక్షను తీసుకుంటాము.

(ఇంటర్రప్షన్సు)

శ్రీ ఎమ్. గోపాలకృష్ణ :—రాజుపాలెం కాలువ రివెట్‌మెంటు సుమారు 600 మీటర్లు. ఆ పని అయిపోయింది, డబ్బు ఇచ్చివేసారు. దానిమీద కంప్లయింట్సు వెళ్లాయి. ఇప్పుడు వర్కు ప్రారంభించారు. అవి రిపేర్సు. ఆ రిపేర్సుకు ఏమైనా టెండర్లు పిలిచారా? లేకపోతే కాంట్రాక్టరు కాని ఉద్యోగులు కాని వారంతట వారే చేయిస్తున్నారా? కడప జిల్లాలో ఒక ప్రత్యేకమైన అగ్రిమెంటు ఉంది. కె–2 అగ్రిమెంటు అని. దానివల్ల పని అయ్యేలోగా చేసినది పడిపోయినా ఆ కాంట్రాక్టరుకు బాధ్యత లేదు. అసలు అటువంటి అగ్రిమెంటు కడప జిల్లాలో అమలులో ఉందా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :—అగ్రిమెంట్సులో రెండు రకాల అగ్రిమెంట్సు ఉన్నాయి. కె–2 అగ్రిమెంటు అని, ఎల్. ఎస్. అగ్రిమెంటు అని ఉన్నాయి. కె–2 అగ్రిమెంటు ప్రకారం అయితే కాంట్రాక్టరు పని చేసిన తరువాత అతని బాధ్యత ఉండదు. కాని ఇక్కడ ఇర్రెగ్యులారిటీస్ జరిగిన మాట వాస్తవమేనని ముందే మనవి చేసాను. మిస్ అప్రోప్రియేషను జరుగలేదని సి. బి. ఐ. రిపోర్టు ఇచ్చారు. డిపార్ట్‌మెంటల్ ఎంక్వయిరీ కూడా జరుగుతున్నది. ఆ రెండు రిపోర్టులు వచ్చిన తరువాత ఆ ఎలిగేషన్సు పైన చర్య తీసుకోబడుతుంది. సభ్యులు చెప్పినట్లు ప్లానింగు బోర్డులో జరిగినటువంటి చర్చ విషయం కలెక్టరు ద్వారా రిపోర్టు తెప్పించుకొని ఏమైనా అక్రమాలు జరిగినాయని అంటే తప్పకుండా చర్య తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. రామచంద్రయ్య :—డిస్ట్రిక్టు మేజిస్ట్రేట్ రిపోర్టు ఉంది. దానిలో ప్రయిమాఫేసియా కేసు ఉంటే యాక్షను తీసుకుంటామని చెప్పమనండి అధ్యక్షా. మీకు డిస్ట్రిక్టు మేజిస్ట్రేట్ మీద నమ్మకం లేదా? రెండు ఎంక్వయిరీ రిపోర్టులు వచ్చిన తరువాత అంటే సంవత్సరం అయినా రావు.

(జవాబు లేదు)

శ్రీ బి. వీరా రెడ్డి (బద్వేల్) :—అధ్యక్షా, నామీద అభియోగం చేశారు కనుక నేను కొన్ని వివరాలు చెబుతాను. నేను కళాశాలకు సిమెంటు తక్కువ అయితే పి. డబ్ల్యు. డి వారిని కావాలని అడిగింది వాస్తవమే. దానికి సంతకం పెట్టి జాబు వ్రాసిన మాట వాస్తవమే. ఆ సిమెంటు నా స్వంతానికి కాదు. కళాశాల భవన నిర్మాణానికి కొంత సిమెంటు తక్కువ అయితే బదులుగా ఇమ్మని ఆ డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుకు లెటరు వ్రాసాను. ఆ లెటరు మీద వారు బదులు ఇచ్చారు. మరల వారికి ఆ సిమెంటు వాపస్ ఇప్పించాను. ఇందులో దుర్వినియోగం ఏమీ జరుగలేదు. ముట్టినట్లు రశీదు ఇచ్చి మరల తిరిగి ఇచ్చాము. ఈ సంఘటన 3 సంవత్సరాల క్రిందట జరిగింది. ఇందులో మిసెప్రోప్రియేషన్ ఏమీ జరుగ లేదు.

డాక్టర్ వై. ఎస్. రాజశేఖర రెడ్డి :—గవర్నమెంటు సొమ్ము టెంపరరీగా స్వంతానికి వాడుకోవచ్చునని ఈ సభ చెబుతుందా?

(ఇంటర్రప్షన్సు)

మిస్టర్ స్పీకర్ :- ఎవరు చెప్పారు? మంత్రిగారు ఆ విధంగా ఏమీ చెప్పలేదు.

శ్రీ పి. శివారెడ్డి (జమ్మలమడుగు) :— ప్రభుత్వానికి బకాయీలు కట్టకుండా తప్పించుకొని తిరుగుతూ ఉండేవారు నైతికంగా మాట్లాడే అర్హత లేదు.

(ఇంటర్రప్షన్స్)

శ్రీ బి. వీరారెడ్డి :— నేను రాజశేఖర రెడ్డి గారిలాగ ప్రభుత్వం నుంచి ఒక ఫ్యాక్టరీకి డబ్బు తీసుకొని దుర్వినియోగం చేయలేదు.

(ఇంటర్రప్షన్స్)

డాక్టర్ వై. ఎస్. రాజశేఖర రెడ్డి :— అవసరమైతే కాలేజీకి కాని ఇల్లు కట్టుకొనడానికి కాని ప్రభుత్వ డిపార్టుమెంట్సు నుంచి అప్పుగా తీసుకోవచ్చునన్న మాట.

(ఇంటర్రప్షన్స్)

MATTERS UNDER RULE 304.

re :- Lease of tanks, canals, rivers and Reservoirs to the Fishermen Co-operative Societies.

10-30 a.m. శ్రీ ఓ. బుచ్చయ్య చౌదరి :— అధ్యక్షా, మత్స్య కార్మికులు చేపలు పట్టుకొని జీవించడం మీదనే ఆధారపడి ఉన్నారు. వారు అనేక సంవత్సరాలుగా ఫ్రీ లైసెన్సింగ్ పద్ధతి మీద చెరువులు తీసుకుని తమ జీవనభృతి గడుపుకొంటున్నారు. కొల్లేరు మున్నగు 24, 394 డిపార్టుమెంటల్ చెరువులు వున్నాయి. వారు సహజంగా చేపలు వేటాడుకుని జీవితం గడుపుకొంటున్నారు. ఈ నాడు బోగస్ సొసైటీలవారు అక్రమంగా ఈ కార్యక్రమాన్ని నడుపుతున్నారనే కారణాన మత్స్యకార్మికులకు ఉన్న ఈ సౌకర్యాన్ని తీసివేస్తున్నారు. 1982 లో మొత్తం వేలం వేసి ఆదాయం సమీకరించాలని అన్నప్పుడు లక్షలాది మంది మత్స్య కార్మికులకు నష్టం జరుగుతుందని దీనిని వాయిదా వేయడం జరిగింది. 16-6-86 వ లీజ్‌కు ఇచ్చే విషయం ఆపు చేయమని టెలిగ్రాఫిక్ ఆర్డర్స్ వచ్చాయి. ఆ ఆదేశాలు వారికి తీవ్రమైన ఆందోళన కలిగిస్తున్నాయి. వారి ఆందోళనను మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. వేలం వేసి ఆదాయం పెంచాలనే దానికి వారు తమ వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నారు. అందువల్ల వారు తమ హక్కులను కోల్పోతున్నందువల్ల రాష్ట్రంలోని లక్షలాది మంది మత్స్య కార్మికులు తమ జీవనాధారం లేకుండా పోతున్నారు. వారు సీడ్ డెవలప్ చేసుకునే తరుణంలో ఈ టెలిగ్రాఫిక్ ఆర్డర్స్ వచ్చి, చెరువులు ఇవ్వడానికి వీలు లేదని డిపార్టుమెంటల్ అధికారులు చెపుతున్నందువల్ల, సీడ్ డెవలప్ చేసుకోడానికి ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసుకోడానికి వీలులేక

పోయింది. వారు పెద్ద ఊరేగింపుగా అసెంబ్లీకి వచ్చి ఒక మెమో ఇవ్వడం కూడా జరిగింది. ఎక్కడైనా దోపిడి జరుగుతున్నది అనిపిస్తే — ప్రత్యామ్నాయ ఏర్పాటు కల్పించకుండా ఈ విధంగా చేస్తే — మొత్తం దాని మీద ఆధారపడి జీవిస్తున్న ఆ వృత్తిపని వారికి అన్యాయం చేయడం అవుతుంది. వారికిచ్చే లైసెన్సు కూడా నిరుపయోగం అయ్యే పరిస్థితి ఏర్పడింది. ఏ విధంగా చేస్తే ఉపయోగంగా ఉంటుందో ఆలోచించాలి. దానికోసం ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ వి. శ్రీరాములు :— అధ్యక్షా, మన ఆంధ్ర రాష్ట్రంలో కోపరేటివ్ సెక్టార్‌లో 60 ఫిషర్ మెన్ ప్రయిమరీ సొసైటీలు ఉన్నాయి. వాటి క్రింద 102 రిజర్వాయర్సు ఉన్నాయి—వాటిలో 42 తెలంగాణాలోను మిగతావి ఆంధ్ర రాయలసీమ ప్రాంతంలోను ఉన్నాయి. ఇవి గాక చెరువులు కూడా ఉన్నాయి. 1971 రాష్ట్ర ప్రభుత్వం జి. ఓ. నెం. 1764 ను జారీ చేసింది. చేపల కార్మికులకు వారు చేపలు పట్టుకునే చెరువులలో రిజర్వాయర్లలో లైసెన్సు ఫీజు వసూలు చేయకూడదని ఈ జి. ఓ. 1764 లో ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. కాని దురదృష్టవశాత్తు — ప్రభుత్వం ఆర్డర్సు ఇచ్చినా అవి ఫైల్సులో ఉన్నా ఎవరూ అమలు చేయడం లేదు. దాదాపు 60 లక్షల మంది ఫిషర్ మెన్‌ — అట్టడుగున ఉన్న కార్మికులు భవిష్యత్తు గురించి ఆలోచన చేస్తున్నామని చెపుతున్న ఈ ప్రభుత్వం—వారికి లైసెన్సు ఫీజు లేకుండా చేయలేదు. వారు ఆందోళన చేస్తూ, వారం రోజుల క్రితం రాష్ట్రం మొత్తం నుంచి వచ్చి, పెద్ద ఊరేగింపుగా అసెంబ్లీకి వచ్చి మెమోరాండం ఇచ్చారు. ఈ ఫిషర్ మెన్ కోపరేటివ్ సొసైటీలను రద్దు చేయాలని ప్రభుత్వం ఆలోచించడం విచారించవలసిన విషయం, ఖండించవలసిన విషయం. కోపరేటివ్ సెక్టారులో ఫిషర్ మెన్ సొసైటీలే కాదు అనేక వృత్తిపరమైన కోపరేటివ్ సొసైటీలు ఉన్నాయి. కోపరేటివ్ సొసైటీలు రద్దుచేసి, వేలం వేసే పద్ధతి పెడితే మొత్తం కోపరేటివ్ సెక్టారుకే భంగం కలుగుతుంది. మధ్య దళారీలను తీసివేయాలంటే— వేలం పెడితే కూడా ధనవంతులే వచ్చి పాడుకుంటారు తప్ప పేద మత్స్యకారులు రావడానికి అవకాశం లేదు. అవకతవకలు ఉంటే నిర్దిష్టమైన చర్యలు తీసుకోవచ్చు. మత్స్య కార్మికులకు సీడ్ సప్లయ్ చేయడం లేదు—అది కూడా సప్లయ్ చేయాలి. కోపరేటివ్ సొసైటీలు రద్దు చేయకుండా లీజ్‌కు ఇవ్వాలని, వేలం పద్ధతి పెట్టకూడదని కోరుతున్నాను.

مسٹر اسپیکر :- آپ سب لوگ ایک ساتھ اٹھ کھڑے ہونگے تو میں کس طریقہ سے اسمبلی کی کار روائی چلا سکونگا - میں آپ سب سے خواہش کرتا ہوں کہ آپ سب میرے ساتھ تعاون کریں تاکہ کار روائی چلانے میں سہولت ہو -

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :—అధ్యక్షా, ఈ మత్స్యపారిశ్రామికులు మన రాష్ట్రంలో వెనుకబడిన తరగతులలో చాలా ప్రధానమైనటువంటి, 10-40 a.m.
ముఖ్యమైనటువంటి లక్షలాది జన సంఖ్య కలిగిన వర్గం. వీరి వృత్తి ప్రధానంగా

చేపలను పట్టుకొని దానిపై బ్రతకడమే. అయితే ఇటీవల కాలంలో సహకార సంఘాలను పెట్టడంలో వాటిని నిర్వహించడంలో అవకతవకలు జరిగిన మాట వాస్తవమే. కొంతమంది సహకార సంఘాల నాయకులు ఎక్కువ ప్రాంతాలలో లాభాలను సంపాదించుకొనే పద్ధతులను అనుసరించినప్పుడు, రాష్ట్ర ప్రభుత్వం లేక డిపార్టుమెంటల్ వారు యీ సహకార సంఘాలను సక్రమంగా పని చేయించి యే గ్రామం, చెరువులో ఆ గ్రామస్థులనే ఆ వృత్తులకు సంబంధించిన వారందరినీ కలిపి సహకార సంఘాలు పెట్టి వారికి ప్రయోజనం కలిగిస్తే వారు ఆ వృత్తి పైననే బ్రతికేవారు ... వెనుకబడినతనాన్ని, బడుగుతనాన్ని తొలగించ కూడదని, యీనాడు చేప విలువైన వస్తువుగా తయారయి చాలా డబ్బు వచ్చి వారు లాభం పొందుతూ ఉంటే యిప్పుడు ప్రభుత్వం అనుసరించే విధానం చాలా ఆశ్చర్యంగా ఉంది. ఈ తెలుగుదేశం ప్రభుత్వం యీ బిజినెస్ అంతా కూడా, వేలం వేసి ఎక్కువగా లాభాలు ఆర్జించి ప్రభుత్వం బొక్కసంలో వేసి దీనిలో 20 పర్సెంటు మాత్రమే యీ వెల్ ఫేర్ కు ఖర్చు పెడతామని తయారు చేసే యీ పథకం, యిది వారి పొట్ట కొట్టి, వారి వృత్తిని దెబ్బతీసి, వారి ఆదాయాన్ని దెబ్బతీసి, వారికి దారిద్ర్యాన్ని సృష్టించి మరల వారికి 20 పర్సెంటు వెల్ ఫేర్ క్రింద యిచ్చే పద్ధతి యేదైతే ఉందో యే సంక్షేమాన్ని కోరే విధానం ప్రభుత్వం అనుసరించవలసిన విధానం కాదు. ఇది మౌలికంగా తప్పు. ఇది వెనుకబడిన తరగతులకు వ్యతిరేకం. మురళీధర్ కమీషన్ కాని మండలి కమీషన్ కాని వారిచ్చిన రిపోర్టులో యేమన్నారంటే వారి వృత్తులను రక్షించి వారికి ప్రయోజనకరంగా ఉండేటట్లు లాభాలు కల్గించేటట్లు అనుసరించాలని అన్నారు. కాని ప్రభుత్వం వారి వృత్తినే వేలం వేసి తద్వారా డబ్బు సంపాదించి ప్రభుత్వ బొక్కసంలో వేయాలనే పద్ధతిలో దీనిని ఏ ఫ్యూడల్ ప్రభుత్వం, ఏ ప్రజా ప్రభుత్వం అనుసరించినా దానికి వ్యతిరేకంగా పోరాడుతాము. సంక్షేమ రాజ్యం అని వెనుకబడిన తరగతుల సంక్షేమమే ప్రధానమని చెప్పుకొనే ఎన్. టి. రామారావుగారి ప్రభుత్వం యీ విధంగా నిర్ణయం తీసుకోవడం, ఆ ఆర్డర్ లో యీ కోఆపరేటివ్ కార్యక్రమాన్ని యిప్పుడు ఆపివేయడం న్యాయమైన చర్య కాదు. కనుక ప్రభుత్వం యీ ఆర్డరును ఉపసంహరించుకొని సహకార సంఘాలకు ఆ వృత్తిని కేటాయించి వారికి ఇంకా యెక్కువ సహాయం చేసే కార్యక్రమాలకు పూనుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి వి. సరోజ (టెక్కలి) :— మాకు కూడా మాట్లాడటానికి అవకాశం యివ్వాలి.

మిస్టర్ స్పీకర్ :— బి.ఏ.సి. లో నిర్ణయం చేయండి — లేడీ మెంబర్స్ కు యెంత టైము కేటాయించాలంటే అంతా కేటాయిస్తాము.

శ్రీ య. సాంబయ్య (నేరెళ్ల) :- అధ్యక్షా, గత వారంలో దాదాపు ఒక లక్ష మంది మత్స్య పారిశ్రామికులు యీ రాష్ట్ర రాజధానిలో వారి నిరసన

జరిగేటు యిది మంత్రిగారి దృష్టికి వచ్చినట్లు అనేది అందరికీ తెలిసిన విషయమే జి. ఓ. నంబరు 1764 ప్రకారం మూడు సంవత్సరాల లో ఫ్రీ లైసెన్స విధానాన్ని యిదివరకు ప్రభుత్వం అమలు జరుపుతూ వచ్చింది. అదేవిధంగా కరీంనగర్ జిల్లాలోని ఎగువమానేరులో కూడా యీ ఫ్రీ లైసెన్సు పద్ధతి ఉంది. రాజేశ్వరరావుగారు చెప్పినట్లు దీనిని ఆలోచించి నైతే ప్రభుత్వం ఏక పక్షంగా వారికి ఫ్రీ లైసెన్స్ పద్ధతిని అమలుపరుస్తూ కోఆపరేటివ్ ద్వారా లో 100 కిలోమీటర్లు ప్రతి చెరువు కూడా దీనిని ఆ సొసైటీస్ కే యివ్వాలనే పద్ధతి అమలులో ఉన్న సందర్భంలో యీ రెండింటిని తృణీకరించి ప్రస్తుతమే స్వయంగా వేలంవేసి డబ్బు రాబట్టి అందులో 20 పర్సెంటు మాత్రమే వారికి ఖర్చు చేయాలనేది చాలా భిన్నమైన ఉద్దేశ్యం అన్యాయం అయితే యే విధంగా గిరిజన పారిశ్రామికుల గిరిజనులకి పట్టు అనేది యీ కోఆపరేటివ్ సెక్టార్ లో ఉద్దేశించబడిందో అదే విధంగా యీ బోనాఫైడ్ ఫిషర్ మన్ వారి యొక్క వృత్తులపై ప్రతికూల విధాన అమలులో ఉంది. ఈ విధాన ము రఘురామ కమీషన్ రిపోర్టులో వారి వృత్తును పోషించే పద్ధతి ఉండాలని ప్రతిపాదించబడింది. కనుక ప్రభుత్వం యిప్పటికయినా యీ ఓపెన్ ఆక్షన్ పద్ధతిని విస్మరించి యీ ఫ్రీలైసెన్స విధానాన్ని పెట్టి ఒకవేళ యెవరయినా దగా చేసేవారు ఉంటే వారిని ఎలిమినేట్ చేసి, వారి కోటా పద్ధతి కూడా పెట్టి, యీ ఓపెన్ ఆక్షన్ పద్ధతిని తొలగించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ) వి. రాంభూపాల్ చౌదరి (కర్నూలు): అధ్యక్షా, ప్రభుత్వం అన్నీ రద్దు చేస్తూ యీ సొసైటీస్ ను కూడా రద్దుచేసి ఓపెన్ ఆక్షన్ పద్ధతి నిర్ణయించడము చాలా దురదృష్టకరం. ఈ విధంగా ఫిషింగ్ టాంక్స్, రిజర్వాయర్స్ ఆక్షన్ వేసి తద్వారా దాదాపు రూ. 2 కోట్లు ప్రభుత్వం ఆర్జించాలని ఉద్దేశించడము చాలా అన్యాయం. మన రాష్ట్రంలో 100 రిజర్వాయర్స్, 2,500 టాంక్స్ ఉన్నాయి. ఇంతవరకు మన రాష్ట్రములో 40 లక్షల మంది ఫిషర్ మెన్ ఉంటే వారికి మన ప్రభుత్వం సదుపాయం కలిగించవలసిన అవసరం యెంతో ఉంది. మన రాష్ట్రంలో ఫిషర్ మన్ యిల్లిటరేట్స్ అనే విషయాన్ని గమనించాలి. ప్రభుత్వం యే విధమైన సహాయాలు వీరికి ప్రొవైడ్ చేయందనేది ఆలోచిస్తే, 1971 లో 1764 జి ఓ ప్రకారం ప్రభుత్వం దీనిని అమలు చేయాలంటే యీ డిపార్టుమెంటు పట్టించుకోలేదు. ఎంతోమంది ఫిషర్ మన్ కు నష్టం కలిగించే రీతిలో యీ ప్రభుత్వాన్ని వేలం పద్ధతి ద్వారా డబ్బును ఆర్జించే పద్ధతి మంచిది కాదు. దీనివల్ల మిడిల్ మెన్ కు ప్రాధాన్యం ఉంటుంది కాబట్టి ప్రభుత్వం యిప్పటికయినా యీ బోగస్ సొసైటీస్ ను ఎలిమినేట్ చేసి మంచి సొసైటీస్ ను ఐడెంటిఫై చేసి, యీ లీజ్ పద్ధతిని కూడా 3 సంవత్సరముల లీజు యేవరేజ్ గా తీసుకొని ఆ బేసిస్ మీద కన్ ఫరమ్ చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ) ఎం. ఓంకార్ :— అధ్యక్షా, ఎలుకలు ఉన్నాయని యింటికి నిప్పు పెట్టుకోకూడదు కొన్ని సొసైటీస్ లో అక్రమాలు జరిగినాయనే పేరుతో

యీ 40 లక్షల మత్స్య పారిశ్రామికుల యోగక్షేమాల మీద దెబ్బ తీయడము మంచిది కాదు. వాస్తవానికి యిప్పుడే గౌరవ సభ్యులు చెప్పినట్లు ఈ జి. ఓ. నెంబరు 1784, ఫుడ్ అండ్ అగ్రికల్చర్, 1971 నవంబరులో వచ్చింది. దాని ప్రకారం ఫిషర్ మన్‌కు చేపలను పట్టుకొనే హక్కు యివ్వబడింది. అది యెవరి దయాదాక్షిణ్యాల మీద వచ్చింది కాదు. ఈ ఫిషర్ మన్ పోరాటం ద్వారా సాధించుకున్న హక్కు. కాని దేవుడు వరం యిచ్చినా పూజారి దానిని అనుభవించనివ్వడన్న రీతిగా యీ జి. ఓ. ను క్రింది అధికారులు అమలు జరపలేదు. అయినా యీ మత్స్య పారిశ్రామికులు వారియొక్క వృత్తి సంక్షేమ బలం చేత ఆ చేపలను పట్టుకొని వాటిని అనుభవిస్తూ వచ్చినారు. జూన్ నెలలో మరల ఆర్డరు యిచ్చి అవి కూడా వారు పట్టుకోవడానికి వీలులేకుండా వేలం వేసే పద్ధతిని ఆర్డరు చేసినారు. దాని వల్ల వారిపొట్ట మట్టికొట్టడం తప్ప యింకొకటి యేమీ లేదు. ఏ రకమైన విచక్షణ లేకుండా అన్ని రకాల జలాశయాలలో 100 ఎకరములలోపు కాని పైనకాని యిరిగేషన్ డిపార్టుమెంటు క్రింద కాని పంచాయితీ రాజ్ డిపార్టుమెంటు క్రింద కాని ఉన్నచోట యెక్కడెక్కడ మత్స్య పారిశ్రామికులు ఉన్నారో అక్కడ వారు చేపలను పట్టుకొని అమ్ముకొనే అధికారం యివ్వాలి. వారికి అవసరమైన వలలు కాని యితర పనిముట్లకు కాని ఆర్థిక సహాయం చేసి తోడ్పడాలని కోరుతున్నాను. ఏ గ్రామాలలో అయితే—అంటే ఏజెన్సీ ఏరియాలలో మత్స్య కార్మికులు లేరో
10–50 a.m. ఆ గ్రామాలలో అక్కడున్నటువంటి హరిజనులకు, గిరిజనులకు చేపలు పట్టుకుని బ్రతకడానికి అవకాశం కల్పించాలి. ప్రభుత్వము వేలము పెట్టి డబ్బు సంపాదించడము మంచిది కాదు. ఆ పద్ధతిని మార్చుకోవాలని కోరుతున్నాను.

శ్రీ టి.యస్.యల్. నాయకర్:—అధ్యక్షా, ఆంధ్ర రాష్ట్రములో 40 లక్షల మంది మత్స్య కార్మికులు ఉన్నారు, దీని విషయంలో డెలిగేషను వెళ్ళాము. వారు మహాపాత్ర కమీషనరు రిపోర్టు గురించి చెప్పారు. అది తప్పు అని మనవి చేస్తున్నాను. అగ్ని క్షత్రియ, గంగపుత్ర అని నాలుగు రకాలైన మత్స్య కార్మికులు మన ఆంధ్ర రాష్ట్రములో సుమారు 40 లక్షల మంది చేపలు పట్టుకుని బ్రతుకుతున్నారు. వారు జలాశయాలలో చేపలు పట్టుకుని బ్రతుకుతున్నారు. వారు రాజకీయంగా, సాంఘికంగా, ఆర్థికంగా, వెనుకబడి ఉన్నారు. తెలంగాణాలో 102 రిజర్వాయర్సు ఉన్నాయి. అప్పుడు ఉన్న ప్రభుత్వము లెసెన్సింగు విధానము ఇంట్రొడ్యూస్ చేశారు, వారు ఆందోళన చేస్తే లైసెన్సింగు సిస్టము తీసి ఫ్రీగా పట్టుకుని జీవించే విధానము మరల ఇంట్రొడ్యూస్ చేశారు కాని జలాశయాలలో డిపార్టుమెంటు ఏ మాత్రము చేపలు పెంచడం లేదు. కమీషనరు రిపోర్టు బేస్ చేసుకుని మీరు ఈ విధానము తీసుకుని రావడం న్యాయసమ్మతం కాదని మనవి చేస్తున్నాను. లోయరు మానేరు డాములో పట్టుకున్న చేపలలో 50 పర్సెంటు డిపార్టుమెంటుకు అప్పచెప్పాలని యిక్కడ నుంచి ఉత్తర్వులు వెళ్ళాయి. కమీషనరు గారు తప్పు అభిప్రాయం ప్రభుత్వానికి

యిచ్చారని మనవి చేస్తున్నాను. తెలుగు దేశం పార్టీ ప్రణాళికలో మత్స్య కార్మికులకు ఎంతో మేలు చేస్తామని చెప్పారు. పబ్లిక్ ఆక్షను పెడితే మధ్య దళారీలు బాగుపడతారు, మత్స్య కార్మికులు నష్టపడతారని చెప్పి ఆక్షను లేకుండా మధ్య దళారీల బెడద లేకుండా చేస్తామని సహకార సంఘాలు తనిఖీ చేస్తామని మత్స్య కార్మికులకు ఆ విధముగా సహాయం చేస్తామని వారి ప్రణాళికలో చెప్పారు. కాని యిప్పుడు లైసెన్సింగు విధానం ప్రవేశ పెట్టడం వారికి తీరని గొడ్డలి పెట్టులాంటిది. మండల కమీషను రిపోర్టులో మత్స్య కార్మికులు గురించి 79వ పేజీలో ఈ విధంగా వ్రాసారు. 'Fishing ponds, lakes should be leased out to the fishermen community, so that they may make out their livelihood, which is their tradition" అయితే మత్స్యకార్మికుల సొసైటీస్ ఇవ్వకుండా వేటాడే స్కీము ప్రొహిబిట్ చేయడం అనేది రాజ్యాంగ విరుద్ధమని మనవి చేస్తున్నాను. ప్రతిపక్ష సభ్యులు వారిగురించి చెప్పారు. బయట మత్స్యకార్మికులు, బయట ఆందోళనలు జరుపుతున్నారు. దీనిమీద కనీసము రెండు గంటల చర్చ అనుమతించవలసిందిగా కోరుతూ ప్రస్తుతం ఉన్న లీజు ప్రకారం వారు చేపలు పట్టుకునేటట్లు చూడాలని తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

వ్యవసాయ, పశుస వర్ధనశాఖ మంత్రి (శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి): — 1986 జూలై 1వ తేదీ నుండి 1396 ఫసలీ ప్రారంభమైన విషయం నిజమే. 6-12-1962 తేదీగల వ్యవసాయ శాఖ ఎం. ఎస్. నెం. 2811 జి. ఓ. లోని నిబంధనల ప్రకారం గత సంవత్సరంవరకు సహకార సంఘాలకు కౌళ్ళు మంజూరు చేస్తూ ఉండేవారు. చెరువులపై మత్స్యశాఖ ఇచ్చే కౌలు విధానాన్ని సమగ్రంగా సమీక్షించే విషయాన్ని ప్రభుత్వం చేపట్టింది. ఇందుమూలంగా ఉత్పత్తిని పెంచడం, చురుగ్గా, వృత్తిపరంగా చేపలు పట్టే వారికి. అధిక ప్రతిఫలం లభింపచేయడం, వినియోగదారులు ప్రయోజనాలవంటి అన్ని అంశాలను దృష్టిలో ఉంచుకొని ఒక కొత్త విధానాన్ని అనుసరించడానికి వీలు కలుగుతుంది. ఈ విషయంలో ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోవడం పెండింగులో ఉండగా, కౌలు ఖరారు చేయలేదని మత్స్యకారులు ఆందోళన చెందవలసిన వాస్తవ కారణం కనబడటం లేదు ఇప్పుడే ప్రారంభమైన 1396 ఫసలీకోసం చెరువుల్లోని మత్స్య సంపదను విక్రయించే అంతిమ ఉత్తర్వులను త్వరలోనే జారీ చేయడం జరుగుతుంది. గౌరవ సభ్యులు మత్స్యకార్మికులు గురించి చాలా విషయాలు చెప్పారు. మత్స్యకార్మికుల సంక్షేమం గురించి ఈ విధానాన్ని సమీక్షించాలని అనేక రాష్ట్రాల నుంచి అక్కడున్నటువంటి విధానాలు వన్నింటిని తెప్పించి పరిశీలించడం జరుగుతున్నది. కాలువలు, నదులు, లేక్స్ ప్రీ లైసెన్సింగు విధానం ఉండేది. క్రొత్త చెరువులు, క్రొత్త రిజర్వాయర్సు నిర్మాణము చేశారో దానికి ఫ్రీ లైసెన్సింగు విధానం వర్తించదు. జి. ఓ. యింకా ఇష్యూ చేయలేద. జూలై, ఆగస్టు, నెలలో చేపలు పట్టకూడదని రెండు నెలలు బ్యాన్ చేశారు..

(చాలా మంది సభ్యులు లేచారు)

శ్రీ ఎ. నరేంద్ర:—జి. ఓ. లో ఉందండి....

మిస్టర్ స్పీకర్ :—మీ దగ్గర జి. ఓ. ఉంటే నాకు పంపించండి

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :—సమగ్రమైన ఏ నిర్ణయం చేయలేదు...

శ్రీ యం. సాంబయ్య:—లోయరు మానేరు డాములో మత్స్యకార్మికులు పట్టుకున్న చేపలలో 60 పర్సెంటు చేపలు అక్కడ డిపార్టుమెంటు వారికి యివ్వాలని యిక్కడ నుంచి ఉత్తర్వులు వచ్చాయి.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి:—అంతిమ నిర్ణయం యింకా జరుగలేదు. మత్స్య కార్మికుల గురించి ఏవిధంగా చేస్తే బాగుంటుందో ఆలోచిస్తున్నాము. రెంటల్ సిస్టము అవలంబించుదామా, ఆక్షను సిస్టము అవలంబించుదామా అనే విషయాలు యింకా ఆలోచనలో ఉన్నాయి. సైంటిఫిక్ విధానాల ద్వారా ఉత్పత్తిని ఏటాగు పెంచడమా అనే విషయం ఆలోచనలు చేస్తున్నాము. మత్స్యకారుల సంక్షేమం కోసము చెరువులపై మత్స్యశాఖ ఇచ్చే కౌలు విధానాన్ని సమగ్రంగా పరిశీలించే విషయాన్ని ప్రభుత్వం చేపట్టింది. దీని మూలంగా ఉత్పత్తిని పెంచడం, ఎక్కువగా, వృత్తిపరంగా చేపలు పట్టే వారికి అధిక ప్రతిఫలం లభింపచేయడం, వినియోగదారుల ప్రయోజనాల వంటి అన్ని అంశాలను దృష్టిలో ఉంచుకుని ఒక క్రొత్తవిధానాన్ని అనుసరించడానికి వీలు కలుగుతుంది. 1000 కేజీలు ఉత్పత్తి అవుతు ఉంటే దానిని 2000 కేజీలు ఏట్లాగు ఉత్పత్తి చేయగలుగుతామా అనే విషయం ఆలోచనచేసి ఆ సంపదను వారికి అందుబాటులో చేయడానికిగాను క్రొత్త కార్యక్రమము చేపట్టడానికి ఆలోచన చేస్తున్నాము గత 30 సంవత్సరాలు వారి గురించి ఏమీ ఖర్చు పెట్టని విధంగా గత రెండు మూడు సంవత్సరాలలో వారి గురించి సంవత్సరానికి రెండు మూడు కోట్ల చొప్పున ఖర్చు పెట్టడం అనేది చాలా ఆనందంగా ఉంది. 1985-86 సంవత్సరానికి వారి సంక్షేమం గురించి 4 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది ...

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :—మీరు ప్రభుత్వ పాలసీ గురించి చెబుతున్నారా లేక వారి సంక్షేమం గురించి చెబుతున్నారా?

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :—వారి సంక్షేమం గురించి ఈ ప్రభుత్వము ఆ డబ్బును ఉపయోగించాలని ప్రభుత్వము ఆలోచిస్తున్నది. నేచురల్ సోర్సెస్ అయినటువంటి జలాశయాలు, కాలువలు, లేక్స్, రివర్సు, వంటి వాటిలో ఫ్రీ
11-00 a.m. గా వెళ్ళేందుకు విధానం ఉంది అంతేకాకుండా, 20 శాతం తగ్గించాము. ఒక్కడ సొసైటీలుగా వున్న వారికి యివ్వాలని చెప్పాము. మత్స్య కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో వుంచుకొని ఒక క్రొత్త పద్ధతిని పెట్టబోతున్నాము. దానిపై చర్చలు ఇంకనూ జరుగుచున్నాయి కొద్ది రోజుల్లో ఆర్డర్సు ఇస్తాము. ప్రభుత్వ విధానము

కాబట్టి అన్ని విషయాలు చర్చించిన తరువాత ముఖ్యంగా మత్స్యకార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో వుంచుకొని, ఉత్పత్తిని ఎక్కువ చేయాలనే ఉద్దేశముతో, అందరికి అందుబాటులో వుండేటటువంటి కార్యక్రమాన్ని చేపట్టుతున్నామని మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు :—16-6-86 న టెలిగ్రాం ఆర్డర్సు ఇచ్చారు. దాన్ని రద్దు చేస్తారా? ఏ వుద్దేశముతో యిచ్చారు? ఇపుడున్న వ్యవస్థను ఏ విధంగా చేయబోతున్నారు? ఇంకా నిర్ణయం చేయలేదని అన్నారు. అంతా కన్‌ఫ్యూజన్‌లో పెట్టారు. టెలిగ్రాం ఆర్డర్సు విత్‌డ్రా చేస్తారా? పట్టిన చేపలలో 50 శాతం యివ్వాలంటున్నది నిజమేనా?

మిస్టర్ స్పీకర్ :—దేనికి ఆర్డర్సు? జూలై-ఆగస్టు సీజన్‌లో చేపలను పట్టకూడదని ఒక సైంటిఫిక్ నిబంధన వుందని అంటున్నారు.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :—పాత పద్ధతి ప్రకారం ఫ్రీ లైసెన్సింగ్ విధానము యివ్వకూడదని అన్నాము.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం) :—మంత్రిగారు పాత పద్ధతి ప్రకారం ఫ్రీ లైసెన్సింగ్ అమలు చేయమని ముఖ్యంగా అన్సర్ చేశారు. అందువల్లనే ఈ ప్రశ్న ఉత్పన్నమైంది. జలాశయాలకు, లేక్స్‌గాని ఫ్రీ లైసెన్సింగ్ విధానమవుంది. మిగతా వాటికి. మిగతా వాటికే ఈ ఆదేశము జారీ చేశామని అన్నారు. ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లాకు సంబంధించి వట్టి చెరువులు మాత్రం వున్నాయి, జలాశయాలు ఏమీ లేవు. ఎపుడయితే ఆదేశాలు యిచ్చారో, పూర్తిగా ఫ్రీ లైసెన్సింగ్ విధానాన్ని అమలు చేయడం అక్కడున్న అధికారులు మానివేశారు. జూలై మొదటి తేదీ నుండి సీజన్ మొదలు అవుతుంది. ఎపుడు వాళ్ళు చేప పిల్లలను తెచ్చి, చెరువులలో వదలి పెంచుకుంటారు? వచ్చే సంవత్సరములో ఫిషర్ మెన్ వాళ్ళయొక్క జీవనోపాధిని కోల్పోతారని తీవ్ర ఆందోళనతో వున్నారు. అందువల్లనే మా జిల్లా శాసనసభ్యులు కలిసి టెలిగ్రాముల ద్వారా విషయాన్ని తెలిపాము. ఇపుడు ప్రభుత్వము వారు యిచ్చిన టెలిగ్రాఫిక్ ఆర్డర్‌ను రద్దు చేసుకొంటామని మంత్రిగారు ఇపుడు తెలపాలి, దాని వల్ల వాళ్లు చేప పిల్లలను తెచ్చుకొని వెంటనే చెరువులలో వేసి పెంచుకొనే దానికి అవకాశముంటుంది. కనుక వెంటనే ఆ ఆర్డర్‌ను రద్దు చేస్తున్నాట్లుగా ఇపుడే ప్రకటించాలని మనవి చేస్తున్నాను. మిగతా విషయాలు, సభ్యులు చెప్పినట్లుగా పరిశీలనలోకి తీసుకొని, ఎంతో మంది చేతి వృత్తులవారికి ప్రభుత్వము ఎంతో మేలు చేస్తున్నది కాబట్టి, ఈ 40 లక్షల మత్స్య కార్మికులకు కూడా ఉపాధి కల్పించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :—అంతిమ ఆదేశాలు ఇంకా ఏమీ యివ్వలేదు. 2-3 దినాలలో గాని రాదు. అన్ని కన్సిడరేషన్‌లోకి తీసుకొనే ఆర్డర్సు యివ్వబోతున్నాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట) :—16-6-86న ఒక టెలిగ్రాఫిక్ ఆర్డర్సు ఇచ్చారు. దానిని మీ పార్టీ ప్రణాళిక ప్రకారం, సభ్యులు చెప్పిన అభిప్రాయాల ప్రకారం, ఆ ఆర్డర్సును విత్‌డ్రా చేసుకొనట్లు ఫిషర్‌మెన్ల ఉపాధి కొరకు ఆర్డర్సు ఇస్యూ చేస్తారా ?

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :—ఈ విషయాలన్నిటిని దృష్టిలో పెట్టుకొని ఫిషర్‌మెన్ సంక్షేమం కొరకు కొత్త విధానాన్ని అవలంభించబోతున్నాము.

మిష్టర్ స్పీకర్ :—2-3 దినాలలో ఇస్తామని అంటున్నారు కదా.

శ్రీమతి వి. సరోజ :—టెలిగ్రాఫిక్ ఆర్డర్సును విత్‌డ్రా చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఆర్. రాజగోపాల రెడ్డి:— దానికొక రివైజ్డు ఆర్డర్సు 19వ తేదీన యిచ్చారు. రివైజ్డ ఆర్డర్సు కెనాల్స్‌కు, రివర్సుకు, యాన్సువరీస్ ఇవన్నీ ఎక్స్‌క్లూడ్ చేసి, పాత టెలిగ్రాముకు బదులుగా 19వ తేదీన రివైజ్డు ఆర్డర్సు ఇచ్చాము. ఇంతకు ముందు రివర్సును కూడా కలిపినారు. సభ్యులు చెప్పినవన్నీ చర్చించిన తరువాత......

(ఇంటరప్షన్స్)

రివర్సు, కెనాల్స్. లేక్స్, యాస్చువరీస్ ఇవన్నీ ఎక్స్‌క్లూడ్ చేయబడ్డాయి. అవన్నీ ఫ్రీ లైసెన్సింగ్ విధానములో వుంటాయని స్పష్టంగా చెబుతున్నాను కదా. మత్స్యకార్మికుల కష్టసుకాలను దృష్టిలో పెట్టుకొని, సభ్యుల అభిప్రాయాలను కూడా దృష్టియందుంచుకొని, కొత్త విధానాన్ని 2-3 రోజులలో ప్రకటించబోతున్నాము.

మిష్టర్ స్పీకర్ :— 2-3 రోజులలో ఇస్తామని అంటున్నారు కదా.

re: Repair works of High Level Canal in Ananthapur District.

శ్రీ జె. సి. దివాకర రెడ్డి (తాడిపత్రి):— అధ్యక్షా, అనంతపురం జిల్లా గత 50 వత్సరాల నుండి దుర్భిక్షముతో బాధపడుతున్నది. అటువంటి జిల్లాకు ఉన్నటువంటి ఆధారము ఒక హెచ్.ఎల్.సి. తప్ప, ఎలాంటి నీటి సౌకర్యము లేదు. హెచ్.ఎల్.సి. ద్వారా కొంతవరకు పంటలు పండవచ్చు, పండక పోవచ్చు. తాగడానికైనా నీటి అవకాశమున్న హెచ్.ఎల్.సి. ఈనాడు ఎంతో నిర్లక్ష్యము చేయబడుచున్నది. దీనిని ఆలోచించాలని మనవి చేస్తున్నాను. గత 30 సంవత్సరాల నుండి హెచ్.ఎల్.సి. అనంతపురం జిల్లాకు నీరు ఇస్తున్నప్పటికీ ఈనాటి వరకు నీటిని మేము డ్రా చేయవలసినంత ఏనాడు కూడా డ్రా చేయలేదు. అంతే

2500 క్యూసెక్కుల నీరు డ్రా చేయవలసి వుండగా కేవలం 2 వేల క్యూసెక్కుల నీరు మాత్రమే డ్రా చేసేది వుంది అది మా దురదృష్టమో లేక అధికారుల నిర్లక్ష్యమో తెలియకుండా వుంది. ఎప్పుడు డ్రా చేస్తున్నా, మన కెనాల్స్ నీటిని పూర్తి డ్రా చేయటానికి వీలు లేదు. కావలసినంత డ్రా చేయాలంటే బ్రిడ్జెస్ కు అవకాశముండదని అధికారులు అంటున్నారు. కరువులో అధిక మాసంలాగా వుంది, మా పరిస్థితి. ఈ కెనాలు నిర్మాణం 2000 సంవత్సరం నాటికైనా పూర్తి చేస్తామని ప్రభుత్వము అంటున్నది ముఖ్యమంత్రి గారు అంటున్నారు. రామారావుగారు మా జిల్లా నుండి ఎన్నికయ్యారు. కనుక కరువు పోతుందని అనుకొన్నాము. కాని పరిస్థితి చూస్తే 18 సంవత్సరాలు వెనక్కి పోయే ఉద్దేశంగా కనబడుతున్నది. ఈ నాటివరకు కూడా హెచ్.ఎల్.సి లో పూర్తి చేయవలసిన కార్యక్రమాలు సెకండ్ ఫేజ్ ఏమీ చేయలేదు డబ్బులు యిచ్చాము పనులు మంజూరు చేశామని అంటున్నారు కాని పనులు జరగడం లేదు ఏ ఎం.ఎల్.ఎ. ద్వారానో పిటిషన్ తీసుకోవడం పనులు జరగకుండా చేయడం జరుగుచున్నది ఈ రకంగా ఎందుకు చేస్తున్నారో అర్థం కావడంలేదు. అనంతపురం జిల్లాలో ఒక పని కూడా ఇరిగేషన్ వర్క్ ఒకటి కూడా సాగడం లేదు. కోర్టులకు వెళ్లడం స్టే తేవడం, ఎం. ఎల్. ఎ. పిటిషన్ యిచ్చారని చెప్పడం, జరుగవలసిన పనులు జరుగకుండా పోతున్నవి. కొన్ని చోట్ల ఏమి అడ్డంకులు లేకున్నా పనులు జరగడం లేదు. మరి నిధుల కొరత వల్లనో లేక అధికారుల నిర్లక్ష్యమువల్లనో అర్థం కావడం లేదు పరిస్థితి అక్కడ ఈ విధంగా వుంది. అంతేకాదు ఐదు సంవత్సరాలుగా చెబుతున్నారు. ఈ కెనాల్ ఇస్తున్నామని ఉల్లికల్ రిజర్వాయరు ఇస్తున్నాము అని. అది జరగడం లేదు. ప్రభుత్వం దగ్గర కావలసిన నిధులు లేవు ఏమో అని అనుకుంటున్నాము. అందువల్లనే ఆయకట్టు డెవలప్‌మెంటు కాకుండా పోయిందేమో అనుకుంటున్నాము. ఇవ్వవలసిన డబ్బులు ఇవ్వడం లేదు.

Sri K. E. Krishnamurthy :—The repair works were taken up on the T. P. B. H. L. C. main canal and distributaries under Stage-I in Ananthapur district during the closure period of 1986. Twelve numbers of works amounting to Rs 5.2 lakhs were taken up on the High Level Canal for raising the embankments and repairs to lining works. 44 No. of works were taken up costing Rs. 7.3 lakhs on the distributories in May, 1986. All these works are completed by the end of June, 1986 costing Rs. 12 5 lakhs. Under H. L. C Stage II repair works costing Rs. 17.3 lakhs were taken up in Alur Branch Canal, Gooty Branch Canal and Guntakal Branch Canal for strengthening the banks and silt clearance etc., completed before releasing the water into the canal. Water was released in H. L. C. from T. B. Dam on 16-7-1986 at 4-00 P. M. and released on 18-6-1986 at 6-00 P.M. at Andhra Pradesh border. The discharge at Andhra Pradesh

Border on 22-7-1986 is 1544 cusecs. Thus the repairs were taken up and completed well in advance before release of water in H. L. C. Therefore, it is not correct to say that due to not taking up the repair works the ayacut of one lakh acres suffered. There will not be any problem of supply of water to the localised ayacut under the H.L.C. అధ్యక్షా, అంతే కాకుండా గత సంవత్సరం 1985-86లో దాదాపు 85 లక్షల 32 వేల ఖర్చు కూడ దానిపైన ఇచ్చి చేయడం జరిగింది ప్లాన్ ఎక్స్‌పెండిచర్ కూడా 1 1/2 లక్షలు ఖర్చు పెట్టడం జరిగింది. దాదాపు అన్ని డిస్ట్రిబ్యూటరీస్ సకాలంలో రిపేరు చేసి నీరు ఇవ్వడం జరిగిందని మనవి చేస్తున్నాను.

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి: — హై లెవల్ కెనాల్ స్టేజి 1 క్రింద మొత్తం ఆయకట్టు ఎంత? స్టేజి 2 క్రింద మొత్తం ఆయకట్టు ఎంత, పోయిన సంవత్సరం ఈ టోటల్ ఆయకట్టులో ఎన్ని ఎకరాలకు నీరు ఇచ్చారు, ఈ సంవత్సరం ఎన్ని ఎకరాలకు నీరు ఇచ్చారు.

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి:- స్టేజి 1 = 1.14 లక్షల ఎకరాల ఆయకట్టుకి, స్టేజి 2 క్రింద మొత్తం 1.5 లక్షల ఎకరాలకి లాస్టియర్ ఖరీఫ్ సీజనులో నీరు ఇవ్వడం జరిగింది. ఈ సంవత్సరం కూడా వీలైనంత వరకు మొత్తం ఆయకట్టుకి నీరు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తాము.

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి: — ఇది రాంగు ఇన్‌ఫర్మేషన్ బహుశః మంత్రిగారికి తెలిసి ఉండకపోవచ్చు నేను అక్కడి వాడిని కాబట్టి నాకు పెర్సనల్ నాలెడ్జి ఉంది. హైలెవెల్ కెనాల్ స్టేజి 2 పులివెందల బ్రాంచి కెనాల్ ఉంది. దీని క్రింద 60 వేల ఎకరాలకు నీరు ఇవ్వాలి. పోయిన సంవత్సరం 28 వేల ఎకరాల కంటే ఎక్కువ నీరు ఇవ్వలేదు, అది వాస్తవమేనా కాదా? ఒకవేళ ఇవ్వకపోతే ఈ సంవత్సరమైనా 60 వేల ఎకరాలకు ఇస్తారా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి:— పులివెందల బ్రాంచి కెనాల్ క్రింద 60 వేల ఎకరాలు ఉన్నమాట వాస్తవమే. కాని గత సంవత్సరం 28 వేల ఎకరాలకే నీరు ఇచ్చారని సభ్యులు చెబుతున్నారు. డిపార్టుమెంటువారు ఇచ్చిన లెక్కల ప్రకారం దాదాపు 40 వేల ఎకరాలకు నీరు అందించాము. ఈ సంవత్సరం వాటర్ లెవెల్ ఇన్‌క్రీజు అయితే డెవలప్ అయిన 60 వేల ఎకరాలకు నీరు ఇస్తాము.

డా. ఎం.వి. మైసూరారెడ్డి: — హెచ్.ఎల్.సి.కి పూర్తిగా నీరు తీసుకుని పూర్తి ఆయకట్టుకి ఇచ్చారు అనేది వాస్తవం కాదు. ఒకమాటు తుంగభద్ర బోర్డుకి వెళ్లి అడిగితే మేము పూర్తిగా నీరు డ్రా చేసే దానికి వీలు లేదు. పూర్తిగా డ్రా చేస్తే కెనాలు బ్రీచ్ అవుతుంది. దాని కెపాసిటీకి తగ్గ నీరు ఇవ్వలేకపోతున్నాము అని ఎస్.ఇ. అన్నారు. 60 క్యూసెక్కులు నీరు రావలసి ఉంటే అంత రాకుండా ఉంది. కెనాల్ రిపేర్లు సక్రమంగా చేయకపోవడంవల్ల రావడంలేదు, గత

సంవత్సరం రెండు పంటలకు ఇవ్వలేదు. 75 వేల ఎకరాలకు నీరు ఇవ్వలేదు. ఇప్పటికైనా పూర్తి గేజ్ తీసుకువేదానికి వీలుగా కెనాల్ రిపేర్పు చేసే దానికి ఏమైనా ఆలోచిస్తున్నారా? మైలవరం ఆయకట్టుకి కూడా నీరు ఇస్తారా?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :— 15-1-86 లో క్లోజు చేయడం జరిగింది. 15—7—86 కి రిపేర్సు అయి తెరవడం అయింది. రిపేర్సు సక్రమంగానే అయ్యాయి. ఈ సంవత్సరం వీలైనంతవరకు హెచ్.ఎల్.సి.లో ఉన్న ప్రాంతాలకు నీరు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను.

CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE :

re : sanction of Pattas to Harijans and Weaker Sec ion sunder Sreeramsagar Project.

రెవిన్యూ శాఖ మంత్రి (శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి) :— అధ్యక్షా, చీఫ్ ఇంజనీరు సూచించిన విధంగా ప్రధాన కాలువలు, పంపిణీ కాలువలు త్రవ్వ వలసిన మార్గాన్ని నిర్ధారించి, ప్రాజెక్టుల కోసం ఎవరి భూములు అయితే కావలసి ఉన్నాయో వారి క్లెయిములను పరిష్కరించేంతవరకు అమలులో ఉన్న ప్రాజెక్టుల క్రింద కోల్పోయే భూములను కేటాయించడం జరగదు.

కాలువలు త్రవ్వే మార్గము, ఆయకట్టు స్థిరీకరణ పనులు పూర్తి అయిన తరువాత పునరావాసం మొదలైన పనులకు కావలసిన ప్రభుత్వ భూమి పొందిన తరువాత ప్రాజెక్టు క్రింద భూములను సాధారణ కేటాయింపు నియమాల ప్రకారం కేటాయించడమవుతుంది.

పోచంపాడు ప్రాజెక్టు ఆయకట్టు క్రిందకు వచ్చే గ్రామాలలో కాలువల మార్గము, ఆయకట్టు స్థిరీకరణ పనులు పూర్తి అయ్యేవరకు పునరావాస పనులకు ప్రభుత్వానికి అవసరమయ్యే భూములను ఖరారు చేసేంతవరకు మాత్రమే భూమి కేటాయింపుపై నిషేధం కొనసాగుతుందని ఇతర విషయాలతోపాటు ప్రభుత్వం 3—10—78 తేదిగల రెవెన్యూ శాఖ ఎంఎస్ నెం. 8·8 జి.ఓ.లో ఉత్తర్వులు జారీ చేసింది.

భూమి శిస్తు కమీషనరు, శ్రీరాంసాగరు, ప్రాజెక్టు స్పెషల్ కలెక్టరు, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీరు చేసిన సిఫారసులపై నిజామాబాదు జిల్లాలోని 10 గ్రామాలు, కరీంనగర్ జిల్లాలోని 187 గ్రామాలలో ప్రభుత్వ భూముల కేటాయింపుపై ఉన్న నిషేధాన్ని తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ ఉత్తర్వులు 4—9—79 తేదీ గల రెవెన్యూ శాఖ ఎం.ఎస్. నెం. 1111 జి.ఓ. 1—10—80 తేదిగల రెవెన్యూ శాఖ ఎం.ఎస్. నెం. 4557 జి.ఓ. 8-2-82 తేదీ గల రెవెన్యూ శాఖ ఎంఎస్ నెం. 187 జి.ఓ.లలో జారీ అయ్యాయి.

అయితే, పోచంపాడు ప్రాజెక్టు అధికార వర్గం సేకరించాలనుకుంటున్న భూములను ప్రభుత్వ భూములను కేటాయించే ముందు పరిశీలనకు తీసుకోకూడదు.

ఆయా జిల్లాల కలెక్టర్లు, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు స్పెషల్ కలెక్టరు, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీరు నుండి భూమి విసు సమీపనాల ద్వారా ప్రతిపాదనలు అందినప్పుడు, నిషేధాన్ని ఇంకా ఎత్తివేయాల్సిన అవసరం వున్నట్లయితే ఆ విషయాన్ని పరిశీలించడం జరుగుతుంది.

11-20 a.m. శ్రీ డి. చినమల్లయ్య :— శ్రీరామసాగర్ ప్రాజెక్టు క్రింద హరిజనులకు, యితర వీకర్ సెక్షన్స్‌కు భూములకు పట్టాలు యివ్వడం విషయంలో మంత్రిగారు చెప్పారు. ఈ మధ్య ప్రభుత్వ భూములకు పట్టాలు యివ్వడానికి మన ప్రభుత్వం అనుమతి యిచ్చింది. అయినా శ్రీరామసాగర్ క్రింద ఉన్న భూముల విషయంలో హరిజనులకు వీకర్ సెక్షన్స్‌కు చెందిన రైతులకు ప్రభుత్వం యింతవరకూ పట్టాలు యివ్వలేదు. పూర్తయిపోయిన ప్రాజెక్టు క్రింద ఉన్న భూములకు పట్టాలు యివ్వవచ్చునని ప్రభుత్వం అనుమతి యిచ్చినా అధికారులు మాత్రం పట్టాలు యివ్వడంలేదు. కాబట్టి నిజంగా భూములు సేద్యం చేసుకుంటున్న హరిజన, వీకర్ సెక్షన్ రైతులకు పట్టాలు యిచ్చే కార్యక్రమం ప్రభుత్వం వెంటనే చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :— ప్రాజెక్టుకు అవసరమైన కాలవలు త్రవ్వడానికి, రిహాబిలిటేషన్ కొరకు అవసరమైన భూములు పోను మిగతా ప్రభుత్వ భూములను పంచే కార్యక్రమం త్వరలోనే తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

re: Attack of whitefly on Cotton in Guntur, Prakasam and Khammam Districts etc

వ్యవసాయ, పశు సంవర్థన శాఖామంత్రి (శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి):— అధ్యక్షా, 1985-86 సంవత్సరంలో గుంటూరు, ప్రకాశం, ఖమ్మం జిల్లాలలో వరుసగా 1.6 లక్షల, 0.8 లక్షల 0.08 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో ప్రత్తి పంటను పండించడమైంది. పై జిల్లాలలో పొడుగు పింజ రకాలు, ఎం.సి.యు.5 డిసిహెచ్-32, జెకెహెచ్ వై-1, ఎల్ పి ఎస్-141 ముఖ్యంగా పండించారు. దాదాపు అన్ని రకాల ప్రత్తి పంటకు తెల్ల దోమ సోకింది. రాష్ట్రంలో గుంటూరు ప్రకాశం జిల్లాలలో మాత్రమే ప్రత్తి పంటకు తెల్లదోమ పెద్ద ఎత్తున సోకిన సంఘటనలు మొట్టమొదట 1984 నవంబరు నెలలో గమనించడమైనది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1984-85 లో ప్రత్తి పంట క్రింద 5.29 లక్షల హెక్టార్లు పండించగా దాదాపు 1.25 లక్షల హెక్టార్ల ప్రత్తి పంటకు తెల్ల దోమ సోకింది. 1985-86 లో రాష్ట్రంలో వేసిన 6 లక్షల హెక్టార్ల ప్రత్తి పంటలో 2.5 లక్షల హెక్టార్ల పంటకు తెల్లదోమ తెగులు సోకింది

1985 అగస్టు, సెప్టెంబరు నెలలలో అనావృష్టి వలన, 1985 ఖరీఫు సంవత్సరంలో వర్షాకాలం ప్రారంభంలో వేసిన ప్రత్తి పంటకు కావలసినంత తేమ లేని కారణంగా తీవ్ర నష్టానికి గురిఅయింది గుంటూరు, ప్రకాశం జిల్లాలలో మాత్రమే ప్రత్తి పంట ఉత్పత్తిలో దాదాపు 42 శాతం నుండి 50 శాతం వరకు నష్టం వాటిల్లగా 1985-86 లో దాదాపు 30 శాతం మేరకు ప్రత్తి పంటకు నష్టం వాటిల్లినట్లు అంచనా వేశారు.

సగటున పంట ఎకరా ఒక్కింటికి 10 క్వింటాళ్ళ దిగుబడి రావలసివుండగా తెల్లదోమ సోకిన ప్రాంతాలలో ఎకరా ఒక్కింటికి 3 నుండి 4 క్వింటాళ్ళు మాత్రమే దిగుబడి వచ్చినట్లు తెలిసింది. ఈ విధంగా రైతులు ఆర్థికంగా చితికి పోయారు. పంట పెట్టుబడి మీద దిగుబడి చాల తగ్గిపోయింది. ఆ విధంగా తెల్లదోమకు గురఐయిన ప్రత్తికి నాణ్యత తగ్గిపోయింది.

పై పరిస్థితుల దృష్ట్యా, రైతులకు సహాయపడేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ క్రింది చర్యలు తీసుకుంది:-

1. పై జిల్లాలలో రైతుల వద్ద మిగిలిపోయిన ప్రత్తిని కొనుగోలు చేయ వలసిందిగా మార్క్‌ఫెడ్‌ను ఆదేశించడమయింది. మార్క్‌ఫెడ్ రూ. 8.9 కోట్ల విలువగల సగటు నాణ్యతగల 88,000 బేళ్ళతోపాటు రూ. 2.65 కోట్లు విలువగల పాడయిన 12,000 బేళ్ళ ప్రత్తిని కూడ కొనుగోలు చేసింది.

2. కేంద్ర ప్రభుత్వానికి పదే పదే చేసిన విజ్ఞప్తులను పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రత్తిని కొనుగోలు చేయవలసినదిగా భారత ప్రత్తి సంస్థను కోరడమయింది. భారత ప్రత్తి సంస్థ రూ. 75 కోట్లు విలువగల 8 లక్షల బేళ్ళను కొనుగోలు చేసింది.

3. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం గుంటూరులో ప్రత్తిపంటకు సోకిన తెల్లదోమ గురించి ప్రత్యేక గోష్ఠిని నిర్వహించింది. రైతుల ప్రయోజనార్థం అంతర్ పంటల, ప్రత్యామ్నాయ పంటల విధానం, చీడపీడలకు తట్టుకునే రకాలను ఉపయోగించడం వంటి సాంకేతిక సిఫారుసులను చేయడమయింది. ఈ విధంగా, నష్టపోయిన రైతులను ఆదుకొనేందుకు ప్రభుత్వం సాధ్యమయిన చర్యలన్నింటిని తీసుకుంది.

4. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయంతో సంప్రదించి తెల్లదోమ బెడదను అరికట్టడానికి సమగ్ర సస్య రక్షణా ప్రణాళికను రూపొందిస్తున్నారు. ఈ ప్రణాళిక క్రింద పురుగు మందులను సకాలంలో సరఫరా చేయాలని, సకాలంలో వాటిని వినియోగించాలని సలహా ఇవ్వడమవుతుంది. పంట మార్పిడి పద్ధతులను కూడ అనుసరించాలని సలహా ఇవ్వడం జరుగుతుంది. అందుమూలంగా ప్రత్తి వేసే రైతులు తమ ప్రత్తిపంట విస్తీర్ణాన్ని తగ్గించుకోవడానికి, సోయాబిన్,

వేరుశనగ, అపరాలు, నువ్వులు మున్నగు ఇతర ప్రతిఫలదాయకమయిన పంటలను చేయడానికి వీలు కలుగుతుంది.

రైతులకు సకాలంలో రుణాలను ఇచ్చేందుకు వీలుగా తగు చర్యలు తీసుకోవలసిందిగా పరపతి సంస్థలను కోరడం జరుగుతుంది.

5. సమగ్ర భీమా పథకం క్రింద ప్రత్తి పంటను కూడ తీసుకురావడానికి రాష్ట్రప్రభుత్వం కృషి చేస్తున్నది.

ఈ ప్రత్తి పంటను రైతులనుంచి కొనుగోలు చేయడం విషయంలో కేంద్ర మంత్రి ఖూటాసింగ్ గారు ఒక ప్రకటన చేశారు. అందువల్ల ఆయనతో కూడా యీ విషయంలో చర్చించడానికి ప్రయత్నాలు చేస్తున్నాము. అంతేకాకుండా పంటలకు ఏమైనా రోగాలు వచ్చినపుడు క్రిమిసంహారక మందులు వాడడంలో రైతులకు ట్రయినింగు కార్యక్రమాలు కూడా నిర్వహించడం జరుగుతోంది.

శ్రీ బి. వెంకటేశ్వరరావు :— మంత్రిగారి స్టేటుమెంటులో గుంటూరు, ప్రకాశం, ఖమ్మం జిల్లాలలో ప్రత్తి పంట తెల్ల దోమకాటు సోకిన విషయంలో తీసుకున్న చర్యలు విషయం చెప్పారు. కాని ప్రభుత్వం వారు యీ మూడు జిల్లాలలో కూడా తెల్లదోమకాటు విషయంలో నామమాత్రపు చర్యలు మాత్రమే తీసుకున్నారు. ఈ తెల్ల దోమకాటు పంటలకు గుంటూరు జిల్లాలో ఎక్కువగా ప్రత్తి పంటకు రావడంవల్ల సుమారు 70 కోట్ల రూపాయలవరకూ నష్టంవచ్చింది. మంత్రిగారి సమాధానంలో యీ గుంటూరు, ప్రకాశం, ఖమ్మం జిల్లాలలో కేవలం 30 శాతం నష్టమని తప్పుడు సమాచారం యిస్తున్నారు. తరువాత ఎకరానికి 3, 4 క్వింటాళ్ళ ప్రత్తి దిగుబడి ఉందన్నారు. కాని ఎకరానికి 1, 2 క్వింటాళ్ళకంటే ఎక్కువ దిగుబడి రాలేదు.

శ్రీ ఆర్. రాజగోపాల్ రెడ్డి :—నేను చెప్పింది యావరేజ్ గా తీసుకొని కాని జిల్లాకు వేరుగా చెప్పలేదు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:— ఈ తెల్లదోమకాటు విషయంలో వ్యవసాయ శాఖ వారు ఒక సెమినార్ ను కూడా నిర్వహించారు. డిపార్టుమెంటువారు అయితే దీనిమీద ఆలోచనలు చేస్తున్నారు. పంటలకు వ్యాధి వచ్చినపుడు వెంటనే చర్యలు తీసుకోవాలి గాని ఎపుడో ఏదో చర్యలు తీసుకుంటామంటే యీ ప్రభుత్వం ప్రత్తిపంట వేసే రైతుల విషయంలో బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నట్లు కనపడుతున్నది. ఈ రైతులకు సహాయం చేసే విషయంలో ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటున్నది? ఒక్క ప్రకాశం జిల్లాలోనే ఈ తెల్ల దోమకాటువల్ల ప్రత్తిపంటకు కొన్ని కోట్ల రూపాయలు నష్టం వచ్చింది. సి.సి.ఐ. వారు కూడా స్థానికంగా వుండే ప్రత్తి వ్యాపారస్థుల వద్దనుంచి నాణ్యత వుండే ప్రత్తి కి కూడా దానికి మద్దతుధర ప్రకటించలేదని సరుకు కొనడం లేదు. రైతులు చాలా నష్టపోయారు కాబట్టి యిపుడైనా ప్రభుత్వం యీ రైతులకు

నష్టపరిహారం క్రింద కంటెన్జెన్సీ ఫండ్ క్రింద కొంత మొత్తం మార్క్‌ఫెడ్ వారి వద్ద ఏర్పాటుచేసి యీ ప్రత్తిని కొనుగోలు చేసే విషయం పరిశీలిస్తారా? ప్రత్యేకంగా గుంటూరు, ప్రకాశం జిల్లాలలో యీ దోమకాటువల రైతులు నష్టపోయారు కాబట్టి రైతులకు సహాయం అందిస్తారా? జూలై నెలలో ఈ దోమకాటుకు చర్యలు తీసుకోవడంతో రైతులు నష్టపోయారు. మార్క్‌ఫెడ్ బాకీల విషయంలో రైతులకు వినులుబాటు కలిగిస్తారా?

శ్రీ ఆర్. రాజగోపాల్ రెడ్డి :—మేము చర్యలు తీసుకున్నది జూలై నెలలోనే కాదు. అంతకుముందుగానే యీ వ్యాధి నివారణ చర్యలు తీసుకున్నాము. రైతులకు ట్రయినింగు కూడా యిస్తున్నాము. ఇక మార్క్‌ఫెడ్ బాకీలు విషయం ఆలోచన చేస్తాము, మార్క్‌ఫెడ్ వారు మార్కెటులోకి రావడంలేదని సభ్యులు చెబుతున్నారు. క్వాలిటీ తక్కువ ఉన్నా, ఎక్కువ ఉన్నా 11,000 టన్నుల ప్రత్తిని కొన్నామని మార్క్‌ఫెడ్ వారు అంటున్నారు. తరువాత కరువువల్ల ధరలు పడిపోయిన ప్రాంతాలు రాష్ట్రంలో చాలా ఉన్నాయి. ప్రాంతంలో ఎంత పంట నష్టం జరిగిందనేది తెలుసుకోవడానికి ఆ జిల్లాల సభ్యులందరినీ పిలిపించి వారి సలహాలు తీసుకొని వాటిమీద చర్యలు ఏ విధంగా తీసుకోవాలనేది ఆలోచన చేస్తాము. 11-30 a. m

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— అధ్యక్షా, ఇప్పుడు, ప్రత్తి ఎకరానికి మూడు, నాలుగు క్వింటాళ్లు పండిందని చెప్పారు. అసలు రెండు క్వింటాళ్ల కంటే ఎక్కువ పండలేదు. 1, 2 క్వింటాల్లు పండితే, ఎవరేజిగా 3, 4 క్వింటాల్లు పండిందన్నారు. నాలుగు కంటే ఎక్కువ పండితేనే తప్ప ఏవరేజ్ నాలుగు అవుతుంది కాని చాలాభాగం.....

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి:--అర్థంలేని మాటపై వాదన చేస్తే ఎట్లాగండి? మొత్తం పైన భారీ నష్టం జరిగిందని ప్రభుత్వం అంగీకరించింది. దానిపై వాదన ఎందుకు? ఈ నష్టాలను భరించడానికి ఏమి చేయాలన్నది ఆలోచించాలి. మీ ప్రభుత్వాలు పాలించే రాష్ట్రాలలో, అక్కడ ఏదైనా విధానాన్ని అవలంభిస్తే అవి నచ్చచెప్పితే తప్పకుండా, స్వీకరిస్తాము. ప్రతి పంటలో రెండు మూడు క్వింటాల్లు విధానం అయినా సరే ...

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— దయచేసి వెళ్లి చూసి రండి? మా ప్రభుత్వాలు పాలించే రాష్ట్రాలను చూసిరండి. చెప్పేది వినకుండా మీరు మాట్లాడితే ఎట్లా?

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి:—మీ అందరి సలహాలు తీసుకుంటాము, మీ అభిప్రాయాలు, అన్ని రాష్ట్రాల్లో ఉన్న అనుభవాలు, అక్కడ ఉండే విధానాలు సమగ్రంగా పరిశీలించి ఏదైనా విధానాన్ని రూపొందించడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ ఎన్. రాఘువరెడ్డి:—నేను చదువుకునే కాలంలో ఒక పంతులు ఉండేవారు. ఆ పంతులు కొట్టడానికి అయనే మా రెండు తొడలు బిగ్గరగా పట్టుకుని మన ఏడ్పు వినరాకుండా అయనే మొత్తుకునేవాడు.

(ఇంటర్షన్)

Mr. Speaker:— Now the House stands adjourned for fifteen minutes for tea break.

(The House then adjourned at 11-32 a.m. for tea).

(The House re-assembled at 12 noon)

(Mr. Speaker in the Chair)

12-00 noon

శ్రీ కె రామచంద్రారెడ్డి – అధ్యక్షా, టీ బ్రేక్ అని అజెండాలో వస్తున్నది అసెంబ్లీ నుంచి ఏర్పాటు చేస్తారా, లీడర్ ఆఫ్ ది హౌస్ ఏర్పాటు చేస్తున్నారా?

మిస్టర్ స్పీకర్:—ఎవరిది వారే భరించాలి.

శ్రీ కె రామచంద్రారెడ్డి:—దాని కొరకు బ్రేక్ అక్కర లేదు. ఎవరి డబ్బు వారే పెట్టుకుంటారు. స్పీకర్ గారు అరేంజ్ చేస్తే బాగుంటుంది.

Mr. Speaker:—If you want, I will do it from to-morrow onwards.

(Laughter)

PAPERS LAID ON THE TABLE :

Mr. Speaker:—All the papers that are to be laid on the Table of the House are deemed to have been laid.

The following papers were laid on the Table :

Orders annulling the orders of the A. P. Administrative Tribunal.

Copies of the orders issued in G. O. Ms. No. 496, Revenue (U) Department, dt. 5–5–1986 and G. O. Ms. No. 696, Revenue, dt. 19–6–1986 annulling the orders of the Andhra Pradesh Administrative Tribunal as required under clause (6) of art. 371–D of the Constitution of India.

Copy of the order issued in G. O. Ms. No. 291, Education, dated 3–7–1986 annulling the orders of the Andhra Pradesh Administrative Tribunal as required under clause (6) of Art. 371-D of the Constitution of India.

Amendment to the A. P. Entertainments Tax Rules 1939.

Copy of the amendment to the Andhra Pradesh Entertainments Tax Rules, 1939 issued in G. O. Ms. No. 755, Revenue, dated 30-6-1986 and published in the Rules Supplement to Part-I Extraordinary of the Andhra Pradesh Gazette dt 1st July, 1986 as required under sub-section (6) of section 16 of the Andhra Pradesh Entertainments Tax Act, 1939.

Orders annulling the orders of the A.P. Administrative Tribunal.

Copies of the orders issued in G. O. Ms. No. 653, Revenue, dated 9-6-1986 and G. O. Ms. No. 668, Revenue, dated 12-6-1986 annulling the orders of the Andhra Pradesh Administrative Tribunal, as required under clause (6) of Art. 371-D of the Constitution of India.

Amendment to the A. P. Indian Liquor (Storage in Bond) Rules, 1969.

Copy of the amendment issued to the Andhra Pradesh Indian Liquor (Storage of Bond) Rules, 1969 issued in G. O. Ms No. 363, Revenue (E), dt. 3rd April, 1986 and published in Rules Supplement to Part-II of the Andhra Pradesh Gazette dt. 22-5-1986 as required under sub-section (4) of section 72 of the Andhra Pradesh Excise Act, 1968.

Andhra Pradesh Narcotic Drugs and Psychotropic Substances Rules, 1986.

Copy of the Andhra Pradesh Narcotic Drugs and Psychotropic Substances Rules, 1986 issued in G. O. Ms No. 186, Revenue (E), dt. 14-2-1986 and published in Rules Supplement to Part-I Extraordinary of the Andhra Pradesh Gazette dt. 27-3-1986, as required under sub-section (4) of section 72 of the Andhra Pradesh Excise Act, 1968.

Director of Technical Education and Director of Employement and Training Authorised as competent authority to perform the functions under the A.P. Education Act, 1982.

Copy of the notification issued in G.O. Ms No. 16, LEN & TE, dt 16-1-1986 as required under sub-section (3) of section 99 of the Andhra Pradesh Education Act, 1982.

Dissolution and re-constitution of Eluru Municipal Council.

Copy of the notification dissolving and re-constituting the Eluru Municipal Council, Eluru issued in G.O. Ms. No. 189, HMA & UD (MA), dt. 9-4-1986 and published in Part-I Extraordinary of the Andhra Pradesh Gazette dt. 9-4-1986 as required under sub-section (1) of section 62 of the Andhra Pradesh Municipalities Act, 1965.

GOVERNMENT BILLS

THE ANDHRA PRADESH MANDAL PRAJA PARISHADS ZILLA PRAJA PARISHADS AND ZILLA PRANALIKA ABHIVRUDI MANDALS BILLS, 1986

Minister for Panchayatiraj and Rural Development (Sri K. Ramachandra Rao):—Sir, I beg to move :

"That leave be granted to introduce the Andhra Pradesh Mandal Praja Parishads, Zilla Praja Parishads and Zilla Pranalika Abhivrudhi Mandals Bill, 1986"

Mr. Speaker :—Motion moved.

The question is :

"That leave be granted to introduce the Andhra Pradesh Mandal Praja Parishads, Zilla Praja Parishads and Zilla Pranalika Abhivrudhi Mandals Bill, 1986."

(Pause)

The motion was adopted and the Bill was introduced

The Andhra Pradesh Gram Panchayats (Third Amendment) Bill, 1986

Sri K. Ramachandra Rao:-Sir, I beg to move :

"That leave be granted to introduce the Andhra Pradesh Gram Panchayats (Third Amendment) Bill, 1986."

Mr. Speaker :-Motion moved.

The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Gram Panchayats (Third Amendment) Bill, 1986."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

The Bobbili and Seethanagaram (Acquisition and Transfer of Sugar Undertakings) Bill, 1986 (L.A. Bill No. 20 of 1986)

Sri M. Omkar :- Sir, I beg to move the following Statutory

"This House disapproves the Bobbili and Seethanagaram (Acquisition and Transfer of Sugar Undertakings) Ordinance, 1986 (Andhra Pradesh Ordinance No 3 of 1986) promulgated by the Governor on 26th June, 1986."

Mr. Speaker :–Resolution moved.

Minister for Sugar and Wakfs (Sri N Farook) – Sir, I beg to move :

"That the Bobbili and Seethanagaram (Acquisition and Transfer of Sugar Undertakings) Bill, 1986 be taken into consideration."

Mr. Speaker :–Motion moved.

Now, Sri N. Baga Reddy will initiate the discussion

(డిప్యూటీ స్పీకర్ గారు అధ్యక్ష స్థానంలో వున్నారు).

శ్రీ యం. బాగారెడ్డి (జహీరాబాద్):—అధ్యక్షా, ఇంతవరకు పూర్వమే బొబ్బిలి సీతానగరం షుగర్ ఫ్యాక్టరీల మేనేజ్‌మెంటును టేకోవర్ చేయడం జరిగింది. ప్రభుత్వం ఇప్పుడు ఫ్యాక్టరీలను అక్వయిర్ చేసుకోవడానికి ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. ఈ బిల్లు యొక్క 24వ విభాగం క్రింద పాత మేనేజ్‌మెంట్‌కు కాంపెన్‌జేషన్ చెల్లించడానికి ప్రొవిజన్ పెట్టడం జరిగింది, చెరకు రైతులకు ఇవ్వవలసిన బకాయిలు 23,221 లక్షలు అక్కడ పనిచేసిన వర్కర్స్‌కు యివ్వవలసింది 35 లక్షల 65 వేల రూపాయలు. ఇదికాకుండా, ఫ్యాక్టరీకి, (ఇంతకు పూర్వం ఎవరి ఫ్యాక్టరీ స్వాధీనంలో వున్నదో వారికి) హామీ కలిగిన రుణాలు, హామీ లేని రుణాలు, వాటిపై వడ్డీ మరియు ఆర్థిక సంస్థలకు చెల్లించవలసిన బకాయిలు, యివన్నీ కలిపి రూ. 371 లక్షల 37 వేలు నష్టపరిహారం చెల్లించవలసి వున్నది. ఇవన్నీ కలిపితే రూ. 430 లక్షల 24 వేలు అవుతాయి. అంటే 4 కోట్ల 81 లక్షల 24 వేల రూపాయలను ప్రభుత్వం చెల్లించవలసి వుంటుంది. ఈ బిల్లు యొక్క 24వ విభాగం క్రింద. ఇంతే కాకుండా 8వ విభాగం క్రింద కాంపెన్‌జేషన్‌గా 86 లక్షల 64 వేల రూపాయలను చెల్లించవలసిన అవసరం వున్నది. ఈ ఫ్యాక్టరీలను తీసుకున్నందుకు మొత్తం ప్రభుత్వం చెల్లించవలసినది 4 కోట్ల 66 లక్షల 88 వేల రూపాయలు. ఒక్క విషయం ఈ సందర్భంగా మంత్రిగారి దృష్టికి తీసుకురాదలచుకున్నాను. హామీ కలిగిన రుణాలు, హామీ లేని రుణాలు. వాటిపై వడ్డీ మరియు ఆర్థిక సంస్థలకు చెల్లించవలసిన బకాయిలు, అన్నీ కలిపి 371 లక్షల 37 వేల రూపాయలు చెల్లించే బాధ్యతను ప్రభుత్వం తీసుకున్నది. ఈ యొక్క హామీ వున్న రుణాలు, హామీ లేని రుణాలు, వీటినన్నింటినీ ప్రభుత్వం శాసనసభ ముందు, ఏ సంస్థకు ఎంత రుణం యిచ్చేది, ఫ్యాక్టరీ మేనేజ్‌మెంట్‌కు ఎంత, ఐ.డి.బి.ఐ కి ఎంత, ఏ ఏ బ్యాంకులకు ఎంత యివ్వాలి అనే డిటెయిల్స్ ఏవీ ఈ బిల్లులో

చూపించబడలేదు. ఆర్థిక సవరణ యిచ్చినప్పుడు కేవలం రూ. 371 లక్షలు యివ్వవలసి వుంటుందని ఆల్ రౌండ్ ఫిగర్స్ చూపించారు. మీరు ఈ 371 లక్షల రూపాయిలను ఎందుకొరకు ఇవ్వవలసి వస్తున్నది? ఫ్యాక్టరీ బెటర్ మెంట్ కొరకు ఫ్యాక్టరీ యింప్లిమెంటేషన్ కొరకు, యింప్రూవ్ మెంట కొరకు వాడుకున్నారా; లేక స్వంత డెవలప్ మెంట్ కొరకు, యింప్రూవ్ మెంట్ కొరకు వాడుకున్నారా అనేది ప్రభుత్వం ఏమయినా ఎంక్వయిరీ చేసిందా అని అడుగుతున్నాను. ప్రభుత్వం యొక్క డబ్బును ఈ విధంగా ఖర్చు చేసేటప్పుడు ప్రభుత్వం బాధ్యత ఏమీ వుంటుందంటే, ఇంత పెద్ద మొత్తాన్ని చెల్లించవలసివచ్చినప్పుడు న్యాయమైన విచక్షణను చేసి ఇంత న్యాయంగా ఫ్యాక్టరీ మీద ఖర్చు అయింది, ఇంత ఖర్చు కాలేదు, అనే విచారణ చేయాలి దీన్ని వాళ్ళ ఆస్తులనుండి, బ్యాంకుల రుణాలు కానీ హామీలేని అప్పులు కూడా వున్నాయి కనుక వాళ్ళ నుంచి వసూలు చేసే బాధ్యత కూడా ప్రభుత్వం తీసుకుంటే బావుంటుంది. లేకపోతే ప్రజా ధనానికి మోసం వస్తుందని మనవి చేస్తున్నాను నిజాం షుగర్ ఫ్యాక్టరీ వారు కొన్ని సంవత్సరాలనుండి బొబ్బిలి, సీతానగరం ఫ్యాక్టరీలను నడుపుతున్నారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ ఎక్కడ చెయ్యి వేసినా అక్కడ నష్టం వస్తున్నది కొన్ని కోట్ల రూపాయల నష్టంతో నడుస్తోంది. బొబ్బిలి, సీతానగరం షుగర్ ఫ్యాక్టరిల మీద నిజాం షుగర్ ఫ్యాక్టరీ ఒక్క కోటి రూపాయలు లాభం సంపాదించింది. నిజాం షుగర్ ఫ్యాక్టరీ పబ్లిక్ సెక్టర్ సంస్థ. మేనేజ్ మెంట్ ఎక్స్పెండిచర్, ఓవర్ హెడ్ ఎక్స్పెండిచర్ ఎక్కువ వున్న సంస్థ. వాళ్ళే లాభాలు సంపాదిస్తే, ప్రయివేట్ మేనేజ్ మెంట్ లో నష్టాలు ఎందుకు వస్తాయి? ఆ నష్టాల్లో
12-10 p.m. కూడా రైతులకు ఇవవలసిన డబ్బు ఇవ్వలేదు. వర్కర్స్ కి ఇవ్వవలసిన డబ్బు ఇవ్వలేదు. ఎవరికి ఇవ్వకుండా కూడా నష్టాలు సంభవించడం అంటే మరి నమ్మేటందుకు శక్యం లేనటువంటి విషయం. మంత్రిగారికి ఈ విషయం లోపల సమాధానం చెప్పవలసిన బాధ్యత ఉంటుందని మనవి చేస్తున్నాను. నేను ఈ ఫ్యాక్టరీ టేకోవర్ కు వ్యతిరేకముగా లేను కాని ఒక విషయం, ఇంత పెద్ద మొత్తం ప్రభుత్వం ఖర్చుపెడుతూ ఉన్నప్పుడు, దానికి ఎక్స్ప్లనేషన్ లేకుండా దాని డిటెయిల్స్ లేకుండా మేము రూ. 486 లక్షల చిల్లర ఇస్తున్నాము అంటే నిజాం షుగర్ ఫ్యాక్టరీ మేనేజిమెంట్ లాభాలు సంపాదిస్తే ఈ పాత మానేజ్ మెంట్ కు ఎందుకు నష్టం సంభవించింది. ఆ నష్టాలు ఫ్యాక్టరీపైన వచ్చినటువంటి నష్టాలు కావే కావని ఋజువు అవుతున్నది; వారే ఏతీరున అప్పులు, బకాయిలు పెట్టారో ఆ అప్పులు, బకాయిలను ప్రభుత్వం ఈ రోజున ఆ బరువు తనమీద వేసుకుంటే పబ్లిక్ ఎక్స్చెకర్ అనవసరమైన నష్టాలకు గురికావలసినటువంటి అవకాశం కలుగుతుందని మనవిచేస్తున్నాను. అంతేగాకుండా నిజాం షుగర్ ఫ్యాక్టరీవారు ఒక కోటి రూపాయలు సంపాదించినప్పుడు ఈ ఫ్యాక్టరీ నష్టాలకు గురయినప్పుడు సామాన్యమైన ఆలోచన ఏమి వస్తుంది అంటే నిజాం షుగర్ ఫ్యాక్టరీ వంటి షుగర్ కేన్ గ్రోయర్స్ మెంటాలిటీతో ఉందా, వర్కర్స్ కి ఏంటిగా

ఉన్నారా అనే ఆలోచన వస్తుంది. కొంతమటుకు ఏ పాలసీ ఉన్నా కూడా నేను మనవిచేసేది నిజాం షుగర్ ఫ్యాక్టరీ ఒక కోటి రూపాయలు లాభం సంపాదించి నందుకు నేను వారిని అభినందిస్తున్నాను. కాని ఎట్ ది సేమ్ టైమ్ నేను అనేది ఏమిటంటే. ఇంతకుపూర్వం మన స్పీకర్ గారు ఎంతో కష్టపడి దక్కన్ ఇనిస్టిట్యూట్ రామయ్యగారిని కాన్పూర్ నుంచి ఎక్స్‌పర్ట్సని పిలిచి, భారతదేశములో ఉన్నటువంటి ఎక్స్‌పర్ట్సను అందరిని పిలిచి, ఇక్కడ ఉన్నటువంటి శాసనసభ్యులు ఇంటరెస్టు ఉన్న వారందరిని ఇన్‌వైట్ చేసి సమావేశం ఏర్పాటుచేసి ఒక రిజల్యూషన్ పాస్‌చేసి ఆ రిజల్యూషన్‌ను ప్రభుత్వం దృష్టికి కూడా తేవడం జరిగింది. ప్రభుత్వానికి సమర్పించడం జరిగింది. ఆ రిజల్యూషన్‌లో ఒక ముఖ్యమైన అంశం ఈ రోజు నిజాం షుగర్ ఫ్యాక్టరీ టేకోవర్ చేస్తున్నది కాబట్టి ఆ మాట నేను అంటాను. నిజాం షుగర్ ఫ్యాక్టరీకి 8 యూనిట్స్ ఉంటే ఆ 8 యూనిట్స్ లెక్కలు. పత్రాలు అన్నీ ఒకచోట కలిపితే మరి 'డివిడెండ్స్ ఫర్ డిఫాల్టర్స్' అనేటటువంటి విధంగా వారు పనిచేసినా చేయకపోయినా వారికి కూడా సమానముగా లాభాలు వస్తాయి అనే పద్ధతి మన ఇండస్ట్రీకి శ్రేయస్కరం కాదు. సుమారుగా రు. 10 కోట్లు రాష్ట్రానికి, నిజాం షుగర్ ఫాక్టరీకి నష్టం వస్తుంది. ఇ తవరకు ఏ యూనిట్ లెక్కలు ఆ యూనిట్‌కి పెట్టిఉంటే ఈ బొబ్బిలి, సీతానగరం ఫ్యాక్టరీల లెక్కలు వేరే పెట్టిఉంటే ఇన్ని సంవత్సరాలనుంచి ఈ బకాయిలు పెట్టుకోవలసిన అవసరం ఉండకుండా రైతులకు డబ్బు ఇచ్చే అవకాశం ఉండేది. స్పీకరుగారు చెప్పాక ప్రభుత్వం రెండు కమిటీలు వేసింది. ఒకటి ఎమ్. నారాయణరెడ్డిగారితో రెండవది వి. శోభనాద్రీశ్వరరావు, ఎం పి గారితో. మరి టెక్నికల్ ఎక్స్‌పర్ట్సు కూడా ఈ కమిటీలలో ఉన్నారు. ఈ కమిటీలు ఉన్నప్పుడు నిజాం షుగర్ ఫ్యాక్టరీ కాని, షుగర్ ఇండస్ట్రీ కాని బాగుపడాలని కమిటీ రిపోర్టు సబ్‌మిట్ చేసింది. ఆ కమిటీ రిపోర్టు ఏమయిందో మాకు తెలియలేదు. ఆ రిపోర్టు కాపీ ఇవ్వమని ఉత్తరం వ్రాసినా ఉత్తరానికి రిప్లయి లేదు, ఆ కాపీ కూడా పంపలేదు కనుక నేను మంత్రిగారిని కోరేది ఏమిటంటే ఆ రిపోర్టు కాపీలు ఎం.ఎల్.ఏస్ అందరికి సర్క్యులేట్ చేస్తారా, టేబుల్‌పైన పెడతారా అని మంత్రిగారిని ప్రత్యేకంగా అడుగుతున్నాను ఎందుకంటే మన ప్రక్క రాష్ట్రమైన మహారాష్ట్రలో షుగర్ ఇండస్ట్రీవల్ల కోట్లాది రూపాయలు సంపాదించడమే కాకుండా రైతులకు స్వర్గం భూమిమీదే ఉన్నదనిపించే పరిస్థితి ఏర్పరిస్తే మన రాష్ట్రంలోపల కేవలం ప్రైవేటు సెక్టరులోని కె.సి.బి ఉయ్యూరు వారు రు. 2 కోట్లతో స్కూల్ బిల్డింగ్స్ కాని, ఇంకో విధముగాగాని ఖర్చు పెట్టడం, అంతేగాకుండా ఎకరానికి 5 బస్తాల యూరియా ఇస్తూ వారు ఆ విధంగా చేస్తున్నారు. మహారాష్ట్రలో కోఆపరేటివ్ సెక్టరులో 110 షుగర్ ఫ్యాక్టరీలు ఈ పద్ధతిని అవలంబిస్తూ ఉంటే మన రాష్ట్రములో చూస్తూ ఉంటే ఇది మనకు ఎంతో అవమానకరంగా ఉంది. ఈ పద్ధతిని అవలంబించమని ఎన్నో రిపోర్ట్సు ఇచ్చినా ఏదో పబ్లిక్‌కి షోండోవరు చేస్తాము అన్నప్పుడు ఎన్నికలు పెట్టించి చేస్తే రైతులకు హేండోవరు చేసినట్లు అవుతుంది

కాని మేము వారికి ఇస్తాము, వీరికి ఇస్తామనే పద్ధతి వదయితే వేపర్సులో వస్తుందో అది సరయిన పద్ధతి కాదని దానివల్ల ప్రమాదం ఎదుర్కొవలసిన అవసరం వస్తుందని మనవిచేస్తున్నాను. నేను మంత్రిగారికి ఒకటి మనవిచేస్తున్నాను. ఈ పబ్లిక్ రిపోర్టు కాని, రైతుల శ్రేయస్సు గురించి కాని నిజాం షుగర్ ఫ్యాక్టరీ వాంని ట్రెయినింగు కోసం మహారాష్ట్రకు పంపించాలి. అంత దూరం లాభసాటిగా ఉండదేమో, ప్రైవేటు సెక్టరులో ఉన్నటువంటి ఉయ్యూరు షుగర్ ఫ్యాక్టరీకి నిజాం షుగర్ ఫ్యాక్టరీ వారిని ట్రెయినింగ్‌కి పంపించాలి. కేవలం డబ్బు సంపాదించడమే, ఆఫీసర్స్ జీతాలు తీసుకోవడం, జీపులు, కార్లలో తిరగడం కాకుండా ఆ ఏరియాస్‌లో, ఆ గ్రామాలలో ఉన్నవారికి విద్య విషయములో కాని, వైద్యం విషయములో కాని ఇంకొక సోషల్ డెవలప్‌మెంట్ విషయములో అది మా రెస్పాన్సిబిలిటీ, ప్రభుత్వానికి మేము తోడ్పడతాము అనే విధానము కావాలి గాని మేము ఆఫీసర్స్‌గా ఉన్నాము, మా జీతాలు మేము తీసుకుంటాము, మా మేలు కొరకు మేము చేసుకుంటాము అనే పద్ధతి అంటే ఒకసారి మహారాష్ట్రకు పంపితే మంచిది. అంతదూరం పోలేకపోయినా వారందరినీ ఉయ్యూరు షుగర్ ఫ్యాక్టరీకి, జగన్నాధరావుగారి దగ్గరకు పంపితే బాగుంటుందని మనవిచేస్తున్నాను. అయితే ఈ విషయములో మే, 25 నాడు ఎం నారాయణరెడ్డిగారు రిపోర్టు సభ్యులకు ఇవ్వడం జరిగింది. ఆ రిపోర్ట్ శాసన సభలో పెట్టాలని నేను మనవి చేస్తున్నాను. నిజాం షుగర్ ఫ్యాక్టరీ లాభం సంపాదించినప్పుడు వారికి నష్టం ఎందుకు వచ్చిందనేది ఒక సిద్ధాంతము. ఈ నష్టాన్ని భరించేటందుకు రూ. 466 లక్షలు ఎందువల్ల వచ్చిందో, ఏ సంస్థకు ఎంత ఇచ్చేది ఉన్నది? మరి న్యాయముగా ఫ్యాక్టరీకి ఖర్చు అయిందా లేదా లేకపోతే వారు స్వంతానికి ఖర్చు చేసుకుంటే అనవసరముగా ప్రభుత్వం ఇవ్వవలసిన అవసరం లేదని నేను మనవి చేస్తున్నాను. రాష్ట్రములో షుగర్ ఇండస్ట్రీని డెవలప్ చేసేందుకు మనకు బ్రహ్మాండమైన అవకాశం ఉంది. మరి దానికి కరక్ట్ వేలో పోతే కరక్ట్ డైరెక్షన్‌లో పోతే-హార్‌వెస్ట్ అండ్ ట్రాన్స్‌పోర్టేషన్ ఖర్చులు కోసం పబ్లిక్ సెక్టర్‌లో ఉన్నటువంటి ఫ్యాక్టరీలు, కోపరేటివ్, ప్రైవేటు సెక్టరు ఫ్యాక్టరీలను వదలి వేసినా, భరిస్తే, మహారాష్ట్రలో, కర్నాటకలో ఏ తీరుగా పోతున్నారో ఏ తీరుగా రికవరీ దానివల్ల పెరిగిందో ఆ పద్ధతిని కనీసం నిజాం షుగర్ ఫ్యాక్టరీ వారు ఎడాప్ట్ చేయాలి. హార్‌వెస్ట్ అండ్ ట్రాన్స్‌పోర్టేషన్ ఛార్జీలు పబ్లిక్ సెక్టరులో ఉన్న ఫ్యాక్టరీలైనా భరించాలి. నాకు తెలుసు. మంత్రిగారు ఎంత ప్రయత్నం చేసినా ఆఫీసర్స్ నుంచి రెసిస్టెన్స్ వస్తుంది. ఈ బాధ్యత మేము ఎందుకు తీసుకోవాలి, లారీలు, లేబర్‌ని మేము ఎందుకు తేవాలి, ఇవన్నీ వ్యవసాయదారులే చూసుకోవాలి, ఇది వారి తలనొప్పి, మేము ఎందుకు కష్టాలు పడాలి, మా తల మీద బరువులు వేసుకోమంటే మేము ఎందుకు వేసుకుంటామని ఆఫీసర్స్ అంటారు. అందుకని మహారాష్ట్రలో ఎలాగ సెపరేట్ కేడర్ పెట్టారో, కేడర్ పెట్టి డిపార్టుమెంటులో

లీన్ లేకుండా ఆఫీసర్స్‌ని రిక్రూట్ చేస్తారో you make it a success or go home అనే తీరుగా ఏది ఉంటుందో ఆ తీరును అవలంబిస్తే షుగర్ ఇండస్ట్రీకి మహారాష్ట్ర కంటే మన దగ్గర భవిష్యత్తు బాగా ఉంటుందని మనవి చేస్తున్నాను. ఈ డిపార్ట్‌మెంటులో కొన్ని సంవత్సరాల నుంచి షుగర్ కమీషనర్ పోస్టు వేకెంట్‌గా ఉంది. ఆ పోస్టు ఫిలప్ చేయని పరిస్థితి గత రెండు సంవత్సరాలుగా ఉంటే మంత్రిగారు పని చేయగలుగుతారు. నిజముగా ఇది చాలా విచారకరమైన విషయం. బొబ్బిలి, సీతానగరం ఫ్యాక్టరీలను టేకోవర్ చేయడం కాదు. వాటిని బాగా నడపవలెవ్వాలంటే మొట్టమొదటి బాధ్యత ఈ హార్‌వెస్ట్ అండ్ ట్రాన్స్‌పోర్టేషన్ రెండూ కూడా మేనేజ్‌మెంట్ వారే చేసి ఏ తీరుగా అయితే మహారాష్ట్రలో వారు రైతులకు మేలు చేస్తున్నారో, ప్రభుత్వానికి మేలు చేస్తున్నారో అక్కడ ఉన్న ప్రజలయొక్క పరిస్థితికి మేలు చేస్తున్నారో, విద్య విషయములోగాని, వైద్యం విషయములోగాని చేస్తున్నారో అలాగే నిజాం షుగర్ ఫ్యాక్టరీ వారు కూడా ఎన్నో లక్షలు ఖర్చు పెట్టవచ్చు. కానీ ఏమయినా, ఎక్కడయినా విద్య గురించి కానీ, వైద్యం గురించి కానీ, ప్రజల శ్రేయస్సు గురించి కానీ, వెనుకబడిన తరగతుల, హరిజనులకు కానీ, 12-20 p.m. రోడ్లు వేసినట్లు గానీ ఏమయినా మేలు చేసారా అంటే నిల్ అని చెప్పక తప్పదు. ఈ టెండెన్సీ పోవాలి. ఈ ఫ్యాక్టరీ రైతుల గురించి ఉంది. కో ఆర్డినేషన్‌తో, కో ఆపరేషన్‌తో చేస్తేనే రైతులకు లాభం అవుతుంది. ఈ విషయంలో రూ. 4.66 లక్షలు మంత్రిగారు ఎందుకు ఇవ్వవలసి వస్తున్నది ? ఈ డీటెయిల్స్ అన్నీ చెప్పాలని మనవి చేస్తున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలుపుకొంటూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ టి. సీతారాం (ఆముదాలవలస) :— అధ్యక్షా, బొబ్బిలి, సీతానగరం ఫ్యాక్టరీస్‌ను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం అన్నది అన్ని విధాల సరయిన టైములో, సరయిన విధానాన్ని తీసుకొంది అని చెప్పడానికి చాలా సంతోషిస్తున్నాను. మెస్సర్స్ శ్రీరామ్ షుగర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, బొబ్బిలి వారి యాజమాన్యంలో ఈ ఫ్యాక్టరీస్ ఉండి, రైతులకు కానీ, కార్మికులకు కానీ సరయిన న్యాయాన్ని చేకూర్చలేని పరిస్థితిలో, ఈ రోజుకు కూడా రైతులకు డబ్బు కూడా ఇవ్వలేని పరిస్థితిలో, అప్పులలో ఉంది. అలాంటి పరిస్థితిలో 1977-78 సంవత్సరంలో దీనిని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. తరువాత నిజాం ఫెడరేషన్ ద్వారా ఆర్గనైజ్ చేయమని, ఈ ఫ్యాక్టరీస్ మేనేజ్‌మెంటు చూడమని అప్పచెప్పడం జరిగింది. తరువాత కొంతవరకూ సమర్థవంతంగా నిర్వహించడం జరిగింది. తరువాత 30-6-86 వరకూ ఎన్.ఎస్.ఎఫ్. అండర్‌లో ఫ్యాక్టరీస్ నిర్వహణ జరిగింది. ఇప్పటికయినా సరే దానిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోని పక్షంలో, కేంద్ర ప్రభుత్వం ఫండ్స్ ఇస్తూ నడపడం సాధ్యపడదని స్పష్టం చేసిన తరువాత, మరి ఈ ప్రభుత్వం తీసుకోకపోతే ఇంక అట్టేకాలం ఈ షుగర్ ఫ్యాక్టరీస్ నిర్వహించడం జరగదని, ప్రైవేట్ మేనేజ్‌మెంటు

పాత మేనేజ్ మెంటే నడపడం జరుగుతుందని కాబట్టి ఈ పరిస్థితిలో వెంటనే ప్రభుత్వం కలుగచేసుకొని వేలాది మంది రైతులకు, ఫ్యాక్టరీ కార్మికులకు న్యాయం చేయాలి, లేని పక్షంలో రైతులు, కార్మికులు రోడ్డున పడే ప్రమాదం ఉంది అనే ఆలోచనతో, ఈ ప్రభుత్వం ఈ ఫ్యాక్టరీస్‌ను తీసుకొని, రైతాంగాన్ని, కార్మికులను శాశ్వతంగా పది కాలాలపాటు నిలబెట్టి, అందరికీ మేలు చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం తీసుకోవడం ద్వారా ఈ బిల్లును ప్రవేశపెట్టడం గురించి, నా సంపూర్ణ మయిన హర్షాన్ని వ్యక్తం చేస్తున్నాను.

దీనిని ఎందుకు ప్రభుత్వం తీసుకోవలసి వచ్చింది అంటే, రైతులకు అప్పులు ఇచ్చి, వసతి సౌకర్యాలు కలుగజేసి, లాభం కలుగ జేయవలసిన ప్రైవేటు మేనేజ్ మెంటు ఈ విషయంలో పూర్తిగా విఫలమయింది కనుక కంపెనీ భారీ నష్టాలలోకి వెళ్ళిపోయింది. ఎందుకంటే ఈ షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించిన నిధులను షుగర్ ఫ్యాక్టరీ కార్యకలాపాలకు సంబంధం లేని ఇతర కార్యకలాపాలకు మళ్ళించడం మూలాన, రైతులను, కార్మికులను నిర్లక్ష్యం చేయడం మూలాన ఈ షుగర్ ఫ్యాక్టరీస్‌ను ప్రభుత్వం తీసుకోవలసిన అవసరం ఏర్పడింది. ఈ విధంగా ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్నందువల్ల రైతులకు ప్రకటించిన మద్దతు ధర సకాలంలో అందడం జరుగుతుంది. బకాయీలు ఉంటే ప్రభుత్వం జోక్యం చేసుకొని చెల్లించడంకూడా జరుగుతుంది. అప్పుల రూపంగా నష్టాలలో ఉన్నవారిని ఆదుకోవాలి అంటే, బకాయీలను చెల్లించడానికి, రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వానికి అవకాశం ఉంటుంది అనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ ఫ్యాక్టరీని తీసుకోవడం జరిగింది. ఆర్థిక ఇబ్బందులు, ఇంకా అనేక రకాల ఇబ్బందులు ఉన్నందువల్ల తిరిగి ప్రభుత్వానికి ఫ్యాక్టరీని అప్పచెప్పి, ఫ్యాక్టరీ నడిచేలా చేయాలనే ఆలోచన వచ్చింది. ఆ తరువాత చెరకు పంట పండిస్తున్న కాలంలో ఈ ప్రభుత్వ సంస్థల ద్వారా రుణాలు, ఎరువులు, క్రిమి సంహారక పెస్టిసైడ్స్ అన్నీ సదుపాయాలూ కలిగించి రైతులను ఆదుకోవడానికి అవకాశం ఉంటుంది. వాతావరణ లోపాలు కానీ, ప్రకృతి వైపరీత్యాల వల్ల కానీ పంటకు నష్టం వాటిల్లితే, రైతు కష్టాలలో ఉన్నప్పుడు నెక్స్ట్ ఇయర్‌కు రైతులకు సరయినటువంటి ఆర్థిక సహాయాన్ని అందించి, మరలా రైతులు నిలబడడానికి, చెరకు పండించి వారి ఉత్పత్తి ఎక్సిస్టెన్సు నిలుపుకోవడానికి ప్రభుత్వం సరయిన పద్ధతులు తీసుకొని రైతులను ఆదుకోవడానికి అవకాశం ఉంటుంది. ప్రైవేటు మేనేజ్ మెంటు వారు చేసిన దానిని మనం ప్రత్యక్షంగా చూసాము. చక్కెర ఫ్యాక్టరీకి రావలసిన నిధులను, చక్కెర ఫ్యాక్టరీకి సంబంధం లేని కార్యకలాపాలకు ఈ నిధులను డైవర్టు చేయడం జరిగింది. షుగర్ ఫ్యాక్టరీస్ ప్రాఫిట్స్‌లో ఉన్నప్పుడు బోనస్‌లు, డివిడెండులు ఇచ్చి రైతును, కార్మికుడిని ఆదుకోవడానికి అవకాశం వుంటుంది. ఫ్యాక్టరీస్ పని చేస్తేనే కార్మికులకు జీతాలు, బోనస్‌లు కానీ సరయిన టైములో ఇవ్వడానికి వీలు కలుగుతుంది. ఒకవేళ ఫ్యాక్టరీ టెక్నికల్ అబ్జెక్షన్సుతో ఆగిపోయినప్పుడు ప్రభుత్వంలో ఉన్న ఎక్స్‌పర్ట్స్‌ను

పిలిపించి, తిరిగి ఫ్యాక్టరీని రన్ చేయడానికి అవకాశం ఉంటుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని షుగర్ ఫ్యాక్టరీస్‌ను తీసుకోవడం జరిగింది. మేనేజిమెంటుకు ఇన్ని లక్షల రూపాయలు ఇవ్వవలసి వస్తున్నది అని బాగారెడ్డి గారు చెప్పారు. ఈ విషయంలో నేను విభేదించడం లేదు. ఇవ్వవలసిన అవసరం ఉంది. లేని పక్షంలో ప్రభుత్వం ఇంత నష్టానికి సిద్ధపడి తీసుకోవలసిన అవసరం కానీ, అగత్యం కానీ ఎందుకు వచ్చింది ? రూ. 65.80 లక్షలు ఫ్యాక్టరీస్‌కు బ్యాంకు నుంచి అప్పులు ఇవ్వడం జరిగింది. రైతులకు అన్-సెక్యూర్డ్ లోన్స్ రూ. 68.55 లక్షలు ఒప్పుకోవడం జరిగింది. . . .

శ్రీ ఎం. బాగారెడ్డి :—నేను డబ్బు ఎందుకు ఇస్తున్నారని, ఇవ్వవద్దు అని అనడం లేదు. దాని డీటెయిల్స్, ఎవరికి ఎంత ఇచ్చారు, ఎందుకు ఇస్తున్నారు న్యాయంగా ఫ్యాక్టరీ మీద ఖర్చు పెట్టింది ఎంత అనే ఇన్ఫర్మేషన్ కావాలని అడిగాను.

శ్రీ ఎం. బి. చౌహాన్ (దేవరకొండ) :—అధ్యక్షా, నాలుగు ప్రతిపక్ష నాయకులు మాట్లాడిన దానికి మంత్రిగారు ఆన్సర్ చేయాలి కానీ, సభ్యులు మంత్రిగా చర్చలో పాల్గొంటున్నారు.

Sri T. Sitaram :—I am a member from the Treasury Benches and I have got every right to express my opinion. రూ. 2,31,14,000లు నష్టాన్ని భరించి ఈ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఫ్యాక్టరీని తీసుకోవలసిన అవసరం వచ్చిందని అంతరాత్మగల సభ్యులు గమనించవలసిందిగా కోరుతున్నాను. రైతుల సంక్షేమాన్ని, కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ ప్రభుత్వం చేస్తున్నందుకు సంపూర్ణమయిన హర్షాన్ని వ్యక్తం చేస్తున్నాను. ఈ బిల్లును త్వరగా ఇంప్లిమెంటు చేయాలి రూ. 86 లక్షలు రైతులకు, మేనేజిమెంటు ఇవ్వవలసిన అవసరం ఉంది ఇవ్వలేని పరిస్థితిలో ఉంది. రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. జీతాలు కానీ, బోనస్‌లు కానీ కార్మికులకు రావలసిన అవసరం ఉంది కానీ కార్మికులకు ఇవ్వలేని పరిస్థితిలో ఉంది. మేనేజిమెంటు ఇస్తుందని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టం చేసింది. ఇక్కడ రైతులను, కార్మికులను ఆదుకోవలసిన అవసరం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని గుర్తించి ఈ బిల్లును ప్రవేశపెట్టినందుకు నా సంపూర్ణమయిన మద్దతును తెలియజేస్తూ, నాకు ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలుపుకొంటున్నాను.

శ్రీ కె. అప్పలనాయుడు (ఉత్తరాపల్లి) :—అధ్యక్షా, ఈనాడు బొబ్బిలి, 12-30 p.m.
సీతానగరం పరిశ్రమలను జాతీయం చేసేందుకుగానూ, మన చక్కెర పరిశ్రమల శాఖ మంత్రి అయిన శ్రీ ఫరూక్ గారు ప్రవేశపెట్టిన బిల్లును పూర్తిగా సమర్థిస్తున్నాను. ముఖ్యంగా ఎన్నో వేల మంది రైతులను, కార్మికులను ఆర్థికంగా మెరుగుపరచడానికి, వారికి జీవన భృతి కలుగజేయడానికి అవకాశం కలుగజేస్తున్నందుకు, తెలుగుదేశం పార్టీ, ప్రభుత్వాన్ని, హృదయపూర్వకంగా

అభినందిస్తూ, నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. సుమారు 8, 9 సంవత్సరముల నుంచీ ఆ ప్రాంతంలో ఉన్న రైతులు, కార్మికులు చాలా శోచనీయమైన పరిణామాలను ఎదుర్కొంటున్న సమస్యలో ఉన్నారు. రెండు సంవత్సరముల నుంచి ఈ రెండు ఫ్యాక్టరీలు మూతపడి ఉన్న సందర్భంలో తాత్కాలిక ప్రాతిపదికపైన ఎన్.ఎస్.ఎఫ్. వారికి ప్రభుత్వం అప్పగించడం జరిగింది. తాత్కాలిక ప్రాతిపదికమీద నడపడంవల్ల మిగతా వనుల మాదిరిగానే ఇది కూడా నడిచింది. కేంద్ర ప్రభుత్వం ప్రతిసారి ఫైలు వెళ్ళినప్పుడల్లా ఒకటి రెండూ క్వొరీస్ వేసి పంపిస్తూ, తగిన సహాయం చేయనందుకు నా నిరసనను తెలియజేస్తున్నాను. ఇక్కడ అన్నగారు తమ కృషివల్ల, అధికారులు శ్రద్ధ తీసుకొని ఢిల్లీకి వెళ్ళి ఈ ఫైలు క్లియర్ చేసుకొని వచ్చి, ఈ ఫ్యాక్టరీని స్వాధీనం చేసుకొని, సుమారు రూ. 480 24 లక్షలు కాంపెన్సేషన్ ఇవ్వడానికి అంగీకరించింది. ఇందులో సగం డబ్బు రూపేణా, మిగతాది బాండ్సు రూపేణా ఇవ్వడానికి నిర్ణయం తీసుకొన్న విషయానికి నేను చాలా సంతోషిస్తున్నాను. ముఖ్యంగా ఎన్నో సంవత్సరాలుగా కార్మికులకు, జీతాలు బకాయీలు ఉన్నాయి. రైతాంగానికి చెరుకు తోలిన బిల్స్ పే చేయకుండా 9 సంవత్సరాలుగా పెండింగులో ఉన్న వాటిని పే చేయాలని కోరుతున్నాను. ఈ బిల్లులో సగం డబ్బు, సగం బాండ్సు అన్న విషయంలో రైతులకు, కార్మికులకు బకాయీల విషయంలో పూర్తి పైకం ఇచ్చి వారిని ఆదుకోవాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ నాడు ఫ్యాక్టరీస్ మధ్యవర్తిగా ఉండి రైతులకు అప్పులు ఇప్పించిన సమస్య ఉంది. రైతులకు ఆ అప్పులకు సరిపడా చెరుకును తోలారు. రైతులకు బ్యాంక్సు పెకతామని గత మేనేజిమెంటు మధ్యపెట్టి, రైతులకు డబ్బు ఇవ్వకుండా నిలుపుదల చేసారు. ఈ రోజుకు కూడా దావాలు నడిచిన సమస్య ఉంది. అది కూడా పరిశీలనలోకి తీసుకొని ప్రత్యేకమయిన శ్రద్ధ తీసుకొని రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను. ఇది చాలా మహాత్తరమయిన నిర్ణయం ఇందుకు మా పూర్తి సహకారం ఉంటుంది. ఈ నిర్ణయానికి వారు పూర్తి హర్షామోదాన్ని ఇవ్వాలని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందులకు నా ధన్యవాదాలు తెలుపుకొంటున్నాను.

శ్రీ మహ్మద్ రజాబ్ అలీ — అధ్యక్షా, బొబ్బిలి, సీతానగరం షుగర్ ఫ్యాక్టరీస్ టేకోవర్ గురించి మనముందు బిల్లు ఉంది. ఈ బిల్లు ప్రవేశపెట్టిన ఉద్దేశం చాలా మంచిదేనని అభిప్రాయపడుతున్నాను. మిగిలిన సభ్యులు చెప్పిన దాని ప్రకారంగా దీనిలో లాభాలు రావడంలేదు. ఈ సంస్థ చేసిన అనేక అవకతవకల వల్ల రైతులు, కార్మికులు అనేకమంది ఇబ్బందిపడుతున్నారు. రైతాంగానికి ఆ పరిశ్రమలో పనిచేసే కార్మికులకు అనేకమయిన బకాయీలు పెట్టి, ఇటు రైతులకు చెల్లించకుండా, కార్మికులకు చెల్లించకుండా, ఉన్నందువల్ల ఉత్పత్తిని పెంచడానికి కానీ, ఫ్యాక్టరీ అభివృద్ధి చేయడానికిగానీ వీలులేకుండా చాలా అన్యాయం జరిగింది. ఈ నష్టాన్ని పూడ్చడానికి ఫ్యాక్టరీస్ టేకోవర్ చేసుకోవడానికి

తీసుకొన్న నిర్ణయం చాలా మంచిది. అయితే దీనిలో ఫైనాన్షియల్ కమిట్‌మెంటు చాలా ఉంది. ఇంత కమిట్‌మెంట్ ఉన్నా ధైర్యంచేసి తీసుకొంటున్న చర్య మంచిదని నేను అభిప్రాయపడుతున్నాను. దీనిలో అనేకమయిన ప్రాబ్లమ్స్ చూపించారు. చాలా బకాయీలు ఉన్నాయి. లైబిలిటీస్ ఉన్నాయి. ఆస్తిపాస్తులున్నాయి. వాటిని జాగ్రత్తగా చూడవలసిన అవసరం ఉంది. టేకోవర్ చేయడం తోటే సంతోషపడనక్కర లేదు. ఇంప్లిమెంటేషన్ కూడా చిత్తశుద్ధితో అమలు జరిగితే మాత్రం, ఆ ప్రాంతంలో ఉన్న షుగర్ ఫ్యాక్టరీస్ రాణించి నిలబడతాయి. కార్మికులకు ఉపాధి కలిగి సంతోషపడతారు. టేకోవర్ చేసిన తక్షణమే ఇబ్బందులు వస్తాయి. టేకోవర్ చేసిన తరువాత చెడుపేరును కూడా మోయవలసిన ఆగత్యం వారిమీద ఉంటుంది. దీనిని ఆచరణలో పెట్టి, సక్రమంగా అమలుజరిగినప్పుడే దీనికి న్యాయం జరుగుతుంది. టేకోవర్ చేయడాన్ని సమర్థిస్తూ ఈ పరిశ్రమలో పనిచేస్తున్నవారికి న్యాయం చేయాలని మనవిచేస్తూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ జె. వెంకయ్య:— అధ్యక్షా, బొబ్బిలి, సీతానగరం షుగర్ ఫ్యాక్టరీ డిస్టిలరీస్‌ను స్వాధీనంచేసుకొంటూ, రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బిలు విషయం మంచిదే. దానిలో చూపెట్టిన ఆశయాలు అన్నీ కూడా ఉపయోగకరమయినవే. ప్రభుత్వం తీసుకొంటున్నందుకు మా పార్టీ హర్షిస్తున్నది. ఈ విషయంలో కొన్ని ముఖ్య విషయాలు సభదృష్టికి తీసుకురావలసిన అవసరం ఎంతైనా ఉంది. నాగారెడ్డిగారు చెప్పినట్లుగా 9 సంవత్సరముల పాటు నిజాం షుగర్ ఫ్యాక్టరీవారు దీనిని మేనేజ్ చేశారు. రైతులకు ఇవ్వవలసిన బకాయీలు ఈనాటికి కూడా చెల్లించకుండా ఉండడం జరుగుతూ వచ్చింది. కారణాలు మాకు అర్థం కావాలి. మొత్తం కాంపెన్సేషన్ రూపంలో రూ. 4,66,88,000 లు చెల్లిస్తున్నారు. నాగారెడ్డిగారు చెప్పినట్లుగా వివరాలు కూడా ఇచ్చివుంటే బాగుండేది. హామీగల ఋణాలు, హామీలు లేని ఋణాలు వీటిపైన వడ్డీలు మాఫీ చేయవలసి ఉంటె. కొంతవరకూ న్యాయంగా ఉండేది. సమస్యలను ఎదుర్కొని, ఫ్యాక్టరీని స్వాధీనము చేసుకొని నడిపించడంలో కొన్ని ముఖ్యమయిన విధానాలు, ఒక పాలసీ రాష్ట్ర ప్రభుత్వానికి ఉండడం అవసరం. ముఖ్యంగా ఈ షుగర్ ఫ్యాక్టరీస్ రైతులకు, కార్మికులకు ఉపయోగపడేవి. చక్కెర ఫ్యాక్టరీల సరయిన పని విధానముపైన రైతుల శ్రేయస్సు ఆధారపడి ఉంది. అదే విధంగా రైతులు చెరకు పండించనప్పుడు. ఫ్యాక్టరీలు మూతపడి కార్మికులు నష్టపోయే అవకాశం ఉంది. మన రాష్ట్ర ప్రభుత్వ విధానాలే కాక, కేంద్రప్రభుత్వం యొక్క విధానాలతో కూడా షుగర్ ఫ్యాక్టరీస్ ముడిపడిఉన్నాయన్న విషయాన్ని మర్చిపోకూడదు. నేను ఇప్పుడే ఈ విషయంలో నాగారెడ్డిగారిని ఒక క్లారిఫికేషను అడిగాను. లెవీ షుగర్ రేటు నిర్ణయించడంలో రాష్ట్రాల మధ్య డిఫరెన్షియల్ రేటు ఉన్నదని నా అభిప్రాయం. దానివల్ల మన ఆంధ్రరాష్ట్రంలో నాకు తెలిసినంతవరకూ పాత లెక్కల ప్రకారం చాలా తక్కువ రేటు ఉండేది ఇప్పుడు ఎంత

ఉన్నదో నాకు తెలియదు. ఆ వివరాలు కూడా సభా దృష్టికి షుగర్ మంత్రిగారు తేవాలి. ఈ షుగర్ ఫ్యాక్టరీస్ టేకోవర్ చేసినప్పుడు ఎఫిషియంట్ మేనేజ్‌మెంటు కావాలి. "పెళ్ళి అయితే కానీ పిచ్చి కుదరదు– పిచ్చి కుదిరితే కానీ పెళ్ళి కాదు" అన్న సామెత అందరికీ తెలుసు." ఎఫీషియంట్ మేనేజ్‌మెంటును పెట్టినప్పుడు, రైతులకు ఎక్కువ సదుపాయాలు ఇచ్చినప్పుడు చెరకు ఉత్పత్తి ఎక్కువ సాగుతుంది.
12-40 p.m. చెరకు వుత్పత్తి ఎక్కువగా సాగితేనే, ఫుల్ స్కేల్‌లో క్రషింగ్ జరుగుతేనే ఆ ఫ్యాక్టరీకి లాభాలు వస్తాయి. అందువలన దీనిని రామా చక్కెర ఫ్యాక్టరీ వాళ్ళు ఇతర వనరులకు మళ్ళించడం వలన నష్టం వచ్చిందని చెప్పారు. ఆ నష్టాన్ని తొమ్మిది సంవత్సరాలలో ఖర్చు చేసి అక్కడున్న రైతులకు యిన్‌సెన్టివ్స్ ఇచ్చి అయినా కార్మాగారాన్ని నడిపారో, మాకు తెలియదు, ఇప్పుడు ఈ కార్మాగారాన్ని రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పూర్తిగా రైతులకు ఇన్‌సెన్టివ్స్ ఇచ్చి దానిని నడిపే బాధ్యత తీసుకోవలసిన అవసరం ఎంతయినా వున్నది. ఆ విధంగా చేస్తేనే షుగర్ కేన్ ప్రొడక్షన్ ఎక్కువ అవుతుంది. అప్పుడే ప్రభుత్వానికి లాభం వస్తుంది. ఈ విషయాలు దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం కార్మాగారాన్ని స్వాధీనం చేసుకోవడం ఒకటి. ముఖ్యంగా చక్కెర ఇండస్ట్రీని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం అనేది కీలకమైన విషయము. దీనిలో ఇంకొక పాయింట్‌ను రాష్ట్ర ప్రభుత్వం గమనించవలసివుంది. శ్రీ బాగారెడ్డిగారు చెప్పినట్లుగా మేనేజ్‌మెంట్ ఎఫిషియెంట్‌గా వుండాలి. దానికి తగిన చర్యలు తీసుకోవాలనేది మేము ఈ సందర్భంలో సూచిస్తున్నాము. మన ఫ్యాక్టరీని ప్రభుత్వం తీసుకొన్నప్పుడు అక్కడ వుండే కార్మికులనందరిని కూడా క్రొత్తగా స్వాధీనం చేసుకొన్న ఫ్యాక్టరీలలో చేర్చుకోవాలి. ఈ బాధ్యత ఆటోమాటిక్‌గా జరగడం లేదు. ఆ కార్మికులందరు వుండేటట్లుగా మంత్రిగారు హామీ యివ్వవలసిన అవసరం వున్నది. ఇకపోతే రైతులకు బకాయిలు చెల్లించడంలో ప్రభుత్వం నిర్ణయించిన అధికారవర్గం లేదా కమిటీ కానీ కాంపెన్‌జేషన్‌ను దాని వడ్డీని నిర్ణయిస్తుందని ఉంది. అది చట్టంలోనే నిర్ణయించి ఆ విధంగా యివ్వాలనేది పొందుపరచి వుంటే బాగుండేది. ఆ విధంగా కాకుండా రైతులకు రావలసిన క్లెయిములన్నీ అధికారుల దయాదాక్షిణ్యాలకు గురిచేయడం అనేది అంత మంచిది కాదని మేము అభిప్రాయపడుతున్నాము. రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్యంలోవున్న ఫ్యాక్టరీలను స్వీకరించే సందర్భంలో ఈ సూచనలను దృష్టిలో పెట్టుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఇదే విధంగా చల్లపల్లి చక్కెర ఫ్యాక్టరీ గురించి బిల్లు పెట్టి వుపసంహరించుకున్నాము. దానికి కూడా లైబిలిటీస్ వున్నాయి. ఆ రోజు మేమంతా ఆ బిల్లును తీసుకోవాలని చెప్పాము. అయినా ఇక్కడ వచ్చిన వివాదాన్ని బట్టి వుపసంహరించుకున్నారు. వివాదం వచ్చినా, అధికార పార్టీకే మెజారిటీ వున్నది కాబట్టి బిల్లును పాస్ చేసుకొనే అవకాశం వుండింది. కానీ ఎమోషన్‌లో బిల్లును వుపసంహరించుకోవడం అనేది విజ్ఞత కాదు

ఇప్పుడు ఈ బిల్లును తెస్తున్న సందర్భంలో మేము విజ్ఞప్తి చేసేది చల్లపల్లి ఫ్యాక్టరీని కూడా స్వాధీనం చేసుకొనే రకంగా ఆ చట్టాన్ని తీసుకురావాలని కోరుతూ ఈ అవకాశాన్ని ఇచ్చినందులకు అభినందనలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సి. రామచంద్రయ్య :—అధ్యక్షా, బొబ్బిలి, సీతానగరం ఫ్యాక్టరీలను గవర్నమెంటు స్వాధీనం చేసుకోవడాన్ని అభినందిస్తూ ఈ సందర్భంలో కొన్ని సూచనలు యివ్వదలచుకొన్నాను. గౌరవ శాసన సభలో రీపేమెంట్ కాంపెన్ జేషన్ 466 లక్షలు అన్నారు. మరి 430 లక్షలకే ఈ కాంపన్ జేషన్ ఫిక్స్ చేసినట్లు ఫైనాన్స్ మెమురాండంలో తయారు చేసినారు దీనిలో 36 లక్షల రూపాయలు మాత్రము రైతు షేర్ హోల్డర్స్‌కు పేమెంట్ చేసినట్లు చూపించినారు కానీ ఈ 36 లక్షలు కూడా కేన్ గ్రోయర్స్ వర్కర్స్‌కు అరియర్స్ పే చేసినట్లు వుంది. కాబట్టి ఈ మొత్తం కాంపెన్ జేషన్ 430 లక్షల రూపాయలు వస్తుందని అభిప్రాయపడుతున్నాను. దాదాపు 8 సంవత్సరాలు ఈ నిజాం షుగర్ ఫ్యాక్టరీ మేనేజ్ మెంట్‌లో వున్న ఈ ఫ్యాక్టరీలు లాభ నష్టాలు లేకుండా వుండే స్టేజ్‌కి రాకపోయినా దాదాపు ఆ ప్రాంతానికి చేరినాయి. కాబట్టి ఈ రీపేమెంట్‌ను ప్రభుత్వం చాలా అనుకూలమైన కండిషన్స్‌లో తెచ్చుకో వలసిన అవసరం వున్నది. నాకు తెలిసిన ఇన్ ఫర్మేషన్ ప్రకారం ఇప్పుడు 108 లక్షల రూపాయలు పే చేయాలి. రెండు సంవత్సరాల లోపల 150 లక్షల రూపాయలు పే చేయాలి. ఈ బరువును మరీ ప్రభుత్వం పైన వేయకుండా ఆ ఫ్యాక్టరీలో వుండే ఇంటర్ నల్ జనరేషన్ అఫ్ ఫండ్స్ ప్రాఫిట్ పైన పే చేసేటట్లు వుంటే చాలా బాగుంటుంది. కాబట్టి ఆ ఫ్యాక్టరీలను సౌండ్‌గా రన్ చేయవలసిన అవసరం వుంది. ఇంకొక పాజిటివ్ ఫీచర్ ఏమంటే ఈ ఫ్యాక్టరీల స్వాధీనంలో ఒరిజనల్ షేర్ హోల్డర్స్‌కు ఏమి డబ్బు కట్టేది లేదు. దాదాపు ఫైనాన్స్ యినిస్టిట్యూట్స్‌కు వుండే లోన్సు, కేంద్ర ప్రభుత్వానికి కట్టవలసిన డబ్బులు తప్ప ఒరిజనల్ షేర్ హోల్డర్స్‌కు యివ్వవలసిన అమౌంట్ ఏమీ లేదు కాబట్టి ఇది అక్విజేషన్ సౌండ్ ప్రపోజల్ అని నేను ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. దీనిలో ఒక రెక్టిఫైడ్ స్పిరిట్ యూనిట్ ఒక ప్లాంట్‌ను షేక్ ఓవర్ చేస్తున్నారు. ఇప్పుడు ఈ ఆర్. ఎస్. మాన్యుఫ్యాక్చరింగ్‌లో గవర్నమెంట్‌కు ఏమన్నా గైడ్‌లైన్స్ వున్నాయా ? ఒక టన్ను షుగర్ కేన్ క్రష్ చేస్తే ఎంత ఔట్ పుట్ రావాలి ? రెక్టిఫైడ్ స్పిరిట్ అంతా వేరే స్టేట్స్‌కు స్మగుల్ అవుతూ వున్నది. దీనిపైన ప్రాపర్ కంట్రోల్ లేదు ఒకే పర్మిట్ పైన మూడు, నాలుగు ట్యాంకర్స్ బైటకు పోయే అవకాశం వున్నది. కాబట్టి మేము ప్రభుత్వానికి విన్నవించేది ఏమంటే మొలాసిస్ ఆంధ్ర రాష్ట్రంలో చాలా అవసరమున్నది. వేరే రాష్ట్రంనుంచి ఇంపోర్టు చేసుకునే అవసరమున్నది. ఒకే పర్మిట్‌పైన మూడు, నాలుగు ట్యాంకర్స్ బైటకు పోయే పద్ధతిని అరికట్టేదానికి ఇక్కడనే మొలాసిస్‌పైన కంట్రోల్ పెట్టాలని ప్రభుత్వాన్ని

కోరుతున్నాము. మూడవది షుగర్ కేన్ డెవలప్‌మెంట్ కొరకు ప్రభుత్వం విరివిగా గ్రాంటులు ఇస్తున్నది. కానీ ముఖ్యంగా ఈ హార్వెస్టు సీజన్‌లో ప్లాంట్స్ కట్టింగ్ మరియు ట్రాన్స్‌పోర్టేషన్ గురించి ఫ్యాక్టరీ మేనేజ్‌మెంట్ పూర్తిగా టేక్ చేస్తే రైతులకు చాలా వుపయోగపడుతుంది. కాబట్టి నేను ప్రభుత్వానికి విన్నవించేదేమంటే కంప్లీట్‌గా ట్రాన్స్‌పోర్టేషన్ ఫ్యాక్టరే రెస్పాన్సిబిలిటీ తీసుకోవాలి. ఫైనాన్షియల్‌గా గవర్నమెంట్‌కు ఏ మాత్రం ఇబ్బంది కలిగించకుండా వాళ్ళ ప్రాఫిట్స్ వచ్చేదానిలోనే పే చేసేటట్లు రీ షెడ్యూల్ ఆఫ్ పేమెంట్స్‌ను తయారు చేసుకోవాలి. ఆ విధంగా చేసేటందుకు యిన్‌స్టిట్యూట్స్‌ను అప్రోచ్ అయి ఫైనలైజ్ చేసుకొంటారని ప్రభుత్వానికి విన్నవిస్తూ నాకీ అవకాశం ఇచ్చినందులకు అభినందనలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్షా, మాకు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. దీనికి ఆర్డినెన్స్ జారీ చేయవలసిన అవసరం ఏమి వుంది? కారణాలేమి? బొబ్బిలి యూనిట్‌ను 1977 వ సంవత్సరంలోను, సీతానగరం యూనిట్‌ను 1979 వ సంవత్సరంలో తీసుకొన్నట్లు వుంది. ఇక్కడ ఏమో 1977, 1978 వ సంవత్సరాలలో ఈ రెండింటిని టేక్ ఓవర్ చేసినట్లు వున్నది. ఈ రెండింటిని ఒకేసారి చేశారా? లేకపోతే 1977 వ సంవత్సరంలో ఒకటి, 1979 వ సంవత్సరంలో ఒకటి టేక్ ఓవర్ చేశారా? అస్పష్టంగా, పరస్పర విరుద్ధమైన లెక్కలు యివ్వడం సమంజసమైనది కాదు. అసలు ఆర్డినెన్స్ రూపంలో తీసుకరావలసిన అవసరం ఏమిటి? నేను బిల్లు యొక్క అంశాలతో విభేదించి స్టాట్యుటరీ మోషన్ మూవ్ చేయలేదు. స్టాట్యుటరీ రిజల్యూషన్‌ను ఎందుకోసం తీసుకవచ్చానంటే అసలు ఈ ప్రభుత్వం ఇలాంటి సంస్థలపైన అనుసరిస్తున్న పద్ధతికి, ఆర్డినెన్స్ పద్ధతికి వ్యతిరేకంగా తీసుకవచ్చాను. ఇది క్రొత్త విషయము కాదు. మాకు ప్రభుత్వం తెలియజేసిన లెక్కల ప్రకారంగానే 1977-78 వ సంవత్సరంలో దీనిని టేక్ ఓవర్ చేశారు. మొట్టమొదట చేసినప్పుడు మూడు సంవత్సరాలు మాత్రమే గడువు పెట్టుకున్నారు. ఈ మూడు సంవత్సరాలు అయిన తరువాత మరల రెండు సార్లు ఈ గడువును పొడిగించుకోవడం జరిగింది. అంటే దాదాపు 10 సంవత్సరాలనుంచి ఈ సమస్య ప్రభుత్వ దృష్టిలో వున్నది. దీని యొక్క గడువు పూర్తికాబోతున్నదనే సంగతి మూడు సంవత్సరాల క్రిందటనే ప్రభుత్వానికి తెలుసు. ఈ మూడు సంవత్సరాల కాలంలో అనేకసార్లు మన శాసన సభ సమావేశాలు జరిగినాయి. కాని దూరదృష్టితో ప్రభుత్వం దీనిని స్వాధీనపరచుకోవాలనే వుద్దేశ్యంతో బిల్లును తయారుచేసి శాసన సభ ముందు పెడితే బాగుంటుంది. అది ప్రజాస్వామ్య సూత్రాలకు అనుగుణంగా వుండేది. అఖిల భారత స్థాయిలో జరిగిన స్పీకర్ల సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా వుండేది. ఆర్డినెన్స్
12-50 p.m. పాస్ చెయ్యడమంటే శాసన సభను కాదని ధిక్కరించడమే అవుతుందని ఖచ్చితంగా స్పీకర్స్ సభలో యిదివరకు అభిప్రాయపడడం జరిగింది.

ఆర్డినెన్స్ జారీ చేసే యీ పద్ధతి, ఎంతో అసాధారణ పరిస్థితులలో వుపయోగించవలసిన యీ ఆయుధాన్ని సాధారణ పరిస్థితులలో కూడా వుపయోగించిన యీ ప్రభుత్వ రీతిని నిరసిస్తూ, దానికి వ్యతిరేకంగా నేను స్టాట్యుటరీ రిజల్యూషన్ మూవ్ చెయ్యడం జరిగింది. కనీసం యికనుంచైనా యిలాంటి తప్పు పద్ధతులకు పూనుకోకుండా వుండాలని నేను ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను.

ఇంక బిల్లు విషయం, ఇలాంటి పరిశ్రమలను టేకోవర్ చెయ్యడమన్నది సరైన నిర్ణయం. ఇదివరకే, సుమారు 14, 15 సంవత్సరాల క్రిందట, నాకు సంవత్సరం సరిగా గుర్తులేదు, యీ శాసన సభలో ఒక తీర్మానం ఆమోదించ బడింది. అది అనధికార తీర్మానం. మొత్తం చక్కెర పరిశ్రమను జాతీయం చెయ్యాలన్నది ఆ తీర్మానం. అయితే, తీర్మానం చేసినా ఈ ప్రభుత్వం మిగతా చర్యలకు పూనుకోలేదు. డబ్బు ఎంతో కాదు. ఇప్పుడు దివాళా తీసిన పరిశ్రమలను స్వాధీనం చేసుకోవడానికి పూనుకుంటున్నందుకు, దీనిని వ్యతిరేకించ వలసిన అవసరం లేదు. దీనిని నేను బలపరుస్తున్నాను. కాని, ఇక్కడ ప్రధానమైన విషయం ఒకటి వుంది. ఈ మిల్లున మనం సరియైన, లాభప్రదమైన పద్ధతిలో నడిపించవలసిన అవసరం వుంది. వీటిని కూడా యితరులకు యివ్వకుండా నిజాం షుగర్ ఫ్యాక్టరీకి ఆ తరువాత కాలంలో దానికి ప్రత్యేకమైన, ఆథరైజ్డ్ కంట్రోలర్‌గా, లేక ఏజెంట్‌గా వుండే కార్పొరేషన్ హోదా దానికి యిచ్చి ఆ ప్రకారం నడిపించడానికి నిర్ణయం తీసుకోవడం కూడా హర్షించదగినదే. కాకపోతే, మనకు నిజాం షుగర్ ఫ్యాక్టరీలోగాని, బోధన్ షుగర్ ఫ్యాక్టరీలోగాని, మిరియాలగూడ ఫ్యాక్టరీలోగాని లాభాలు రావడం లేదు. నష్టాలు వస్తున్నాయి. ఇవన్నీ చూసినప్పుడు మొత్తానికి మనం యీ ఇండస్ట్రీనే లాభప్రదంగా నడపడానికి అవసరమైన చర్యలు తీసుకోవలసి వుంది. పోటీ ఎంతవరకు అవసరం; ఎఫిషియెంట్ మేనేజ్‌మెంట్ ఎంతవరకు అవసరం? లెవీ షుగర్, ఫ్రీ షుగర్ నిర్ణయాలు, అలాగే కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ద్వంద్వ సూత్రం – ఉత్తరాది రాష్ట్రాలకు ఒక సూత్రం, దక్షిణాది రాష్ట్రాలకు ఒక సూత్రం – యివి లేకుండా చూడవలసిన అవసరంవుంది. ఇంక, మొలాసిస్, రెక్టిఫైడ్ స్పిరిట్ అమ్మకాలు; ఇది యీ ఇండస్ట్రీకి చక్కని లాభాన్ని చేకూర్చే ముఖ్యమైన అంగం కాబట్టి, ఇలాంటి ఉత్పత్తి కూడా వుపయోగకరంగా తయారుచేసుకోవలసిన అవసరం వుంది. అలాగే, దీనితో పాటు అన్సిలరి ఇండస్ట్రీస్ కూడ డెవలప్ చేసుకోవలసి వుంటుంది. చెరకు పిప్పి, దానిని వృథా కానివ్వకుండా, కాగితపు ఉత్పత్తికి, ఇతర ఉత్పత్తులకు వుపయోగించుకుంటూ ఆ పద్ధతుల ద్వారా యీ పరిశ్రమను లాభకరంగా నడిపించవలసి వుంటుంది. ఈ సందర్భంలోనే చల్లపల్లి షుగర్ ఫ్యాక్టరీని జాతీయం చెయ్యాలని ప్రభుత్వాన్ని మా పార్టీ తరఫున నేను బలంగా కోరుతున్నాను. ఆ రోజున ఏవో వుద్దేశాలలో, వాదోపవాదాలలో వాపసు తీసుకోవడం జరిగింది. అది సమర్థనీయం కాదు. బహుశా కొంతమంది

తమకు దురుద్దేశాలు ఆపాదించారని, అంటగట్టారని అంటూ షీల్డ్ కావడం జరిగింది. అది మంచిది కాదు. చర్చల సందర్భంలో ఆయా పార్టీలవారు తమ తమ అభిప్రాయాలు చెబుతారు. దాని మంచి చెడు నిర్ణయించవలసిన బాధ్యత ప్రజానీకానిది. అంతేగాని, ఎవరో తమకు దురుద్దేశాలు ఆపాదించారని ఉపసంహరించుకున్నామని చెప్పడం, సరికాదు. నిజానికి, ఆ వాదనను సాగదీస్తే ఏ ప్రభుత్వం అధికారంలో వుండడానికి వీలు వుండదు. ఈ ప్రభుత్వం అధికారంలో వుండడానికి వీల్లేదని, కుంభకోణాలు జరుగుతున్నాయని, పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని, అల్లుళ్ళ రాజ్యమని ఆరోపణలు చేసినప్పుడు వాటిని లక్ష్యం చేస్తున్నారుగదా. ప్రభుత్వాన్ని వదలి వెళ్ళిపోతాం అనడం లేదుగదా. రాజీనామా చేసి పోతాం అనడం లేదుగదా. ప్రతిపక్షం వున్నప్పుడు వాదవివాదాలు వుంటాయి. వాటిని తట్టుకుని నిలబడవలసిన అవసరం వుంటుంది. ఆ దృష్ట్యా, చల్లపల్లి షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించి ఆలస్యం లేకుండా, అనుకున్న బిల్లు రేపు వచ్చే శాసనసభ సమావేశంలో ప్రభుత్వం ప్రవేశపెట్టాలని నేను బలంగా డిమాండ్ చేస్తున్నాను.

ఇంక, ఇప్పుడు దీనికి సంబంధించి నేను క్లాజు—11 కు ఒక సూచనచేసి వున్నాను, వేతనాలు వగైరాల విషయంలో కార్మికులు, లేక ఉద్యోగులు తమ హక్కును నివేదించడానికి 30 రోజులు గడువు మాత్రమే ఇందులో పెట్టారు. ఆ 30 రోజుల గడువును పెంచుకుని నా కోరిక, అయితే ప్రభుత్వం వైపు నుంచే అరు నెలలపాటు అని పెంచారు. కాబట్టి, ప్రభుత్వ సవరణ నా సూచనకు అనుగుణంగా వుంది కాబట్టి, నా సవరణను ఉపసంహరించుకుంటున్నాను.

రెండవది—షెడ్యూలు—1 పెట్టారు. పార్ట్-1 లో కేటగిరి-1, పార్ట్—2, కేటగిరి-2 పార్ట్—3లో కేటగిరి-3 పెట్టారు. ఈ కేటగిరీస్ ఎందుకంటే- మొట్ట మొదట ఎవరికి డబ్బు చెల్లించాలి, దానికి సంబంధించి, కేటగిరి-1లో కార్మికులు, ఉద్యోగుల జీతాలు, పి. ఎఫ్. కంట్రిబ్యూషన్స్, ఆ విధంగా ఉద్యోగులకు రావలసిన బకాయిల గురించి చేర్చారు. కాని, రైతులకు యివ్వవలసిన దానిని మూడవ కేటగిరి క్రింద చేర్చారు. రెండవ కేటగిరి క్రింద బ్యాంకులు, ఇతర ద్రవ్య సంస్థలకు యివ్వవలసిన డబ్బు గురించి చేర్చారు. నా సూచన ఏమంటే- ఇప్పుడు కార్మికులకు, ఉద్యోగులకు యిచ్చే జీతాలతో బాటుగా రైతులకు యివ్వవలసిన డబ్బుకూడా మొదటి కేటగిరిలో చేర్చాలి. ఆ డబ్బుకూడా ఎక్కువ కాదు. ఇందులో, మీరు తెలిపిన దాని ప్రకారమే కార్మికులకు, ఉద్యోగులకు యివ్వవలసింది 35.60 లక్షలు రైతులకు యివ్వవలసింది 23.22 లక్షలు, మొత్తం కలుపుకుంటే 58.58 లక్షలు అవుతుంది. ఇది పెద్దమొత్తమేమీ కాదు. బ్యాంకులు ఇతర ఆర్థిక సంస్థలకు యివ్వవలసింది 3 కోట్ల 71 లక్షల 37 వేల రూ.లు అవుతుంది. ఇంత పెద్ద మొత్తాన్ని రెండవ కేటగిరీలో పెట్టి, రైతులకు యివ్వవలసిన చిన్న మొత్తాన్ని మూడవ కేటగిరిలో పెట్టడం న్యాయం కాదు, అందుకని రైతులకు చెల్లించవలసిన దానిని మొదటి కేటగిరిలో చేర్చమని దీనిని ఆమోదించమని మంత్రిగారిని నేను కోరుతున్నాను. ఇల్లు అలుకంగానే

పండుగ కాదన్నట్లు, యీ బిల్లు ప్రవేశపెట్టడంతో సరిపోదు, రైతులకు కార్మికులకు వుపయోగపడే విధంగా నిర్వహించవలసి వుంది. దీనిని బాధ్యతగా స్వీకరించి సక్రమంగా నిర్వహించడానికి, ప్రయోజనకరంగా నిర్వహించడానికి పూనుకోవలసిందిగా కోరుతూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. బాల్‌రెడ్డి :— అధ్యక్షా, శ్రీరామా షుగర్స్ అండ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ బొబ్బిలి, సీతానగరంలో వున్న రెండు చక్కెర ఫ్యాక్టరీస్‌ను మన రాష్ట్రప్రభుత్వం తీసుకోవడానికి ముందుకు వచ్చినందుకు మా పార్టీ తరపున మేము ప్రభుత్వం తీసుకున్న చర్యకు హర్షం తెలుపుతున్నాము, ఇప్పుడే గౌరవ సభ్యులు చెప్పారు—చల్లపల్లి షుగర్ ఫ్యాక్టరీ విషయంలో మా పార్టీ ఆ నాడు ఏమాత్రం వ్యతిరేకించ లేదు కేవలం, ఆ ఫ్యాక్టరీని స్వీకరించడానికి ప్రవేశ పెట్టిన బిల్లును సెలెక్టు కమిటీకి పంపించమని ఆ నాడు మేము కోరడం జరిగింది. ఈనాడు కూడా మీకు నేను అదే విషయాన్ని చెబుతున్నాను. చల్లపల్లి విషయంలో మా పార్టీ రైతులకు గాని, కార్మికులకుగాని వ్యతిరేకం కాదు. కేవలం, ఆ నాడు సెలెక్టు కమిటీకి నివేదించమని కోరడం జరిగింది. రాష్ట్రప్రభుత్వం చిత్తశుద్ధితో ఇప్పటికయినా ఆ బిల్లును తిరిగి ప్రవేశపెడితే మా పార్టీ హర్షిస్తుందని మీద్వారా నేను మనవి జేస్తున్నాను. రెండవది—ఇప్పుడు పెద్దలు ఓంకార్ గారు కూడా సెలవిచ్చారు—కార్మికులకు చెల్లించవలసింది 35.65 లక్షలు; రైతులకు యివ్వవలసింది—ఉత్పత్తిదారులకు—23.22 లక్షలు, ఇది చాలా తక్కువ మొత్తం ప్రయారిటీ క్రింద యీ మొత్తం మొదటనే ప్రభుత్వం వారికి చెల్లించవలసి వుంది. రైతులు, ఉత్పత్తిదారులు సుఖంగా వుంటే వారు ఉత్పత్తి కూడ ఎక్కువగా చెయ్యడానికి అనుకూలంగా వుంటుంది బ్యాంకుల ద్వారా యితరుల 1-00 p.m. హామీల మీద యిచ్చే డబ్బును వడ్డీతో చెల్లిస్తున్నారు. రైతులకు యిచ్చే బకాయి 23 లక్షలు మాత్రమే వుంది. రైతుకు కూడ వడ్డీతో యివ్వవలసిన బాధ్యత వుందా లేదా ? రైతులకు యిచ్చే బకాయి వడ్డీతో కలిపి యివ్వాలి. కార్మికులు కొన్ని సంవత్సరాలనుంచి పని చేస్తున్నారు. ఇప్పుడున్న కార్మికులందరికి హాని జరగకుండా చూడవలసివుంది. లేకపోతే అన్యాయం జరుగుతుంది. టేక్ ఓవర్ చేసినదుపుతామని గొప్పగా చెప్పుకొంటున్నారు. హైదరాబాదు నగరంలో డి.బి.ఆర్. మిల్స్‌లో 3000 కార్మికులుంటే యాజమాన్యం వారు 600 మందిని తీసుకొన్నారు. మిగతా 2400 మందిని ఎందుకు బయట పెట్టవలసివచ్చింది ? ఇలా కాకుండా ఇప్పుడు తీసుకునే షుగర్ ఫ్యాక్టరీలలో కూడ అందరి కార్మికులను తీసుకొనే విధంగా చూడాలి. మా పార్టీ తరపున ఈ బిల్లుకు సహకారాన్ని తెలియచేస్తున్నాను.

*శ్రీ ఎ. ధర్మారావు (దుగ్గిరాల) :—అధ్యక్షా, షుగర్ అండర్ టేకింగ్స్‌ని ఈ ప్రభుత్వం మొదటగా టేక్ఓవర్ చేయడం ప్రారంభించింది కాదు. 10 సంవత్సరాల క్రితమే ఒక మేనేజిమెంటును టేక్ఓవర్ చేశారు. 1979 లో మరొక షుగర్ ఫ్యాక్టరీని టేక్ఓవర్ చేసి నిజామ్ షుగర్ ఫ్యాక్టరీకి అప్ప

గించారు మొత్తం మీద 10 సంవత్సరాలలో ఒక స్థితికి వచ్చి నష్టం లేకుండా వర్కింగ్ కండిషన్‌లోకి లాభం క విధంగా సంతోషదాయకమైన విషయం. గా ప్రభుత్వం నిర్ణయించిన 10 సంవత్సరాల గడువు యిప్పుడు అయిపోతున్నది. కాబట్టి మొత్తం ఫ్యాక్టరీని టేక్ ఓవర్ చేయడానికి బిల్లును ప్రవేశపెట్టారు. నేను ఈ బిల్లును బలపరుస్తున్నాను. సమర్థిస్తున్నాను. దీనిలో కొన్ని లోసుగులు, యిబ్బందులు వున్నాయి. వేరే దృష్టితో తీసుకోకుండా నిర్మాణాత్మక సూచనలను ఆమోదిస్తారనుకొంటున్నాను. డాక్టర్ గారు, బాస్ రెడ్డిగారు చెప్పారు. ప్రయారిటీ ఆర్డరులో కాంపెన్సేషన్ పే చేయడం గురించి. సెక్షన్ 10 లో 10 (c) the question of discharging any liability with regard to matter specified in a lower category shall arise only if a surplus is left after meeting all the liabilities specified in the immediately higher category అని వుంది. ప్రయారిటీస్ ఫిక్స్ చేశారు. రైతులకు మొదటి కేటగిరిలో కలిపితేనే న్యాయం జరుగుతుంది. అందరికీ ఈక్వల్‌గా కాకుండా మొదటి స్థానంలో వారి బాకీలు తీరితేనే తర్వాత స్థానం వారికి ఇచ్చేది. ఈ ఫ్యాక్టరీ రైతుల కోసం వుంది రైతుల కోసం టేక్ ఓవర్ చేస్తున్నామంటూ రైతులకివ్వవలసిన లయబిలిటీని 8వ కేటగిరిలో చూపించడం అన్యాయం.

(2) ఈ బాండు 5 సం॥ల తర్వాత మార్చుకోవచ్చునట. ఈ బాండ్స్‌తో రైతులను బాధపెట్టడం న్యాయం కాదు కేటగిరి 2లో చాల పెద్ద మొత్తం వుంది దాని తరువాత మిగిలితే తప్ప రైతులకు రాదు. కార్మికులతో పాటు రైతుల లయబిలిటీని కూడ 1వస్థానంలో చూపించవలసిన అవసరం వుంది రైతుల లయబిలిటీ 63 లక్షల చిల్లర వున్నట్లుంది. సెక్షన్ 9 క్లాజు 2లో వుంది. 3 సంవత్సరాల లోపల సప్లయి చేసిన వారికి మాత్రమే ఈ బకాయి చెల్లిస్తాం. అంతకుముందు సప్లయి చేసిన చెరుకు బకాయి చెల్లించవలసిన అవసరం లేదని బిల్లులో వుంది అది చాల అన్యాయం. అధికార పార్టీ సభ్యులు కూడా చెప్పారు. 7, 8 సంవత్సరాల నుంచి బకాయి వున్న రైతులున్నారని టైము అయిపోయిందని వారికి చెల్లించవలసిన డబ్బును ఎగకొట్టడం అన్యాయం. రైతుల బకాయిలకు టైము లిమిట్ పెట్టకుండా రైతులకు పూర్తిగా చెల్లించవలసిన అవసరం వుంది రైతులకు 8వ కేటగిరి నుంచి మొదటి కేటగిరికి మార్చవలసిన అవసరం వుంది కాంపెన్సేషన్ మొత్తములో సగము డిపాజిట్ చేస్తున్నారు. రిడీము చేసుకొనడానికి వీలుగా బాండ్లను యిస్తారట. (L) కేటగిరి 1 క్రింద డిపాజిట్ చేసే మొత్తంనుంచి రైతులకు వెంటనే పేమెంటు జరిగేవిధంగా చూడాలి. దానికవసరమైన సవరణలు చేయాలని మనవి చేస్తున్నాను. కాంపెన్సేషన్ ఎరైవ్ అయిన బేసిస్ ఏమిటో ఫర్నిష్ చేస్తే బాగుంటుంది. కాంపెన్సేషన్ అమౌంటు 86 లక్షలు చూపిస్తున్నారు. అది ఎరైవ్ అయిన మొత్తం అని ఎట్లా తెలుస్తుంది. అంటే గవర్నమెంటుకు ఏవో మోటివ్స్ వున్నాయనడం లేదు. ఈ మొత్తమును ఎట్లా ఎరైవ్ అయినారు? బుక్ వాల్యూతోనా? మార్కెటు వాల్యూతోనా?

నెగోషియేషన్స్‌తోనా? ఎట్లా ఎరైవ్ అయినారు? దానిని చూపించకపోతే అనుమానాలకు దారి తీస్తుంది. చల్లపల్లి షుగర్స్ గురించి ప్రస్తావించవలసిన అవసరం వుంది. చల్లపల్లి షుగర్స్ టేక్ ఓవర్ బిల్లును ప్రవేశపెట్టినపుడు మేము వ్యతిరేకించ లేదు. బలపరచాం. దానిలో లొసుగులు చూపించాము. రు. 11 కోట్లపైన కాంపెన్సేషన్ యిస్తున్నారు. అది కూడ ఏ బేసిస్‌పైన ఎరైవ్ అయినారు? మార్కెటు వాల్యూతోనా? బుక్ వాల్యూతోనా? నెగోషియేషన్స్‌తోనా? ఏ పద్ధతి క్రింద ఏ సూత్రాల ప్రకారము ఎరైవ్ అయినారని అడిగితే దానిని వంకగా చూపి బిల్లునే విత్‌డ్రా చేసుకొన్నారు, అక్కడ కూడా రైతులకు చెల్లించవలసిన బకాయీని ఆఖరిదానిగా స్థానంలో చూపించారు. డబ్బు చెల్లించడానికి ప్రియారిటీస్ అక్కడ కూడ పెట్టారు 6వ స్థానానికి వచ్చేటప్పటికి రైతులకు డబ్బు ఏమీ వుండదు. రైతులకోసం టేక్ ఓవర్ చేస్తున్నామని చెబుతున్నారు. రైతులకు ఏమీ మిగలదు. రైతులకు బకాయిలకు మొదటి స్థానానికి తీసుకురావాలని అడిగాం. దురదృష్టవశాత్తు ఏదో వంక చూపి ఆ బిల్లును విత్‌డ్రా చేసుకొన్నారు చల్లపల్లి షుగర్స్ కూడా టేక్ ఓవర్ చేయడానికి బిల్లును తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నాను. అదృష్టవశాత్తు ఇటీవల షుగర్‌కు డిమాండ్ ఎక్కువగా వుంది షుగర్ కేన్ ప్రొడ్యూస్ చేసే రైతులకు బాగానే వుంటుంది, పరిశ్రమకు బాకీ వుండదు. తక్కిన పంటలకు ఆ పరిస్థితి లేదు. తక్కిన పంటలు పండితే రైతుల చాల దుస్థితిలో వున్నాయి. దీనిపైన శ్రద్ధ తీసుకోవలసిన అవసరం వుంది. షుగర్ ఇటీవల మంత్రిగారు యిచ్చిన స్టేటుమెంటు చూశాను. టన్నుకు 50 రూపాయలుచేసి సబ్సిడీని విత్‌డ్రా చేసుకొంటున్నామన్నారు. నిలుపుచేస్తున్నారు. ఇది చాల అన్యాయం. సబ్సిడీ లేకుండా చేస్తే గిట్టుబాటు ధరను ఫ్యాక్టరీలు యివ్వగల స్థితిలో లేవు. సబ్సిడీని కంటిన్యూ చేయాలి. అదేమి భిక్షము యివ్వడం కాదు. ఓపెన్ మార్కెటులో మొలాసిస్ టన్ను 2 వేలకు అమ్ముతోంది. ఓపెన్ మార్కెటులో అమ్మకోనివ్వకుండా ప్రభుత్వం మొలాసిస్‌కు టన్ను రు. 60/-లకు పుచ్చుకొంటున్నది దాని ద్వారా వచ్చే సారాయితో 500 కోట్లు ప్రభుత్వం సంపాదిస్తోంది. మొలాసిస్‌ని నామమాత్రపు రేటుకు తీసుకొంటూ సబ్సిడీ యివ్వము అనడం అన్యాయం. అది పరిశ్రమకు గొడ్డలిపెట్టు అవుతుందని మనవి చేస్తున్నాను. అదే సందర్భములో మంత్రిగారికి యింకొక సూచన కూడ చేస్తున్నాను. ఈ 1-10 p. m.
పరిశ్రమ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం యీనాడు షుగర్ కేన్ డెవలప్‌మెంటుకు విరివిగా లోన్స్ యివ్వడానికి సిద్ధంగా వుంది-డిఫరెన్షియల్ రేటు ఆఫ్ యింటరెస్టుతో-4 పర్సంటు యింటరెస్టుతో లోన్స్ యివ్వడానికి ఆఫర్ చేస్తున్నది. ఇతర రాష్ట్రాలకు ఇచ్చారు. మన రాష్ట్రమునుండి కూడా లోన్స్ ప్రపోజల్సు పంపించుమని వారు కోరారు. డీటేల్డు ప్రపోజల్సు పంపడం గాని శ్రద్ధతో పర్స్యూ చేయడం గాని జరగకపోవడం వల్ల యీ అమౌంటు డ్రా చేసినట్లుగా లేదు. ఆ అవకాశాలను కేంద్రం ద్వారా వుపయోగించుకోవాలి.

లెవీ ప్రైసు సంగతి కొంత మంది ప్రస్తావించారు, కేంద్రమువల్ల అన్యాయం జరుగుతుందన్నారు. ఈ బాడు లెవీ ప్రైసుకు సంబంధించినంతవరకు ఒక ప్రిన్సిపుల్ పెట్టారు. అది కేవలము రికవరి బేసిస్ మీద బి ఎ పి సి. వారు ప్రైసును ఫిక్స్ చేస్తున్నారు. ఒక్కొక జోన్‌కు ఒక్కొక్క రకంగా ఫిక్స్ చేయడం జరుగుతోంది. అయితే కేవలం రికవరీ బేసు తప్పితే మరొకటి కాదు. రాజకీయ పార్టీ అని గాని ప్రదేశం అని గాని రాష్ట్రం అని గాని కాదని మనవి చేస్తున్నాను ఆ బేసిసు మీద ప్రైసు ఫిక్స్ చేసే సమయంలో మన రాష్ట్రమును ఒక యూనిటుగా తీసుకొని ప్రిస్క్రైబ్ చేస్తున్నారు. అలా చేసినందువల్ల, తెలంగాణ, రాయలసీమ ఏరియాసులో కొంత రికవరీ ఎక్కువ రావడంవల్ల, కోస్తా జిల్లాల్లో రికవరీ తక్కువగా వుండడంవల్ల కోస్తా జిల్లాలకు నష్టం వస్తున్నది. అందుచేత ఏ ఫ్యాక్టరీకి ఆ ఫ్యాక్టరీని ఒక యూనిటుగా తీసుకొని బి ఎ పి సి. వారు లెవీ ప్రైసును ఫిక్స్ చేస్తే బాగుంటుంది. దానికొరకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని మనవి చేస్తున్నాను.

పోతే ఇటీవల షుగర్ పరిషత్తు అని ఒక దానిని రాష్ట్రములో ఏర్పాటు చేస్తాం అన్నారు. దానికి కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలను అప్పగిస్తామంటున్నారు. రైతులకు అంకితం చేయడానికి యీ పద్ధతి అంటున్నారు. రైతులకు అంకితం అనేమాటను గత రెండు సంవత్సరాలనుండి అనేకసార్లు వింటున్నాము; యీ ప్రభుత్వంనుండి. కాని దురదృష్టవశాత్తు రైతులకు అంకితం చేయడం పోయి రైతు ప్రతినిధుల చేతుల నుండి ఫ్యాక్టరీలను లాక్కొని పార్టీ ప్రతినిధులకు అంకితం చేశారు కొన్నాళ్లు. తరువాత యిప్పుడు ప్రభుత్వం అధికారులకు అంకితం చేసున్నది. ఈ ఫ్యాక్టరీలను రైతుల చేతుల నుండి లాక్కోవడం జరిగింది. మరి అలాంటప్పుడు రైతు ప్రతినిధులకు అంకితం చేస్తామనే మాటకు అర్థం తెలియడం లేదు. మహారాష్ట్ర మోడల్ పెడుతున్నామంటున్నారు మహారాష్ట్రలో ఎన్నడూ కూడ యీ రైతులు ఎన్నుకున్న ప్రతినిధుల నుండి యీ ఫ్యాక్టరీలను తీసుకున్నటువంటి సమయం లేదు. అధికారుల చేతుల్లోకి పోలేదు. కాని యిక్కడ దురదృష్టవశాత్తు రైతు ప్రతినిధుల నుండి లాక్కొని అధికారులకు అప్పగిస్తూ రైతులకు అంకితం చేస్తున్నామంటున్నారు, దానికి అర్థం ఏమిటో తెలియడంలేదు. అందుకని అది మానుకొని కోఆపరేటివ్ ఫ్యాక్టరీలకు ఎన్నికలు పెట్టి ఎన్నుకోబడిన రైతు ప్రతినిధులకు అప్పగిస్తే రైతులకు అంకితం అయి వుంటాయి. వాటికి యివ్వవలసిన తోడ్పాటును యిస్తే వృద్ధి చెందుతాయి. ఇకపోతే దీనిపైన మూడు నాలుగు కమిటీలను ఏర్పాటు చేశారు. ఏ కమిటీని ఏర్పాటు చేసినా కోఆపరేటివ్ షుగరు ఫ్యాక్టరీకి సంబంధించి ఒక్కరిని అయినా అందులో వేయలేదు. కేవలం పొలిటికల్ రిహాబిలిటేషను కొరకు ఎవరికో పని కల్పించడానికి అని ఏవో కమిటీలను ఏపాయింట్ చేయడం అని ఏవో రిపోర్టు యిప్పుడ జరుగుతున్నది ఎన్ని కమిటీలు వేశారో అంతు లేదు. ఎన్ని రిపోర్టులు వచ్చాయో అంతు లేదు, కమిటీల మీద

కమిటీలను వేస్తున్నారు కాని ఏ రిపోర్టు కూడ హౌస్ ముందు పెట్ట లేదు. ఇటీవల నారాయణరెడ్డిగారితో మంత్రిగారి అధ్యక్షతన కమిటీని వేశామన్నారు. ఆ కమిటీ ఆ రిపోర్టును హౌస్ ముందు పెడితే దానిని చర్చించి నిర్మాణాత్మకమైనటువంటి సూచనలు ఇవ్వడానికి అందరికి అవకాశం వుంటుంది. ఈ బిల్లును బలపరుస్తూ ఈ సూచనలను మంత్రిగారు దృష్టిలో పెట్టుకొని ఆచరించడానికి ప్రయత్నిస్తారని ఆశిస్తున్నాను ప్రత్యేకించి రైతులను మూడవ కేటగిరీ నుండి తీసి ఒకటవ కేటగరీలో పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎన్. ఫరూఖ్:—అధ్యక్షా ఈ రోజు నేను ప్రవేశపెట్టిన బిల్లును గౌరవసభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించినందుకు వారందరికి అభివందనలు తెలియ జేస్తున్నాను విజయనగరం జిల్లాలోని బొబ్బిలి, సీతానగరం ఫ్యాక్టరీలు దాదాపు ఖాయిలా పడిన పరిస్థితులలో 77 అక్టోబరులో బొబ్బిలిలోని షుగరు ఫ్యాక్టరీని, 79 లో సీతానగరం షుగరు ఫ్యాక్టరీని కేంద్ర ప్రభుత్వం తీసుకొని ప్రభుత్వ యాజమాన్యం క్రింద వున్న నిజాం షుగరు ఫ్యాక్టరీ యాజమాన్యానికి అప్పగించడం జరిగింది తరువాత 1981 లో మంత్రిమండలి సమావేశమై మొదటసారిగా బొబ్బిలి, సీతానగరం చక్కెర కర్మాగారాలను ప్రభుత్వం స్వీకరించాలని ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ విషయములో మంత్రి మండలి ఉప సంఘం పరిశీలించి 81 నవంబరులో కొన్ని సూచనలు చేసింది. గౌరవసభ్యులు శ్రీ గంగారెడ్డి గారుకూడా తెలియజేశారు ఒకటి, దృష్టిలో వుంచుకొని చెరుకు ఉత్పత్తి దారుల ప్రయోజనాలను, పనివారుల ప్రయోజనాలను ఖాయిలా పడిన ఈ రెండు పరిశ్రమలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి. రెండవది, చక్కెర కర్మాగారాలను పూర్వపు యాజమాన్యానికి స్వాధీనపరచకూడదు. మూడవది, ఎప్పుడు స్వాధీనం చేసుకున్నా పాలనా, ఆర్థిక విషయాలను దృష్టిలో వుంచుకొని నిర్ణయం తీసుకోవాలి. నాలుగవది, కేంద్ర ప్రభుత్వ వారు అవసరమైన పరిమితి మంజూరి చేయవలసిందిగా కోరడం జరిగింది చక్కెర కర్మాగారాల ఆస్థులను దృష్టిలో పెట్టుకొని ముట్టవలసిన ప్రతి ఫలం నిర్ణయం చేసి ప్రణాళికలో సర్దుబాటు చేసి అవసరాలకనుగుణంగా నిధులు విడుదల చేయాలి. అయిదవది, బ్యాంకులకు చెల్లించవలసిన బకాయీల గురించి, కర్మాగారములో వున్న అవసరాల కనుగుణంగా నిజాం షుగర్ ఫ్యాక్టరితో సంప్రదింపులు జరుపాలి. ఆరవది, ఈ కర్మాగారాలను ఆధునీకరణ చేయడానికి అవసరమైన నిధులను నిజాం షుగరు ఫ్యాక్టరీ భరించాలి. ఈ సూచనలు వచ్చిన తరువాత 1982, జనవరిలో కేబినెటు మీటింగులో యీ ఫ్యాక్టరీలను టేకోవరు చేయాలని ఆమోదించిన తరువాత ఒక డ్రాఫ్ట్ శాసనం తయారు చేసిన తరువాత దాని మీద కొన్ని వివరాలు కోరడం జరిగింది. ఎప్పటికప్పుడు యీ ఫ్యాక్టరీలను సంవత్సరం, ఆరు నెలలు పొడిగించు కుంటూ రావడం వల్ల దీర్ఘ కాలయాపన జరిగింది. తుది నిర్ణయం 1984లో చేస్తూ డ్రాఫ్ట్ ఆర్డినెన్సును కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది. అయితే

ఓంకారు గారు తెలియజేసినట్లుగా యీ ఆర్డినెన్సు తీసుకురావడం, 11-6-86 నాడు ప్రెసిడెంటు గారి ఎసెంటు కావడం జరిగింది. చివరి సారిగా కేంద్ర ప్రభుత్వము వారు 30-6-86 లోపల యీ ఫ్యాక్టరీలను పర్మనెంటుగా టేకోవరు చేసేనే ఫర్దర్‌గా మేము లైసెన్సు యిస్తాము లేకపోతే లేదు అని చెప్పిన దాని మీద 26-6-86 నాడు గవర్నరుగారి ఆమోదం పొందిన తరువాత ఆ ఆర్డినెన్సును బిల్లు రూపములో యీ సభలో పెట్టడం జరిగింది. బాగారెడ్డిగారు చాలా విషయాలు ప్రభుత్వ దృష్టికి తెచ్చారు. ముఖ్యంగా వారు, ఏ ఫ్యాక్టరీ లెక్కలు ఆ ఫ్యాక్టరీకేవుంచి వచ్చే లాభాలను ఆ ఫ్యాక్టరీకే సమకూర్చాలని చెప్పారు. అయితే నిజాం షుగరు ఫ్యాక్టరీకి వచ్చే లాభాలను కొన్ని సిక్‌పడిన ఫ్యాక్టరీలకు వాడుతున్న మాట వాస్తవం. కాని అది ఒక కార్పొరేషను గాబట్టి మొత్తం యూనిట్సు ఒకటిగా చేయడం వల్ల జహీరాబాదు, షక్కర్‌నగర్ లలో వచ్చే లాభాలను కొన్ని ఫ్యాక్టరీలలో వాడడం జరుగుతుందని వారు తెలియజేశారు. కాని ఖాయిలా పడిన ఫ్యాక్టరీలను అభివృద్ధిలోకి తీసుకురావాలనేది ప్రభుత్వ వుద్దేశం గాబట్టి మెట్టుపల్లి, మిర్యాలగూడ, హిందూపూర్ లలో వున్న ఫ్యాక్టరీలు ఖాయిలా పడే పరిస్థితులలో వున్నవి గాబట్టి, వాటికి ఆ ఫ్యాక్టరీలలో వచ్చిన లాభాలను సమకూర్చడం జరుగుతుంది. ఆ ఫ్యాక్టరీల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచే వుద్దేశముతో ఇటు రైతుల సంక్షేమము దృష్టిలో పెట్టుకొని యీ నిజాం షుగరు ఫ్యాక్టరీ డబ్బులను వాడడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. వారు యింకా కొన్ని విషయాలు చెప్పారు. ముఖ్యంగా నారాయణరెడ్డి గారు సమర్పించిన రిపోర్టు గురించి అడిగారు. దాని గురించి వారు లెటరు వ్రాశారు. ఆ బుక్ కూడా వారికి పంపించడం జరిగింది. అది మధ్యలో ఎక్కడ పోయిందో నాకు తెలియదు, దానికి చింతిస్తున్నాను, ఈ రోజే వారికి ఆ బుక్‌ను పంపించడం జరుగుతుంది. నారాయణరెడ్డిగారు సూచించిన మేరకు యీ రోజు కోఆపరేటివ్ ఫ్యాక్టరీలను రైతులకు అప్పగించాలనేదే ప్రభుత్వ వుద్దేశము. చాలా మంది గౌరవ సభ్యులు చాలా విషయాలు చెప్పారు. కేటగిరి 1, కేటగిరి 2, గురించి చెప్పడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం సూచించిన మేరకు కేటగిరి 1, కేటగిరి 2, కేటగిరి 3 అని పెట్టడం జరిగింది. ఇంతవరకు కేంద్ర ప్రభుత్వ అజ్మాయిషీలో వున్న ఫ్యాక్టరీలు. ఈ సభ ఆమోదం తెలిపిన తరువాత వాటికి సంబంధించిన పూర్తి హక్కులు రాష్ట్ర ప్రభుత్వానికి రావడం జరుగుతుంది. కేటగిరి 1, 2, 3 అనేవి కేంద్ర ప్రభుత్వ సూచన మేరకే చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం యీ మధ్యన నేషనలైజ్డు బ్యాంక్సు వారితో మాట్లాడిన తరువాత ప్రధాన మంత్రి గారు ఒక ఆదేశం యివ్వడం జరిగింది. అదేమంటే—ఏదైనా ఖాయిలా పడిన ఫ్యాక్టరీ నేషనలైజ్డు బ్యాంకుకు అప్పు వుంటే మొదట ఆ నేషనలైజ్డు బ్యాంకు అప్పు తీర్చిన తరువాత గాని రైతులకు కార్మికులకుగాని యివ్వాలని. వారు సూచించిన మేరకే చేపట్టడం జరిగిందని మనవి చేస్తున్నాను. జక్కా వెంకయ్యగారు కొన్ని విషయాలు తెలియజేశారు. ముఖ్యంగా ఫైనాన్షియల్ యింప్లికేషను

గురించి గౌరవసభ్యులు అడిగారు. కాబట్టి వాటి గురించి క్లుప్తంగా రిపోర్టు యివ్వడం 10-20 p.m
జరుగుతుంది. 1984-85 లో ఈ ఫ్యాక్టరీ యొక్క బుక్ వాల్యూ 86 లక్షల రూపాయలుగా నిర్ణయించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం సూచించిన ప్రకారం కొంతమంది ఎక్స్పర్ట్సును అక్కడికి పంపించడం జరిగింది. వారు దాదాపు 26 లక్షల రూపాయలుగా నిర్ణయించడం జరిగింది. ఆ విషయం ఇక్కడ సూచించడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఫైనాన్షియల్ ఇంప్లికేషన్సు గురించి గౌరవసభ్యులు అడిగారు. ఫ్యాక్టరీవారు బ్యాంకుల నుంచి తీసుకున్న అప్పులు 65 లక్షలు. దానికి వడ్డీ దాదాపుగా 234 లక్షలు అయింది. ఈ వడ్డీ గురించి కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి తుది నిర్ణయం తీసుకోనడం జరుగుతుంది. ఈ విషయంలో బ్యాంకుల వారితో కూడా సంప్రదించడం జరుగుతుంది. అందువల్ల ఇది ఇంకా తగ్గుతుందని మనవి చేస్తున్నాను. పనివారలకు చెల్లించవలసిన బకాయిలు సుమారు 85.65 లక్షలు, చెరకు ఉత్పత్తిదారులకు చెల్లించవలసిన బకాయిలు సుమారు 28.22 లక్షలు, హామీ కలిగిన రుణాలు, హామీలేని రుణాలు వాటిపై వడ్డీ మొదలైన ఆర్థిక సంస్థలకు చెల్లించవలసిన బకాయిలు 371.37 లక్షలు. మొత్తం 43 '.24 లక్షలు. శ్రీ ఓంకార్ గారు చెప్పినట్లు చెరకు ఉత్పత్తిదారులకు, పని వారలకు చెల్లించవలసిన బకాయిలు ఇవ్వడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. బకాయిలు విషయంలో కూడా కేంద్ర ప్రభుత్వం కొన్ని సూచనలు చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం సూచించిన సూచనల మేరకు బకాయిలు ఇప్పుడు 25% కట్టవలసి ఉంటుంది, 25% రెండు సంవత్సరాలలోను, మిగిలిన 50% డబ్బు 7 సంవత్సరాలలోను ఇవ్వవలసి ఉంటుందని మనవిచేస్తూ గౌరవసభ్యులందరూ దీనిని ఏకగ్రీవంగా ఆమోదిస్తున్నందుకు వారికి అభివందనములు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎమ్. బాగారెడ్డి:— నేను క్లియర్‌గా ఒక విషయం మంత్రిగారిని అడిగాను. అంతకుముందు ఉన్న ఫ్యాక్టరీ మేనేజిమెంటు శ్రీరామ షుగర్ వారికి ఈనాడు 371 లక్షలు ప్రభుత్వం చెల్లించవలసిన బాధ్యత స్వీకరిస్తున్నది. నాకు అభ్యంతరం లేదు. శ్రీరామ షుగర్ వారు ఏదైతే డబ్బు బ్యాంకునుంచి తీసుకున్నారో ఆ డబ్బు ఫ్యాక్టరీ అభివృద్ధి కోసమే ఖర్చు పెట్టారా? ఆ విషయం ప్రభుత్వం ఎంక్వయిరీ చేసి తెలుసుకున్నదా? 600 టన్నుల క్రషింగు కెపాసిటీ ఉంటే దానిని 1000 టన్నుల క్రషింగు కెపాసిటీకి పెంచారా? వెయి టన్నుల క్రషింగు కెపాసిటీ ఉంటే 1500 టన్నుల క్రషింగు కెపాసిటీకి పెంచారా? ఏమైనా మెషినరీ కొనడానికి ఖర్చు చేసారా? వారు అప్పు వేరే కారణాలవల్ల తీసుకుంటే ప్రభుత్వం ఎందుకు నెత్తిమీద వేసుకొంటుంది? నిజాం షుగర్ ఫ్యాక్టరీ ఆర్థిక పరిస్థితి అందరికీ తెలిసినదే. నిజాం షుగర్ ఫ్యాక్టరీ చాలా దీనావస్థలో ఉంది. ఇవన్నీ నిజాం షుగర్ ఫ్యాక్టరీ చెల్లించాలంటే అది భరించలేని పరిస్థితులలో ఉంది. దానిని ఇంకా దీనావస్థలోకి తీసుకొనిపోయినట్లు అవుతుంది.

అందుచేత ఇది అంతా ప్రభుత్వమే భరిస్తుందా? ఇంతవరకు మేనేజిమెంట్ మాత్రమే తీసుకున్నాము. ఇప్పుడు మొత్తం బాధ్యత తీసుకొంటున్నాము. గత కొన్ని సంవత్సరాలనుంచి రైతులు కాని వర్కర్స్ కాని బాధ పడుతున్నారు. రైతుల యొక్క, వర్కర్సు యొక్క ఎరియర్సును చెల్లించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందా? నిజాం షుగర్ ఫ్యాక్టరీ అయితే చేయలేదు. వారి ఫైనాన్షియల్ కండిషన్సు బాగుండలేదు.

శ్రీ ఎస్. ఫరూఖ్ :—1982 లో సబ్ కమిటీ చేసిన సూచనల మేరకే ఈ రోజున తీసుకోనడం జరుగుతున్నది. ఈ బాధ్యతలు నిజాం షుగర్ ఫ్యాక్టరీకి అప్పగించడం జరిగింది కనుక నిజాం షుగర్ ఫ్యాక్టరీవారే ఆ బాధ్యతను తీసుకోవడం జరుగుతుంది. నిజాం షుగర్ ఫ్యాక్టరీ నష్టాలలో లేదని మనవిచేస్తున్నాను

శ్రీ ఎమ్. బాగారెడ్డి :— శ్రీరామ షుగర్ ఫ్యాక్టరీ మేనేజిమెంటు వారు ఏ అప్పులు అయితే తీసుకున్నారో ఆ అప్పులు ఆ ఫ్యాక్టరీ కోసమే వాడారా? ఫ్యాక్టరీకోసం వాడితే మనం తప్పకుండా ఇవ్వాలి. ఒక వేళ ఫ్యాక్టరీకోసం వాడకుండా ఉండి, షుగర్ ఫ్యాక్టరీ మేనేజిమెంటు అప్పులు ఉన్నాయి కనుక వీ ప్రభుత్వం చెల్లించాలని ప్రభుత్వం నెత్తిమీద వేసుకోవడం ఎంతవరకు న్యాయం?

శ్రీ ఎస్. ఫరూఖ్ :—నిజాం షుగర్ ఫ్యాక్టరీవారు భరించవలసి ఉంటుంది.

శ్రీ ఎమ్. బాగారెడ్డి :—ఈ రోజు 371 లక్షలు పే చేయడానికి ప్రభుత్వం బాధ్యత తీసుకొంటున్నది. వారి షుగర్ ఫ్యాక్టరీ తీసుకొంటున్నాము కనుక వారికి ఇస్తున్నాము. ఇదిగాక కంపన్‌జేషనుగా రు. 36 లక్షలు ఇస్తున్నాము. మార్కెట్ వాల్యూనుబట్టి 36 లక్షలు ఇస్తున్నాము. అదికాకుండా వేరే బాకీలు ఉన్నాయని ఇస్తున్నారు. న్యాయంగా బకాయిలు ఉంటే ప్రభుత్వం చెల్లించవలసిందే. ఆ డబ్బు ఫ్యాక్టరీ అభివృద్ధి కోసం ఖర్చు పెట్టారా? ఏ కార్యక్రమం కోసం ఈ బకాయిలు అయినాయి. దానిని నిజాం షుగర్ ఫ్యాక్టరీ తీసుకున్న తరువాత లాభాలు వచ్చాయి. అటువంటప్పుడు వారికి నష్టాలు రావడానికి గల కారణాలేమిటి?

శ్రీ ఎస్. ఫరూఖ్ :— గతంలో శ్రీరామ షుగర్ ఫ్యాక్టరీ వారికి నష్టాలు వచ్చిన సంగతి నాకు తెలియదు. ఈ ఫ్యాక్టరీకి పోయిన సంవత్సరం 50 లక్షలు ఇవ్వడం జరిగింది. ఈ సంవత్సరం 150 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం జరిగింది.

శ్రీ ఎమ్. బాగారెడ్డి :— వారికి 371 లక్షలు ఇస్తున్నాము. అది ఫ్యాక్టరీపైన ఖర్చు అయిన డబ్బు అంటే ప్రభుత్వం ఇవ్వాలి. ఫ్యాక్టరీపైన ఖర్చు కాని డబ్బు ఉంటే, వారికి ఇంకా వేరే రుణాలు ఉంటే ఉండవచ్చు. అందుచేత ఆ డబ్బు ఫ్యాక్టరీకి ఖర్చు చేశారో లేదోనని గవర్నమెంటు ఎంక్వయిరీ చేసి ఎంక్వయిరీ కమిషను రిపోర్టు ఉంటే హౌసుముందు పెట్టాలి. వారు వేరే

...గాఢంగా అప్పులు చేసి ఉంటే ఆ అప్పులు ప్రభుత్వం నెత్తిమీద వేసుకుంటే ప్రజల డబ్బు అనవసరంగా ఖర్చు చేసినవారు అవుతారు. ఆ బాధ్యత ప్రభుత్వం ఎందుకు తీసుకోవటున్నది.

శ్రీ ఎస్. ఫరూక్ :— వారు 65 లక్షల రు. లు బ్యాంకునుంచి తీసుకున్నారు వడ్డీతో కలిపితే దాదాపుగా 375 లక్షల పైచిలుకు అవుతుంది. కేంద్ర ప్రభుత్వంతో, బ్యాంకువారితో మాట్లాడిన తరువాత వడ్డీ గురించి నిర్ణయం చేస్తాము.

శ్రీ ఎమ్. బాగారెడ్డి :— 60 లక్షలు కాని 70 లక్షలు కాని ఆ డబ్బు ఫ్యాక్టరీ డెవలప్‌మెంటు కోసం తీసుకున్నారా? ప్రయివేటు అవసరాలకు తీసుకున్నారా? ఆ డబ్బు తీసుకొని ఏమి చేసారు. 600 టన్నుల క్రషింగు కెపాసిటీ ఉంటే 1000 టన్నులు కెపాసిటీ చేసారా? ఆ రోజులలో 2 కోట్లు అయితే 1500 టన్నుల క్రషింగు కెపాసిటీ ఫ్యాక్టరీ వచ్చేది. రైతులకు డబ్బు ఇవ్వలేదు, వర్కర్సుకు డబ్బు ఇవ్వలేదు. ఎరియర్సు పెట్టారు. దీనిదెబ్బ ఫర్ డీఫాల్టర్సు అనే పద్ధతి గవర్నమెంటుకు ఏమైనా ఉందా?

శ్రీ ఎస్. ఫరూక్ :— కార్మికుల రిహాబిలిటేషను కోసం అనేక లక్షలు ఖర్చు చేయడం జరిగింది

శ్రీ ఎస్. రాఘవ రెడ్డి :— బ్యాంకునుంచి 60 లక్షల రు. లు తీసుకొని వచ్చి ఈ ఫ్యాక్టరీకి వాడారా? లేక స్వంతానికి వాడారా? ఈ విషయం ప్రభుత్వం ధృవపరుచుకున్నదా అని శ్రీ బాగా రెడ్డిగారు అడుగుతున్నారు.

శ్రీ ఎస్. ఫరూక్ :— ఎందుకు తీసుకున్నారో మా దగ్గర వివరాలు లేవు.

శ్రీ ఎమ్. బాగారెడ్డి :— వివరాలు లేకపోతే ఎలాగ? యాక్టులో ఈ ప్రోవిజను పెట్టి ప్రజల డబ్బు దుర్వినియోగం చేయడానికి శాసనసభ ఎందుకు బాధ్యత వహించాలి?

శ్రీ ఎ. నరేంద్ర :— బిల్లులో స్పష్టంగా వ్రాసారు. వివరాలు లేవని మంత్రిగారు చెబుతున్నారు. వారు 65 లక్షలు బ్యాంకునుంచి తీసుకున్నారని మంత్రిగారు చెప్పారు చక్కెర తయారీతో సంబంధం లేని కార్యకలాపాలకు నిధులు మళ్ళించడం జరిగిందని వారు ఇచ్చిన నోటులో స్పష్టంగా వ్రాసారు. స్పష్టంగా వప్పుకునే బిలు పెట్టారు అయితే ఇతర కార్యక్రమాలకు మళ్ళించడం 1-30 p. m
జరిగిందని ప్రభుత్వానికి తెలుసు. అవి ఏ కార్యక్రమాలు? దేనికి ఖర్చు పెట్టారో వివరాలు లేకపోవడం ఏమిటి? వర్కర్సుకు రు. 37 లక్షలు రైతులకు రు. 28 లక్షలు ఇవ్వవలసి ఉంది. ఇవేమీ తీర్చకుండా వారు ఆ డబ్బు వేటి క్రింద ఖర్చు చేశారన్నది తెలుసుకో వలసిన అవసరం ఉంది —మనం రు. 371 లక్షలు ఇస్తున్నప్పుడు దీనిని టేకోవర్ చేసకోడానికి ఎవరు వ్యతిరేకం కాదు. కానీ

వివరాలు కావాలి. రు. 371 లక్షలు ఎందుకు ఎక్యూమలేట్ అయింది? శ్రీరాం షుగర్స్ వారు నడిపినప్పుడు లాస్ రావడం, నిజాం షుగర్ ఫ్యాక్టరీ వారు నడిపినప్పుడు లాభాలు రావడం ఎందుకని?

శ్రీ ఎన్. ఫరూక్:—వివరాలు గురించి నా దగ్గర కొన్ని వివరాలు ఉన్నాయి- స్థిరాస్థులు రు 36 లక్షల 60 వేలు ఉన్నాయి. బ్యాంకులకు చెల్లించ వలసిన అప్పులు ..

శ్రీ ఎమ్ బాగారెడ్డి:—అధ్యక్షా, మీరు కన్విన్సు అవుతున్నారా? వారి దగ్గిర సమాచారం లేకపోవచ్చు- డిపార్టుమెంటు వారికి సరైన సమాచారం ఇవ్వక పోవచ్చు. ఈ శాసన సభలో బిల్లు పాస్ చేస్తున్నప్పుడు ఈ శాసన సభ బాధ్యత కూడా ఉంటుంది. విషయాలు తెలుసుకోకుండా ప్రజాధనాన్ని ఈ విధంగా అనవసరంగా ఖర్చుపెట్టడానికి శాసనసభ అప్రూవల్ ఇస్తున్నది అనే మాట మనమీద వస్తుంది. ఈ విషయాలు మంత్రి చెపుతున్నవి, వారు ఇదివరకు కూడా చెప్పారు. మేము ఒకటే అడుగుతున్నది. రూ. 70 లక్షలు బ్యాంకు నుంచి తెచ్చుకున్నవి, షుగర్ ఫ్యాక్టరీకి కాకుండా వేరే కార్యక్రమాలకు తరలించడం జరిగిందని చెప్పారు-ఆ కార్యక్రమాలు ఏమిటి?

శ్రీ ఎన్. ఫరూక్:—దానిమీద ఒక జిల్లా జడ్జిని నియామకం చేసిన తరువాత, వారు రైతుల నుంచి, కార్మికుల నుంచి సమాచారం తీసుకున్న తరువాత డబ్బు ఇవ్వడం జరుగుతుంది-ఇప్పుడే ఇవ్వడం జరగదు.

శ్రీ వి. నరేంద్ర:—ఈ 371 లక్షల రూపాయలు నిజాం షుగర్ ఫ్యాక్టరీ నిధులనుంచి ఇవ్వలేము. కనుక ప్రభుత్వం ప్రత్యేకంగా దీనికోసం ఏమన్నా కేటాయింపు చేస్తుందా? నిజాం షుగర్ ఫ్యాక్టరీ నుంచి ఈ డబ్బు యిప్పిస్తే అనేక విధాలుగా- ముఖ్యంగా ఈ తొమ్మిది జిల్లాలకు సంబంధించిన వారికి అన్యాయం అయిపోతుంది. కంపెనీయే మూతపడుతుంది. వేరే కేటాయించ డానికి చర్య తీసుకున్నారా?

శ్రీ ఎన్ ఫరూక్:—నిజాం షుగర్ ఫ్యాక్టరీ మూతపడిపోదు. జిల్లా జడ్జీని నియమించడం జరుగుతుంది. మొత్తం క్లారిఫికేషన్ చేసిన తరువాతే చేయడం జరుగుతుంది. ఫ్యాక్టరీ కొన్ని కోట్లు అవుతుంది.

శ్రీ ఎమ్. బాగారెడ్డి:—జిల్లా జడ్జిని నియమిస్తారు- వారు ఎంత ఇవ్వాలి నిర్ణయిస్తారు అన్నారు...

శ్రీ ఎన్. ఫరూక్:-స్థిరాస్తులు ఉన్నాయి. కేంద్రప్రభుత్వం దీనిని స్వాధీనం చేసుకోకపోతే మళ్లీ ప్రయివేటు వారికి ఇవ్వడం జరుగుతుందని తెల్పడంవల్ల ఈ చర్య తీసుకుంటున్నాము.

శ్రీ ఎమ్. బాగారెడ్డి:— మేము కూడా ఇది పాస్ కావాలనే కోరుకుంటున్నాము కానీ ప్రజా ధనం వృథా కాకూడదనే చెపుతున్నాము. ఎక్కడైనా పొరబాటు జరిగితే సవరించుకోండని సూచన చేస్తున్నాను. ఈ రు. 871 లక్షలు వృథాగా వారికి ఇవ్వడానికి ఏర్పాటు చేస్తున్నారేమోనని బాధతో చెపుతున్నాను

శ్రీ ఎన్. ఫరూక్ — ఇప్పుడే ఇవ్వడంలేదు. ఉడ్డి రైతులతో కార్మికులతో మాట్లాడి వారి అప్పుల గురించి తెలుసుకున్న తరువాత, బ్యాంకులతో మాట్లాడిన తరువాత, రు. 284 లక్షల వడ్డీ మాఫు చేసే విషయం మాట్లాడిన తరువాతనే సెటిల్ చేయడం జరుగుతుంది. కేంద్రప్రభుత్వం ఈ ఫ్యాక్టరీని వెంటనే స్వాధీనం చేసికోవలసియుంటుందని తెలిసినందుననే ఇప్పుడే ఈ బిల్లును తీసుకువచ్చాము.

శ్రీ ఎమ్. బాగారెడ్డి :— దీనితో డిస్ఎగ్రిమెంట్ లేదు. ఆ విధమైనటువంటి ఎమెండ్‌మెంట్ ప్రతిపాదిస్తారా ? బిల్లు ఒక రకంగా పెట్టి ఒక రకంగా చేస్తారా ?

శ్రీ పి. అప్పల నాయుడు (పరవాడ): — శ్రీరాం షుగర్ ఫ్యాక్టరీకి రైతులు చెరకు తోలారు—వారికి డబ్బు ఇవ్వలేదు, బ్యాంకులకు కట్టలేదు. రైతులు దావాలలో ఉన్నారు దాని పైన ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంది ?

శ్రీ ఎన్. ఫరూక్ :— ఫ్యాక్టరీని స్వాధీనం చేసుకునే దానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న తరువాత మంత్రిమండలి ఆమోదం తీసుకోడం జరిగింది.

శ్రీ సి. రామచంద్రయ్య :— నిజాం షుగర్ ఫ్యాక్టరి ఈజ్ వోన్లీ ఏ రిసీవర్. రు 870 లక్షలు అంటే రు. 65 లక్షలు బాకీ చేస్తే రు. 810 లక్షలు వడ్డీ అయింది ఆ బాకీ చేసిన డబ్బును ప్రాపర్‌గా వినియోగించారా లేదా అనేది రిలవెంట్ కాదు. గౌరవ సభ్యులు బిల్లును ప్రాపర్‌గా స్టడీ చేసినట్లు లేదు. ఇప్పుడు ఎక్విజిషన్ ప్రపోజలు మెటీరియలైజ్ కావాలి. ఆ డబ్బు విషయం బ్యాంకు నుంచి సెటిల్ కావాలి—ఇప్పుడు ఈ స్టేజిలో ఆ విషయం చెపితే అపోజ్ చేసినట్లు అవుతుంది. ఆ రు. 810 లక్షల వడ్డీని వైవ్ చేయించేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా ? రెండు సంవత్సరాల లోపల రు 60 లక్షలు రీ పే చెయ్యాలి—అది ఈ ఫ్యాక్టరీ నుంచి చేస్తారా, ప్రభుత్వం నుంచి చేస్తారా ?

శ్రీ ఎన్. ఫరూక్ :— వచ్చిన ఆదాయం నుంచి చెయ్యాలి.

శ్రీ ఎమ్. బాగారెడ్డి :— షుగర్ పరిశ్రమలో ఆదాయం రావచ్చును, రాకపోవచ్చును—చెప్పలేము.

శ్రీ ఎన్. ఫరూక్ :— ఈ సంవత్సరం దాదాపు యాభై లక్షల ఆదాయం వచ్చింది.

శ్రీ ఎమ్. బాగారెడ్డి :— ఆదాయం వచ్చినా కూడా – ఒకటి రెండు ఫ్యాక్టరీలలో వచ్చినా – అయిదారు ఫ్యాక్టరీలలో నష్టం భరించవలసి ఉంటుంది నిజాం షుగర్ ఫ్యాక్టరీకి. కాబట్టి వారు సర్‌ప్లస్‌కు వచ్చే పరిస్థితి లేదు. అందువల్ల దానికి హయ్యర్ లెవెల్‌లో చర్యతీసుకోవలసి ఉంటుంది. విజయనగరం వారికి ఎప్పుడు నష్టం రాదంటారా ?

శ్రీ ఎన్. ఫరూక్ :— అవసరమైతే ప్రభుత్వం నుంచి కూడా ఇవ్వడానికి ప్రయత్నం చేస్తాము

1-40 p. m. శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— దానివల్ల నష్టం రాదు అనేది ఎజంప్షన్.

శ్రీ ఎ. ధర్మారావు :— అధ్యక్షా, రైతులకు చెల్లించే బకాయీలలో మూడు సంవత్సరాల లోపల చెరకు సప్లయి చేసిన వారికి చెల్లిస్తామని, యింతకు ముందు వారికి చెల్లించము అని యీ సెక్షన్‌లో ఉంది అది అన్యాయం ఆ రైతుల బకాయీలు యెన్నాళ్ళ నుంచి ఉన్నప్పటికీ ఆ బకాయీలు మొత్తం అన్నీ చెల్లిస్తామన్నట్లు అది ఎమెండ్ కావాలి. అది లేకపోతే రైతులకు ముప్పు యేర్పడుతుంది.

శ్రీ ఎన్. ఫరూక్ :— పాత బకాయీలు గురించి కేంద్ర ప్రభుత్వం అప్పుడున్న ప్రభుత్వం, తీసుకున్న నిర్ణయం దీనిని మనము మార్పు చేయవలసిన అవసరం లేదు. ఇప్పుడు ఉన్న బకాయీలు మన ప్రభుత్వం యివ్వడానికి రడీగా ఉంది. ఖచ్చితంగా యిచ్చితీరుతాము.

శ్రీ ఎ. నరేంద్ర :— మంత్రిగారు హామీ యిచ్చిందేమిటంటే రూ. 371 లక్షలు అవసరం అయితే నిజాం షుగర్ ఫ్యాక్టరీ నుంచి కాకుండా ప్రభుత్వం నుంచి కూడా యిస్తామని. బాగానే ఉంది. అయితే యీ సభలోనే అనేకసార్లు వాగ్దానం చేయడం జరిగింది ప్రశ్నల ద్వారా చెప్పిందేమిటంటే షుగర్ డైరెక్టర్లను వెంటనే నియమిస్తామని అన్నారు. ఇంతవరకు యెందుకు నియమించలేదు ? ఎప్పుడు నియమిస్తారు ?

శ్రీ ఎన్. ఫరూక్ :— కమీషనర్‌గారు ఇక్కడనే మార్చున్నారు. ఇది పరిశీలనలో ఉంది.

శ్రీ ఎ. నరేంద్ర :— హామీ యిచ్చినారు కదా ?

శ్రీ ఎన్. ఫరూక్ :— ఖచ్చితంగా పరిశీలన చేస్తాము.

శ్రీ సి. నర్సిరెడ్డి :— వెంటనే పూరిస్తామని చెప్పినారు. కాని యిప్పటి వరకు పూరించలేదు. ఆ డైరెక్టర్ లేకపోవడం వల్ల యీ షుగర్ ఫ్యాక్టరీకి తీరని నష్టం కలుగుతున్నది. దీనిని చూసే వారు లేరు మరల పరిశీలిస్తామని అంటే యెటా ? హామీ యిచ్చింది యేమి అయింది ?

శ్రీ ఎన్. ఫరూక్ :— ముఖ్యమంత్రిగారితో సంప్రదించిన తర్వాత నిర్ణయించడం జరుగుతుంది. ఇది నా చేతిలో లేదు.

Mr. Deputy Speaker:—Now I put the Statutory Resolution to vote.

The question is:

"This House disapproves the Bobbili and Seethanagaram (Acquisition and Transfer of Sugar Undertakings) Ordinance, 1986 (Andhra Pradesh Ordinance No. 3 of 1986) promulgated by the Governor on 26th June, 1986."

(Pause)

The resolution was negatived.

Mr. Dy. Speaker :—The question is: 1-50 p.m.

"That Bobbilli and Seethanagaram (Acquisition and Transfer of Sugar Undertakings) Bill, 1986, be taken into consideration.

(Pause)

The motion was adopted.

Mr. Dy. Speaker:—I shall now put the Clauses to vote.

CLAUSES 2 to 6

Mr. Dy. Speaker:— The question is:

"Clauses 2 to 6 do stand part of the Bill."

The motion was adopted and Clauses 2 to 6 were added to the Bill.

CLAUSE 7

Mr. Dy. Speaker:—There is one official amendment to Clause 7.

Sri N. Md. Farook:–Sir, I move:

"In Clause 7 for "within thirty days", substitute, "within six months".

Mr. Dy. Speaker:–Amendment moved.

The question is:

"In Clause 7 for "within thirty days", substitute, "within six months".

(Pause)

The Motion was adopted and the amendment was carried.

Mr. Dy. Speaker:–The question is:

Clause 7, as amended, do stand part of the Bill.

The motion was adopted and Clause 7, as amended was added to the Bill.

CLAUSES 8 to 10

Mr. Dy. Speaker:—There are no amendments to Clauses 8 to 10.

The question is :

Clauses 8 to 10 do stand part of the Bill.

The motion was adopted and Clauses 8 to 10 were added to the Bill.

CLAUSE 11.

Mr. Dy. Speaker:—There are two official amendments to Clause 11.

Sri N. Md. Farook:—Sir, I move :

"In sub-clause (3) of Clause 11 for "within thirty days", substitute, "within six months".

"In the proviso sub-clause (3) of Clause 11 for "the said period of thirty days", substitute "the said period of six months."

Mr. Dy. Speaker:—Amendments moved.

(Pause)

The question is :

"In sub-clause (3) of Clause 11 for "within thirty days", substitute, "within six months".

"In the proviso sub-clause (3) of Clause 11 for "the said period of thirty days", substitute "the said period of six months."

(Pause)

The motion was adopted and the Amendments were carried.

The question is :

Clause 11, as amended, do stand part of the Bill.

The motion was adopted and Clause 11, as amended, was added to the Bill.

CLAUSES 12 to 25

Mr. Dy. Speaker:—There are no amendments to Clauses 12 to 25.

The question is ;

Clauses 12 to 25 do stand part of the Bill.

The motion was adopted and Clauses 12 to 25 were added to the Bill.

CLAUSE 26

Mr. Dy. Speaker:—There is one official amendment to Clause 26.

Sri N. Md. Farook:—Sir, I move :

"In Clause 26 for "period of thirty days", substitute, "period of six months."

Mr. Dy. Speaker:—Amendment moved.

The question is :

"In Clause 26 for "period of thirty days", substitute, "period of six months."

(Pause)

The motion was adopted and the amendment was carried.

Mr. Dy. Speaker:—The question is :

Clause 26, as amended, do stand part of the Bill.

The motion was adopted and Clause 26, as amended, was added to the Bill.

CLAUSES 27, 28, SCHEDULE 1, SCHEDULE 2, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

Mr. Dy. Speaker:—The question is :

Clause 27, 28, Schedule 1, Schedule 2, Clause 1, Enaeting Formula and Long Title do stand part of the Bill.

The motion was adopted and Clause 27, 28, Schedule 1, Schedule 2, Clause 1, Enacting Formula and Long Title added to the Bill.

Sri N. Md. Farook:—Sir, I move :

"Bbobili and Seethanagaram (Acquisition and Transfer of Sugar Undertakings) Bill, 1986, was passed.

Mr. Dy. Speaker:—Motion moved.

The question is :

"Bobbili and Seethanagaram (Acquisition and Transfer o Sugar Undertakings) Bill, 1986, was passed.

The motion was adopted and Bobbili and Seethanagaram (Acquisation and Transfer of Sugar Undertakings) Bill, 1986, was passed.

Mr. Dy. Speaker:—The House now stands adjourned to meet again at 4-00 p. m. today.

(The House then adjourned till 4-00 p. m. today.)

The House reassembled at 4—00 p.m.,

4-00 p.m. (Mr. Speaker in the Chair)

GOVERNMENT BILL

Andhra Pradesh Gram Panchayats (Second Amendment) Bill 1986 (L. A. Bill No: 16 of 1986)

Sri M. Omkar:—Sir, I beg to move the following statutory Resolution:

"That this House disapproves the Andhra Pradesh Gram Panchayats (Amendment) Ordinance, 1986(Andhra Pradesh Ordinanee No: 2 of 1986) Promulgated by the Governer 10th June 1986".

Mr. Speaker:—Resolution moved.

Minister for Panchayati Raj and Rural Development (Sri K. Ramachandra Rao:— Sir,

I beg to move:

"That the Andhra Pradesh Gram Panchayats (Second Amendment) Bill, 1986 be taken into consideration. "

Mr. Speaker:—Motion moved.

శ్రీ యం. ఓంకార్ :—అధ్యక్షా, నేను స్టాట్యుటరి రిజల్యూషను మూవు చేసిన ప్రధాన విషయం ప్రభుత్వానికి తెలిసినదే. ఆఖరి సమయంలో టైము గడిచి పోతున్నదనే విషయం తెలిసి కూడా ఆర్డినెన్సు తీసుకుని రావడం మంచిది కాదు. ఆర్డినెన్సు తీసుకుని రావాలంటే—ఏదైనా కొత్త సమస్య ఉత్పన్నమైనప్పుడు అసాధారణ పరిస్థితి ఏర్పడినప్పుడు ఆర్డినెన్సు తీసుకుని వచ్చారంటే అది వేరే విషయం. ఆర్డినెన్సు తీసుకుని రావడం అనేది మామూలుగా తీసుకుని

వచ్చే పద్ధతికి వ్యతిరేకం. గతసారి ప్రివియల్ వచ్చినప్పుడు ఎలక్షను గురించి అడిగాను, మీరు ఎట్లాగు ఎన్నికలు జరుపలేరు, పంచాయతీ ఎన్నికల గురించి జరుపుతారో లేదో చెప్పండి. లేకపోతే ఎలక్షన్ను గురించి చెప్పండి, అట్లా కనుక మీరు చెప్పిఉనట్లయితే అప్పుడు మార్పు చేయడానికి అవకాశం ఉండేది. మీరు యిప్పుడు తీసుకువచ్చిన సవరణ పొడిగింపు గురించి తీసుకుని వచ్చారు. కొన్ని గ్రామ పంచాయతీలు అన్‌వీల్డీగా ఉన్నాయి. పంచాయతీ క్రింద నాలుగైదు గ్రామాలు ఉండడం అంత మంచిది కాదు. అటువంటి వాటిని బైఫర్‌కేట్ చేయాలని అడిగినప్పుడు అక్కడున్నటువంటి పంచాయతీరాజ్ ఉద్యోగస్తులు బైఫర్‌కేట్ చేయడానికి వీలు లేదు, నిషేధం ఉందని మేము బైఫర్‌కేట్ చేయడానికి వీలు లేదు అని చెబుతున్నారు. అటువంటి పంచాయతీ బైఫర్‌కేట చేయడానికి అవసరమైన ఇన్‌స్ట్రక్షన్సు ప్రభుత్వము వెంటనే యివ్వాలని, ఎన్నికలు జరిపే నాటికి ఆ పని పూర్తి చేయాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. వెంకటపతి :—అధ్యక్షా, ఈ బిల్లు గురించి క్రిందటి సారి రైజ్ ఈ సభలో రైజ్ చేశాము. మూడు నెలలలోగా ఎన్నికలు జరపాలని హైకోర్టు ప్రభుత్వానికి డైరక్షను యిచ్చింది. కాని హైకోర్టు డైరక్షను ప్రకారం ఎన్నికలు మూడు నెలలుగా జరుగుతాయనేది సమస్య. అవి డిశంబరు నాటికి కూడా జరగవని మీకు తెలుసు, వారికి తెలుసు, మాకు తెలుసు. ఎందుకంటె వర్షాలు పడతాయి, పంటలు టైము. కాబట్టి ఎప్పుడు జరుపుతారో ముందుగా టైము చెబితే బాగుంటుంది. తరువాత పంచాయతీల బైఫర్‌కేట్ విషయంలో ఒక ఊరు ఉంటే ఆ ఊరి మధ్యన ఉన్న బజారు పొలిమేరలో ఉన్న మరొక నాలుగు కిలోమీటర్ల దూరములో ఉన్నటువంటి ఊరికి ఈ బజారు ఉన్న ఊరును కలుపుతారు. కాబట్టి బైఫర్‌కేట్ చేయమని గ్రామస్థులు పెట్టుకున్న పిటిషన్లను పరిశీలించి అక్కడ ప్రజలు పడుతున్న ఇబ్బందుల దృష్ట్యా అటువంటి పంచాయతీలను బైఫర్‌కేట్ చేయాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

శ్రీ డి. వెంకటరావు (హుజూరాబాద్) :—అధ్యక్షా, పంచాయతీరాజ్ శాఖామాత్యులు ప్రవేశపెట్టిన బిల్లును నేను బలపరుస్తూ ఒక సూచన మంత్రిగారికి చేయదలచుకున్నాను. ఓంకార్ గారు చెప్పినట్లు కొన్ని గ్రామ పంచాయతీలను బైఫర్‌కేట్ చేయవలసిన అవసరం ఉంది. కొన్ని గ్రామ పంచాయతీలను బైఫర్‌కేట్ చేయవలసిందిగా డి. పి. ఓ.ల నుంచి, కలెక్టర్ల దగ్గర నుంచి ప్రపోజల్సు ప్రభుత్వానికి పంపడం జరిగింది. ఎందుకంటే కొన్ని గ్రామ పంచాయతీలు సరియైన ఇన్‌కం లేక అభివృద్ధి చెందకుండా ఉన్నాయి. ఇన్‌కం ప్రాబ్లెము కూడా ఉంది. అటువంటి పంచాయతీలను బైఫర్‌కేట్ చేయవలసిందిగా నేను సూచన చేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. శ్రీరాములు :—గత అసెంబ్లీలో పంచాయతీ పక్షుకు సంబంధించి ఎక్స్‌టెన్షన్ ఆర్డినెన్స్ ద్వారా తీసుకుని రావడం జరిగింది. అనేక సార్లు ఈ

సభాముఖంగా ఆర్డినెన్సులు తీసుకుని రావద్దని ప్రభుత్వానికి సలహా యివ్వడం జరిగింది. ఈ ప్రభుత్వం ఆర్డినెన్సుల రాజ్యమైనది. గత ప్రభుత్వం అయిదు ఏండ్లలో 83 ఆర్డినెన్సులు తీసుకుని వస్తే ఈ ప్రభుత్వము గత మూడు సంవత్సరాలలో సెంచరీకి చేరువలో ఉన్నది........

మిస్టర్ స్పీకరు :— ఇది ఒక్కటే ఆర్డినెన్సు. ఇది కూడా అనివార్య కారణాల వలన తీసుకుని వచ్చారు. మీరు రెగ్యులర్ గా చెప్పేది కాకుండా మీరు దీని గురించి పార్టిస్తూ మాట్లాడితే బాగుంటుంది......

4-10 p.m. శ్రీ వి. శ్రీరాములు :— పెద్దలు కొందరు చెప్పినట్లుగా అనేక గ్రామ పంచాయితీలలోని సమస్యలను మంత్రిగారి దృష్టికి తెచ్చారు. గ్రామీణ ప్రాంతాలలో అనేకమైన యిబ్బందులు వున్నాయి కనుక, కొన్ని గ్రామాలను డివిజన్ చేయవలసిన అవసరం వుంది. ఇది గ్రామాలలో వున్న యిబ్బందులలో ముఖ్యమైనది. వచ్చే రోజుల్లో దీని దృష్టిలో ఉంచుకొని, గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగక ముందే ఈ డివిజన్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ జానీ :— అధ్యక్షా, ప్రజాస్వామ్య దేశంలో గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయాలంటే, గ్రామ ప్రతి పాలనా విధానాన్ని చూచుకొనే విధంగా, పంచాయితీ రాజ్ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగింది. అందులో గ్రామ పంచాయితీలనేవి మొత్తం దేశములో ప్రజాస్వామ్య వ్యవస్థకే మూలమైనటువంటివి. గ్రామ పంచాయితీ పదవీ కాలం జూన్ 11 తేదీ పూర్తి అయింది. ఆ విధంగా ఆ తేదీ లోపల గ్రామ పంచాయితీలకు ఎన్నికలు జరిపించి వుండవలసింది. అది చేయలేదు. ఆంధ్ర రాష్ట్రములో వున్న ప్రజలు పంచాయితీ వ్యవస్థ విషయంలో అయోమయ పరిస్థితిలో వున్నారు. మండలాలు తీసుకొని వచ్చారు. ఈ మండలాలకు ఎన్నికలు ఎపుడు పెడతారో? అవి ఏ రూపంలో వుంటాయో, అవి మండలాలుగా వుంటాయా? లేక యింకో విధంగా వుంటాయా లేక గ్రామ పంచాయితీలుగా కొనసాగిస్తారా?

(ఇంటరప్షన్స్)

ఒకసారి ప్రజలలోకి వెళితే ప్రజలు ఏమనుకుంటున్నారో తెలుస్తుందని అటువైపు సభ్యులకు మనవి చేస్తున్నాను. .. . ... (ఇంటరప్షన్స్)
ఇపుడు పరిస్థితులను బట్టి చూస్తే ఇపుడే ఎన్నికలు పెట్టే పరిస్థితి కనిపించడం లేదు. ప్రజాస్వామిక పరిపాలనా విధానాన్ని దెబ్బకొట్టే విధంగా ఇది వుందని చెప్పక తప్పదు. ప్రభుత్వము ప్రజల విమర్శలకు గురికాకుండా శాసన సభ్యులు అడిగినప్పుడే, పదవీ కాలం ముగియగానే ఎన్నికలు జరుపకుండా ఆర్డినెన్సు తీసుకొని వచ్చారు. ఇప్పుడు అయినా ఖచ్చితంగా పంచాయితీలకు ఎప్పుడు ఎన్నికలు పెడతారో హామీ యివ్వవలసిన నైతిక బాధ్యత పంచాయితీరాజ్ మినిష్టరు గారి మీద వుంది. లేకపోతే, మీ విధానంలో చిత్తశుద్ధి లోపం వున్నట్లు ప్రజలు చెప్పవచ్చునని మనవి చేస్తున్నాను.

శ్రీ డి. శ్రీపాదరావు :—అధ్యక్షా, ప్రభుత్వం అత్యవసరం అనుకున్నప్పుడే ఆర్డినెన్సును తెప్పించడం జరిగింది. ఇక, ఇది జరిగితే.. నేను పోయిన ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి నా హార్దాన్ని తెలుపుతున్నాను. 1981 తరువాత గ్రామ పంచాయితీలు ఎక్కడయితే 500 జనాభా వున్నారో, ఒక గ్రామానికి ఇంకో గ్రామానికి గ్రామ పంచాయితీ దూరం అయినపుడు, సెన్సులు సరిగ్గా అందక పుడు గ్రామ పంచాయితీలను విడివిడిగా చేశారు 1981 లో కలెక్టర్ల నుండి, డి. పి. ఓ. ల నుండి సెన్ అడ్జెస్టుమెంట్ జరగడం లేదు. సమితులకు, జిల్లా పరిషత్తులకు, మునిసిపాలిటీలకు ఎలక్షన్ లేకుండా, పంచాయితీలకు ఎలక్షన్ యిచ్చారు. ఎక్కడయినా ఒక గ్రామం, యింకో గ్రామం దూరం అయినా కలిసినం అయినప్పటికి, సెన్ అందేలా సెన్సు అందడంలో లేకుండా యిబ్బందులు అక్కడ తగిన సౌకర్యాలు కలుగజేయాలని. ఇవి ఎన్నికల ముందే జరగాలని కోరుతున్నాను

శ్రీ సి. నర్సిరెడ్డి — అధ్యక్షా, గ్రామ పంచాయతీలకు......

మిష్టర్ స్పీకర్ :- మీరు మొదట అడిగినపుడు మాట్లాడేది లేదని అన్నారు.

శ్రీ సి. నర్సిరెడ్డి :— అపుడు కోరం లేదని, సభను ప్రారంభించారని చెబుతూ. తమరు మాట్లాడమని నన్ను అడిగినపుడు, వెంటనే ఏమి సబ్జెక్టుదో తెలియక మాట్లాడేది లేదని అన్నాను.

మిష్టర్ స్పీకర్ :—కోరం లేదని మీరు ఇన్‌సిస్ట్ చేస్తే నేను లెక్కించడానికి ఆదేశించివుండేవాణ్ణి మీరు ఇన్‌సిస్ట్ చేయలేదు.

శ్రీ సి. నర్సిరెడ్డి :—ప్రారంభించారు కాబట్టి నేనేమీ పట్టు చేయలేదు. అధ్యక్షా, ఈ పంచాయితీలకు గడువు ఆరు నెలలు పొడిగిస్తూ ఈ సవరణ తేవడం జరిగింది. నిజంగా చెప్పాలంటే ప్రజాస్వామ్యంలో ఇది సరియైన పద్ధతి కాదు. ఇపుడు మండలాలు లేకపోతే జిల్లా పరిషత్తు బోర్డులలో ఎన్నికలకు సంబంధించి వివరాలు తీసుకొని వచ్చారు కాబట్టి అక్కడ ఎన్నికలు జరగాలంటే కష్టము. కాని ఇపుడున్న గ్రామ పంచాయితీ చట్టములో ఎలాంటి మార్పులు లేవు కనుక, ఇపుడున్న గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరిపే అవసరమున్నది అందువల్ల మార్పులు లేకపోయినా ఆరు నెలలు పొడిగింపు చేశారు. ఇది కాంగ్రెసు వారు ఎమర్జెన్సీలో శాసన సభ్యుల పదవి కాలాన్ని 5 సంవత్సరాలనుండి 6 సంవత్సరాలకు పొడిగించారు. ఇపుడు పంచాయితీలకు కూడా పొడిగిస్తున్నారు. ఈ ప్రభుత్వము కూడా కాంగ్రెసు అడుగుజాడల్లో నడుస్తున్నదా అని అనుమానం వేస్తున్నది. ఎందుకు ఈ పద్ధతి అవలంబిస్తున్నారు? పొడిగించవలసిన అవసరం ఎందుకు వచ్చింది? హైకోర్టు కూడా ఎన్నికలు జరిపించాలని ఉత్తరువు యిచ్చినా కూడా దాన్ని ప్రక్కకు పెట్టి, ఈ విధంగా ముందుకు సాగిపోతున్నారు. ఇది విచారకరమైన పద్ధతి. వచ్చే

నెల 15 తేదీలోపల ఎన్నికలు జరిపిస్తే, ఎలాంటి లోపం, అభ్యంతరం వుండదు. ప్రజలు తమ ఇష్టము వచ్చిన వారిని ఎన్నుకొనే అవకాశం వారికి కల్పించాలని కోరుతున్నాను.

4-20 p.m. శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:—అధ్యక్షా, తెలుగు దేశం ప్రభుత్వం పవరులోనికి వచ్చిన తరువాత ఈ గ్రామ పంచాయతీ వ్యవస్థను మొత్తం మార్చి గుప్పిటిలోనికి తీసుకు తెచ్చుకోవాలి అని మొత్తం పవర్ కాన్‌సెంట్రేషన్ అంతా కూడా హైదరాబాదుకి తీసుకురావాలి అనే ఆలోచన కనిపిస్తూ ఉంది. ఎందుకంటే మేము ప్రజాస్వామిక వ్యవస్థ ద్వారా గ్రామ పంచాయితీలకు సమితులకు జిల్లా పరిషత్తుకు సెపరేటుగా పవర్సు ఇస్తాము అని చెప్పిన వారు ఆ జిల్లా పరిషత్తులమీద డిస్ట్రిక్టు ప్లానింగు బోర్డ్సు వేశారు వారికి అనుకూలంగా ఉన్న ప్లేసులలో ఎన్నికలు నిర్వహించడం అనుకూలంగా లేని ప్లేసులలో ఎన్నికలు నిర్వహించకపోవడం ఈ తెలుగు దేశం ప్రభుత్వం చేస్తూ వచ్చింది. ఇప్పుడు ఈ గ్రామ పంచాయితీ ఎన్నికలు వచ్చేప్పటికి వారికి పవర్సు లేకపోయినా ఆర్డినెన్సు తీసుకువచ్చి వాటి పదవీ కాలాన్ని ఎక్స్‌టెండు చేయడం చాలా విచారకరమని మా పార్టీ భావిస్తున్నది. ఈ గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎందుకు పోష్టుపోన్ చేయవలసి వచ్చిందో అర్థం కావడం లేదు 81లో గ్రామ పంచాయితీలకు వేరుగాను సమితులకు వేరుగాను ఎన్నికలు జరిగాయి. కాబట్టి ఇప్పుడు కూడా గ్రామ పంచాయితీలకు ఎన్నికలు నిర్వహించి తరువాత మండల వ్యవస్థకు ఎన్నికలు నిర్వహించవచ్చు కాబట్టి వెంటనే గ్రామ పంచాయితీ వ్యవస్థకి మీరు సీజ్ చేసిన పవర్సు అన్ని ఇచ్చి వాటికి ఎన్నికలు జరపాలని మా భారతీయ జనతా పార్టీ కోరుతున్నది. ఎన్నికల తేదీలను వెంటనే ప్రకటించాలని కోరుతున్నాము.

డా. ఎస్ చంద్రమౌళి:—ప్రజాస్వామ్యయుతంగానే మనకు 81లో గ్రామ పంచాయితి ఎన్నికలు జరిగాయి. వాటికి కాలం 5 సంవత్సరాలు. అది 12వ తారీకుతోటి అయిపోయినందువల్ల ప్రజాస్వామ్యయుతంగానే మళ్ళీ పొడిగించబడినాయని నా వాదన. ఎందుచేతనంటే మండలవ్యవస్థ ద్వారా విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావాలని ప్రభుత్వం తలపెట్టింది. ఈ సమయంలో గ్రామ పంచాయితీల ఎలక్షన్సు జరిగితే గందరగోళం అవుతుంది కాబట్టి స్పెషల్ ఆఫీసర్సుని పెట్టకుండా ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన వారినే ఎక్స్‌టెండు చేయడం చాల ప్రజాస్వామ్యయుతంగా ఉందని నేను భావిస్తున్నాను. కరువుకాటకాలు ఉన్న ఈ పరిస్థితిలో ఎన్నికలు పెడితే దేశంలో అరాచకం రావడానికి అవకాశం ఉంటుంది ఇప్పుడు పెడితే ప్రజాస్వామ్య పద్ధతులలో ఎలక్షన్సు జరగకపోవచ్చు అందువల్ల ఈ ఆర్డినెన్సు పెట్టడం చాల సముచితమైన నిర్ణయం సముచితమైన టైములో పెట్టడం జరిగింది. దీనిని సభ వారం సమర్థించాలి నేను ఈ బిల్లును సమర్థిస్తున్నాను.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :— ఈ బిల్లును నేను సమర్థిస్తూ ముఖ్యంగా ఇదే ఆర్డినెన్సు రూపములో ఇప్పుడు కాల పూర్తి అయిన సమితులకు జిల్లా పరిషత్తులకు కూడా పెడితే బాగుంటుందని మనవి చేస్తున్నాను. అన్నిటికి ఒకటే యార్డుస్టిక్ ఉండాలిగాని పంచాయతీలకు ఒకటి సమితులకు వేరొకటి ఉండకూడదు. లోకల్ బాడీస్‌కి అయితేనేమి జిల్లాపరిషత్తులకు అయితేనేమి స్పెషల్ ఆఫీసర్సుని వేశారు. మొత్తం భారం అంతా కలెక్టర్లపై మోపారు. ఇప్పటికే మోయలేని భారము ఉన్న కలెక్టర్లు ఇంకా అదనంగా జిల్లా పరిషత్తులను స్పెషల్ గ్రేడు మునిసిపాలిటీలకు స్పెషల్ ఆఫీసర్సుగా భారం మోపారు.

శ్రీ సి. నర్సిరెడ్డి :— ఇందాక జానిగారు మాట్లాడుతూ బిల్లును వ్యతిరేకించారు. వీరు సమర్థిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో ఏమైనా మార్పు వచ్చిందా?

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు :— మీరు సరిగా వినలేదు.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :— ఈ లోకల్ బాడీస్‌కి ప్రజా ప్రతినిధులుగా ఎలక్టయిన ఎం. ఎల్. ఏ.లకు బాధ్యత పెడితే చాల ప్రజాస్వామిక పద్ధతిలో ఉండేదని విజ్ఞప్తి చేస్తున్నాను. అంతేకాకుండా ఇప్పుడు మీరు ఆరు నెలలు గడువు పొడిగించారు కాబట్టి ఖచ్చితంగా ఆరు నెలల లోపల పంచాయతీలకు, మండలాలకు, మున్సిపాలిటీలకు ఎలక్షన్సు జరిపిస్తాము అని కేటగారికల్‌గా హౌస్‌కి ఎస్యూరెన్సు ఇవ్వాలని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను అధ్యక్షా.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు :— రాబోయే పంచాయతీ ఎలక్షన్సులో మురళీధరరావు రిపోర్టు ప్రకారం 20 శాతం వెనుకబడిన వారికి రిజర్వేషన్లు ఇస్తారా? పంచాయతీలలో ఇదివరకు 14 పర్సెంటు, 4 పర్సెంటు ఇచ్చారు.

శ్రీ ఎం. బి. చౌహాన్ :— అధ్యక్షా, నాకు మాట్లాడడానికి అవకాశం ఇప్పించాలి.

మిస్టర్ స్పీకరు :— లేదండి ప్రభాకరరావుగారు వైండప్ చేస్తున్నారు. వారు ఆఖరు.

శ్రీ ఎం. బి. చౌహాన్ :— అది ఎట్లాగ. ఈ సభలో భారత కమ్యూనిస్టు పార్టీ తరఫున మాట్లాడేవారే లేరనుకున్నారా?

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు :— వారిని మాట్లాడనివ్వండి. నేను తరువాత మాట్లాడుతాను.

మిస్టర్ స్పీకర్ :— నేను ఇందాక పిలిచాను మీరు లేటుగా వచ్చారు. సరే మాట్లాడండి.

శ్రీ ఎం. బి. చౌహాన్ :— అధ్యక్షా, ఈ బిల్లు 19-6-86 నుంచి అమలులోనికి వచ్చినట్లు భావించాలి అని బిల్లులోనే ప్రింటు చేయబడి ఉంది. మేము

బలపరచినా బలపరచకపోయినా బిల్లు పాస్ అయిపోతుంది. కాలపరిమితిని ఆరు మాసాలకు పొడిగిస్తూ ఉన్నందుకు బలపరుస్తూ ఈ పంచాయతీరాజ్ వ్యవస్థలో ఈ మూడు చక్రాల బండి రెండు చక్రాలను తీసివేసి ఒక చక్రముతో ఆ బండిని నడిరోడ్డు మీద నడిపించ తలపెట్టింది ఈ ప్రభుత్వం ఈ ఆర్డినెన్సులు ఈ బిల్లులు ఇవి అన్ని చూస్తూ ఉంటే అలనాడు కాంగ్రెస్ ప్రభుత్వాలు చేసినటే ఈ నాడు తెలుగుదేశం ప్రభుత్వం కూడా దొందూ దొందే అన్నట్లు వారి అడుగు జాడలలోనే ఈ నాడు ఈ తెలుగుదేశం ప్రభుత్వం కూడా నడుస్తున్నది. కాంగ్రెస్ బాటలోనే నడుస్తూ ఉంది. ప్రస్తుత
4-30 p.m. ప్రభుత్వం రాజకీయమైన లబ్ధి కోసము యీ గ్రామ పంచాయతీల సర్పంచులు, ఉపసర్పంచుల పదవీకాలాన్ని కాలపరిమితిని పెంచింది తప్ప వేరే ప్రయోజనం కోసం కాదు. బిల్లులో ఈ కాలపరిమితి ముగిసేనాటికి ఈ శాసన సభ సమావేశములో లేదన్నారు; కానీ ఈ కాల పరిమితి జూన్ 11 వ తేదీకి ముగిసేనాటికి సమావేశములు లేకపోయినా బడ్జెటు సమావేశములలో ఈ కాల పరిమితి దగ్గర పడుతున్నపుడు ప్రభుత్వం ఆనాడు తేవచ్చును కదా? అది ఎందుకు చేయలేదు? ఈ ఆర్డినెన్సు, ఈ బిల్లు అంతా కూడా చూస్తే యిది ఏదో తమ రాజకీయ లబ్ధి కోసము చేసినదని చెబుతున్నాను లేనిపక్షంలో మునిసిపల్ కార్పొరేషన్లకు ఎన్నికలు పెట్టలేని పరిస్థితి వుందని చెప్పిన ఈ ప్రభుత్వం వారి కాలపరిస్థితి ఎందుకు పొడిగించలేదు ఎందుకు పెట్టారు? సహకార సంఘాలకు ఎన్నికలు ఎందుకు పెట్టారు? హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో తెలుగు దేశం పార్టీ సైకిల్‌కు ఉన్న గాలి తగ్గింది కాబట్టి యిమీడియట్‌గా ఈ పంచాయతీల ఎన్నికలు పెడితే ఈ అధికారంలో ఉన్న తెలుగు దేశం ప్రభుత్వం ఈ కరువు పరిస్థితిని ఈ ప్రభుత్వం ఏమీ పట్టించుకోకపోవడం వల్లనూ రాష్ట్రంలోని యావత్తు ప్రజానీకం ఎవిధంగా తీర్పు యిస్తారో అని భయపడి ఈ గ్రామ పంచాయతీలకు ఎన్నికలు తీసుకురాకుండా యిక్కడ ముందు ఆర్డినెన్సు రూపంలో అమలుపరిచి తరువాత బిల్లును తీసుకువచ్చారు ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో పౌరహక్కులను హరించే యిటువంటి ఆర్డినెన్సులను తీసుకురావడం మంచిదికాదు. లేని అత్తకంటే గుడ్డి అత్త మేలని చెప్పి నేను ఈ బిల్లును బలపరుస్తున్నాను.

(నవ్వులు)

ఇపుడు ఈ గ్రామపంచాయతీలలో సర్పంచుల, ఉపసర్పంచుల కాలపరిమితిని పొడిగించినట్లు సహకార సంఘాలలోని పదవులకు వారి కాలపరిమితిని ఈ ప్రభుత్వం ఎందుకు పొడిగించలేదు? ఆ సహకార సంస్థల బాడీలను ఎందుకు రద్దుచేయవలసివచ్చింది? అట్లాగే ఈ మునిసిపాలిటీలు కార్పొరేషన్ ఎన్నికలు ఎందుకు జరుగరు. పంచాయతీరాజ్ ఎన్నికలు జరపకుండా ఆర్డినెన్సు రూపంలో తీసుకువచ్చి యిక్కడ తెలుగు దేశం పార్టీ వారికి 2/3 మెజారిటీ ఉంది కాబట్టి యిక్కడ ఉన్న అందరు ప్రతిపక్ష సభ్యులు వ్యతిరేకించినా తమ మాపు. చూసి

తమ బలమునుకొని ఈ బిల్లును ఈ సభలో తీసుకురావడం జరిగింది. ఇటువంటి పరిస్థితులలో ఈ తెలుగు దేశం పార్టీకి ప్రజల దగ్గర కూడా గుణపాఠం చెబుతారనే విషయం వారు గుర్తుంచుకోవాలి. నేను యిది వరకే చెప్పినట్లు ఈ మూడుచక్రాల పంచాయతీరాజ్ వ్యవస్థను ఈ చైర్ మెన్, సమితి ప్రెసిడెంట్ పదవులు రద్దుచేసి గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవులను పొడిగిస్తూ ఒక చక్రము మీదనే రథమును నడపాలని అనుకుంటున్నారు. ఇది అంతా కూడా రాజకీయ లబ్ధి కోసము చేసినట్లు చివరిసారిగా చెబుతూ అయినా దీనిని మా కమ్యూనిస్టు పార్టీ తరఫున బలపరుస్తూ ఈ అవకాశం యిచ్చినందుకు అధ్యక్షుల వారికి నా అభి నందనలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. ప్రభాకరరావు — అధ్యక్షా, ప్రభుత్వ పక్ష సభ్యులూ, మంత్రిగారూ ఈ బిల్లును తీసుకురావడం ద్వారా ఏదో మంచిపని చేశామని అందుకే 6 నెలలు ఈ సర్పంచుల, ఉపసర్పంచుల పదవీకాలాన్ని వాటి కాలపరిమితిని పెంచామని చెబుతున్నారు. కాని వారు చెప్పేది ఏ విధంగా ఉందంటే it is like blowing both hot and cold at the same time. ఒక ప్రక్కన సర్పంచ్ల, ఉపసర్పంచుల కాలపరిమితి 6 నెలలపాటు పెంచుతున్నామన్నారు. ఇపుడు లక్షల వేల జనాభాతో ఎన్నుకొన్న సమితి ప్రెసిడెంట్లు కాలపరిమితిని రద్దుచేసి వారిని రిటైర్ చేసి వారిస్థానే స్పెషల్ ఆఫీసర్సును పెట్టినారు. అట్లాగే మునిసి పాలిటీలలో కూడా మునిసిపల్ చైర్ మెన్ పదవుల కాలపరిమితి ముగియకుండానే వారి కాలపరిమితిని కట్ చేసి స్పెషల్ ఆఫీసర్సును వేసారు. ఇవన్నీ చూస్తే యిదంతా రాజకీయంగా ప్రత్యేకమైన బెనిఫిట్ అధికారపార్టీ వారు పొందాలనే అభిప్రాయంతో చేసారు తప్ప ప్రజాస్వామ్య సూత్రాలకు అనుగుణంగా చేసినట్లు కనిపించడం లేదు. ఒక ప్రక్క ప్రజాస్వామ్య విలువలను పరిరక్షిస్తామని చెప్పిన ముఖ్యమంత్రిగారు ఆ మాటలను తమ డిక్షనరీ నుంచి వదలివేయాలనుకునే యీ బిల్లును తీసుకువచ్చినట్లు అనుకోవలసివస్తున్నది. అసలు ఎందుకు జిల్లా పరిషత్ చైర్ మెన్, మునిసిపల్ కౌన్సిల్ చైర్ మెన్ పదవు లను రద్దుచేసి యీ కలక్టర్లను అక్కడ స్పెషల్ ఆఫీసర్లుగా వేయాలి. ఇపుడు కలక్టరుకు 90, 93 విషయాల మీద వారు స్పెషల్ ఆఫీసర్లుగా పనిచేస్తున్నారు. అందువల్ల కలక్టర్లు 24 గంటలలో 20 గంటలైనా పనిచేస్తే తప్ప వారి బాధ్యత లను నిర్వహించలేక పోతున్నారు. ఇపుడు మరల యీ మునిసిపాలిటీలకు, జిల్లా పరిషత్లకు స్పెషల్ ఆఫీసర్లుగా నియమిస్తే కలెక్టర్లు ఏవిధంగా తమ కలక్టరు పదవులను నిర్వహించగలుగుతారు? అదే విధంగా మురళీధర్ రావు కమిషన్ రిపోర్టు ప్రకారంగాను మండల్స్ లో 20 శాతం వెనుకబడిన తరగతులవారికి ఎన్నికలలో స్థానం కల్పిస్తామని అంటున్నారు. 20 శాతం కాకుండా 10 శాతం అని ఎందుకు అనకూడదు. మురళీధరరావు కమిషన్ వారి రిపోర్టు ప్రకారంగా అన్ని చేస్తామని చెప్పినారు కాని ఆ విధంగా చేయలేదు. పూర్వము ముఖ్యమంత్రి అంజయ్యగారి టైములో షెడ్యూల్డ్ కాస్టు, షెడ్యూల్ ట్రయిబ్ వారి

కొరకు వారి పాపులేషన్ ప్రకారంగా సీట్లు కేటాయించారు. ఈ ప్రభుత్వం జిల్లా ప్రజా పరిషత్‌లోనూ, మండలాలలోనూ, కోఆపరేటివ్ సొసైటీలలో కూడా యీ షైప్ ఆఫ్ రిజర్వేషన్ పెడతారా అనేది మంత్రిగారు తమ సమాధానంలో చెప్పవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కరణం రామచంద్రరావు.—అధ్యక్షా, యీ గ్రామపంచాయతీలకు సంబంధించిన బిల్లు చాలా చిన్నది, దీనిమీద యిక్కడ గౌరవసభ్యులు 12 మంది తమ తమ అమూల్యమైన అభిప్రాయాలను వెలిబుచ్చారు. గ్రామ పంచాయతీల ఎన్నికలకు పెరము 5 సంవత్సరాలు కూడా జూన్ 1 వ తేదీకి ముగిసినందువల్ల మండల్ రాజకీయ విధానం ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం పూనుకున్నది కాబట్టి యీ పంచాయతీ సమితుల స్థానే మండలాలు వస్తాయి కాబట్టి ఆ మండలాలకు కొన్ని అధికారాలు యివ్వాలనే ఉద్దేశ్యంతో అందుకు సమర్థవంతముగా నడవడానికి గాను నూతన చట్టాన్ని తేవాలనే ఉద్దేశ్యంతోనూ యీ ఎన్నికలు జరపలేదు. అందువల్ల ప్రజాస్వామ్య విలువలను కాపాడాలనే వాటికి స్పెషల్ ఆఫీసర్లను నియమించడం జరిగింది. 11వ పెతను ప్రకారంగా యీ సర్‌పంచుల ఉప సర్‌పంచుల కాలపరిమితి ముగుస్తున్నది కాబట్టి యీ గ్రామపంచాయతీ బిల్లుకు సవరణ తేస్తూ యీ సర్‌పంచ్‌ల, ఉప సర్‌పంచుల కాలాన్ని మరొక 6

4-40 p. m. నెలలు పాటు పొడిగిస్తూ యీ బిల్లును తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా సమితులకు, జిల్లా పరిషత్తులకు ఎందుకు ఎక్స్‌టెండు చేశారు? స్పెషల్ ఆఫీసర్లను ఎందుకు వేశారని సభా దృష్టికి వచ్చింది. అందుకు కారణం—పంచాయతి సమితి స్థానే మండలాలను ఏర్పాటు చేయాలని ఆలోచన ప్రభుత్వానికి ఉంది. ఆ చట్టాన్ని రిపీల్ చేసి కొత్త చట్టాన్ని ప్రవేశ పెట్టడం జరిగింది. ఆ ఉద్దేశ్యంతో వాటికి ఎన్నికలు జరపడం ఇప్పుడు వీలు కాదనే ఉద్దేశ్యంతో స్పెషల్ ఆఫీసర్స్‌ను వేయడం సర్పంచ్, ఉపసర్పంచ్‌ల కాలపరిమితిని పెంచే అధికారాన్ని తీసుకోవడం ఈ బిల్లు ప్రధాన ఉద్దేశ్యం. ప్రజాస్వామ్యంలో పూర్తి విశ్వాసం ఉంది. వాటికి ఎన్నికలు జరుపాలని ప్రభుత్వ ఉద్దేశ్యం, లక్ష్యం, అందుకని ఈ ఆరు మాసాల గడువు ఎక్స్‌టెన్షన్ కోరడం జరిగింది వీలైనంత తొందరగా ఎన్నికలు జరపాలని, జిల్లాపరిషత్తు చట్టాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. ఆ బిల్లు పాసు అయిన వెంటనే ఎన్నికలు జరపాలని ప్రభుత్వ ధ్యేయం కనుక ఏమీ ఆందోళన చెందవలసిన అవసరం లేదని విజ్ఞప్తి చేస్తూ ఈ చిన్న సవరణను ఏకగ్రీవంగా ఆమోదించాలని సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పి. నర్సిరెడ్డి :—ఈ మధ్య హైకోర్టు ఆర్డరు ఇచ్చింది. పంచాయతి ఎన్నికలు మూడు మాసాలలో జరపాలని ఆర్డరు ఇవ్వడం జరిగింది. ఆ సందర్భంలో గవర్నమెంటు తీసుకున్న నిర్ణయం ఏమిటి? ఎన్నికలు ఎప్పుడు జరుపుతారు? రెండవది—ఈ ఎన్నికలు ఆరు నెలలలోపల జరుగకపోతే ఇప్పుడు తయారు చేసిన ఓటర్స్ లిస్టు పనికి రాకుండా పోతుంది. మళ్లీ తయారు చేయువలసిన అవసరం

ఉంటుంది. అటువంటి అప్పుడు ఎలక్షన్స్ మళ్ళీ ఒక సంవత్సరం ముందుకు పోయే అవకాశం ఉంది. ఇవి అన్నీ గవర్నమెంటు ఆలోచనలో ఉన్నాయా? ప్రభుత్వ నిర్ణయం తెలియచేస్తారా?

Mr. Speaker :— If there is any doubt, you can ask for clarification.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : ఇట్ ఈజ్ నో వే కన్సరన్డు విత్‌ది గ్రామ పంచాయత్స్ అండి. వారు తెచ్చే బిల్లు గ్రామ పంచాయతీలకు సంబంధం లేదు.

శ్రీ సి. నర్సిరెడ్డి :—మండలానికి గాని, జిల్లాపరిషత్తులకు గాని ఇవి ఏమీ అడ్డము రావు పంచాయతీల పనితీరు వేరు. వాటికి వేరుగా ఎన్నికలు జరపవచ్చు.

శ్రీ కరణం రామచంద్రరావు :—అధ్యక్షా, పంచాయతీలకు మండలాలకు అవినాభావ సంబంధం ఉంది. అసలు సంబంధం లేదంటే ఎట్లా? గ్రామస్థాయిలో మండల పంచాయతి, తరువాత జిల్లా పరిషత్‌లకు వీటన్నిటికి అవినాభావ సంబంధం ఉంది. చట్టం వేరు అయినా ఎక్స్ అఫిషియో సభ్యులు వీరంతా ఉంటారు. నర్సిరెడ్డిగారికి తెలిసినదే.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:—గ్రామ పంచాయతీలు వేరు. ఇక్కడ ఎన్నికలు జరిపించడానికి వచ్చిన అవరోధం ఏమిటి?

శ్రీ కరణం రామచంద్రరావు :—సంస్థాగతమైన మార్పులు తేవాలని ప్రభుత్వ ఆలోచన.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : — ఆ మాట చెప్పండి. సంస్థాగతమైన మార్పులు గ్రామ పంచాయతి లెవెల్‌లో తెస్తున్నారా?

(ఇంటరప్షన్)

శ్రీ ఎం. ఓంకార్ :—గ్రామ పంచాయతీలకు, మండలాలకు కలిపి డైరెక్టుగా ఎన్నికలు ఒకేసారి జరిపేటటువంటి ఆలోచన ఉంటే అప్పుడు రెండింటికీ కలిపి పెడితే బాగుంటుంది. లేక ఇంకా వేరే ఆలోచన ఉందా? అది స్పష్టం చేయాలి. గందరగోళం అక్కర లేదు.

శ్రీ కరణం రామచంద్రరావు :—ఇప్పుడు గ్రామ పంచాయతీలకు, మండల పంచాయతీలకుగాని ప్రత్యక్ష ఎన్నికలు జరపాలని ప్రభుత్వ ఉద్దేశ్యం గతంలో కూడా అదే విధంగా జరిగింది. ఆలోచన చేసి నిర్ణయం తీసుకుంటాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—వారు మార్పులు చేస్తామంటున్నారు. గ్రామ పంచాయతీ పద్ధతిలో మార్పులు తీసుకువస్తున్నారా? స్పష్టంగా అడుగుతున్నాను. మౌలికమైన మార్పులు తేవాలనే ఆలోచన ఉందన్నారు.

శ్రీ కరణం రామచంద్రరావు :— లేదు అధ్యక్షా మండల్ వ్యవస్థను ప్రవేశ పెట్టామని చెప్పాను. పంచాయతి సమితి స్థానంలో గ్రామ పంచాయతీలలో పెద్దగా మార్పులు తేవడం లేదు.

శ్రీ సి. నర్సిరెడ్డి :— హైకోర్టు ఆర్డరు ఉంది. దాని గురించి ప్రభుత్వం ఏమి ఆలోచించింది. హైకోర్టు ఆర్డరు అమలు చేస్తుందా లేదా ? రెండవది— ఈ రోజు సమితి లెవెల్లో, జిల్లాపరిషత్ లెవల్లో గ్రామ పంచాయతీలు అవినాభావ సంబంధాన్ని కలిగి ఉన్నాయి. అది లేకుండా ఉంటే, ఇవి ఎట్లా ఉంటాయి ?

శ్రీ కరణం రామచంద్రరావు :— అధ్యక్షా, హైకోర్టు నుంచి వచ్చిన ఆర్డర్స్, ఆ కేసు మీద అడ్వకేటు జనరల్ యొక్క అభిప్రాయాన్ని తీసుకోవడం జరిగింది. అది ఇన్కన్సిస్టెన్స్‌గా ఉంది. కాబట్టి, అప్పీలు చేయడానికి సలహా ఇచ్చారు. అప్పీలుకు వెళ్లాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉంది. దాన్ని ఆధారంగా తీసుకుని ఎన్నికలు పొడిగించే ఆలోచన లేదు. ఈనాడు ప్రవేశ పెట్టిన బిల్లు పాసు అయిన తరువాత వెంటనే ఎన్నికలు పెట్టాలని ప్రభుత్వ ఆలోచన. గ్రామ పంచాయతీలకు గాని, మండలాలకు, జిల్లాపరిషత్‌లకు గాని వెంటనే ఎన్నికలు జరపాలని ప్రభుత్వం యొక్క ఆలోచనా విధానమని తెలియచేస్తున్నాను.

శ్రీ పి. వెంకటపతి :— మీరు క్రిందటిసారి గడువు పొడిగించే సమయంలో అడ్డెన్నను తీసుక వచ్చినప్పుడు ఒక క్లారిఫికేషన్ అడిగాను. బడ్జెట్ సమావేశం సందర్భంలో ఈ పొడిగింపు డిసెంబరు తరువాత మళ్ళీ పొడిగించాలని కోరరా అని అడగడం జరిగింది. జూలై 31 వరకు ఇది అని, ఆ రోజు డిసెంబరు తరువాత మేము పొడిగించమని హామీ ఇవ్వలేను ఇప్పుడు ఎటాగూ ఎన్నికలు జరపడానికి వనికి రాదు డిసెంబరులో ఎన్నికలు జరగవని నిర్దిష్టంగా చెప్పను. అంతకన్నా నమ్మకంగా మీకు తెలుసు ఎందుకంటే, నవంబరు, డిసెంబరులో గ్రామ పంచాయతికి ఎన్నికలు జరపాలంటే ప్రకృతి వల్ల సాధ్యం కాదు. అయినా జరుపుతామంటే, నూటికి 80 మంది పేర్లతో జరపాలి. లిస్టులో 20—25 మంది ఉంటారు. ఇటువంటి విషయాలు గమనించే ఉంటారు. శాసనసభ అంటే మనలో మనం మాట్లాడుకోవడం కాదు ఎవరికి ఎవరో చెప్పుకున్నటు మీరు చెప్పితే మాకు అర్థం కాదు అన్నటు కాదు. ప్రభుత్వం స్పష్టపరచాలి. డిసెంబరునాటికి ఎన్నికలు జరపడం సాధ్యం కాదు. ధైర్యంగా, జూన్‌లోపల మేము జరుపుతాము, ఏప్రిల్, ఫిబ్రవరి మార్చి అని ఏదో ఖచ్చితంగా చెప్పాలి. లేదంటే ఇప్పుడు డిసెంబరులో జరిపి తీరతామని చెప్పమనండి ? ఆచరణాత్మకమైన సమాధానాలు చెప్పకపోతే మనకందరికీ ఈ సభ దండగని మీద్వారా తెలియచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :—దానికి కేబినెట్ డెసిషన్ కావాలి. ఇది పాలసీ మేటర్.

(ఇంటరప్షన్)

శ్రీ పి. వెంకటపతి :—ఇంతకాలం నుంచి పాలసీ నిర్ణయం ఎందుకు తీసుకోలేదు ?

మిస్టర్ స్పీకర్ :—చాలా క్లియర్‌గా చెప్పడం జరిగింది. మేము ఎన్నికలు తక్షణమే పెడతామని చెప్పారు.

శ్రీ పి. వెంకటపతి :—ఇ తవరకు శతాబ్దానికి తక్షణ అంటే సంవత్సరము, దశాబ్దానికి అంటే నెల, నెలకు తక్షణమంటే రోజు, ఏ తక్షణమది? గణిత సూత్రాలలో తక్షణమనేది ఏది ?

(ఇంటరప్షన్)

శ్రీ కుడిపూడి ప్రభాకర రావు :—పంచాయతి సర్పంచ్‌ల కాలం పొడిగిస్తే మంచిదని చెప్పి అభిప్రాయపడి వారి కాలపరిమితిని ఎక్స్‌టెండ్ చేశారు కనుక, అదే అనాలజీ మీద పంచాయతి సమితుల, జిల్లాపరిషత్‌ల, యొక్క అధ్యక్షుల కాలపరిమితిని ఎందుకు పెంచలేదు ? అందుకు కారణమేమిటి కొంచెం విశదంగా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కరణం రామచంద్రరావు :—అధ్యక్షా, పంచాయతి సమితుల, జిల్లా పరిషత్తుల చట్టాన్ని రిపీల్ చేయాలని, దాని స్థానంలోనే మండల్, జిల్లాపరిషత్ బిల్లు తేవాలనే ఆలోచన ప్రభుత్వానికి వుండి, క్రమేణా ఇందులో సమూలమైన మార్పులు తేవాలనే ఆలోచన వున్నందువల్ల పంచాయతి సమితులకు, జిల్లా పరిషత్తులకు నామినేషన్స్ వేయడం జరుగలేదని మనవి చేస్తున్నాను. 4-50 p. m.

శ్రీ ఎ. ధర్మారావు :—అధ్యక్షా, సమూలమైన మార్పులు తేవడానికి ప్రయత్నిస్తున్న మాట నిజమే. సమూలమైన మార్పులను తీసుకురావడానికి ఇప్పుడు సమితులను జిల్లాపరిషత్తులను రిపీల్ చేయలేదు. సమితి ప్రెసిడెంట్‌కు బదులు ఒక గజిటెడ్ ఆఫీసర్‌ను, జిల్లాపరిషత్తులలో కలెక్టరును నియమించారు. మండల్స్ ఆపరేషన్‌లోకి వచ్చేవరకు సమితులు ఆపరేషన్‌లో వుంటాయి. రిపీల్ చేసినప్పటికీ ఒక డేట్ పెట్టి రిపీల్ చేస్తారు. ఇప్పుడు పంచాయతి సమితి ప్రెసిడెంట్‌ను కంటిన్యూ చేయిస్తే, మీరు తేబోయే సమూలమైన మార్పులకు ఏమైనా అడ్డము వస్తారా? మీరు తేబోయే మండల్స్ బిల్లుకు ఏమన్నా అడ్డమా? కేవలం రాజకీయ లబ్ధి కోసం, ఎలక్ట్ అయిన ప్రెసిడెంట్‌ను తీసివేసి, పంచాయతీ సమితులను గుప్పిట్లో పెట్టుకోవాలనే రాజకీయమైన ఆలోచనతో చేసిన పని ఇది. వీరు చెప్పే జవాబుకు, వీరిని పదవి నుండి తొలగించడానికి ఎక్కడా పొంతన కనబడడం లేదు. మండల్స్ వచ్చేవరకు సమితులు ఎగ్జిస్టెన్స్‌లో వుంటాయి. ఎలక్టెడ్ ప్రెసిడెంట్స్‌కు బదులుగా మీ చెప్పుచేతల్లో వుండే గవర్నమెంటు

ఆఫీసర్స్‌ను పెట్టారు అది నిరంకుశ విధానం అవుతుంది. అది ప్రజాస్వామ్యాన్ని అవమానించినట్లు అవుతుంది.

(ఇంటరప్షన్స్)

మీరు చెప్పే సమాధానానికి పొంతన కుదరడంలేదు.

(బెల్)

అధ్యక్షా, నేను మినిస్టర్‌గారిని అడిగాను, వారే సమాధానం చెప్పాలి. అధ్యక్షా, కొందరు పదవులు పోయిన మంత్రులు కూడా మాట్లాడుతున్నారు.

(ఇంటరప్షన్స్)

శ్రీ కరణం రామచంద్రరావు :— అధ్యక్షా, కార్యక్రమాలు ప్రజాస్వామ్యయుతంగా వుండాలని, ప్రజాస్వామ్యంలో విశ్వాసం వున్నందువల్లనే వాళ్ల కాలపరిమితి కాకముందే వారిని తీసివేయకూడదనే వుద్దేశంతో ప్రభుత్వం ఓపిక పట్టడం జరిగింది. చట్టంలో మార్పులు తీసుకరావాలనే వుద్దేశంతోనే, ఇతర ప్రజా ప్రతినిధులను నామినేట్ చేయకుండా ప్రభుత్వాధికారులను మాత్రమే నియమించడం జరిగింది. చట్టంలో మార్పులు వచ్చిన వెంటనే ఎన్నికలు జరిపించాలని ప్రభుత్వం ఆలోచన. అందులో ఏమాత్రం రాజకీయ దురుద్దేశం లేదు. అలాంటి దురుద్దేశమే వుంటే ప్రభుత్వం అధికారంలోకి రాగానే సమితులను రద్దు చేసే అవకాశం కూడా వుంటుంది. మేము, మాకు ఇష్టం వచ్చిన వారిని నామినేట్ చేసుకునే అవకాశం కూడా వుంటుంది. అలా కాకుండా ప్రజాస్వామ్యయుతంగా వుండాలనీ, ప్రజాస్వామ్య పరిరక్షణ జరగాలనే కృతనిశ్చయం ప్రభుత్వానికి వున్నందువల్లనే ఈ సంస్థలను మరింత పటిష్టవంతంగా చేయాలనే కృతనిశ్చయం ప్రభుత్వానికి వున్నందువల్లనే వాళ్ల కాలపరిమితి ముగిసేవరకు వారిని వుంచడం, అంతేకాకుండా నిష్పాక్షికంగా వుండాలనే వుద్దేశంతో ప్రభుత్వాధికారులను నామినేట్ చేయడం, చట్టంలో కావలసిన సవరణలతో సభ ముందుకు రావడం జరిగింది. ఈ బిల్లు ఆమోదాన్ని పొందిన వెంటనే ఎన్నికలకు పోవాలనీ, ప్రజాస్వామ్య పరిరక్షణ జరగాలనే వుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని సవినయంగా మనవిచేస్తున్నాను.

Mr. Speaker:—Now the question is that:

"This House disapproves the Andhra Pradesh Gram Panchayats (Amendment) Ordinance, 1986 (Andhra Pradesh Ordinance, No. 2 of 1986) promulgated by the Government on 10th June, 1986."

The motion was negatived and the Statutory Resolution was negatived

Mr. Speaker:—Now the question is;

"That the Andhra Pradesh Gram Panchayats (Second Amendment) Bill, 1986 be taken into consideration."

The motion was adopted and the Bill was considered.

Mr. Speaker:—There are no amendments to Clauses 2, 3, 1, Enacting Formula and Long Title. Now the question is:

"The Clauses 2, 3, 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

The motion was adopted and Clauses 2, 3, 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri K. Ramachandra Rao:—Sir, I beg to move:

"That the Andhra Pradesh Gram Panchayats (Second Amendment) Bill, 1986 be passed."

Mr. Speaker:—Motion moved.

(Pause)

Mr Speaker:—Now the question is:

"That the Andhra Pradesh Gram Panchayats (Second Amendment) Bill, 1986 be passed."

The motion was adopted and the Bill was passed.

The Andhra Pradesh Appropriation (No. 3) Bill 1986 (L. A. Bill No. 22 of 1986.)

Sri P. Mahendranath:— Sir, I beg to move:

"Thate leave be granted to introduce the Andhra Pradesn Appropriation (No. 3) Bill, 1986."

Mr. Speaker:— Motion moved

(Pause)

Mr. Speaker:—Now the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No. 3) Bill, 1986".

The motion was adopted and leave was granted to introduce the Bill.

Sri P. Mahendranath:— Sir, I beg to move:

" That the Andhra Pradesh Appropriation (No. 3) Bill, 1986 be taken into consideration."

Mr. Speaker:—Motion moved.

శ్రీ యన్. ఇంద్రసేనా రెడ్డి :— అధ్యక్షా, మంత్రిగారిని ఎక్స్‌ప్లెయిన్ చేయమనండి.

ఆర్థికశాఖామంత్రి (శ్రీ పి. మహేంద్రనాథ్) :— అధ్యక్షా, నేను నిన్న డిమాండ్స్‌లో వివరంగా చెప్పాను. నేను మనవి చేయదలచుకున్నది ఏమిటంటే, రాష్ట్ర ప్రజల అభ్యుదయాన్ని, బలహీన వర్గాల సంక్షేమాన్ని, హరిజనుల, గిరిజనుల అభివృద్ధి కార్యక్రమాన్ని దృష్టిలో వుంచుకొని, ఈ అదనపు పద్దులను సభ సమక్షంలో వుంచడం జరిగింది. దయచేసి గమనించవలసిందిగా ప్రార్థిస్తున్నాను.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :— అధ్యక్షా, గౌరవ ఆర్థిక మంత్రిగారు అప్రాప్రియేషన్ బిల్‌ను ప్రవేశపెట్టే సందర్భంలో, కొన్ని విషయాలను మీద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకురాదలచుకొన్నాను. ఒకప్పుడు మేము ఈ ప్రభుత్వాన్ని ప్రసంగాల ప్రభుత్వం అనేవారము. ఇప్పుడు వాస్తవం చెప్పాలంటే ఈ ప్రభుత్వాన్ని ప్రకటనల ప్రభుత్వం, లాటరీల ప్రభుత్వం అని చెప్పక తప్పదు. ఈ ప్రభుత్వం ప్రకటనలను కాంట్రాడిక్షన్ వచ్చే విధంగా చేయడం జరుగుతోంది. రెండు, మూడు సంవత్సరాలుగా ఎగ్జిస్టెన్స్‌లో వున్న వాటికి కూడా ప్రకటనలు చేయడం జరుగుతోంది. మచ్చుకు ఒక ఉదాహరణ చెబుతాను. టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా ప్యాకేజ్‌టూర్ 'తిరుపతి టు హైదరాబాద్' ఇదివరకు నుంచే వుంది. అయినప్పటికీ ముఖ్యమంత్రిగారు ఒక ఫుల్ పేజ్ అడ్వర్‌టైజ్‌మెంట్ యిచ్చి ప్రకటన చేయడం జరిగింది. ఇంకొక రోజు తెలుగు చిరంజీవి సుఖీభవ అంటారు. అదే విధంగా......

శ్రీ పి. మహేంద్రనాథ్ :— అధ్యక్షా, నేను నిన్న నే మనవి చేశాను. ఈ డిమాండ్స్‌లో లేని విషయం చర్చకు రావడం......

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :— అధ్యక్షా, ఇన్‌ఫర్‌మేషన్‌కు సంబంధించి డిమాండ్ వుంది.

శ్రీ యన్. ఇంద్రసేనా రెడ్డి :— మంత్రిగారు నిన్ననే చెప్పాను అని అంటున్నారు. ఈ బిల్లు నిన్న రాలేదు. నిన్న రానిది, నిన్న చెప్పానని యివాళ మంత్రిగారు చెప్పడం ఏమిటి? డిమాండ్స్ వేరు, బిల్లు వేరు.

మిస్టర్ స్పీకర్ :— రిపిటీషన్ చేయకండి. రాంభూపాల్ చౌదరిగారూ, మీరు కంటిన్యూ చేయండి.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :— అధ్యక్షా, మన ప్రభుత్వం ముఖ్యంగా, పొదుపు, పొదుపు అంటూ చెబుతూ వుంటుంది. ఒక్కసారి ఆలోచించినట్లయితే, గత 30 సంవత్సరాలలో కాంగ్రెసు ప్రభుత్వం చేసిన ఖర్చును, కేవలం 3 సంవత్సరాలలో తెలుగు దేశం ప్రభుత్వం ఈయొక్క సమాచార శాఖపై అధికంగా చేసిందని చెప్పక తప్పదు. అధ్యక్షా, సెక్యూరిటీ రంగంతో కలుపుకొని అన్ని రంగాలలోను పొదుపు చేయాలని అంటున్న ఈ ప్రభుత్వం, ఖర్చు మాత్రం ఎక్కువగా పెట్టడం జరుగుతోందని మీద్వారా ప్రభుత్వం దృష్టికి

తీసుకువస్తున్నాను. ఒక చమత్కారంగా చెప్పాలంటే ఉన్న విషయం మీకుతెలుసు, నాకు తెలుసు సభ్యుల దరికి తెలుసు, మనందరికి కేవలం ఒక లాగు, చొక్కాకు మూడున్నర మీటర్ల గుడ్డ కావాలి కాని మన ముఖ్యమంత్రిగారికి తాను అవసరం అవుతుందని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. కరువును గురించి ఒకసారి ఆలోచిస్తే మనము లాటరీల ద్వారా ఏ విధంగా పరిష్కరించగలమో గాని ముఖ్యమంత్రిగారు వేస్తున్న అంచనా లాటరీ ద్వారా వచ్చిన డబ్బుతో అనంతపురం జిల్లాలోని కరువుకి వినియోగిస్తాము అంటే లాటరీల ద్వారా కరువు తీరుతుందా? కేంద్రము కేంద్రము అని కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులపైన ఆధారపడకుండా రాష్ట్ర వనరులను, రాష్ట్రములో ఉన్న వనరులను సేకరించుకొని రాష్ట్ర బడ్జెట్‌లో కరువుకు కొంత కేటాయించవలసిన అవసరం యెంతయినా ఉందని మనవి చేస్తున్నాను. ఈ రోజు మండల వ్యవస్థ చూస్తే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేక అక్కడ అస్తవ్యస్తముగా వుంది. మీకు తెలుసు. అదే విధంగా పి.హెచ్. సీలలో డాక్టర్స్ ఈ రోజువరకు అన్ని మండల్స్‌లోను అపాయింటు చేసుకోలేకపోయాము. ఎడ్యుకేషన్ గురించి ఆలోచిస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో కాలేజీలు, స్కూల్స్ ఉన్నా అధ్యాపకులు గత 15, 20 మాసాల నుంచి జీతాలు లేక రోడ్లపైన ఉండవలసిన పరిస్థితి ఏర్పడింది. వారి గురించి సానుభూతితో ఆలోచించి వారి కోర్కెలను పరిష్కరించాలని కోరుతున్నాను. మేము ఒప్పుకున్నా, కాదన్నా అప్రోప్రియేషన్ బిల్లు పాస్ చేసుకుంటారు కాబట్టి పాస్ చేసుకోమని మనవి చేస్తున్నాను. 5-00 p.m.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—ఈ తెలుగుదేశం ప్రభుత్వం ఎంతసేపు ప్రచారం పనే చేస్తోంది. నయాపైసాకు రూ. 100 ప్రచారం చేయడం మాత్రమే చేస్తోంది కాని వాస్తవముగా ఈ రోజు రాష్ట్రం కరువును ఎదుర్కొంటు వుంటే రైతుల గురించి మీరు చేస్తున్నటువంటి పని పెద్ద సున్నా అని మాత్రం నేను చెప్పదలచుకొన్నాను. ఈ రోజు గ్రామాలలో ఉండేటటువంటి పశువులకు గడ్డి లేక వాటిని సంతలో కసాయివారికి అమ్ముకుంటున్నారు. అదేరకంగా గ్రామాలలో మంచినీళ్ళు లేవంటే బోర్స్ వేస్తున్నాము అన్నారు. కాని ఈ సంవత్సరం వారు వేసిన బోర్స్ ఎన్ని అని నేను అడుగుతున్నాను. అదే రకంగా అవి ఎండిపోతున్నా కొత్తవాటి గురించి ఎవరూ మాట్లాడడం లేదు. గ్రామాలలో పండినటువంటి పంటలకు సరయినటువంటి ధర లేదంటే, గిట్టుబాటు ధర లేదంటే దీని గురించి ఏది మాట్లాడినా కేంద్ర ప్రభుత్వం మాకు కరువు నిధులు యివ్వడం లేదంటున్నారు. కేంద్ర ప్రభుత్వం మనకు చేస్తున్న అన్యాయాన్ని, అగౌరవాన్ని గురించి చెప్పడమే కాని ఆల్ పార్టీలతో కూడిన సంఘాన్ని ఢిల్లీకి పంపి అక్కడ ఉన్నటువంటి ప్రధాన మంత్రిగారితోను, మిగతా వారితోను మన రాష్ట్రానికి, మనకు ఉన్న రైట్స్, మనకు రావలసిన ఫ్యాక్టరీలు, ప్రాజక్టులు ఏవయితే ఉన్నాయో వాటిని తెచ్చుకోడానికి వెడదామని రిక్వెస్టు చేస్తున్నాము. కాబట్టి ప్రభుత్వం ఇనిషియేటివ్ తీసుకొని ఒక డెలిగేషన్‌ను ఢిల్లీకి తీసుకువెళ్ళి

రైతులకు మద్దతు ధర, రాష్ట్రమునకు రావలసిన ఫ్యాక్టరీలు, ప్రాజక్టుల క్లియరెన్స్ తెచ్చుకొనే దానికి ప్రయత్నం చేయాలని నేను డిమాండ్ చేస్తున్నాను. అదేరకంగా కేంద్ర ప్రభుత్వం యిస్తున్నటువంటి నిధులు రావడం లేదు. నవోదయ స్కూల్స్ పేర ఒక్కొక్క స్కూలుకు రూ. 2 కోట్ల చొప్పున ఈ సంవత్సరం రూ. 50 కోట్లు యిస్తామని వారు చెబుతున్నారు. మనము కేవలం మనకు ఉన్నటువంటి రీజనలిజమ్‌ను సంకుచిత బుద్ధితో ఆలోచన చేసి నవోదయ స్కూల్స్‌కి యిస్తామన్నటువంటి రూ. 50కోట్లను కాలదన్నుకోవడం, కాదనడం అనేది నిజముగా శోచనీయమైన విషయమని మనవిచేస్తున్నాను. ఈ రోజు మనము అప్రోప్రియేషన్ గురించి అధికంగా డిమాండ్స్ పాస్ చేసు కుంటున్నాము. ఈ రోజు మనము ఎక్కడ చూసినా అవినీతి, అక్రమమైన విధానం ప్రతి ప్లేస్‌లోను వుంది ఈ రోజు ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్‌లో సైట్ ఇనిస్టిట్యూట్‌ను మొన్న మన ముఖ్యమంత్రిగారు ప్రారంభించారు. ఈ రోజు సైట్ ఇనిస్టిట్యూట్‌లో జరుగుతున్న అవకతవకల గురించి ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చిన తరువాత ప్రభుత్వం దీని గురించి ఎంక్వయిరీ వేసింది. తరువాత అక్కడ జరుగుతున్నటువంటి అవకతవకలు, అప్పాయింట్‌మెంట్స్ అవి అన్నీ బంధుప్రీతితోటి అక్కడ ఉండే మేనేజింగ్ డైరెక్టర్ చేస్తున్నాడు, తన స్వంత కూతురిని కూడా అప్పాయింట్ చేసుకొన్నాడు. వారు ఫైనాన్సియల్ కార్పోరేషన్‌లో రూ. 15 లక్షల డబ్బు తీసుకొనిపోయి మరల తిరిగి ఉద్యోగం సంపాదించారు. ఇది మన రాష్ట్ర నియమావళికే విరుద్ధం. అటువంటి వారిని మేనేజింగ్ డైరక్టర్‌గా వేశారని ఎంక్వయిరీ కమిటి రిపోర్టులో నిర్ణయించారు. అయినా ఇంత వరకు ఆ మేనేజింగ్ డైరక్టర్ మీద ఏ రకమైన చర్య తీసుకోకుండా కేవలం రిజైన్ చేయమన్నారు. లక్షల రూపాయలు తినేసినవారు రిజిగ్నేషన్ ఇస్తే సరిపోతుందా? వారు చేసినటువంటి అప్పాయింట్‌మెంట్సు ఏ రకంగా ఉన్నాయి అంటే కేంద్రములోని నార్మ్స్‌కి గాని, స్టేట్‌లో ఉన్న నార్మ్స్‌కిగాని సంబంధము లేకుండా వీటికి పూర్తిగా వ్యతి రేకముగ ఉన్నాయని చెప్పడము జరిగింది. వారు అక్కడ అప్పాయింట్ చేసిన వారి విషయములో చెప్పినా ఈ గవర్నమెంటుకు చిత్తశుద్ధిలేకుండా కరప్షన్, మాల్‌ప్రాక్టిసెస్ ఈ రకమైన ఆలోచన చేయడం కేవలం ప్రచారం కొరకు చేసే ప్రయత్నమేనని నేను మనవి చేస్తున్నాను.

ఈరోజు మండల వ్యవస్థ అంటున్నారు. గ్రామాలలో ఉండేటటువంటి రికార్డ్సు విషయం గత రెండు సంవత్సరాల నుంచి 11 వ కాలమ్‌లో ఎవరు స్వంత దారో ఇంతవరకు లేదు. 16 వ కాలములో ఎవరు కాస్తు చేస్తున్నారో ఇంత వరకు రాలేదు. ఒక కేస్టు సర్టిఫికేట్ కావాలంటే 22 గ్రామాలలో రెవెన్యూ ఇనస్పెక్టరు ఎక్కడ ఉన్నాడో తిరిగి పట్టుకోవలసివస్తోంది. రెవెన్యూ ఇనస్పెక్టర్ దొరికాక రూ. 100 లేక 200 సమర్పిస్తే కాని కేస్టు సర్టిఫికేటు ఇవ్వడము లేదు. గ్రామాలలో చదువుకొనే విద్యార్థులకు ఇది చాలా అన్యాయముగా ఉంది వారు అక్రమానికి గురవుతున్నారు. వెంటనే ఈ వ్యవస్థను రూపుమాపి, అంటే ఈ

సిస్టమ్‌ను మార్చి పేదలకు మేలు చేయాలని కోరుతున్నాను. గడచిన సెషనులో
అప్రోప్రియేషన్ బిల్లు పాస్ చేసుకున్నాము. మళ్ళా మూడు మాసాల లోపల
అంటే తరువాత సెషన్‌లోనే సప్లిమెంటరీ బడ్జెట్, అప్రోప్రియేషన్ బిల్లు పాస్
చేసుకోవలసిన అవసరం ఏర్పడింది అంటే, రూ. 153 కోట్ల పెద్ద మొత్తాన్ని పాస్
చేసుకోవలసివచ్చింది అంటే ఈ ప్రభుత్వానికి ఒక ఖచ్చితమైన ప్లాన్‌గాని డెవలప్
మెంటు పట్ల సరయిన అవగాహన లేదని తెలుస్తోంది. దేనికి ఎంత ఖర్చుచేయాలో
అనేటటువంటి ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదని చెప్పడానికి ఇది ఒక ఖచ్చితమైన
నిదర్శనం. ఇంత తొందరలో ఎంతో పెద్ద సప్లిమెంటరీ బడ్జెటును పాస్ చేసుకో
వలసి వచ్చిందని మనవి చేస్తున్నాను.

* శ్రీ ఎ. ధర్మారావు:— ఈ సెషనులో రాష్ట్రం ఎదుర్కొంటున్న కరువు
పరిస్థితి గురించి చర్చించడానికి ఎక్కువ టైమ్ ఇచ్చినందుకు ముఖ్యముగా స్పీకర్
గారికి ధన్యవాదాలు చెప్పాలి. కరువు గురించి ఎంతో ప్రాధాన్యతనిచ్చి మనం
ఇక్కడ డిస్‌కస్ చేస్తూ ఉంటే ఆరుకోట్ల ప్రజానీకం పన్నెండుకోట్ల కళ్ళతో ఎంతో
ఆతురతో ఎదురుచూస్తూఉంటే రెవెన్యూ మంత్రిగారు చివరకు మొండి చెయ్యి
చూపించారు. ఊరికే సింపతియే చూపించారుగాని రైతులకుగాని, వ్యవసాయ
కార్మికులకు, ఆర్టిజాన్స్‌కు ఎటువంటి రిలీఫ్ కూడా కలుగచేయలేకపోయినందుకు
నేను విచారం ప్రకటిస్తున్నాను.

సోషల్ వెల్ఫేర్ క్రింద ఇందులో 28 కోట్లు చూపించారు. దేనికెంతో
చూపించకపోయినా, ప్రథమంగా ఇళ్ళస్థలాలకు ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం
ఉంది. ఎందుకంటే ఇళ్ళ స్థలాలు లేక, గూడు లేక నివసించడానికి చోటు లేక
చెట్ల క్రింద, చేమల క్రింద ఉంటూ ఉంటే ఉన్న గుడిసెలను అధికారులు,
భూస్వాములు పీకేస్తున్నారు. వారు నివసించడానికి ఇళ్ల స్థలాలు అత్యంత
ప్రాధాన్యం, కాని దీనికోసం గత బడ్జెటులో పన్నెండున్నర
కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారు. పాత బడ్జెటులో 5-10 p. m.
రు. 12 1/2 కోట్లు కేటాయించారు. ఇప్పుడు ఉన్న రు. 28
కోట్లలో ఎంత ఖర్చు చేస్తారో తెలియదు. ఇళ్ళ స్థలాలకు పన్నెండున్నర కోట్ల
రూపాయలు కేటాయించగా, గతంలో చెల్లించవలసిన గుణాలు రు. 60 కోట్లు
న్నాయి ప్రభుత్వానికి గుంటూరు జిల్లాలోనే రు. 6 కోట్లు బకాయిలు చెల్లించాలి.
పెండింగ్ అప్లికేషన్స్ క్లియర్ చేయాలంటే మరొక రు. 6 కోట్లు కావాలి.
రు. 12 కోట్లకు గాను, గుంటూరుకి కేటాయించినది రు. 50 లక్షలు. ఇవి పాత
బాకీల మీద వడ్డి చెల్లించడానికే చాలదు. భూస్వాముల ద్వారా తీసుకొన్న
భూమికి పట్టాలు ఇచ్చినా, వారికి డబ్బు చెల్లించనందున, వేసుకొన్న గుడిసెలను
పీకేసి, హరిజనులకు, గిరిజనులను బయటకు చేస్తున్నారు. ఎందుకంటే, ప్రభుత్వం
డబ్బు ఇవ్వలేదంటారు. ఈ దుస్థితి నుండి బయట పడాలంటే, ప్రభుత్వం ఇళ్ళ
స్థలాల సేకరణకు ప్రాధాన్యం ఇవ్వాలి. కోర్టులు అడ్డం వస్తున్నాయంటు
న్నారు. ఇది వరకు 12 మంది గవర్నమెంటు ప్లీడర్లుంటే, ఇప్పుడు 40 మంది

ఉన్నారు. వారు గవర్నమెంటు ఇంటరెస్టు ఉన్న విషయాలకు యిద్దరు, ముగ్గురు ప్లీడర్లని ఒకే చోటుకు పంపుతారు. వాళ్లు కోర్టు ఏ పదిన్నరకో తెరిచేట్లయితే ముందే పది గంటలకే వెళ్ళి, తమకు అనుకూలంగా చేయడానికి గాను అడ్డు తగులుతారు. అదే హరిజనులకు సంబంధించిన విషయాలలో ఇండ్ల స్థలాల విషయాలలో అయితే ఏమీ చేయకుండా, స్టే వస్తేనే మంచిది, పెండింగ్ ఉంచేసే మంచిది అనే ఉద్దేశంతో ఉంటారు. చిత్తశుద్ధితో వ్యవహరించడంలేదు ప్రభుత్వము యీ ఇండ్ల స్థలాలపై భూస్వాముల లిటిగేషన్లలో.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ:—అధ్యక్షా, నిన్ననే ఈ పద్దుపై చర్చ జరిగింది. చాలా విషయాలు మాట్లాడడం అయింది. ఈ డిమాండ్సులలో ఉన్న ప్రధానమైన విషయం సాంఘిక సంక్షేమానికి కేటాయించిన నిధుల విషయంలో ఒక్క విషయాన్ని మాత్రం గుర్తు చేయదలచుకొన్నాను ఇంత పెద్ద ద్రవ్యమును ఖర్చు చేయడానికి అనుమతి ఇచ్చేటప్పుడు చెప్పక తప్పదు. మన రాష్ట్రంలో ట్రయిబల్ ప్రాంతాలు చాలా ఉన్నాయి. ట్రయిబల్స్, ఆదివాసులు చాలా మందున్నారు. విశాఖపట్టణం నుంచి ఆదిలాబాదు వరకూ ఉన్నారు. ఇళ్ళ స్థలాలను సేకరించి, శాశ్వత గృహ నిర్మాణ పథకాలను అసలు చేయాలన్నా, ల్యాండ్ ఎక్విజిషన్ అమలు చేసి, ఆ భూములను తీసుకోవాలన్నా, యాక్టు 1–1970 ఉంది. దీనివల్ల ఒక్క సెంటు భూమి కూడా లాండ్ ఎక్విజిషన్ ద్వారా తీసుకొనే వీలు లేదు దానివల్ల ఆదివాసులకు మన పథకం ప్రకారం ఇళ్ళను పొందే వీలు లేదు. కొన్ని కోట్ల రూపాయలు కేటాయింపులలో మిగిలిపోతున్నాయి—9, 10 జిల్లాలలో, ఇది రాష్ట్ర ప్రభుత్వ పర్వ్యూలో లేదు. సెంట్రల్ గవర్నమెంటు వారు యాక్టు 1–1970 తరువాత ప్రివిజన్స్, కంపోజిట్ హైదరాబాద్ స్టేట్ ఆ తరువాత మన ప్రభుత్వంగా అదే ఎక్జెంప్టు చేసింది కానీ పూర్తిగా ఆలోచించలేదు. ఈ ఆంక్షని తొలగించడానికి, ఆ భూమిని సేకరించడానికి రాష్ట్రానికి అధికారం లేదు ఇదొక పాలసీ డెసిషన్‌గా రావాలి. మనకున్న పరిధిలో కొంత డబ్బు పెట్టాము. బాగానే ఉంది. దీనితో భూసంస్కరణ ద్వారా భూమి సేకరణ చేసి, నోటిఫైడ్ ఏరియాలలో, ఏజెన్సీ ప్రాంతాలలో ఇళ్ళ వసతి కల్పించాలన్నా వీలు లేని దుర్గతిలో ప్రభుత్వం పడింది. నిధులు మురిగిపోతున్నాయి. ఆ రూల్స్‌ని సడలించడానికి సెంట్రల్ నుంచి తీసుకోవలసిన శ్రద్ధ తీసుకోవడానికి చూడాలి. దాంతో ఏటా నిధులు కేటాయించడం, మురిగిపోవడం జరుగుతుంది. రు. 158 కోట్లకు పైగా వారి సంక్షేమంకోసం నిధులు ఉన్నంతలో ఒక మోతాదలో బాగానే ఉన్నాయి. ఆ డబ్బు మురిగిపోకుండా సార్థకం అయిన మార్గం గమనించాలి. ఈ విషయంపై నిన్ననే మాట్లాడ్డం అయింది కబట్టి అదనంగా మాట్లాడకుండా విషయాన్ని మనవి చేసాను.

శ్రీ సి. నర్సిరెడ్డి — అధ్యక్షా, ద్రవ్య వినియోగ బిల్లును ఆర్థిక శాఖ మంత్రి గారు ప్రవేశపెట్టారు. ఇది అప్రాప్రియేషన్ బిల్లా? మిస్‌ప్రాప్రియేషన్ బిల్లా?

ఈ అనుమానం అప్పుడప్పుడు వస్తున్నది. రాష్ట్రంలో ప్రజలు కట్టిన పన్నులు కానీ, రాష్ట్ర ఆదాయం కానీ, రాష్ట్ర బొక్కసంలో ఉండే ప్రజలు డబ్బు కానీ ప్రజలకు మేలు చేయడం కోసం, రాష్ట్రం అభివృద్ధి కోసం ఉపయోగపడాలి కానీ, ఆ విధంగా కాకుండా ఈ ప్రభుత్వం చేస్తున్న తప్పుడు పనులు, పార్టీ ప్రచారం కోసం పత్రికలలో ఫోటోలు వేసుకోవడానికి చేస్తున్నారే కానీ, అసలు విషయాలను ప్రక్కకు పెట్టి, ప్రచారార్థం ఎక్కువ డబ్బుని ఖర్చు చేయడం ప్రజా ధనం దుర్వినియోగం అవుతోంది కనుక ఈ అనుమానం వస్తున్నది. సాంఘిక సంక్షేమ కార్యక్రమాల పేరుతో కొన్ని వందల కోట్ల రూపాయలు వృథాగా ఖర్చు చేస్తున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడాలంటే, తలసరి ఆదాయం పెరగాలంటే ఏమి చెయ్యాలో, డబ్బు ఏ విధంగా సద్వినియోగం చేయాలో, ఉత్పత్తి ఏ విధంగా పెంచాలో అనే ఆలోచన ప్రభుత్వానికి ఉండాలి. మన రాష్ట్రంలో రెండు, మూడు సంవత్సరాల నుంచీ కరువు ఏర్పడుతున్నది. వర్షాలు లేక రైతాంగం దీనస్థితిలో ఉన్నారు. కానీ ప్రభుత్వం అవన్నీ ప్రక్కకు పెట్టి, నేటి వరకూ కూడా దీనిని ఏ విధంగా ఎదుర్కోవాలనీ, రైతు ఆర్థిక పరిస్థితి ఎట్లా మెరుగుపరచాలనేది రాష్ట్రంలో పండే పంటలు తగ్గిపోతున్నాయి. రాష్ట్ర ఆదాయం తగ్గిపోతున్నది, ఏమి చేయాలి అనే దానిపై ఒక్క సారి నోరు విప్పి మాట్లాడిన సందర్భం లేదు. ఎన్నో సార్లు చెప్పాను రాష్ట్రం ఎప్పటికప్పుడు ఈ విషయాలను గమనించి అర్థం చేసుకొని, ఏ రకంగా పరిస్థితులను ఎదుర్కోవాలనేది చూసుకొంటే తప్ప, ఎన్ని చేసినా లాభం లేదు మంత్రులు బంగళాలలో ఉన్నా, ప్యాన్స్, ఫాన్స్ ఉన్నా సరిపోదు గ్రామాలలో ఉండే మామూలు రైతాంగం తినడానికి తిండి, కట్టుకోవానికి బట్ట, ఉండడానికి ఇల్లు పొందితే, మన ప్రయత్నం సార్థకం అవుతుంది. లేకపోతే ఎక్కువ రోజులు నిలబడరు. కాంగ్రెసు వారు అనుభవిస్తున్నారు 30 సంవత్సరాల పరిపాలన తరువాత ఈ రోజు రాష్ట్రంలో వారికున్న పేరు చూస్తున్నాము. వారు 30 సంవత్సరాలయినా పాలించారు. మూడు సంవత్సరాలలోనే 30 సంవత్సరాల లాగా చేస్తున్నారు వీళ్ళు. విచారంగా ఉంది. మేము సపోర్టు చేసిన గవర్నమెంటు కనుక బాధగా ఉంది. కరువుకి గురి అయిన ప్రాంతాలను దృష్టిలో ఉంచుకొని ముఖ్యంగా అప్‌ల్యాండ్ ఏరియాలు, రాయలసీమ, తెలంగాణాలలో నీటిపారుదల అవకాశాలు తక్కువగా ఉన్నాయో అక్కడ కృషి చేయాల్సిన అవసరం ఉంది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వెనుకబడింది. నాగార్జున సాగర్ ప్రాజెక్టు తెలంగాణా ప్రాంతంలో డెవలప్ కాలేదు. 11 లక్షల ఎకరాలకుగాను 8 లక్షల ఎకరాలకు పైగానే డెవలప్ అయింది. శ్రీశైలం ఎడమ గట్టు కాలువ పని ప్రారంభిస్తామనడమే కానీ ఇంతవరకూ జరగలేదు నీరు పైకి వచ్చింది, రెగ్యులేటర్ క్రింద పెట్టాలి అనేది మరచారు. మహబూబ్‌నగర్‌లోని జూరాల ప్రాజెక్టు నిర్మాణంలో ఉంది. చాలా తక్కువ నిధులు కేటాయిస్తున్నారు. డబ్బు లేదంటారు. ఇటువంటి పనులకే డబ్బు లేకపోతే ఇక రాష్ట్రాభివృద్ధి ఎట్లా జరుగుతుంది ? ఆదాయం పెరగాలి. రాష్ట్రంలో తలసరి ఆదాయం పెంచుకొనే

అవకాశం వస్తుందా అనే విషయాలలో అనుమానం వస్తున్నది కనుకనే ఇది మిస్ ఎప్రాప్రియేషన్ బిల్లా అనే అనుమానం వస్తున్నది. ఏది ఏమైనా, మేము బలపరచినా, లేకపోయినా, బిల్లు పాస్ అవుతుంది. ప్రభుత్వం నడవాలంటే మేము కూడా పాస్ చేయాలి. రాష్ట్ర ఆదాయం పెంచుకోవడానికి, తలసరి ఆదాయం పెంచుకోవడానికి, ప్రభుత్వం ఇకముందైనా ఆ మేరకు ప్రతిపాదనలు చేసే ముందు, ఆ విషయాలపై దృష్టిని మరల్చి, సరైన ఆలోచన చేసి సక్రమంగా ముందుకు పోవాలని ఆశిస్తున్నాను.

5-20 p.m. శ్రీ కె. వి. సుబ్బారెడ్డి :— అధ్యక్షా, ఈనాడు ప్రవేశపెట్టిన దాదాపు 150 కోట్లు పై చిలుకు అప్రాప్రియేషన్ బిలు - పెద్దలందరూ చెప్పినట్లుగా మనది ఇంత పెద్ద రాష్ట్రం. ఈ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న అధినేతలు సరయిన అంచనాలు వేసి, మనకు ఎంత డబ్బు వస్తుంది ? ఏ విధంగా ఖర్చు పెట్టాలి అనేది లేకుండా రెండు మూడు నెలల క్రితమే ఇంత పెద్ద మొత్తాన్ని ఈ బిల్లు ద్వారా సేకరించడం అనేది చాలా అన్యాయం. మనం డ్రౌట్ ని గురించి గత రెండు రోజులూ కూడా చర్చించాము. దానిలో ఇక్కడ ఏదో ఒరగపెడదాము, ఈ చర్చల వల్ల రైతాంగానికి, పేద ప్రజలకు కొంతయినా ఊరట కలుగుతుంది అని ఆశించితే, మీరు ఒక్క పైసా కూడా ఖర్చు చేసింది లేదు. అదీ ఏదో గతంలో చేస్తున్న కిలో రెండు రూపాయల బియ్యం లేకపోతే ఇతరత్రా అని చూపించి ఈ విధంగా ప్రజలను మోసం చేయడం జరిగింది. నేను ఒక్కటి మనవి చేస్తున్నాను పెద్దలందరూ చెప్పినట్లుగా చిత్తశుద్ధితో ఈ ప్రభుత్వం ప్రచారాన్ని తగ్గించి, ఈ ప్రచారానికి ఖర్చు పెడుతున్న డబ్బును పేదలకు ఖర్చు పెట్టండి. పోనూ పోనూ ప్రజలు మీ ప్రచారాలకు విసుగు చెందే అవకాశం ఉంది కేవలం ఇది మీ వేషాలకు, భాషకు సంబంధించినట్లు ఉంటుంది కాబట్టి నేను గౌరవ ముఖ్య మంత్రి గారికి మనవి చేసేది ఏమంటే, నిజంగా వారు ప్రజలను ఆకర్షించాలంటే వేషాలతో కాదు. వారు చేస్తున్న పనులు, అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్ళేనట్లుగా ఉండి ఆ విధంగా ఆకర్షించాలి గతంలో అంజయ్యగారి యాదగిరి గురించి ముఖ్యమంత్రిగారు ఎన్నో మాటాడారు, క్రిటిసైజ్ చేసారు. అది మనందరికీ తెలుసు. ఇటీవల ముఖ్యమంత్రిగారు నెల్లూరు జిల్లాలోని తీవ్ర ప్రాంతాలు దర్శించినప్పుడు, వారు ఇచ్చిన ప్రోగ్రాంలో వేలాది మంది ప్రజలు వచ్చారు. బి. సి. ల పట్ల కేవలం రాజకీయంగా వచ్చారు కానీ అక్కడి కరువు కాటకాలలో ప్రజలు అలమటిస్తుంటే కనీసం రెండు నిముషాలు కూడా ఆ జిల్లా యంత్రాంగంతో కానీ, అక్కడి ఎం. ఎల్. ఏ.లను కానీ కూర్చొపెట్టి వారు కార్యక్రమం నడప లేదు. కేవలం ప్రచారానికి ఇంత ఖర్చు పెట్టవలసిన అవసరం లేదు. అంత పెద్ద ఎత్తున ప్రచారాలు అనవసరం. ఇంత మంది సహెషన్సు ఇచ్చిన తరువాతనయినా వారు దానిని మానుకోవాలి. అంత నిలువెత్తు బొమ్మలతో ప్రచారం చేసుకో వలసిన అవసరం ఈ దుర్భిక్ష ప్రాంతానికి తగినది కాదు. గతంలో ఎం.ఎల్.ఏ.లకు కార్పొరేషన్సు ఇచ్చి వారికి పునరావాసం చేస్తున్నారనీ, వేలాది కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారనీ, మీరు గత ప్రభుత్వాన్ని విమర్శించారు

నిజమే. కానీ ఈ రోజు ఈ ప్రభుత్వం చేస్తున్న పనిని ఆలోచించి నట్లయితే ఎంతో అపహాస్యంగా ఉంది. ఇప్పుడు గతంలో వారికి ఉన్న ఎం. ఎల్. ఏ.లు దూరం అవుతున్నారని వారికి పునరావాసం కల్పించే పని వారు చేస్తున్నారు. అదే విధంగా కోట్లాది రూపాయలు ఆర్ అండ్ బి. పి. డబ్ల్యు. డి క్రింద, గత కాంగ్రెసు ప్రభుత్వంలో కన్నా కూడా ఎక్కువ అవినీతి పెచ్చు పెరిగిపోయింది. రెండింతలు, మూడింతలుగా పెరిగిపోయింది. ఈ విధంగా ప్రజలు బాధపడుతున్నారు కోట్లాది రూపాయలు వేస్టు అవుతున్నాయి తెగిన చెరువులే తెగిపోతున్నాయి కట్టినడామ్స్ పడిపోతున్నాయి. అధికారులు, కంట్రాక్టర్లు అవినీతిగా ఉన్నారు. ఎక్కడయినా ఒకటి రెండు చోట్ల రాజకీయంగా కొంత అవినీతి తగ్గితే తగ్గవచ్చు కానీ అధికారులలో అవినీతి పెచ్చు పెరిగిపోయాయి. అధికారులలో విపరీతమయిన నిర్లక్ష్య ధోరణి వల్ల కోట్లాది రూపాయలు వేస్టు అవుతున్నాయి. అదే విధంగా చాలా మంది పెద్దలు యారక్ గురించి చెప్పారు. మనకు ఈ రోజు బాటిలింగ్ పద్ధతి ఎందుకండీ ? రూ. 30, 40 కోట్లు దీని మీద తగలేసి పేద ప్రజలను పిల్చి పిండి చేసి చెమటోడ్చిన డబ్బునే మరలా తిరిగి కిలో బియ్యం రెండు రూపాయలకు యివ్వడం ఎందుకు ? ఇది నాకేమీ అర్థం కావడం లేదు వెల్‌ఫేర్ మెజర్ అంటే ఇదేనా డీ ? వెల్‌ఫేర్ మెజర్ క్రింద కిలో బియ్యం రెండురూపాయలకు ఇవ్వడం అభినందనీయమే. కానీ ఈ సారాయిని తీసివేసి ఇంకేదయినా ప్రత్యామ్నాయం చేసి వారికి జీవనభృతిని పెంచాలి కానీ వారి నుంచి కుడి చేతిలో తీసుకొని వారికే ఎడమ చేతితో ఇవ్వడమేనా వెల్‌ఫేర్ మెజర్ అంటే ? ఈ రోజు షుగర్ ఫ్యాక్టరీస్ చూసాము. కోట్లాది రూపాయలు నష్టం వచ్చింది. ప్రజలకు ఒప్పచెబుతున్నారు. ప్రజల నుంచీ కాకపోతే ప్రవేటు వారికి యిస్తున్నారు. వారి నుంచీ మరలా ప్రభుత్వం తీసుకొంటున్నది ఒక వైపు ప్రజలనుద్ధరిస్తామని అంటూ, ఎలక్షన్స్ లేకుండా కోట్లాది రూపాయల నష్టంతో నెల్లూరు ఇతర ప్రాంతాలలో కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్‌ను ప్రజలకు సమారాధనల పేరుతో అప్పచెబుతున్నారు. మీరు చెప్పేదానికి చేసేదానికి తేడా గతంలో మీరు మాట్లాడినవి ఒకసారి టేప్ రికార్డర్స్ తీసి చూసుకొని ఆలోచించినట్లయితే మీకే అర్థం అవుతుంది. మేము ఏదో క్రిటిసైజ్ చేస్తున్నాము అని కాదు. కేవలం కాన్‌సెక్యూటివ్‌గా డబ్బును దుబారా చేస్తున్నారు. ఒక ఆలోచన లేదు. ఇళ్ళ స్థలాల విషయంలో నాటకంతో, బూటకంతో పని చేస్తున్నారు. ఈ విధంగా అయితే పేద ప్రజలు క్షమించరు. రైతులు అసలే క్షమించరు. నాన్‌డెల్టా, డెల్టా అని పరిసర ప్రాంతాలలో ఉన్న రైతులను మీరు బాధపెడుతున్నారు. మీరు క్రాంతి పథం అని క్రొత్త పథకం పెట్టారు. గతంలో ఉన్న క్రాంతి పథాన్ని మిస్‌యూజ్ చేస్తున్నారు. కేవలం పార్టీ వర్కర్స్ కొరకు కోట్లాది రూపాయలు ఎస్టిమేట్స్ బూస్టప్ చేసి, అక్రమంగా దోపిడీ చేస్తున్నారు. పార్టీ కార్యకర్తలను పోషిస్తున్నారు తప్ప, ఈ క్రాంతి పథంలో శ్రామిక దళ నాయకుడే లేడని ఘంటా పథంగా చెబుతున్నాను నెల్లూరు జిల్లాలో ఎక్కడయినా ఇటువంటి దళాలు

ప్రజల మధ్యకు పోయి ప్రజా కార్యక్రమాలు చేస్తే సంతోషించేవాడిని. కానీ ఎస్టిమేట్స్ మీద ఉన్న అధికారులు మీకు ఉన్న ఇంజనీర్లు మిమ్ములను చూసి - అదేమని అడిగితే నేను ఏమయినా చెప్పానా అని మంత్రిగారు అంటారు - మీరు చెప్పకపోయినా మీ బంధువులకు, మీ కుమారులకు, ఇతరులకు మీ వర్కర్స్‌కు సవాయితీగా ఇస్తున్నారు అదే ఎవరయినా ముందుకు వచ్చి సర్వీస్ మైండ్‌తో ఎక్కడయినా ఒక దళం పని చేసినట్లయితే అభినందించి ఉండేవాళ్ళం. మీరు పెట్టిన స్కీం మంచిదే. రక్షిత నీటి పథకం గురించి. ప్రజలు త్రాగేదానికి నీరు లేక అలమటిస్తుంటే వారు ముందుకు రావడం లేదు. రక్షిత నీటి పథకం ఈనాటికి కూడా ఒక రూపం దాల్చలేదు. ఈ పథకాన్ని బూస్టప్ చేసారు. త్రాగు నీటికి ప్రజలు అలమటిస్తుంటే ఒకరు ఏదో పొలం దగ్గర రోడ్ అంటాడు, క్రాంతి పథంలో ఇంకొకరు శంకుస్థాపన అంటారు. తండ్రి పేరుతోనో, తాత పేరుతోనో భవనాలు నిర్మిస్తున్నారు. ఒకసారి పరిశీలన చేసుకొన్నట్లయితే నిజంగా క్రాంతిపథం పేరుతో కోట్లాది రూపాయలు దుర్వినియోగం చేస్తున్నారు. ఈ దుర్వినియోగాన్ని అరికట్టండి. గ్రామీణాభివృద్ధి మంచి శ్రామిక దళ నాయకుల చేత చేయిస్తే సంతోషిస్తాము. ఇప్పుడు ఈ రూ. 158 కోట్లు చేసినా, ఇక మీదట ఇటువంటి అప్రోప్రియేషన్ బిల్లు పెట్టి కోట్లాది రూపాయలు దుర్వినియోగం చేయకండి. ప్రజలు చూస్తున్నారు. కరువు కాటకాలతో మలమల మాడుతుంటే కన్సెషన్ ఇవ్వలేదు. మేము బిల్లును వ్యతిరేకించినా అది పాస్ కాక తప్పదు, కాబట్టి ప్రజల బాధలను తగ్గించుకొనే మార్గం ఏదయినా చూస్తారా ?

*శ్రీ బి. వెంకటేశ్వరరావు :— అధ్యక్షా, ప్రభుత్వం పెట్టిన ఈ అప్రోప్రియేషన్ బిల్లును గురించి మాట్లాడవలసి వచ్చినప్పుడు, నిన్న శాసన సభలో కరువు సమస్యపైన సభ్యులు చాలా తీవ్రమైన ఆందోళన వెలిబుచ్చిన సందర్భంలో, ఒక వైపు ప్రభుత్వం కరువు సమస్య తీవ్రతను గుర్తించామని చెబుతూనే, దాని నివారణకు తీసుకొనే చర్యలు అనేకం తీసుకున్నామన్న పేరుతో, దీనికి సంబంధించిన ఈ అదనపు ద్రవ్య వినియోగ బిల్లు అనుమతి తీసుకొనే సందర్భంలో దానికి సంబంధించి ఏ మాత్రం ఖర్చు పెట్టడం లేదు. అది చాలా దారుణమయిన విషయం. మంత్రులు సమాధానం చెప్పేటప్పుడు ఇటు వ్యవసాయ శాఖకానీ, ఇటు రెవిన్యూ శాఖ గురించి గానీ చెప్పే సందర్భంలో. చాలా పెద్ద పెద్ద మాటలు చెప్పడంతో పాటు మొసలి కన్నీరు కారుస్తున్నారు కానీ, దానికి సంబంధించిన కనీస చర్యలు తీసుకోవడం లేదు నిన్నా, మొన్నా వర్షం కురిసింది. ఈ వర్షం కురుస్తుంటే కోట్లాది రూపాయలు కురిసినట్లుగా భావిస్తున్నామని రెవిన్యూమంత్రి గారు చెప్పారు. వాస్తవమే. కానీ ఈనాటి వరకూ కూడా కొన్ని చోట్ల విత్తనాలు లేక నాటు వేయని పరిస్థితి ప్రభుత్వం ఇచ్చిన లెక్కల ప్రకారం ఉంది. సాగుకు అవకాశం ఉన్నమేర కూడా వ్యవసాయం చేయలేని పరిస్థితి ఉంది. ప్రత్తి కొనుగోలు జరిగిన చోట్ల అవకతవకలు జరిగాయి. కొనకుండా ఉన్న దానిలో కనీస సహాకారం చేయకుండా ప్రభుత్వం మొండి చెయ్యి చూపింది. ఈ నాటికి కూడా త్రాగడానికి

నీళ్ళు లేని గ్రామాలు అనేకం ఉన్నాయి. ఈ సందర్భంలో దానికి ఖర్చు పెట్టే దానికి డబ్బులేదు అంటూనే, ఈ అదనపు పద్దులు పెట్టడం జరిగింది. ఈ విషయంలో ప్రభుత్వం స్పష్టమయిన ప్రకటన చేయాలి. కేంద్ర ప్రభుత్వం ఇవ్వని మాట వాస్తవమే. కేంద్ర ప్రభుత్వం మీద దెబ్బలాడడానికి ఎవరికీ అభ్యంతరం లేదు. అయితే ఈ విషయంలో కూడా ప్రభుత్వం సరిగా స్పష్టంగా లేదు. నిన్న మంత్రిగారు ఒక సందర్భంలో చెప్పారు. ఎవరికి ఉన్నటువంటి పార్లమెంటు సభ్యులు వారంతా కలసి కేంద్రప్రభుత్వం పైన వత్తిడి తీసుకురావాలి అన్నారు. ఈ రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉంది. ఆ చొరవ మీకు ఉండాలి. కేంద్రం నుంచి అదనపు నిధులు రాబట్టే విషయంలో మీరు చొరవ తీసుకొని ప్రతిపక్ష నాయకుల సహకారం తీసుకోండి. ప్రభుత్వం అంటే తెలుగు దేశం పార్టీయే కాదు. ఇక్కడ ఉన్నటువంటి ప్రతిపక్ష నాయకులదీ, ప్రజలందరిదీ కూడా. ప్రతిపక్ష నాయకుల సహకారం తీసుకోవడంలో ప్రభుత్వం వెనుకడుగు వేస్తున్నది. పోనీ తామే సాధిస్తే మేము సంతోషిస్తాము ఈ ప్రభుత్వం సాధిస్తే 5-30 p. m.
మేము సంతోషించే వారమే. కేంద్రంతో దెబ్బలాడడానికి ప్రతిపక్షాలు సిద్ధంగా వున్నాయని చెప్పినప్పటికి కూడా, వారి సహకారం తీసుకొనే విషయంలో కూడా ఆలోచిస్తాము. చూస్తామనే వైఖరి తప్ప దీనికి సరైన ఆలోచన, సమగ్రమైన అవగాహన ప్రభుత్వానికి లేదు. వారే సాధించామని చెప్పుకొనే అభిప్రాయం వుందేమో. ఈ వాళ, నిన్న నేను, నా తోటి శాసన సభ్యులు అనేక విషయాలు చెప్పారు. ప్రత్తి పండిన చోట ఎకరానికి క్వింటాల్, రెండు క్వింటాళ్లకంటే ఎక్కువ పండలేదు. రైతులు పెట్టిన పెట్టుబడే రాక ఎకరానికి మూడు వేల రూపాయలదాక నష్టం వచ్చిన పరిస్థితి వున్నది. అది కరువు ప్రాంతంగా గుర్తించ లేదు. కరువు వున్న చోట ఏమయినా సహకారం చేస్తారంటే డబ్బు లేదని చెబుతున్నారు. దానిని ఏ రకంగా చేయాలో ఆలోచిస్తామని చెబుతూ మొండి చెయ్యి చూపించడం జరిగింది. నిన్న ఇదే వేదికనుంచి నేను చెప్పాను. కొన్ని జిల్లాలలో ఏ నాడో వున్న ఫామిన్ కోడ్ నిబంధనలను ఆధారంగా చేసుకొని దానిని కరువు ప్రాంతంగా ప్రకటించడానికి కలెక్టర్లు సరైన రిపోర్టు పంపించలేదనే పేరుతో ప్రకటించలేదు. నేను స్పెసిఫిక్‌గా చెప్పాను. మా జిల్లాకు సంబంధించినంత వరకు తీర్మానం చేశామన్నారు. కనీసం నిన్న మంత్రిగారు సమాధానం చెబుతూ తిరిగి ఆలోచిస్తామనే విషయము చెప్పడానికి వారికి గొంతు ఎందుకు రాలేదో నాకు అర్థం కావడములేదు. అందువలన ప్రభుత్వం మొన్న ఆమోదించిన పద్దులతో పాటు ఈ కరువు సమస్యా పరిష్కారం కోసం నిర్దిష్టమైన పద్ధతులలో అదనపు నిధులు కేటాయించకపోవడానికి నేను నా తీవ్ర అసమ్మతిని ప్రభుత్వానికి తెలియజేస్తూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— అధ్యక్షా, గౌరవ సభ్యులు రాష్ట్రంలో నెలకొని వున్న కరువు పరిస్థితిని గురించి మరొకసారి నొక్కి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కరువు నిధి క్రింద ఇప్పటివరకు దాదాపు ౮౮ కోట్ల రూపాయలను విడుదల చేసింది. ఇవి కాకుండా గ్రామీణ కాంతి పథకం ద్వారా ఈ ౮౮ కోట్ల

రూపాయల కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా తీసుకోవడం జరిగింది. ఇదేగాక ప్రత్యేకంగా కరువు క్రింద 80 కోట్ల రూపాయలు జారీ చేయడం జరిగింది. అనావృష్టివల్ల ప్రజలు పడుతున్న బాధల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం తనకున్న పరిమితమైన వనరులను వినియోగించుటకు అన్ని విధాల కృషిచేస్తున్నది. వెంటనే కరువు ప్రాంత ప్రజానీకాన్ని ఆదుకోవడానికి, అనావృష్టి పరిస్థితులను ఎదుర్కోడానికి 820 కోట్ల రూపాయల సహకారాన్ని అందించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాని కోరింది. కాని కేంద్ర ప్రభుత్వం వారు ఎంతో ఆలస్యంగా వారి అధికార బృందాన్ని కరువు ప్రాంతాలకు పంపించడం జరిగింది. వారు అక్కడి నివేదికను తయారుచేసి ప్రభుత్వానికి ఇచ్చి చాలా కాలం అయినప్పటికి కేంద్ర ప్రభుత్వ పరంగా రాష్ట్ర ప్రజలను ఆదుకోడానికి ఎలాటి నిధులు జారీ చేయకపోవడం చాలా విచారకరము. గౌరవ సభ్యులు కరువు పరిస్థితి గురించి వ్యక్తం చేసిన ఆవేదనలో, ఆందోళనలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా ఏకీభవిస్తున్నది. అవసరమయితే ప్రతిపక్షాల సహకారం కూడా తీసుకోమని, కేంద్రానికి వెళ్ళి కేంద్రం పైన ఒత్తిడి తీసుక రమ్మని గౌరవ సభ్యులు చేసిన సూచనలను అంగీకరించడానికి రాష్ట్ర ప్రభుత్వం వెనుకంజ వేయదు. ప్రతిపక్షాల సహకారం తీసుకోడానికి, సలహాలు తీసుకొని కేంద్రాన్ని ఒప్పించేదానికి, చర్యలు తీసుకోడానికి అవకాశం వుందంటే రాష్ట్ర ప్రభుత్వం ఆ అవకాశాన్ని వుపయోగించుకొంటుందని మనవిచేస్తున్నాను.

మిత్రులు ఇంద్రసేనా రెడ్డిగారు నవోదయ స్కూల్ గ్రాంట్లను గురించి కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసినప్పటికి రాష్ట్ర ప్రభుత్వం వినియోగించుకోలేదని చెప్పారు. అది నిజం కాదు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి గురించి ఏ నిధులు ఇచ్చినా వాటిని సద్వినియోగం చేసుకొంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :— కేంద్ర ప్రభుత్వం నవోదయా స్కూల్ విషయంలో మన గవర్నమెంట్‌కు డబ్బు శాంక్షన్ చేస్తున్నామని చెప్పినప్పుడు మాకు ఆ డబ్బు అవసరం లేదని మన ప్రభుత్వం కేంద్రానికి లెటరు వ్రాసింది. ఇది మీ దృష్టికి వచ్చిందా? లేనట్లయితే మంత్రిగారు కన్‌ఫమ్ చేసుకొని చెప్పాలి. ఒకవేళ లెటరు వ్రాసినట్లయితే దానిని విత్‌డ్రా చేసుకొని ఆ డబ్బును వాడుకొంటామనే మాట చెప్పినా సంతోషమే.

మిస్టర్ స్పీకర్ :— ఏవో కండిషన్స్ వున్నాయి.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :— మంత్రిగారు చెప్పాలి. మంత్రిగారు ఇక్కడే వున్నారు గదా.

*శ్రీ పి. మహేంద్రనాథ్ :— హిందీ భాషను ఏ తరగతి నుంచి ప్రవేశ పెట్టాలన్న విషయంలో ఏమయినా అభిప్రాయభేదాలు వస్తే వచ్చినాయేమో కానీ నా దృష్టికి రాలేదు. మొత్తానికి విద్యా విషయకంగా నవోదయ

పాఠశాల కానీ, మరే పాఠశాల కానీ కేంద్రప్రభుత్వం గ్రాంట్లు ఏమయినా ఇస్తే వాటిని రాష్ట్ర ప్రభుత్వం సద్వినియోగం చేసుకొంటుందని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

తరువాత పెద్దలు రజబలిగారు మాట్లాడుతూ ట్రైబల్ ఏరియాలో ఏదో సెంట్రల్ యాక్ట్ అమలులో వున్నారు. అది అమలులో వున్నందు వలన కనీసం భూ సేకరణ చేసి అయినా అక్కడి ప్రజలకు ఇండ్ల స్థలాలు యివ్వలేని దుస్థితి దాపురించింది. దానిని అధిగమించాలంటే దీనిలో అవసరమైన మార్పు రావలసిన అవసరం వుంది. దానిని రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవాలని వారు కోరారు. తప్పనిసరిగా ఈ విషయం రాష్ట్ర ప్రభుత్వ పరంగా పరిశీలన చేయడం జరుగుతుంది. నిజంగా వారు చెప్పిన విధంగా రాష్ట్ర ప్రభుత్వ పరంగా కేంద్రం దృష్టిని ఈ విషయాలలో ఆకర్షించే విధంగా అవసరమైన చర్యలు తీసుకొంటామని మనవిచేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ :— అక్కడ ఏజెన్సీ ప్రాంతాలలో యాక్టు వుంది. ఆ యాక్టు ప్రకారం అక్కడ ఒక అంగుళం భూమిని కూడా ప్రభుత్వం సేకరించలేదు. గిరిజనులకు ఇండ్ల స్థలాలు ఇవ్వలేదు. అది పాలసీ డిసిషన్‌గా టేకప్ చేయాలి. కేంద్ర ప్రభుత్వంతో ఫైట్ చేయాలి. అయితే అది సాధ్యం అవుతుందా?

*శ్రీ పి. మహేంద్రనాథ్ :—అధ్యక్షా, నేను రజాబ్ అలీ సలహాను స్వీకరిస్తున్నాను. తప్పకుండా ఈ విషయాన్ని పరిశీలిస్తామని మనవిచేస్తున్నాను రాష్ట్ర ప్రభుత్వం వారు ట్రైబల్ ఏరియా అభివృద్ధి కొరకు కేటాయించిన మొత్తాలు సద్వినియోగం జరగాలి. ఈ మొత్తాలను మురిగిపోకుండా చూడాలన్నారు ఈ అభిప్రాయంతో నేను ఏకీభవిస్తున్నాను. గిరిజన సంక్షేమ అవసరాన్ని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన డబ్బును సకాలంలో ఆయా పనులగురించి వుపయోగించడానికి కృషి చేస్తుంది. మురిగిపోకుండా అన్ని విధాలా చూస్తుందని మనవి చేస్తున్నాను.

తరువాత మిత్రులు నరసిరెడ్డిగారు మాట్లాడుతూ ఇది అప్రోప్రియేషనా, మిస్ అప్రోప్రియేషనా అని ప్రశ్నించారు. వారు వాడిన పదజాలము అప్రోప్రియేషనో, మిస్ అప్రోప్రియేషనో ముందు సమాధానం చెప్పాలి. [illegible] వారు దానిని గమనించవలసిన అవసరం వుంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన మొత్తాలలో కానీ, వాటి సద్వినియోగం విషయంలో కానీ మిస్ అప్రోప్రియేషన్ అంటూ రాష్ట్రస్థాయిలో ఏమీ లేదు. ఏ కార్యక్రమమయినా అమలు పరచడంలో ఎక్కడయినా దుర్వినియోగం జరిగిందని వారి దృష్టికి వచ్చినట్లయితే, అది ప్రభుత్వానికి తెలియపరచినట్లయితే దుర్వినియోగం చేసిన వారిపైన అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. 5-40 p.m.
ఇంకోమాట అన్నారు వారు. కాంగ్రెసు వారు వచ్చి 30 సంవత్సరాలు రాజ్యం పాలించి వారు న్యాయం చెయ్యలేదు, ప్రజల దృష్టిలో పడిపోయారు, మూడు

సంవత్సరాలకే మీరు పడిపోతున్నారు అని వారంటున్నారు. నేను వారికి మనవి చేస్తున్నాను— తెలుగుదేశం పరిపాలన పట్ల వారు చూపిన సానుభూతికి కృతజ్ఞతలు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ నిర్వహణలో వారి కంటికి ఏమైనా లోపాలు కనబడితే, వారు వాటిని ఎత్తిచూపితే సరిదిద్దుకుంటామని నేను వారికి మనవి చేస్తున్నాను.

తరువాత మిత్రులు సుబ్బారెడ్డి గారు మాట్లాడారు. వారేమన్నారంటే— గ్రామాలలో క్రాంతి పథకం దుర్వినియోగం చేస్తున్నారు. ఇది అలాటి చెయ్యడానికి ఉపయోగపడుతున్నది- అన్నారు. ఇది తెలుగుదేశం పార్టీ కొరకు ఉద్దేశించిన కార్యక్రమం కాదు. ఈ గ్రామీణ క్రాంతి పథకాన్ని రాష్ట్రంలో వున్న, అన్ని రంగాలలోని ప్రజలంతా, పార్టీలన్నీ వినియోగించుకుంటున్నారు. ఇందులో కూడా వారికి దీనిని దుర్వినియోగం చెయ్యడం గాని, అలాటి చెడు వ్యవహారంగాని కనబడితే, స్పెసిఫిక్‌గా ఏదైనా వారికి తెలిసివుంటే, దానిని ప్రభుత్వానికి అందజేసినట్లయితే అవసరమైన చర్యలు తీసుకుంటామని నేను వారికి మనవిజేస్తున్నాను. వారు ఇంకో మాట కూడ అన్నారు— ముఖ్యమంత్రిగారు వచ్చారు. మా జిల్లాలో కనీసం అధికారులనైనా సమావేశపరచి కరవు పరిస్థితుల గురించి పలకరించనైనా లేదు— అన్నారు ఇది అన్యాయం. ఈ కరువు పరిస్థితులు తెలుసుకునే విషయంలో ముఖ్యమంత్రిగారు అన్ని వేళలా, రాత్రి పగళ్లు, మంత్రులను పిలిచి, శాసనసభ్యులను పిలిచి, అధికారులను పిలిచి సమీక్ష చేస్తూవుండగా, నెల్లూరుకు వెళ్లినప్పుడు అధికారులను పిలిచి తెలుసుకోలేదని వారేదో పొరబాటు చేసినట్లుగా చిత్రించడం న్యాయం కాదని నేను వారికి మనవిజేస్తున్నాను.

తరువాత, వెంకటేశ్వరరావుగారు విత్తనాల సప్లయ్ గురించి చెప్పారు. కరువు ప్రాంతాలలో, అప్పుడే కేంద్రం నుంచి నిధులు రాబట్టాలని ప్రతిపక్షాల సహాయం తీసుకోమన్నారు. నేను ఇప్పుడే మనవిజేసాను. ప్రతిపక్షాల సహాయం తీసుకోవడానికి మాకు అభ్యంతరం లేదు. తప్పనిసరిగా తీసుకుంటామని మరొకసారి మీద్వారా మనవిజేస్తూ, మొత్తానికి యీ అప్రాప్రియేషన్ బిల్లును ఆమోదించమని గౌరవ సభ్యులను ప్రార్థిస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్షా, అవినీతికి సంబంధించినటువంటి నిర్దిష్టమైన కేసులు ఏమైనా వస్తే గవర్నమెంటు తప్పనిసరిగా చూస్తుందని అన్నారు. చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పుడు నేనొక స్పెసిఫిక్ కేసు మంత్రిగారివద్దకు పంపిస్తున్నాను. కడప జిల్లాలో సుకుమారరెడ్డి అనేవారు కోఆపరేటివ్ కన్‌స్యూమర్స్ సెంట్రల్ స్టోర్స్, రాయచోటికి ప్రెసిడెంటుగా వుండేవారు మన సివిల్ సప్లయిస్ కమోడిటీస్ కార్పొరేషన్ నుంచి వారు డిస్ట్రిబ్యూషన్ ఏజెన్సీ తీసుకుని కరప్షన్ చేస్తే. విజిలెన్సు సెల్ వారు 1985 మే 31 తేదీన దాడి చేసి సుమారు 18 లక్షల 79 వేల 840 రు.ల విలువైన స్టాకు దుర్వినియోగం జరిగిందని, ఆ తరువాత అదే సంవత్సరం రెండు క్రిమినల్ కేసులు, రెండు సివిల్ కేసులు కడప కోర్టులో దాఖలు చేశారు. కాని, యీ రోజు వరకు క్రిమినల్ కేసుల్లో చార్జిషీటు దాఖలు

చెయ్యలేదు. సంవత్సరం దాటింది సివిల్ కేసుల్లో కోర్టు ఫీజు దాఖలు చేశారు. ఆలస్యం అయితే యీ ఫీజు పోతుంది. చార్జిషీటు కూడా దాఖలు చెయ్యలేదు. దీనిపై తగు చర్య తీసుకోమని నేను మీ ద్వారా మనవిచేస్తున్నాను.

(కాగితాలు మంత్రిగారికి పంపించారు)

శ్రీ బి. వెంకటేశ్వరరావు:— అధ్యక్షా, నేను తమద్వారా మంత్రిగారిని అడిగిందేమంటే — రైతాంగానికి అప్పులు యిప్పించే విషయం ఏమిటి ఆలోచిస్తున్నారు అని, ఇవాళ విత్తనాలు ఒక్కటే కాదు, అప్పులు దొరకని పరిస్థితి కూడా వుంది. కొన్ని వందల కోట్ల రూపాయల పంట నష్టం జరిగిందని ప్రభుత్వమే ప్రకటించింది. ఈ విషయంలో ఏమి చర్య తీసుకుంటున్నారు? రెండవది— పత్తి రైతుల పరిస్థితి చాలా దారుణంగా వుంది కంటిన్‌జెన్సీ పథకం ప్రకారంగానైనా వారికి సహాయం చెయ్యమని చెప్పాను. అలాగే, నిర్దుష్టంగా, ఖమ్మం జిల్లాకు సంబంధించి పరిషత్తు, ప్రణాళికా బోర్డు ఏకగ్రీవంగా తీర్మానం చేసి పంపించింది. ప్రణాళికా బోర్డు చైర్మన్ అయిన మంత్రిగారి నాయకత్వాన ముఖ్యమంత్రిగారికి రిప్రెజెంటేషన్ యిచ్చాము. కలెక్టరు గారు రాయని కారణం చూపిస్తున్నారు. అది సరికాదు, దీనిపై విచారించి, చర్య తీసుకోమని చెప్పాను. ఈ మూడు విషయాలపై వివరంగా మంత్రిగారు తెలియజెయ్యాలని కోరుతున్నాను.

*శ్రీ పి. మహేంద్రనాథ్:—అధ్యక్షా, గౌరవ సభ్యులు యిచ్చిన సమాచారాన్ని నేను నోట్ చేసుకోవడం జరిగింది. అవసరమైన చర్యలు తీసుకుంటాము.

శ్రీ మహమ్మద్ జాని :—అధ్యక్షా, గుంటూరు జిల్లాలోనే రైతులకు ఆరు కోట్ల రూపాయలు యివ్వవలసి వుంది. యీ సీలింగు క్రింద వచ్చిన స్థలాని, దాదాపు 50 వేల మంది దరఖాస్తులు పెట్టుకున్నారు. ఇళ్ళ స్థలాలకొరకు ఆందోళన చేస్తున్నారు. మీరు యీ రైతాంగానికి డబ్బుయివ్వడానికి ఏమి కార్యక్రమం తీసుకుంటున్నారు. దీనికి కావలసిన ధనాన్ని వెచ్చిస్తున్నారా ?

*శ్రీ పి. మహేంద్రనాథ్ :—దీనిని ఇక్కడ మనవారు నోట్ చేసుకున్నారు. విచారణ జరిపించి అవసరమైన చర్యలు తీసుకుంటాము.

శ్రీ మహమ్మద్ జాని :—విచారణ అంటారేమిటి ? ఇళ్ళు లేనివారు 50 వేల మంది దరఖాస్తులు పెట్టుకుని వున్నారు. దానికిగాను ఆరు కోట్ల రూ. లు ఒక్క గుంటూరు జిల్లాలోనే ప్రభుత్వం చెల్లించవలసి వుంది, అట్లా చెల్లించినందున ఇళ్ళ స్థలాలు రాక, స్వాధీనం చేసుకోక, ఇళ్లు లేనివారు ఆందోళన చేస్తున్నారు. తెనాలిలో దాదాపు పదిహేను వేల మందితో ప్రదర్శన జరిగింది. గుంటూరు జిల్లాలో రేపు జరుగబోతున్నది. ఆ రైతులకు యివ్వవలసిన, డ్యూ ఎమౌంటును, యివ్వడానికి యివాళ ప్రభుత్వం ఏమి కార్యక్రమం తీసుకుంటున్నది? వారికి డబ్బు ఎప్పుడు చెల్లిస్తుంది ?

*శ్రీ పి. మహేంద్రనాథ్ :—హౌస్ సైట్స్‌కు సంబంధించినంత వరకు కాంపెన్‌సేషన్ యివ్వడానికి యిప్పుడు యీ అనుబంధ పద్దులలో మనం అవసర

మైన నిధులు సమకూర్చడం జరిగింది. అటువంటి కాంపెన్సేషన్ చెల్లించవలసి ఉంటే చెల్లించడం జరుగుతుంది.

శ్రీ వి. శ్రీరాములు :—క్రాంతి పథం విషయంలో. ముఖ్యంగా బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ కార్యక్రమం కొంతవరకు సక్సెస్‌ఫుల్‌గానే నడుస్తున్నది. పూర్తిగా ఫెయిల్యూర్ అనడానికి వీల్లేదు. కాని, మొరం రోడ్లు ఎలవ్ చేసిన తరువాత, కోట్ల రూపాయలు దీనిపై స్పెండ్ చేస్తున్నారు. కొన్ని చోట్ల రోడ్లు వెయ్యకున్నా, వేసినట్లు బిల్సు ఎత్తిన సందర్భాలున్నాయి. అలాగే సి.ఐ. వెల్స్‌కు సంబంధించి బావులు త్రవ్వకుండా పాత బావులు చూపించి అనేక లక్షల రు.లు ఆ విధంగా ఎత్తిన సందర్భాలున్నాయి. వరంగల్లు జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గంలో, అలాగే మిగతాచోట్ల యిటువంటి కంప్లైయింట్స్ వున్నాయి. దీనివలన లక్షలు, కోట్ల రు.లు దుబారా అవుతున్నది ఇది మంత్రిగారి దృష్టికి వచ్చిందా? దీనిపై ఎంక్వయిరీ చెయ్యడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా? రెండవది—క్రాంతి పథకం క్రింద మొరం రోడ్లు వదిలిపెట్టి, తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలలో మరో 25 పర్సెంటు కంట్రిబ్యూషన్ క్రింద ఇరిగేషన్ ప్రాజెక్ట్సుకు గాను యివ్వడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

*శ్రీ పి. మహేంద్రనాథ్ :—దుర్వినియోగం ఎక్కడ జరిగినా ప్రభుత్వం ఆలోచిస్తుంది, అవసరమైన చర్యలు తీసుకుంటుంది, అందులో సందేహమేమీ లేదు.

శ్రీ కె. బాపిరాజు (కైకలూరు) :—అధ్యక్షా, డెల్టా ప్రాంతంలో—తమరు కూడా కొల్లేరు విజిట్‌కు వచ్చినప్పుడు చూసివున్నారు — ఆ ప్రాంతంలో ఇళ్లు కట్టుకునే ప్రాంతంలో ఎన్నో సంవత్సరాలుగా, యిప్పటివరకు ఇళ్లు కట్టుకోలేని పరిస్థితి వున్నది అంటే, అది లో లైయింగ్ ఏరియా కావడంవలన, హౌస్ సైట్స్‌ను అనుగుణంగా చెయ్యాలంటే, లెవెలింగ్‌కు చాలా డబ్బు అవసరమవుతున్నది. ఇప్పుడు దానికి 500 రు.లు యిస్తున్నప్పటికి, అది చాలదు, దానిని పెంచాలి. ఎందుకంటే - అసలే పంటలుపోయి ఒకవైపు బాధపడుతున్నారు, రెండోవైపు ఇళ్ళు కూడా కట్టుకోలేకపోతున్నారు. రెండు రకాలుగాను అక్కడ యిబ్బంది పడుతున్నారు కాబట్టి ఎలాగూ కొంత డబ్బు యిస్తున్నారు, కాని లెవెలింగ్ కొరకు అవసరమైనంత ఎక్కువ డబ్బు యిస్తే యీ విధంగా యిచ్చేది సద్వినియోగమవుతుందని నేను తమద్వారా వారిని కోరుతున్నాను.

5.50 p.m. శ్రీ డి. చినమల్లయ్య :—ధర్మారావుగారు అడిగినట్లు కోర్టులో పెండింగ్‌గా వున్న ఇళ్ళ స్థలాల విషయంలో ఎలాంటి చర్య తీసుకొంటారు? కరీంనగర్ జిల్లాకు సంబంధించి 10 సంవత్సరాలుగా పెండింగ్‌లో వున్నాయి. ఖచ్చితమైన చర్య తీసుకొని పేదవారికి యిళ్ళస్థలాలు దొరికే ఏర్పాటు చేస్తారా?

*శ్రీ పి. మహేంద్రనాథ్ :—పరిశీలిస్తాం. కోర్టు విషయంలో గవర్నమెంటు చేయగలిగిందేమీ లేదు. కోర్టు తీర్మానం చేయాలి.

శ్రీ బి. సుందరరామిరెడ్డి :—హడ్కో సహాయంతో 6 వేల రూపాయలతో పెద్ద ఎత్తున పేద ప్రజలకు గృహ నిర్మాణాన్ని చేపడుతున్నారు. దానిలో 3 వేలు అప్పు, 3 వేలు సబ్సిడీ. మెటీరియల్ ధరలు పెరిగిన దృష్ట్యా 8 వేలు అయితే కాని నిర్మాణ కార్యక్రమం చేపట్టే అవకాశం లేదు పెంచుతున్నట్లు మంత్రిగారు పదేపదే స్టేటుమెంట్సు యిచ్చారు. కాని ఇప్పటివరకు కలెక్టర్లకు ఆదేశాలంపలేదు. మేము గ్రామ ప్రాంతాలకు పోయినప్పుడు పెంచుతున్నారా లేదా అని ప్రజలు అడుగుతున్నారు కాబట్టి 8 వేలకు పెంచుతున్నారా ?

*శ్రీ పి. మహేంద్రనాథ్ :—8 వేలకు పెంచడం జరిగింది. అందులో రూ. 1000/—లు ప్రభుత్వ సబ్సిడీగాను, రూ. 1000/—లు లోను రూపములోను పెంచడం జరిగింది. అవసరమైన ఆదేశాలు జారీ చేయడం జరుగుతుంది.

శ్రీ నాయని నరసింహారెడ్డి :— హైదరాబాదు సిటీలో 2 కోట్ల ఖర్చుతో విగ్రహ ప్రతిష్ఠాపన చేస్తారనే ఆలోచన వుంది అది దుబారా ఖర్చు క్రింద వస్తుంది. ఆ డబ్బును సిటీలో డెవలప్‌మెంట్ వర్క్సు డ్రెయినేజి, రోడ్స్ కొరకు ఖర్చు పెట్టే ఆలోచన చేస్తారా ?

*శ్రీ పి మహేంద్రనాథ్ :—ముందుగా మిత్రులు బాపిరాజు గారికి సమాధానం చెప్పవలసిన అవసరంవుంది. హౌస్‌సైట్స్‌కి కేటాయించిన నిధులలో లెవెలింగ్ కూడా చేరి వుంది. వారి దృష్టిలో ప్రత్యేక కేసుబుండి చెబితే ప్రభుత్వ స్థాయిలో ఆలోచన చేస్తాం. ఇక నాయని నరసింహారెడ్డి గారు అడిగిన జాతీయ నాయకుల విగ్రహ ప్రతిష్ఠాపన గురించి. జాతీయోద్యమంలో, రాష్ట్రోద్యమంలో అనేక విధాల త్యాగం చేసిన వారి స్మారకముగా విగ్రహ ప్రతిష్ట చేపడితే దానిని ఆక్షేపించడం న్యాయం కాదు. ప్రభుత్వం తలపెట్టిన ఈ కార్యక్రమం దుర్వినియోగం కాదని రాష్ట్ర ప్రభుత్వమనుకొంటోంది.

శ్రీ ఎన్ ఇంద్రసేనారెడ్డి :—గ్రామోద్యోగుల స్థానంలో ప్రత్యామ్నాయ వ్యవస్థను ఎప్పుడు ఏర్పాటు చేస్తున్నారు ? స్టేటు ఎడ్యుకేషన్ అకాడెమీలో భద్రయ్య అనే డైరెక్టరు మిస్ అప్రోప్రియేట్ చేశారని, వారి కుమార్తెకు అప్పాయింట్‌మెంట్ యిచ్చారని ఎంక్వయిరీ కమిటీకి వెళ్ళినది, ఏమి చేశారు ?

* శ్రీ పి. మహేంద్రనాథ్ :—గౌరవసభ్యులు అది నాకు వ్రాసియిస్తే చర్య తీసుకొంటాను. ఇక గ్రామాధికారుల విషయంలో ప్రభుత్వమాలోచన చేస్తున్నది. ఇదివరకు గ్రామాధికారులుగా పని చేసినవారు వయః పరిమితిలో వుంచే వారి నియామకం గురించి ఆలోచించాలని కోర్టు చెప్పినది ప్రభుత్వ పరిశీలనలో వుంది. అంతేకాకుండా ఈ మధ్య కాలములో వచ్చిన అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వమాలోచిస్తున్నది. మన రాష్ట్రములో 7 వేల మంది వి డి.ఓ లు వున్నారు. వారికి కొద్దిపాటి ట్రెయినింగ్ యిచ్చి, నియమిస్తే గ్రామోద్యోగులుగాను, డెవలప్‌మెంట్ అధికారులుగాను పనిచేయటానికి ఎంత వరకు వీలు వుంటుందనేది పరిశీలించాలని కృషి చేస్తున్నాం. అనతికాలంలో ప్రభుత్వం ఒక నిర్ణయానికి వస్తుంది.

శ్రీ ఆర్. సత్యనారాయణ (మాడుగుల) :—విశాఖపట్టణములోని 2 రిజర్వాయర్స్ క్రింద 20 లక్షలు నష్టపరిహారం 10 సంవత్సరాలనుంచి ఇవ్వాలి. 2 కోట్లు యిస్తే రిజర్వాయర్స్ పూర్తి అయి కరువు కాలములో రైతులకు ఉపయోగమవుతుంది. నష్టపరిహారం చెల్లిస్తే రిజర్వాయర్స్ పూర్తి అవుతాయి.

శ్రీ బి. వెంకటేశ్వరరావు :—సోషల్ వెల్ ఫేర్ డిపార్టుమెంట్ వారు రెవెన్యూ డిపార్టుమెంటు ద్వారా స్థలాలను సేకరించి బలహీనవర్గాలకు యివ్వాలనేది ప్రభుత్వం యొక్క పథకం మంచిదే. కోర్టులో సంవత్సరాల తరబడి జాప్యం లేకుండా వుండడానికిగాను ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు. ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసినప్పటికి గవర్నమెంటు ప్లీడర్స్ వాయిదాకు హాజరు కాకపోవుటవల్ల ఉపయోగం లేకుండా పోతున్నది. ప్రభుత్వ ప్లీడర్స్ బాధ్యతారహితముగా వ్యవహరిస్తున్నారు.

* శ్రీ పి. మహేంద్రనాథ్ :— ఈ విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చింది. ఫుల్ టైము లా ఆఫీసర్లను నియమించాలని ఇటీవలనే నిర్ణయం తీసుకొన్నాం. ఇకముందు అటువంటి పరిస్థితి ఉండదు.

డా. ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి :—డెయిరీ డెవలప్ మెంటు వారు పాల సప్లయిని బాటిల్స్ నుంచి పాలిథిన్ బాగ్స్ లోకి మార్చారు. కాని సారా సప్లయి బాట్లింగ్ సిస్టమ్ లోకి మారుస్తున్నారు ప్రభుత్వం. ఈ ద్వంద్వ వైఖరి ఏమిటి ? దానిలో వున్న అన్-హైజినిక్ ఏమిటి ? దీనిలో వున్న హైజినిక్ ఏమిటి ?

-00 p.m. * శ్రీ పి. మహేంద్రనాథ్:—పోలిథిన్ బ్యాగ్స్ లో చాలా రోజులు నిలువ వుండానికి లేదు. అయినప్పటికి తాత్కాలికంగా కొద్ది మోతాదులో సామాన్య ప్రజలు వుపయోగించుకోడానికి పోలిథిన్ బ్యాగ్స్ వుండాలన్న ఆలోచన ప్రభుత్వ పరిశీలనలో వున్నది. పరిశీలిస్తుంది అని మనవి చేస్తున్నాను.

Mr. Speaker:—The question is:

"That the Andhra Pradesh Appropriation (No.3) Bill, 1986, be taken into consideration."

(Pause)

The Motion was adopted.

Clauses 2, 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title of the Bill.

Mr. Speaker:—The question is:

"That the Clauses 2, 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title of the Bill do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and the Clauses 2, 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title of the Bill were added to the Bill.

Now, I request the Minister to move the Motion for passing of the Bill.

Sri P. Mahendranath:—Sir, I beg to move:

"That the Andhra Predesh Appropriation (No. 3) Bill, 1986, be passed.'

Mr. Speaker:—Motion moved.

(Pause)

The question is:

"That the Andhra Pradesh Appropriation (No.3) Bill, 1986, be passed."

(Pause)

The Motion was adopted and the Bill was passed.

THE ANDHRA PRADESH SHOPS AND ESTABLISHMENTS BILL, 1986.

Sri P. Indra Reddy (Minister for Labour) :—Sir, I beg to move:

"That the Andhra Pradesh Shops and Establishment Bill, 1986, be taken into consideration.

Mr. Speaker:— Motions moved.

(Pause)

Sri Mohd. Jani:—Let the Minister explain the Bill, Sir.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:—అధ్యక్షా, రాష్ట్రములో వున్న దుకాణాలు మరియు సంస్థల చట్టం 1966 రాష్ట్రములోని మూడు లక్షల నుండి నాలుగు లక్షల వరకు పని చేసే కార్మికులకు ఉద్యోగస్తులకు వర్తించే చట్టం. వాణిజ్య సంస్థలలో గాని దుకాణాలలోగాని హోటళ్లలో గాని పెట్రోలు బంకులలో గాని పని చేసే కార్మికుల, వుద్యోగుల భద్రతకు, పని గంటల క్రమబద్ధీకరణకు, యింకా అనేక సంబంధించిన భద్రత విషయాలకు ఏర్పాటు అయిన యాక్టు అది. అయితే దానిని అమలు పరచడములో ఎదురు అవుతున్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని నూతనంగా 1986 దుకాణాల చట్టము బిల్లును యీనాడు సభలో ప్రవేశపెట్టడం జరిగింది. దీనిలో ప్రధానంగా ఒక సంవత్సరము సర్వీసు వున్న కార్మికుడికి కూడ సర్వీసు కాంపన్సేషను అనే పదాన్ని వాడి లాభం చేకూర్చడం

జరిగింది. సంవత్సరానికి యింత సర్వీసు కాంపన్సేషను యివ్వాలని అదనమైనటువంటి లాభాలను కార్మికుల కొరకు దీనిలో పొందుపరచడం జరిగింది. అంతే గాకుండా యజమాని ఏ వుద్యోగినైనా తీసివేసినప్పుడు అతను అనేక పర్యాయాలు లేబరు కోర్టుకు వెళ్లడం జరుగుతుంది. అలాంటి జాప్యాన్ని నివారించడానికి పగడ్బంధీగా చట్టాన్ని అమలుపరిచి వుద్యోగస్తుడికి సహాయపడడానికి యజమానికి వ్యతిరేకంగా వుద్యోగస్తుల తరపున కార్మిక శాఖ అధికారుల పరంగా కేసులు నిర్వహించే పద్ధతిని కూడ ప్రవేశపెట్టడం జరిగింది. చాలీచాలనీ వేతనాలతో వున్న పరిస్థితులలో వారికి ఒక సామాజిక పద్ధతితో కూడుకున్న కార్యక్రమాన్ని నూతనంగా ప్రవేశపెట్టడం జరిగింది. అంతేగాకుండా మహిళా కార్మికులు ఉదయం 6 గంటల తరువాత సాయంత్రం 8 గంటలలోపలే పని చేయడానికి వీలుగా సవరణ తీసుకురావడం జరిగింది. ఈనాడు మనం చూస్తున్నాము రెస్టారెంట్సులో అనేక మంది సేల్సుగర్ల్సు సుమారు 11 గంటల వరకు పని చేస్తూ వుంటారు. దానిని అధిగమించడానికి రాత్రి ఎనిమిదిన్నర గంటలు దాటి వుండడానికి వీలు లేదని, ఆ లోపలనే పని నుండి యింటికి వెళ్లె రీతిలో ప్రవేశపెట్టడం జరిగింది. సంవత్సరానికి 15 రోజులు లీవ్ విత్ వేజెస్ అనే దానిని 60 రోజుల వరకు పెంచడమనేది కొత్తగా ప్రవేశ పెట్టడం జరిగింది. ఇలాంటి అనేకమైనటువంటి ముఖ్యమైనటువంటి అంశాలను యీ బిల్లులో కొత్తగా ప్రవేశపెట్టడం జరిగింది. ఫైన్సుకు సంబంధించి యిదివరలో మినిమం 25 రూపాయలు వుండేది. ఈనాడు దానిని వంద రూపాయలు చేయడం జరిగింది. రెండవ సారి అదే తప్పు చేసినట్లయితే 250 నుండి 500 రూపాయల వరకు ఫైన్ వేయడానికి, మూడవసారి చేస్తే వేయి రూపాయల వరకు ఫైన్ విధించి కార్మిక శాఖ పరంగా చర్య తీసుకోడానికి వీలు కల్పించడం జరిగింది. అంతే గాకుండా సుమారు మూడు లక్షల నుండి 4 లక్షల మంది దుకాణాలలో

(Sri K. Yerran Naidu in the Chair).

హోటళ్లలో పని చేస్తున్నారు. అలాంటి వారికి ఎపాయింటుమెంటు లెటర్సు నిర్దుష్టంగా యివ్వాలని యీ చట్టములో ప్రవేశపెట్టడం జరిగిందని తెలియ జేస్తున్నాను. సుమారు 79 సవరణలలో నూతన బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. సమగ్రంగా ఎఫెక్టివ్‌గా కార్మికులకు వుద్యోగస్తులకు ప్రయోజనాలు కల్పించడానికి, వారికి భద్రత కల్పించడానికి సౌకర్యాలు కల్పించడానికి బాగా ఆలోచించి యీనాడు యీ బిల్లును ప్రవేశ పెట్టడం జరిగింది. లొసుగులు వున్న చట్టాన్ని సవరించడం జరిగింది. ఎపాయింటుమెంటు విషయంలోగాని మిగతా విషయములో గానియజమాని కార్మికులను దోచుకోడానికి ధైర్యం చేయని పరిస్థితి కల్పించడం జరిగింది. భవిష్యత్తులో కార్మికుల జీవితాలతో చెలగాడడానికి ఏ యజమాని ధైర్యం చేయడని తెలియజేస్తున్నాను. ఏమైనా సూచనలు వుంటే గౌరవ సభ్యులు చేయవచ్చు. సమగ్రంగా ఆలోచించి తీసుకువచ్చిన బిల్లు, యీ బిల్లును ఆమోదించాలని అధ్యక్షుల ద్వారా గౌరవ సభ్యులందరిని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ జానీ:—అధ్యక్షా, దుకాణాలు, హోటల్లు, సినిమా
థియేటర్సులలో పని చేస్తున్నటువంటి ఆరు లక్షల మంది కార్మికుల గురించి
పెట్టినటువంటి బిల్లు యిది. 79 సవరణలతో కొత్త బిల్లుగా కార్మికుల సంక్షేమం
పేరుతో యీ సభలో ప్రవేశపెట్టడం జరిగింది. బిల్లు చూస్తే చాలా బాగున్నట్లుగా
కన్పిస్తుంది. అయితే కాస్త లోపలకు వెళ్లి యీ సవరణలన్నింటిని పరిశీలించి
నట్లయితే, షాప్స్ ఎంప్లాయిస్‌కు, హోటల్ ఎంప్లాయిస్‌కు సంబంధించిన ఎక్కువ
వర్సం పేజ్ మౌలికమైనటువంటి ముఖ్యమైనటువంటి సమస్యలను
యీ బిల్లులో పొందుపరచలేపోయారని తెలియజేస్తున్నాను. ఈ ప్రభుత్వం
కర్షక కార్మిక సంక్షేమ ప్రభుత్వం అని చెప్పుకొంటున్నది. కార్మిక 6 10 p. m.
చట్టంలో మార్పులు తీసుకొని వస్తున్నాము, సంక్షేమ నిధిని పెడుతున్నామని
చెబుతున్నప్పుడు, 79 నిబంధనలతో ప్రవేశపెట్టిన ఈ బిల్లులో ఎక్కడా కనీస
వేతనాల గురించి లేకపోవడం శోచనీయం. అది ఈ సంక్షేమ కార్యక్రమాలన్నింటి
కన్నా ముఖ్యమైనది. కనీస వేతనాల చట్టాన్ని ఈ షాప్స్‌లో పని చేస్తున్న
ఎంప్లాయీస్ విషయంలో వర్తింపజేయాలని మనవి చేస్తున్నాను. షాప్స్
యజమానులు, హోటల్ యజమానులు కనీస వేతనాలు ఖచ్చితంగా చెల్లించే
విధంగా చేయుట ప్రభుత్వం బాధ్యతగా గుర్తించాలని మనవిచేస్తున్నాను. ఇందులో
ఇంకొక అతి ముఖ్యమైన విషయం విస్మరించడం జరిగింది. కనీస వేతనాల
చట్టాన్ని అమలు చేయడం కోసం యంత్రాంగం అవసరం. గతంలో వ్యవసాయ
కూలీలకు కనీస వేతన చట్టాన్ని అమలు చేస్తామని చెప్పారు. వ్యవసాయ కూలీలకు
కనీస వేతన చట్టాన్ని ఇంప్లిమెంటు చేయాలంటే ఈ రాష్ట్రంలో తగిన సిబ్బందిని
పెంచి గ్రామీణ ప్రాంతానికి ఏర్పాట్లు చేయాలని ఆనాడు చెప్పడం జరిగింది.
దానిని సక్రమంగా అమలు పరచడానికి కావలసిన సిబ్బంది విషయం గురించి ఈ
బిల్లులో ఏమీ లేదు దానిని గురించి కూడా మంత్రిగారు శ్రద్ధ తీసుకొని తగిన
చర్య తీసుకోవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. ఈ బిల్లులో ఇంకొక
లోపంకూడా నాకు కనిపించింది. షాప్స్ కాని, వాణిజ్య సంస్థలు కాని
యాజమాన్యపు మార్పు జరుగుతూ ఉంటుంది యజమాని మార్పు జరిగినప్పుడు
ఆ దుకాణంలోని సరుకులతోపాటు మార్పు జరుగుతుంది. అక్కడున్నటువంటి
కార్మికుల సంగతి ఇందులో ఎక్కడా లేదు. వారు కొత్త యజమాని క్రింద పని
చేయవలసిన అవసరం ఉంది. వారికి అక్కడ పని కల్పించ వలసిన అవసరం ఉంది
అది ఇందులో లేదు. దానిని గురించి మంత్రిగారు ఆలోచించాలని మనవి
చేస్తున్నాను. సెలవుల విషయంలో చాలా విశదంగా చెప్పడం జరిగింది. కాని
ఒక విషయం మరచిపోయారు. సిక్ లీవు చాలా ముఖ్యమైనది. సిక్ లీవుకు
యజమాని జీతం పే చేయవలసిన అవసరం ఉంది. ఉమెన్ వర్కర్సుకు మెటర్నిటీ
లీవు 3 మాసాలు కార్మిక చట్టాల ప్రకారం ఏదైతే ఇవ్వవలసి ఉందో దానిని
కూడా ఈ బిల్లులో పొందుపరచవలసిన అవసరం ఉంది, దానిని గురించి ఆలోచించ
వలసిన అవసరం ఉంది, పని గంటల విషయంలో ఉదయం 6 గంటల నుంచి
అన్నారు. ఉదయం 6 గంటలకు బదులుగా 8 1/2 లేక 9 గంటలు అని పెట్టాలి. మనం

చూస్తున్నాము. షాప్స్ కాని వాణిజ్య సంస్థలు కాని ఉదయం 8 1/2 లోపల తెరిచే పద్ధతి ఉండదు. అందువల్ల 6 గంటలకు బదులు 8 1/2 లేక 9 గంటలు చేయవలసిన అవసరం ఉంది. పని గంటలు సరిచేయవలసిన అవసరం ఉంది. అలాగే పని రోజులు సరిచేయవలసిన అవసరం ఉంది. సి. ఎల్., సిక్ లీవు, ఎరండు లీవు మొదలైనవి పారిశ్రామిక చట్టం ప్రకారం మనం కార్మికునికి అందిస్తున్నామో ఆ ఫెసిలిటీసు అన్నీ కూడా ఇక్కడ ఇచ్చేట్లు సవరించాలని మనవిచేస్తున్నాను. ఈ మార్పులను అమలు చేసేప్పుడు కొన్ని ఇబ్బందులు ఏర్పడతాయి. షాపుల యజమానులు, వాణిజ్య సంస్థల యజమానులు అన్ని చట్టాలనుంచి తప్పించుకునే పరిస్థితి ఈనాడు ఉంది. అది వాస్తవమైన విషయం. ఈ బిల్లు మంచిది. ఇది స్ట్రిక్టుగా ఇంప్లిమెంటు చేయాలి. ఇప్పుడున్న కార్మిక చట్టాలను — కనీసవేతన చట్టంతో సహా అమలు చేయడంలేదు. దీనిని అమలు చేయుటకు సిబ్బందిని పెంచవలసిన అవసరం వుంది, వారికి బాధ్యతలు అప్పగించవలసిన అవసరం ఉంది. సిబ్బంది పనిచేసేట్లు చూడవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. ఫ్యాక్టరీల చట్టం ప్రకారం ప్రొవిడెంటు ఫండు, ఇన్స్యూరెన్సు, ఇతర అలవెన్సులు వచ్చేట్లు చూడాలి. రోజుకు 12 గంటలు పనిచేస్తూ 150, 200, 300 రు. లకు మించి జీతం తీసుకోలేని పరిస్థితులలో ఉన్న అన్ ఆర్గనైజ్డు షాప్ వర్కర్సును ఆదుకోవాలనుకుంటే, వారి సంక్షేమం చూడాలనుకుంటే ఈ కార్యక్రమాలన్నీ తీసుకోవలసిన అవసరం ఉందని మనవిచేస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు అభివందనములు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె. సత్యనారాయణ (ఇబ్రహీంపట్నం):—అధ్యక్షా, కార్మిక శాఖా మాత్యులు 1986 ఆంధ్రప్రదేశ్ దుకాణ, వాణిజ్య సంస్థల చట్టాన్ని తీసుకొని వచ్చినందుకు మనసారా వారిని అభినందిస్తున్నాను. 1951వ సంవత్సరంలో హైదరాబాదు గవర్నమెంటువారు ప్రవేశపెట్టిన చట్టంకన్నా ఇప్పుడు తీసుకొని వచ్చిన ఈ చట్టంలో దుకాణాల ఉద్యోగులు ఎవరైతే ఉన్నారో వారి యొక్క భద్రత విషయంలో సమగ్రంగా పొందుపరచడం జరిగిందని మనవి చేస్తున్నాను. పి. ఎఫ్. యాక్టు అని, బోనస్ యాక్టు అని, వర్క్‌మెన్ కంపెన్సేషన్ యాక్టు అని, తదితర యాక్టుల ద్వారా ఆర్గనైజ్డు సెక్టారులో ఎన్నో లాభాలు ఇస్తున్నాము. ఇంతకుముందు 1976 లో అమెండు చేసిన యాక్టుద్వారా ఎ.పి.షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్సు యాక్టు, చాప్టరు 8, సెక్షను 40, సబ్ సెక్షన్ 4 లోపల ఒక ఉద్యోగి 5 సంవత్సరాలు పని చేస్తే తను గ్రాట్యుయిటీ లాభం పొందడానికి అర్హుడుగా ఉండేది. 5 సంవత్సరాలకు 2, 3 మాసాలు తక్కువ ఉంటే ఆ ఉద్యోగి గ్రాట్యుయిటీ పొందడానికి ఏమాత్రం అర్హుడు కాడు. ఆ యజమాని అతనికి గ్రాట్యుయిటీ లాభం లభించకుండా ఉండడానికి 5 సంవత్సరాలు పూర్తి కాకముందు 2 మాసాలు తీసివేసేవాడు. అప్పుడు అతను ఆ లాభం పొందడానికి అవకాశం లేకుండా పోతున్నది. 5 సంవత్సరాలు పూర్తి అయితే గ్రాట్యుయిటీ వస్తుందనే ఆశతో ఉన్న ఉద్యోగికి నిరాశే మిగిలేది. ఇప్పుడు ఈ బిల్లులో 5 సంవత్సరాల నుంచి ఒక సంవత్సరానికి

కుదించారు. ఇది చాలా ప్రగతి శీలక బిల్లు అని చెప్పకతప్పదు. చాప్టరు 8, సెక్షను 40, సబ్ సెక్షను 1 లో సర్వీస్ కంపెన్సేషను యాక్టును ఒక సంవత్సరానికి తేవడం చాలా అభినందించవలసిన విషయం. ఏమైనా షాపు యజమాని ఒక ఉద్యోగిని తన ఇష్టం వచ్చినప్పుడు తీసివేయడానికి వీలులేదు. 365 రోజులు పని చేసిన తరువాత 367 వ రోజు పొద్దుట దుకాణానికి తాళం వేసాను అని చెప్పే పరిస్థితి ఉండదు. యజమాని ఒక ఉద్యోగిని తీసివేయాలనుకుంటే 3 రోజులలో లేబరు ఇన్‌స్పెక్టరుకు నోటీసు పంపించవలసిన అవసరం ఉంది. సంజాయిషీ తీసుకోవలసిన అవసరం ఉంది. ఈ బిల్లులో ఉద్యోగికి భద్రత అనేది చేకూర్చబడిందని మనవి చేస్తున్నాను అపీల్ విషయంలో చూస్తే-ఒక ఉద్యోగి ఒక సంస్థ యజమానితో తగాదా పడితే, అతన్ని ఉద్యోగంలోంచి తీసివేస్తే, సంబంధిత 6-20 p.m. అధికారుల దగ్గరకు వెళ్ళి అపీల్ పెట్టుకొన్నప్పుడు, అతనికి అనుకూలంగా తీర్పు వస్తే, సెకండ్ అప్పీల్‌కు పోయే లోపల ఈ వేతనం మొత్తం అక్కడ డిపాజిట్ చేయవలసిన అవసరం ఉంటుంది. ఈ ఉద్యోగి సెకండ్ అపీల్‌కు పోవడానికి ఎంతో ఆలస్యం, కష్టం ఉండేది. ఒకవేళ హైకోర్టుకు వెళితే అతనికి వేతనం ఇబ్బంది ఉండదు. అతనికి డబ్బు అవసరం ఉంటే 50 శాతం అతనికి ఇచ్చే అవకాశం కూడా ఈ బిల్లులో పెట్టారు. ఈ సవరణ చాలా ప్రశంసనీయమైనది ఆంధ్రప్రదేశ్‌లోని లక్షలాది మంది దుకాణాల ఉద్యోగులకు ఉపయోగంగా ఉంటుంది. సస్పెన్షన్ విషయంలో-యజమాని పెట్టిన ఎలిగేషన్ నిరూపించబడే వరకు-ఆరు నెలల లోపల 50 శాతం జీతం ఇవ్వాలి. ఆరు నెలల లోపల ఎలిగేషన్ నిరూపించ లేకపోతే 75 శాతం జీతం 6 నెలల తరువాత నుంచి ఇవ్వాలి సంవత్సరం తరువాత కూడా నిరూపించలేక పోతే పూర్తి జీతం ఇవ్వాలి. అందువల్ల ఇది చాలా ప్రగతిశీలమైన బిల్లు కార్మిక మంత్రి ఇన్ని లక్షల మంది అసంఘటిత కార్మికులకు ఉపయోగం చేస్తూ తీసుకువచ్చిన ఈ బిల్లును సమర్థిస్తూ ఒక సవరణ మాత్రం చేస్తున్నాను. 1965, 1966 నాటి పాత చట్టంలో సిక్ లీవ్ 12 రోజులు, ఆర్జిత సెలవు 12 రోజులు, సాధారణ సెలవు 12 రోజులు ఉంది-దానిని యథాతథంగా ఈ బిల్లులో కూడా ఉంచారు. అట్లా కాకుండా సిక్ లీవ్ 15 రోజులకు, ఆర్జిత సెలవు 15 రోజులకు, సాధారణ సెలవు 15 రోజులకు పెంచితే ఎంతో సంతోషిస్తారు. జాతీయ సెలవులు 9 ఇచ్చారు-పాత చట్టంలో 8 ఉంటే ఒకటి పెంచారు. ఇంకా మూడు పెంచాలి. జాతీయ సెలవులు దుకాణం మూసివున్న రోజున వస్తే దాని బదులు ఇంకొక రోజున సెలవు ఇవ్వాలని కూడా కోరుతున్నాను.

శ్రీ నాయని నరసింహారెడ్డి :—అధ్యక్షా, మంత్రి షాప్స్ చట్టంలో సవరణలు తీసుకువచ్చారు-చాలా సంతోషం. మంచి పని చేస్తున్నారు మంత్రి. కానీ ఇవి కేవలం కాగితం మీదే ఉంటాయి—అమలు జరగటం కష్టం. ఎప్పటి వరకు మీరు సిబ్బంది పెంచరో, పెంచిన సిబ్బందికి సౌకర్యాలు కల్పించరో అప్పటి వరకు ఇది అమలు జరగటం కష్టం. ఇప్పుడు లేబర్ డిపార్టుమెంటులో ఉన్న సిబ్బందికే భవనాలు లేవు, కూర్చోడానికి కుర్చీలు లేవు, ఎక్కడికైనా వెళ్లడానికి వెహికిల్స్ లేవు-చాలా

ఇబ్బంది పడుతున్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాజధాని అయిన హైదరాబాదులో కూడా ఈ చట్టాన్ని సక్రమంగా అమలు చేసే పరిస్థితి లేదు. లేబర్ డిపార్టుమెంటులో సరిపోయినంత సిబ్బంది లేదు, వారు ఎవరినీ ప్రాసిక్యూట్ చేసే పరిస్థితి లేదు. వారు పని చేయడానికి చాలా ఇబ్బందులు ఉన్నాయి. మీరు చరిత్రాత్మకమైన మార్పులు తెచ్చేందుకు ఎన్నయినా చట్టాలు తీసుకరండి, అవి జనానికి ఉపయోగపడవు — కాగితం మీదే ఉంటాయి. మీరు తెచ్చిన ఈ సవరణల ద్వారా హోటల్స్‌లో, సినిమాల్లో, షాప్స్‌లో, పెట్రోల్ బంక్స్‌లో పనిచేసే కార్మికులకు మేలు జరగాలంటే — లేబర్ డిపార్టుమెంటులో సిబ్బందిని పెంచాలి. సిబ్బంది పెంచడమే కాదు వారికి సౌకర్యాలు కూడా కల్పించాలి. మేము ఈ విషయంలో రిప్రజంటేషను కూడా ఇచ్చాము. సిబ్బంది పెంచాలి — వారు ఉండేందుకు ఆఫీసు కూడా సరిపోవడం లేదు — అది కూడా ఎక్కువ చేయాలని కోరుతున్నాను. నేషనల్ హాలీడేస్ 12 చేయాలి. సత్యనారాయణగారు చెప్పిన వాటితో మేము ఏకీభవిస్తున్నాము. ఇప్పుడు పబ్లిక్ ప్రయివేట్ సెక్టారులలో నేషనల్ హాలీడేస్ 12 ఉన్నాయి. కనుక అవి కూడా పెంచాలి. స్త్రీలకు మెటర్నిటీ లీవు ఏవరేజి పే మీద ఇస్తాము అంటున్నారు — దానిని ఫుల్ పే మీద ఇచ్చేట్లు చేయాలి. ఒక యజమాని మారినప్పుడు ఇప్పుడు పనిచేస్తున్న ఉద్యోగులను కూడా కొత్త యజమాని తీసుకునే బాధ్యత కల్పించే అంశం కూడా ఇందులో ఉండాలి. స్త్రీ కార్మికులకు న్యాయం చేయాలి — మెటర్నిటీ లీవుకు యావరేజి పే కాకుండా ఫుల్ పే ఇవ్వాలి. 40 రోజుల నుంచి 60 రోజులు చేశారు — సంతోషం. ఈ సవరణలు చేసి ఈ బిల్లుకు ఒక సమగ్ర రూపం తీసుకు వచ్చారు — అందుకు మంత్రిని అభినందిస్తున్నాను. చాలా ప్రోగ్రెసివ్ స్టెప్ తీసుకున్నారు — ఇంకా ముందుకు పోయి యంత్రాంగం బాగా పనిచేసేట్లు చూడాలని కోరుతున్నాను.

శ్రీ కె. అచ్చెన్న :— అధ్యక్షా, కార్మిక శాఖా మంత్రి దుకాణాలు, వాణిజ్య సంస్థలు, రెస్టారెంట్సు, థియేటర్సులలో పనిచేసే కార్మికుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన ఈ బిల్లును మనసారా బలపరుస్తూ నేను కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను. ఎన్నో ఏళ్ళుగా ఈ షాప్స్‌లో పనిచేసే కార్మికులు ఎన్నో ఏజిటేషన్సు చేసి, చేసి, గత ప్రభుత్వంలో పట్టించుకోని పరిస్థితిలో తెలుగు దేశం ప్రభుత్వం ఈ బిల్లు తీసుకురావడం హర్షణీయం. ముఖ్యంగా షాప్స్‌లో ఉద్యోగులను యజమానులు తీసుకుంటారు గానీ వారికి ఇష్టం వచ్చినప్పుడు తీసుకుంటారు లేకపోతే తీసివేస్తారు అలా కాకుండా అప్పాయింట్‌మెంట్ ఆర్డర్ ఇస్తూ, దాని కాపీని ఎంప్లాయిమెంట్ కార్డుతో సహా లేబర్ ఆఫీసర్‌కు పంపే పద్ధతి పెడితే — వారు ఆ విధంగా తీసివేయడం జరగకుండా చేసేందుకు అవకాశం ఉంటుంది మహిళల కొరకు చాలా నిర్ణయాలు చేశారు. ఉదయం 6 గంటల నుంచీ రాత్రి 8-30 తరువాత పని చేయడానికి వీలులేకుండా ఇందులో అవకాశం కల్పించారు. రాత్రి 6 గంటల తరువాత మహిళలు పనిచేయకుండా చూడాలని మంత్రిని కోరుతున్నాను. తీసివేయబడిన కార్మికులు లేబర్ కోర్టుల చుట్టూ తిరుగుతూ బాధలు

పడుతూ ఉంటారు. అందువల్ల ఈ జుడీషియల్ అధికారాలు లేబర్ ఆఫీసర్లకే అప్పగించడంవల్ల చాలా న్యాయం జరుగుతుంది. అందుకు అభినందిస్తున్నాను. బిల్లులో ఉన్న అంశాలను షాప్స్ యజమానులు దుర్వినియోగం చేయకుండా, చూడవలసిన బాధ్యత కూడా ఉన్నతాధికారుల మీద ఉంది. ఈ సిబ్బంది సంఖ్యను చాలా పెంచితే కాని మనము ఆశించిన ఉద్దేశ్యాలు నెరవేరడానికి అవకాశం లేదని తెలియజేస్తూ యిటువంటి బిల్లును ప్రవేశపెట్టిన కార్మికశాఖా మంత్రిగారికి అభినందనలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. చినమల్లయ్య :—అధ్యక్షా, యిది దుకాణాలు, యితర వృత్తుల 6-30 p.m.
కార్మికుల గురించి ప్రవేశపెట్టిన ఈ బిల్లు ప్రధానోద్దేశ్యం సరియైనది అయినప్పటికీ ఈ చట్టాలు యెన్ని చేసినప్పటికీ యివి కార్మికుల శ్రేయోభిలాషకు వర్తింప చేయడంలో వైఫల్యం చెందుతున్నందువల్ల కార్మికులకు సరియైన న్యాయం జరగడం లేదని తమ ద్వారా మంత్రిగారికి చెబుతున్నాను. ఈ బిల్లు యొక్క ముఖ్య ఉద్దేశ్యం యేమైనప్పటికీ కార్మిక సంక్షేమం జరగాలన్నప్పుడు ప్రధానంగా ఈ సోషలిస్టు ఆశయాలకు అనుగుణంగా కార్మిక శ్రేయోభిలాషి గురించి రాజ్యాంగంలో ఉండే పరిస్థితులు గమనించి దానికి విధానం రూపొందించాలి. అంటే శ్రామికునికి తగిన ఫలితాన్ని రాబట్టాలి. అప్పుడే శ్రామికుని తమ బిడ్డలను పోషించుకొనే శక్తి సామర్థ్యాలు పెరుగుతాయి. ఇప్పుడే జానీగారు చెప్పినట్లుగా వీరికి సరియైనటువంటి కనీస వేతనాలు చట్టాన్ని అమలుచేసే తీరు ఈ బిల్లులో లేనటువంటి కొరత కనపడుతోంది. ఈ కనీస వేతనాల చట్టాన్ని వర్తింపచేసే విధంగా యీ బిల్లును సవరించాలి. లేకపోతే ఈ నాడు జరుగుతున్నది మనకు తెలుసు. మనదుకాణ యజమానులు దుకాణాలు పెట్టిన తర్వాత కొన్ని సంవత్సరాల లోపలనే ఆయన అత్యంతంగా ఆర్థికంగా అనేకంగా పెరిగే అవకాశాలు మనకు కనపడుతున్నాయి. ఒకవైపు శ్రామికుని యొక్క శ్రమను దోపిడీ చేయడం, రెండవ వైపు శ్రమపడి పండించిన రైతు దగ్గర నుంచి కొనుగోలు చేసి దోపిడి చేయడం వల్ల వారు బలపడుతున్నారు. శ్రమకు తగిన ఫలితం లేకపోతే వారు బలపడడం, వీరు బక్కపడడం జరుగుతుతోంది. ఈ తేడాను దూరం చేయాలంటే యీ కనీస వేతనాలు చట్టాన్ని అమలు చేయడం, గ్రాట్యుటీని అమలుచేయడం, ప్రావిడెంట్ ఫండ్ స్కీమును అమలు చేయడం, కాంపెన్‌సేషన్ చట్టాన్ని తీసుకొని రావడం, పెన్షన్ కూడా వర్తింప చేసే చట్టాన్ని తీసుకొని రావడం, యితర ట్రేడ్ యూనియన్స్‌కు ఉన్న హక్కులు కూడా వీరికి కల్గిస్తే యిది సంపూర్ణమైన చట్టంగా ఉంటుంది. ఈ విధంగా ఈ అమలు చేసే చట్టాన్ని సవరించాలి అంతే కాకుండా ఈ నాడు శ్రమజీవులు షాపుకు ఉదయం 8 గంటలకు వెడితే రాత్రి 9 గంటల వరకు వారిష్టం వచ్చినట్లు ఆ శ్రమజీవులను తోమితోమి, వారికి ఇచ్చే కనీసం వేతనం మనము పరిశీలించకపోతే యింక యేమి సౌకర్యాలు కల్గించినా వారి శ్రమకు తగిన ఫలితం రాకపోతే వారు బాగుపడరు దానిని అరికట్టడానికి ప్రయత్నం చేయాలి. దానితోపాటు ఈ నాడు క్రిమిసంహారక మందులను అమ్మే దుకాణాలలో పనిచేసే కార్మికులకు అదేవిధంగా పొగాకు కంపెనీలలో పని

చేసే కార్మికులకు, యితరత్రా ఆరోగ్యానికి భంగం కల్గించే దుకాణాలలో పని చేసే కార్మికులకు యిటువంటి వారికి ఆరోగ్య రీత్యా, టైము రీత్యా వారికి కావలసిన సౌకర్యాలు కల్గించే పద్ధతిని యిందులో పొందుపరచాలి. అది యిందులో లేనందువల్ల ఆ దుకాణాలలో పనిచేసే కార్మికులకు అక్కడ పని చేయడం వల్ల అనారోగ్య పరిస్థితులను తట్టుకొనే పరిస్థితి లేకుండా ఉంది. కనుక దీనిని కూడా సవరించాలి. ప్రత్తి కాని మిర్చి కాని యితరత్రా అతి బరువైన మూటలను మోసే అమాలీలు ఉన్నారు. వీరికి తగినటువంటి పద్ధతులలో ఆరోగ్యానికి భంగం కలుగకుండా సరియైన కూలి వచ్చేటటువంటి పద్ధతిలో ఈ చట్టాన్ని సవరించవలసిన అవసరం ఉంది. వీరికి బోనస్ యితర సౌకర్యాలు కల్గించడమే కాకుండా వీటిని అమలుచేయడంలో యింతకు ముందు మాట్లాడిన మిత్రులు చెప్పినారు; మనము దీనిని ప్రజలకు దగ్గరగా తీసుకొని వర్తింప చేయడంలో వైఫల్యం చెందుతున్నాము. రానురాను యీ ధరలు పెరగడం వల్ల గ్రామాలలో రైతాంగం ఈ వాడు దానిని తట్టుకోలేని పరిస్థితులలో ఉన్నారు. లేబరు ఆఫీసరు ఆ గ్రామాలకు వెళ్లి వారి మంచిచెడ్డలను పరిశీలించే అవకాశం లేదు. అటు ఆఫీసర్స లోపం కూడా ఉంది. ఇవన్నీ చూసి దీనిని అమలుచేయడంలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం వల్ల, నేను ప్రతిపాదించిన సూచనలన్నీ ఇందులో యిమడ్చడం వల్ల దీనికి సరియైన రూపం వస్తుందని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. చంద్రశేఖర్ :—అధ్యక్షా, కార్మికశాఖా మంత్రిగారు ప్రవేశ పెట్టిన యీ బిల్లును అభినందిస్తున్నాను. నేను దీనికి కొన్ని సూచనలు చేస్తున్నాను. ముఖ్యంగా యీ బిల్లులో సెక్షన్ 19, క్లాజ్ 4 లో No deduction shall be made from the wages of any employee in an establishment on account of any day or part of a day on which a holiday has been allowed. అని అన్నారు. ఈ సెలవు రోజులలో యిక్కడ షాపుకు యే రోజు రాకపోతే డిడక్షన్ అని ఉంది. కాని కొన్ని రోజులు బజారులో సమ్మె కాని కర్ఫ్యూ కాని జరుగుతూ ఉంటుంది. అటువంటి బంద్ రోజులు యేవైతే ఉన్నాయో వీటిని ఆథరైజ్డ్ హాలీడేస్‌గా డిక్లేర్ చేయాలని ఆ మాటను కూడా యిందులో పెట్టాలని కోరుతున్నాను. అట్లాగే సెక్షన్ 28లో సబ్ క్లాజ్–2లో Dangerous to the life of the employee... that is "....is likely to expose any employee to a serious risk of bodily injury is carried on in any establishment...." అని అన్నారు. దీనిలో రిస్క్ ఎలవెన్స అనేది యాడ్ చేయాలి. ఇన్సూరెన్స అనేది తర్వాత చాప్టర్‌లో వచ్చింది. కాని రిస్క్ అలవెన్స అటువంటి వారికి యివ్వాలి. ఎందుచేతనంటే హోటల్ ఉందంటే, హోటల్‌లో వంటచేసేవారు ఉంటారు, వంట చేస్తూ ఉంటే ఆ నూనె వారిపైన పడి చర్మం కాలిపోయే వారు కాని, గేస్ పొయ్యి ఉంటే ఆ గేస్ సిలెండర్ పగిలి పేలి చనిపోయేవారు ఉంటారు అటువంటప్పుడు వారికి యిన్సూరెన్స ఉంటే అది వారికి అప్లయి అవుతుంది. కాని ఆ యిన్సూ

రెన్స్ కూడా 6 నెలలు కంటిన్యువస్‌గా ఉన్నవారినే చేసుకోమని అన్నాము. కాని 6 నెలల లోపల ప్రమాదం సంభవించినప్పుడు లేకపోతే వారి లైఫ్ రిస్క్ తీసుకొని పని చేస్తూ ఉంటాడు. Whenever an employee is exposed to any serious bodily injury, a risk allowance must be given to him. అనే మాట దీనిలో క్లియర్‌గా చేర్చాలని మనవి చేస్తున్నాను. తర్వాత యిక్కడ సెక్షన్ 31 సబ్ క్లాజ్ 2 లో ... "the Chief Inspector may, having due regard to any emergency or special circumstances prevailing in the State or any part thereof, notify any other day or days as holidays with wages to employees or class of as he may deem fit".... అని అక్కడ వచ్చింది కాని సపోజ్ కర్ఫ్యూ జరిగింది అనుకోండి, కర్ఫ్యూ జరిగితే నోటిఫై చేయాలంటే Chief Inspector has to notify it and send the papers to the concerned. నోటిఫికేషన్ యివ్వాలి. లేకపోతే రైటింగులో పంపించాలి. కాని చీఫ్ యిన్స్పెక్టరు ఒక వారం రోజులకు ఆఫీసుకు వెళ్ళి, అప్పుడు నోటిఫై చేస్తే అక్కడ ఎంప్లాయీ యేమంటాడంటే యివన్నీ తర్వాత చేసారు కాబట్టి రెట్రోస్పెక్టివ్ అనే మాట రావచ్చునని అంటారు. కనుక విత్ రెట్రోస్పెక్టివ్ అని యివ్వాలని దీనిని క్లియర్‌గా యాడ్ చేయాలని కోరుతున్నాను. అట్లాగే యీ చాప్టర్ 8 లో వేజస్ విషయానికి వస్తే ఎంప్లాయీస్‌కు వేజస్ యిచ్చే దానిలో క్లియర్‌గా చెప్పినారు. కాని కొన్ని బిజినెస్‌లు యెట్లా ఉంటాయంటే, పర్టిక్యులర్‌గా టెంట్ బిజినెస్ ఒకటి ఉంటుంది. వారు వివాహాలకు టెంట్స్ సప్లయి చేస్తారు. అయితే అవి యెక్కడనో తాలూకా హెడ్‌క్వార్టర్స్‌లో కాని జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లో ఉండే అక్కడ నుంచి గ్రామాలకు వాటిని తీసుకొని పోవడానికి కొంతమంది ఉద్యోగస్థులు ఉంటారు. కాని వీరు అక్కడికి వెడితే దూరం కాబట్టి తను కుటుంబాన్ని విడిచిపెట్టి అక్కడ 2, 3 రోజులు దీండవలసి ఉంటుంది. అటువంటి వారికి తప్పనిసరిగా టి. ఏ. డి. ఏలు యివ్వాలి. వీనిని గురించి యిక్కడ యెక్కడా మెన్షన్ చేసినట్లు లేదు. తర్వాత దీనిలో ఎంప్లాయీస్‌కు కాంపెన్సేషన్ యివ్వాలని పెట్టినాము. కాని యీ బిల్లు మొత్తం we are doing for the workers వీరి కొరకు చేస్తున్నాము. ఒకవేళ only in the case of death యీ కాంపెన్సేషన్ మొత్తం యివ్వాలంటే వారి కుటుంబ సభ్యులు కాని లేకపోతే అతను కాని యిచ్చే పరిస్థితిలో ఉండదు. ఇన్సాల్వెంట్ డిక్లేర్ అయిపోతే ఉన్న ఆస్తి అప్పులు వారు తీసుకుంటారు. కాని యీ if an employer is declared by a court, as insolvent, he will not become a debtor. కనుక వారికి యివ్వడానికి అవకాశం వుండదు. కనుక ఆ విషయం యెక్కడా క్లియర్‌గా కన్పించలేదు. In the case of the death of an employer, his dependent should pay the wages. అనే విషయాన్ని క్లియర్‌గా మంత్రిగారు మనవిచేయాలి. ఒకవేళ ఎగ్జామిన్ చేయదలచుకుంటే చేయండి. కాని యిక్కడ ఎంప్లాయర్ బీదవాడుగా ఉంటాడు. అటువంటప్పుడు యిక్కడ ఆ అవకాశం ఉంటుందా? లేదా? ఆ విషయం ఆలోచన చేసి ఒకవేళ ప్రభుత్వం

నోటిఫికేషన్ చేయగల్గుతుందా ? In the ca<e of death of an employer or in the case that is declared as insolvent by a court, the wages should be paid by the Dependent. అని యిక్కడ వ్రాసుకుంటే బాగుంటుంది. తర్వాత సెక్షన్ 48 లో "..The Chief Inspector may, by notification, appoint for any area as may be specified therein, any authority to hear and decide appeals arising out of the determination ....." అపీల్స్ అనే మాట వచ్చింది. The word 'appeal' should be deleted, and the word 'besides' should be incorporated. ఇక్కడ ఎంప్లాయీస్‌ను తీసివేసినప్పుడే పిటీషన్ ఫైలు చేస్తున్నాడు. ఆ పిటీషన్‌ను యిక్కడ మనము వాజ్యం, పిటీషన్ అనకుండా అపీలు అంటున్నాము. కనుక అపీలు వేరే అర్థం రావచ్చును కనుక యీ అపీలు అనే మాట తీసివేసి besides in case of అనే మాట పెట్టుకుంటే బాగుంటుందేమో, దీనికి మంత్రిగారికి, అభ్యంతరం ఉండక పోవచ్చునని అనుకుంటున్నాను.

(ఇంటరప్షన్)

శ్రీ ఎ. నరేంద్ర :—పాయింట్ ఆఫ్ ఆర్డరు. ఇప్పుడు యీ బిల్లు ఉన్నప్పుడు సభ్యులు ఎమెండ్‌మెంట్స్ క్లాజ్ క్లాజ్‌కు చెబుతున్నారు. అభ్యంతరం లేదు. కాని రిటెన్‌గా ఎమెండ్‌మెంట్స్ యిమ్మనండి. అందరూ మాట్లాడిన తర్వాత అమెండ్‌మెంట్స్ యివ్వవచ్చును. అప్పుడు యీ బిల్లు కూడా పాస్ అవుతుంది.

చైర్మన్ :—సభ్యులు సూచనలు చేస్తున్నారు. ఎమెండ్‌మెంట్స్ రిటెన్‌గా యివ్వనప్పుడు అవి తీసుకోడానికి వీలుండదు.

శ్రీ పి. చంద్రశేఖర్ :—నేను సూచనలు మాత్రమే చేస్తున్నాను. ఎమెండ్‌మెంట్స్ ప్రవేశపెట్టడం లేదు. అవి న్యాయం వుతే చేయమంటున్నాను. I am not pressing for any amendment సెక్షన్ 73లో సబ్ క్లాజ్ బి లో యేమున్నామంటే 73(1)....(b) establishments under the Central and State Governments, local authorities, the Reserve Bank of India, a railway administration operating any railway as defined in clause (20) of Art. 366 of the Constitution and Contonment authorities; కాని for one month at a time అంటే యిక్కడ హైదరాబాదులో యిండస్ట్రియల్ ఎగ్జిబిషన్ 45 రోజులు జరుగుతుంది. దానికి ఎగ్జమ్షన్ యివ్వాలని చెప్పి లేకపోతే 15 రోజులు యెక్కువ జరుపుతున్నందుకు The Bill has to be amended. సిటీలో అందరూ టెంపరరిగా పాప్స్ వేసుకుంటున్నారు దీనికి మినిమమ్ రెండు నెలలు అని పెట్టకోండి. ఇది పెట్టకపోతే యిక్కడ వర్కర్స్ చాలా మంది అందులోకి వస్తారనేది మీకు తెలుసు. ఫుడ్ అడల్ట్రేషన్ ప్రకారంగా That person will be liable for prosecution. ఇక్కడ ఓనర్ హోటల్ నడిపిస్తూ ఉంటాడు అనుకోండి. ఓనర్ యింటిలో కూర్చుంటాడు. ఇక్కడ యెవరో ఎంప్లాయీ ఉంటాడు కాని ఆ

ఓనర్ చేసిన తప్పుకు, ఫుడ్ అడల్ట్రేషన్‌కు ఆ ఎంప్లాయీ బాధ్యుడు అవుతున్నాడు. కనుక The employee should be exempted from that act. అనే మాట క్లియర్‌గా రావాలి. లేకపోతే యీ బిల్లు వల్ల లాభం లేదు. అదేవిధంగా సిమెంటు అమ్మే ఓనర్ ఉంటాడు. ఆ సిమెంటు అమ్మేవారు కల్తీ చేస్తే, ఆ ఓనర్ యింటిలో ఉంటారు. కాని అందులో పని చేసే గుమస్తా, వర్కర్ జైలుకు పోతారు. వారు జైలులోకి పోతే ఆ ఓనర్ అది పట్టించుకోడు, జీతం కూడా యివ్వరు. కనుక యీ బిజినెస్ యాక్ట్, ఫుడ్ ఎడల్ట్రేషన్ యాక్ట్ దీని నుంచి The employee should be exempted. అని దీనిలో పెట్టుకుంటే బాగుంటుందని మనవిచేస్తూ యీ బిల్లును మరొకసారి అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె వి. సుబ్బారెడ్డి :—కార్మిక శాఖామాత్యులు దుకాణాల, వాణిజ్య సంస్థలకు సంబంధించిన బిల్లును ప్రవేశ పెట్టినందుకు నేను మనసారా వారిని అభినందిస్తున్నాను. గతములో కార్మికులకు సంబంధించిన చట్టాలు అనేకము 1956 నుంచి 1966 వరకు తీసుకుని రాబడినవి. కార్మికుల సంక్షేమమే గాక వారి హక్కులు కూడా మారినవి. వారికి ప్రస్తుత పరిస్థితులలో సమగ్రమైన బిల్లు అవసరము కార్మికులకు అపరిష్కృతంగా ఉన్నటువంటి కోరికలు తీర్చుకునేందుకు సంస్థలలో పని చేస్తున్నటువంటి యూనిటీ లేనటువంటి కార్మికులకు ఈ బిల్లు వరము లాంటిది అనేక సభ్యులు చెప్పినట్లు ఈ బిల్లును మీరు మంచి ఉద్దేశ్యముతో ప్రవేశ పెట్టినా ఆచరణలో కొన్ని యిబ్బందులను ఎదుర్కొనక తప్పదు. సంస్థా పరంగా, ప్రభుత్వ పరంగా స్టాఫ్ అవసరం. దుకాణాలలో, సినిమాహాల్సులో, రెస్టారెంట్సులలో, హోటల్సులో చాలామందికి ఉద్యోగాలు దొరుకుతాయి. వాటిపై అధికారుల అజమాయిషీ సరియైన పద్ధతిలో చేయించక పోతే అది ఒక్కొక్కసారి కార్మికులకు తిప్పి కొట్టే ప్రమాదం వుంది. కార్మికుల సంక్షేమం గురించి ప్రభుత్వము చిత్తశుద్ధితో ఈ బిల్లును తీసుకుని వచ్చినప్పుడు ఆఫీసర్సు కార్మికుల సంక్షేమం కొరకు అధికారులు యజమానులను హింసించి గుప్పిట్లో పెట్టుకోవాలనే ఆలోచన చేసినట్లయితే ఈ బిల్లు యొక్క లక్ష్యము నెరవేరదని నేను తమ ద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను. రెస్టారెంట్సులలో 14 సంవత్సరాలలో ప పని పిల్లలు ఈ రోజున పని చేస్తున్నారు, మీరు 15 సంవత్సరాలు అని పెట్టి అమలు పరిస్తే యిబ్బంది ఉంది. చాలామంది పని పిల్లలు 10 సంవత్సరాల లోపు వారు కూడా పని చేస్తూ ఉంటారు. మన దేశము చాలా పేద దేశము. చాలా మంది పేదరికములో ఉన్నవారు ఉన్నారు, వీరికి కూడా కనీస వేతనము నిర్ణయించాలి. యిది సాధ్యమా? అనేక రెస్టారెంట్స్, సినిమా హాల్సు, థియేటర్సులలో, పిటోరీలు బంకలలో, రైస్ మిల్లులలో హమాలీలు ఈ విధంగా అనేక లక్షల మంది పని చేస్తున్నారు. కాబట్టి అధికారులు కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని వ్యవహరించాలి. అట్లాగ వ్యవహరించిననాడే కార్మిక శ్రేయస్సు చూసినట్లు అవుతుంది. అధికారులు తమకున్న అధికారాలను దుర్వినియోగం చేయకుండా చూడాలి, ఈ చట్టము తెచ్చినందుకు 6-40 p.m.

నేను మనసారా అభినందిస్తున్నాను. ఉన్న చట్టాలలో లొసుగులు, యిబ్బందులు ఉన్నాయి. కాగితము మీద ఉన్నప్పుడు అవి చూసి కార్మికులు చాలా సంతోషిస్తారు. కాని ఆచరణలో యిబ్బందులు తెచ్చే ప్రమాదం చట్టానికి ఉంది కార్మిక శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని వారి సంక్షేమం చూసేటప్పుడు యాజమాన్యానికి విరోధము కాకుండా చూడాలి. ఈ చట్టము ఆచరణలో పెట్టినప్పుడు అధికారులు దీనిని దుర్వినియోగము కాకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వము పైన ఉందని మనవి చేస్తూ శలవు తీసుకుంటున్నాను.

6-50 p. m. శ్రీ జక్కా వెంకయ్య.— అధ్యక్షా, దుకాణాలు, వాణిజ్య సంస్థలు రెస్టారెంట్లు, థియేటర్లు, ఇతర సంస్థలలో పని, ఉపాది పరిస్థితుల క్రమబద్ధీకరణకు సంబంధించిన ఈ బిల్లును ఇప్పుడు అసెంబ్లీలో ప్రవేశపెడుతున్నారు ఇదివరకే వుండె చట్టము. దానిలో లోపాలున్నాయని, ఒక సమగ్రమైన ఉద్దేశముతో ఈ చట్టాన్ని తెచ్చినందుకు హర్షిస్తున్నాను. ఈ చట్టము అనుకున్న విధంగా సక్రమంగా లేదని మా అభిప్రాయం. మొట్టమొదటిగా చెప్పేది ఏమంటే, ఎక్కువ మంది కార్మికులున్న ఫ్యాక్టరీలలో ఈ చట్టాన్ని అమలు చేయడానికి, ఏ ఒకరిద్దరు గుమసాలుగా పనిచేస్తున్న షాపులలో దీనిని అమలు చేయడానికి తేడాలున్నాయి. కార్మికులు సంఘటితంగా వున్నచోట ఈ చట్టము అమలు జరుగుతున్నది. కొద్ది మంది వున్నచోట అమలు కావడం లేదు. ఇది యదార్థము. ఈ ప్రత్యేకమైన పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని, ఏ ఉద్దేశముతో దీన్ని తెచ్చారో, ఈ బిల్లు సక్రమంగా లేదని మేము అభిప్రాయపడుతున్నాము.

ముఖ్యంగా ఇందులో ఉద్యోగులను పర్మనెంటు చేయుటకు తగిన క్లాజులు లేవు రక్షణలూ లేవు. మామూలుగా ఇతర చోట్ల 240 రోజులు పని చేస్తే పర్మనెంటు చేస్తారని వుంది. అత్యధిక సంఖ్యలో కార్మికులున్నచోట ఆరు నెలలు పని చేసిన తరువాత, తీసివేసి, ఒక వారం గ్యాప్ యిచ్చి తిరిగి తీసుకోవడం జరుగుతున్నది. ఆ విధంగా చేయడంలో కార్మికునికి పర్మనెంటు చేయమని అడిగే హక్కు పోతున్నది. ప్రభుత్వ సర్వీసులోనే పి. డబ్ల్యు. డి. గాని, ఆర్. అండ్. బి. గాని అక్కడ కూడా ఇదే పద్ధతి అమలు చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితులున్నప్పుడు దుకాణాలలో వున్న ఉద్యోగస్తులను పర్మనెంటు చేయడానికి వున్నటువంటి ప్రొవిజన్లు, నిబంధనలను ఇంప్లిమెంటు చేయడంలో యాజమాన్యం తప్పించుకోకుండా, చూడవలసిన అవసరముంది. ఇందుకు లేబర్ ఇన్స్పెక్టరు దుకాణాలను ఇన్స్పెక్టు చేసి తెలియజేయాలి. అది ప్రతి నెలా జరిగేటట్లు, అక్కడ ఉద్యోగస్థుల రిజిష్టరులో ఆయన తన సంతకము చేసేటట్లు చూడాలి. ఈ విధంగా చట్టములో పొందుపరచడమే కాకుండా, ఉద్యోగములో చేర్చుకొన్న తరువాత పర్మనెంటు చేయాలనే నిబంధన కూడా చట్టములో చేర్చితే తప్ప, చట్టము యొక్క ఉద్దేశము నెరవేరదు.

కనీస వేతనాల గురించి ఇందులో ఏ నిబంధన కూడా పొందుపరచలేదు. ఇది కూడా ఒక లోపమే. విడివిడిగా ఒకరిద్దరు గుమాస్తాలుగా వున్నచోట కనీస

వేతనాల చట్టాన్ని అమలు చేయడం కష్టము. అమలు చేయని యాజమాన్యము మీద సివిల్ చర్యలు లేదా క్రిమినల్ చర్యలు తీసుకొనేటట్లు ఇందులో ఆ అవకాశాన్ని కల్పించాలి.

ఈ చట్టము కోఆపరేటివ్ సొసైటీలు నిర్వహించే దుకాణాలకు కూడా వర్తింపజేయాలని పెట్టినందుకు సంతోషకరమైన విషయం. సుబ్బారెడ్డిగారు చెప్పినట్లుగా ప్రతి దుకాణము ఈ పరిధిలోకి తీసుకొని రావడం కొన్ని ఇబ్బందులతో కూడిన విషయం. అందుకే 5 వేల జనాభా కలిగిన గ్రామాల్లో గాని, లేక చిన్న టవున్స్‌లో గాని వాటిల్లో ఈ షాప్స్ ఎంప్లాయిమెంటు చట్టాన్ని వర్తింపచేయాలి. కాని అంతకంటే తక్కువ జనాభా వున్నచోట ఈ చట్టాన్ని ప్రవేశ పెడితే లేనిపోని ఇబ్బందులు వస్తాయని మా అభిప్రాయము. అందువల్ల, అది స్పెసిఫిక్‌గా చేర్చి 5 వేలు జనాభా వున్న గ్రామాలకు, అంతకు పైగా వున్న టవున్స్‌కు దీన్ని వర్తింపచేయాలని, దీన్ని కూడా దృష్టిలో పెట్టుకోవాలని మేము ప్రతిపాదిస్తున్నాము. ఈ సూచన ఎందుకు చేస్తున్నానంటే చిన్న చిన్న కుగ్రామాలలో పెట్టుకొనే షాపులకు కూడా దీన్ని వర్తింపజేసే అవకాశముంది ఇప్పుడు ముఖ్యంగా టవున్స్‌లో, సెమి టవున్స్‌లో, అర్బన్ ప్రాంతాలలో కనీసం 5 వేలు జనాభా వున్నచోట్ల నిశ్చితంగా అమలు జరిగేటట్లు చేస్తే మొదటి దశలో, తరువాత వ్యాపారం ఆర్థిక పరిస్థితులు బట్టి మిగతా షాపులకు వర్తింపజేస్తూ, దాన్ని ఆ రకంగా మినహాయించి, స్పెసిఫిక్‌గా చెప్పడం మంచిదని మేము అభిప్రాయపడుతున్నాము ఇంకా సెక్షన్స్ వైజ్ ఏమిటంటే, ధృవపత్రము రద్దుచేసే అధికారము యిచ్చారు అపీల్‌ను పూర్తి చేసుకొనే అవకాశమిచ్చారు. ఈ అపీల్ జరిగే వరకు ధృవపత్రము వాళ్ల లైసెన్సు రద్దుచేసి, అపీలు అయ్యేవరకు అంగడి పెట్టుకోవచ్చునా లేదా అనేది స్పెసిఫిక్‌గా లేదు. అది పెట్టుకొనే అవకాశము వుండాలి అపీలు పూర్తి అయ్యేవరకు. అది సెక్షన్సులో నిర్ధారించి వ్రాయాలి. సెక్షన్ 8, సబ్ సెక్షన్ 4 లో కొన్నిటికి మాత్రమే-పూవులకు పండ్లకు మాత్రమే మినహాయించకుండా కేటాయించారు. అలాగే మాంసము, పాలు, గుడ్లు, చేపలు అమ్మే దుకాణాలకు కూడా చేర్చితే బాగుంటుందని మా అభిప్రాయం స్త్రీలను రాత్రి 8 గంటలకు మించి వుండరాదని అన్నారు. ఆదెన్న గారు 6 గంటల తరువాత వుంచరాదని అన్నారు. ఆరు గంటల తరువాత దుకాణాలలో స్త్రీలను పని చేయించడం మంచిది కాదు ఇందుకు తగిన వసతి ఇందులో కల్పించాలి. ఈ సవరణలతో ఈ చట్టాన్ని పట్టుదిట్టంగా అమలు చేస్తే. అప్పుడే ఈ బిల్లు యొక్క ఉద్దేశము నెరవేరుతుంది. అది జరగనపుడు, ఈ కార్మికుల సంక్షేమాన్ని యాజమాన్యము వమ్ముచేసే అవకాశముంది. నేను చేసిన ఈ సవరణలను ఇందులో చేర్చాలని కోరుతూ, ఈ అవకాశమిచ్చిన సభాపతి గారికి అభినందనలు తెలియజేస్తున్నాను

డా. ఆర్. వీరయ్య :—అధ్యక్షా, కార్మిక శాఖ మంత్రి గారు కార్మికుల ప్రయోజనాలను, సంక్షేమాన్ని కాపాడుటకొరకు రాత్రింబవళ్ళు కృషి చేస్తూ, అందరు అనుభవంగా, అనుకూలంగా ఈ బిలును తెచ్చినందుకు వారిని అభినందిస్తున్నాను. మాకు సంబంధించినంతవరకు వారికి ఇంకొక సారి అభినందించాలి. వైద్య వృత్తి వారిపైన నర్సింగ్ హోమ్స్ విషయం తెలియజేయలేదు. అందుకు వారిని అభినందిస్తున్నాము. దురదృష్టవశాత్తు, వారి అఫీసర్లు నర్సింగ్ హోంపై దాడి చేసి, ఈ మధ్య కొన్ని కేసులను బనాయించి మమ్ములను ముద్దాయిలుగా నిలబెట్టడం, మేము హాస్పిటల్కు వెళ్లి స్టే ఆర్డరు తెచ్చి దాని రక్షణలో ఈనాడు జీవించడం జరుగుచున్నదని మనవి చేస్తున్నాను. నర్సింగ్ హోంలను ఎందుకు ఉంచకూడదంటే, రాత్రిపూట స్త్రీలు పని చేయకూడదని అన్నారు. రాత్రి మా క్రింద ఆమె నర్సుగా వుంటుంది. డెలివరీ కేసు వస్తే రాత్రి రావాలి. ఈ సందర్భంగా ఒక విషయం మీకు క్లియర్గా తెలియజేస్తున్నాను. ఇటువంటి విషయాలను పూర్వం ఆలోచించిన అప్పటి జనతా ప్రభుత్వము. యూనివర్సిటీల మీద, నర్సింగు హోంల మీద, షాప్స్ యాక్టును వర్తింపజేస్తే, ది ఫస్టు క్యాజువాలిటీ ఈజ్ ది పేషెంట్ కేర్ అనే ఉద్దేశముతో ఒక బిలును పాస్ చేయించారు. ఏ కారణం చేతనో అది ప్రెసిడెంటు అనుమతి కాకపోవడం, అది యాక్ట్ కాకపోవడం జరిగింది. ఈ మధ్యన వచ్చిన కోర్టు జడ్జిమెంటును ఆధారము చేసుకొని ఉద్యోగస్తులు నర్సింగ్ హోంలపైన దాడి చేస్తున్నారు. ఆ దాడులను అరికట్టాలని నేను కార్మిక మంత్రి గారిని కోరుతున్నాను. జుడిషియల్ అధికారాలను దాకిన అధికారులకు బదిలీ చేస్తున్నారని అన్నారు. తమరికి లా బాగా తెలుసు ప్రాసిక్యూషన్ మరియూ జుడీషియరీ రెండూ ఒకరికే అప్పజెప్పితే ఎంతవరకు సబబుగా వుంటుందో నాకు తెలియదు. ఏమయినా దానిపైన మరొకరి కంట్రోల్ లేకపోతే ఆఫీసర్ల జులుం ఎక్కువయ్యే భయమొకటి వుంది. ఈ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

7-00 p.m. శ్రీ ఎ. నరేంద్ర :—అధ్యక్షా, ఈ బిలు తీసుకురావాలి అని ఈ చట్టం సవరణ జరగాలి అని అనేక సంవత్సరాల నుంచి దాదాపు అన్ని కార్మిక సంఘాలు కోరుతూనే వచ్చాయి. కార్మిక సంఘాలు అన్ని కూడా అప్పుడు ఉన్నటువంటి చట్టంలో మార్పులు తీసుకురావడానికి అనేకసార్లు ఆందోళనలు కూడా జరిపిన మాట ప్రభుత్వానికి అందరికి తెలుసు. ఎట్టకేలకు ఇలాంటి ఒక బిల్లును తీసుకు రావడం దాన్ని ఇప్పుడు చర్చకు పెట్టడం ఒక ప్రక్కన ఆనందముగా ఉన్నా ఇందులో అనేకమైనటువంటి లొసుగులు కనబడుతూ ఉన్నాయి. వాటిని కూడా ప్రభుత్వం చూసి సిబ్బంది లేకుండా అసలు జరగడానికి అవకాశం ఉండదు కనుక సిబ్బందిని పెంచి అమలు చేయడానికి అవకాశం ఉండేట్టు దీన్ని తీర్చి దిద్దాలి అన్న ప్రార్థనతో నేను మీ ముందు కొన్ని విషయాలు పెడతాను. ఈ బిల్లు యొక్క ఉద్దేశాలు కారణాలలో వివరించినది ఒకటి ఉంది దానిని గమనించాలి. దుకాణాలలోను వాణిజ్య సంస్థలలోను ఇతర సంస్థలలోను పని. ఉద్యోగ

పరిస్థితుల క్రమబద్ధీకరణకు సంబంధించిన శాసనాన్ని క్రోడీకరించి, సవరించడానికి అందుకు సంబంధించిన విషయాలు నిబంధించడానికి 1966, ఆంధ్ర ప్రదేశ్ దుకాణాలు, సంస్థల చట్టాన్ని చేయడమయింది సదరు చట్టం అమలు సందర్భంగాను మారిన కార్మిక సంబంధాల పరిస్థితుల దృష్ట్యాను ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడటానికి మరికొన్ని చర్యలకు నిబంధన చేయడం అవసరమని కనుగొనడమయింది. చట్టం క్రిందగల ప్రయోజనకరమైన నిబంధనలను విస్తృత పరచి ప్రస్తుత అవసరాలకు సరిపోయే విధంగా దుకాణాలలోని సంస్థలలోని ఉద్యోగులకు మరికొన్ని సౌకర్యాలను, ప్రయోజనాలను ఏర్పాటు చేసే నిమిత్తం 1966 చట్టాన్ని రద్దు చేస్తూ కొత్త చట్టాన్ని చేయవలసిన అవసరం ఏర్పడింది. ఈ క్రింది విషయాలకు నిబంధన చేయాలని నిర్ణయించడమైంది అంటే దీనిని సవరించాలి అనే సదుద్దేశంతోనే బిల్లును తీసుకువచ్చి ఈ చర్చను కొనసాగిస్తున్న సందర్భంగా అసలు ప్రభుత్వం మూలభూతమైనటువంటి ఇష్యూను మరచిపోయింది. అది మినిమమ్ వేజెస్ ఏక్టును గురించి. దానిని గురించి నిరాహార దీక్షలు కొనసాగుతూనే ఉన్నాయి, ప్రభుత్వానికి అనేక సార్లు అప్పుడు మాకు వేజెస్ సరిపోవడంలేదు ప్రొటెక్షన్ ఇవ్వాలి చట్టంలో సవరణలు తీసుకురావాలి అని ఎంప్లాయీస్ అంతా ఊరేగింపులు చేసి ముఖ్యమంత్రిగారికి మెమొరాండం ఇచ్చిన విషయం అందరికి తెలుసు. మన ప్రభుత్వం ఆ కనీస విషయాన్ని విస్మరించి బిల్లు ప్రవేశపెట్టడం అభినందించవలసిన విషయం కాదు. కనీస వేతనం గురించి ఒక్క విషయం అయినా మాట్లాడలేదు. నిజంగా దీనికి ఎంప్లాయీస్ అభినందించే పరిస్థితి ఉండదు అమలు చేయడానికి అవసరమైన సిబ్బంది ఉండాలి. అనేక మంది గౌరవ సభ్యులు మనవి చేశారు, సిబ్బందిని పెంచడానికి ఏమైనా ఆలోచన ప్రభుత్వానికి ఉందా? ఈ బిల్లులో క్లాజు 30లో సబ్ సెక్షన్ 1లో లీవు గురించి ఉంది.

30 (1) Every employee who has served for a period of two hundred and forty days or more during a continuous period of twelve months in any establishment shall be entitled during the subsequent period of twelve months అని దాని క్రింద వారు ఇచ్చిన లీవు ఎంత అంటే to leave with wages for a period of fifteen days, provided that such leave with wages may be accumulated upto a maximum period of sixty days అది బాగానే ఉందిగాని 240 రోజులు కౌంటు చేయడం అనే దాంట్లో ఇ.ఎస్.ఐ. అండ్ సిక్ లీవు తీసి వేస్తే అది పూర్తి అయ్యే ప్రసక్తి లేదు. అందుచేత ఆ రెండు లీవులు కూడా ఇందులో ఇన్‌క్లూడ్ చేసి కౌంటు చేస్తే అది లభించడానికి అవకాశం ఉంటుంది. అది దయతో అంగీకరించి క్లాజులో సవరణ తీసుకురావాలని మనవి చేస్తున్నాను. అట్లాగే క్లాజు 2, సబ్ క్లాజు 2లో ఎరన్‌డు లీవు క్రింద ఇచ్చినది ఏమిటంటే ఎరన్‌డు లీవు 15 రోజులు ఒకేసారి ఇస్తారు. ఐదు కంటే తక్కువ వాడుకోకూడదు. 1, 2, 3, అవసరమైతే వాడుకోకూడదు. దీంట్లో కూడా మార్పు తీసుకురావలసిన అవసరమున్నది. దానిని మార్చాలి. 1, 2, 3 రోజులు కూడా పెట్టుకోడానికి అవకాశాన్ని కలుగజేయాలి. క్లాజు 30 లో సబ్ క్లాజు 5లో నేను ఒక ఎమెండుమెంటు

ఇస్తాను. అది కాజువల్ లీవు 12 రోజులది. దాంట్లో అంతా బాగానే ఉంది గాని ఆన్ రీజనబుల్ గ్రవుండు అనేది చేర్చారు. దానిని తీసివేయాలి. మా తండ్రి చాల ప్రమాద పరిస్థితిలో ఉన్నాడు దానికి నాకు లీవు కావాలి అని ఎవరైనా అడిగితే నువ్వే ఎందుకు మీ తమ్ముడు వెళ్లవచ్చు కదా అని అది రీజనబుల్ గ్రవుండు కాదు అని అనవచ్చు. కాబట్టి ఆ పదాన్ని తొలగించాలి. అది ప్రస్తుత చట్టములో ఉన్నది దానినే తీసుకు వచ్చి పెట్టారు మార్పులు చేశాము అంటున్నారు. మార్పు ఎక్కడ ఉన్నది? చట్టములో లేనటువంటిది ఒకటి కొత్తగా ఇంటర్డ్యూస్ చేసి ఒకటి పెట్టారు. అది ఏమిటంటే—ఫ్యామిలీ

7-30 p.m.

ప్లానింగు ఆపరేషన్ వ్యాకమీ కార్మికుడు చేయించుకోవాలంటే కనీసం రెండు సంవత్సరాల సర్వీసు ఉంటేనే 6 రోజులు లీవు యిస్తామని క్లాజులో పెట్టారు. ఈ విధంగా 6 రోజులు అని యీ క్లాజులో చెప్పడం సబబు కాదు కనీసం 12 రోజులు లీవుగా దానిని క్లాజులో మార్చాలని కోరుతున్నాను అంతేకాకుండా యీ ఫామిలీ ప్లానింగ్ ఆపరేషన్ చేయించుకోవడానికి యీ రెండు సంవత్సరాల సమయం నిబంధన పెట్టకుండా దానిని డిలీట్ చేయాలని కోరుతున్నాను తరువాత ప్రపంచ దినముగా కార్మికులు మే 1వ తేదీన జరుపుకుంటారు. ఈ ఆంధ్రప్రదేశ్‌లో అన్నింటినీ తెలుగుపదము తీసుకొని పథకాలు మొదలు పెడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ పత్రిక అని, తెలుగు వెలుగు అంటూ కొత్తకొత్త మార్పులు చేస్తున్నారు. అట్లాగే యీ మే డేను కూడా తెలుగులో మార్పుచేసి శ్రామిక దినముగానో, విశ్వకర్మ దినముగానో లేక యింకా ఏదైనా తెలుగు పదము పెట్టి యీ మేడే అనే పదమును మార్పుచేస్తూ పిలవాలని కోరుతున్నాను.

(బెల్)

క్లాజ్ 84లో ఎంప్లాయీస్ కోసము యీ బిల్లులో ఒక కాజు పెట్టారు. అది ఇన్సూరెన్సు నేవి గ్రూప్ స్కీము, కాని ఇందులో చివరన ఏమి అన్నారంటే and recover the same from the wages payable to the employee. అనేటటువంటిది పెట్టారు అంటే ఏదైనా ఒక స్కీము క్రింద కొంత మొత్తం యీ కార్మికులకు మెంబరుగా ఉండి పెట్టుబడిపెట్టాలంటున్నారు అదే భావము యీ క్లాజు ప్రకారంగా వస్తున్నది. ఎంప్లాయీస్‌నుంచి డబ్బు తీసుకోవడమే కాకుండా ఎంప్లాయర్ క్రింద కూడా పెట్టుబడి పెట్టే విధంగా ఏదైనా స్కీమును నడపడం అవసరమని మనవిచేస్తున్నాను. కాబట్టి యీ 84వ క్లాజును డిలీట్ చేస్తే సరిపోతుందని ఎంప్లాయీ అనేవాడు డబ్బు కట్టడం అసాధ్యం అవుతుందని మనవి చేస్తున్నాను. అదేవిధంగా క్లాజు 47లో ఎంప్లాయీస్ గ్రాట్యుయిటీ పొందాలంటే 5 సంవత్సరాల సర్వీసు ఉండాలనేది ఒక నిబంధన ఉంది. ఇది యిదివరకు లేని నిబంధన కొత్తగా పెట్టారు. దీనిలో సర్వీసు కాంపెన్‌సేషన్ విషయం ఉంది. ఇక్కడ కాంపెన్‌సేషన్ అనే పదము రాగానే ఏ మేనేజిమెంటువారు అయినా లీగల్‌గా గాని యితర విధాలుగా ఎక్స్‌పర్టు మైండ్‌తో ఉంటారు. దానివల్ల

లీగల్‌గా లిటిగేషన్స్ పెరుగుతాయి. ఈ సర్వీసు కాంపెన్సేషన్ సెక్షన్ యీ రిట్రెంచ్‌మెంటు కాంపెన్సేషన్ సెక్షన్ కూడా మేనేజిమెంటువారు ఎగవెట్టే ప్రమాదం ఉంది. అలా కాకుండా బిల్లులో చూడాలి కాని పక్షంలో ఎంప్లాయీస్, ఎంప్లాయర్స్ అన్యోన్యంగా తిరిగే పరిస్థితి ఉండదు. అట్లాగే గ్రాట్యుయిటీ 5 సంవత్సరాల కాలం తక్కువ సర్వీసు ఉంటే యివ్వనిగాని ఏ విధంగాం గాని ఎగ్రిమెంటు ఎంప్లాయర్ చేసుకుంటే అది చెల్లదనేది ఉంది. గ్రాట్యుయిటీ ఒక సంవత్సరం అయినా, రెండు సంవత్సరాలు అయినా సర్వీసు ఉంటే ఇవ్వాలనే కోర్టు డెసిషన్ తరువాత ఇది చేసారు. కాబట్టి యీ గ్రాట్యుయిటీ ఇచ్చే క్లాజు విషయంలో ప్రభుత్వం పునఃపరిశీలన చేయాలని కోరుతున్నాను. అలా కాని పక్షంలో సెంట్రల్ గ్రాట్యుయిటీ యొక్క క్రింద యీ బిల్లులోని నిబంధనలు చెల్లకపోతే కార్మికులకు చాలా క్లిష్టపరిస్థితి వస్తుందని కూడా మన చేస్తున్నాను. కాబట్టి యీ బిల్లులో కాంపెన్సేషన్ అనే పదము వాడారో దానిని వాడకుండా అదనంగా అనే పదమును పెట్టాలని కోరుతున్నాను. ఈ 49 వ క్లాజు క్రింద మనము ఏ యొక్క ఓనర్‌షిప్ అనే పదము క్రింద షాప్స్, హోటల్స్, సినిమా హాల్స్ వారు ఏమైనా ట్రాన్సాక్షన్ ఇతరులతో చేసినపుడు వారి ఆస్తులను ట్రాన్స్‌ఫర్ చేసినపుడు యీ మేనేజిమెంట వారు పేర్లు మార్చి ట్రాన్స్‌ఫర్ చేస్తూ బినామీ ట్రాన్సాక్షన్స్ జరుపుతున్నారు. కాబట్టి ఎవరైనా సినిమాహాల్స్ అమ్మినపుడు గాని, ఫ్యాక్టరీలు అమ్మినప్పుడు గాని, షాప్స్ అమ్మినపుడు గాని అందులో ఉండే సామానులతోపాటు వర్కర్స్‌ను కూడా పనిలోనికి తీసుకోవాలనే నిబంధన పెట్టాలి. ఆ విధంగా యీ బిల్లులో ఒక ప్రొవిజన్ పెట్టాలని కోరుతున్నాను. నా యీ సలహాలన్నీ కూడా మంత్రిగారు ఏ ఇబ్బందీ లేకుండా అమలు జరపవచ్చును. తరువాత ఇక వుమెన్ మరియు చిల్డ్రన్ అని యంగ్ పెర్సన్సును కూడా ఎంప్లాయిమెంటు క్రింద చూపించినారు. అది బాగానే ఉంది. క్లాజు 21 లో ఏమి అన్నారంటే 21. No young person shall be required or allowed to work in any establishment before 6-00 a m. and after 7-00 p m. ఈ విధంగా యంగ్ పెర్సన్స్ అని అన్నారు. అంటే 14, 15, 18 సంవత్సరాల లోపల వాళ్ళని అనుకోవచ్చును. వారు ఉదయం నుంచి సాయంత్రం 7 గంటల వరకూ పనిచేయవలసిన విధంగా బిల్లులో ఉంది. అట్లాగే మన ఆడపడుచులకోసము ఒకటి పెట్టారు. క్లాజు 23 లో ఏమి అన్నారంటే 23 No woman employee shall be required or allowed to work in any establishment before 6-00 a m. and after 8-30 p m. ఆడపడుచులు 8-30 గంటలవరకూ పనిచేయాలనే నిబంధన ఇందులో విధిస్తున్నారు. అట్లా కాకుండా ఆడపడుచులు 6 గంటలవరకే పనిచేయడానికి వీలుగా ఈ బిల్లులో మార్పులు తీసుకురావాలని కోరుతున్నాను. ఇక మెటర్నిటీ లీవు విషయం ఉంది.

(ఇంటరప్షన్స్)

నేను చెప్పిన సలహాలు మంత్రిగారు తీసుకుంటే యీ సభకు గౌరవం వస్తుంది. 7-20 p.m. మంత్రిగారి గౌరవప్రతిష్టలు యింకా పెరుగుతాయని యీ సలహాలు యిస్తున్నాను. అధ్యక్షా, నేను మనవిచేసేది ఏమిటంటే మెటర్నిటీ లీవ్—క్లాజు 24 క్రింద ఒక సజెషన్ చేస్తున్నాను. దీంట్లో రూలు 10 క్రింద ప్రజెంటు ఏక్టు క్రింద ఇప్పుడున్నదానిని మనం అందులో ప్రతిపాదించాము. మూడు నెలలకు సంబంధించినటువంటి ఏవరేజ్ డెలీ వేజెస్, మెటర్నిటీ లీవు పీరియడ్ క్రింద ఇవ్వాలని ప్రజెంటు ఏక్టులో ఉంది. అట్లా కాదు. లీవు ఇస్తున్నారు, బాగానే వుంది. డెలివరీకి ముందు ఆరు వారాలు, డెలివరీ తరువాత ఆరు వారాలు మొత్తం మూడు నెలలు లీవు అనేది తమరు వర్కింగ్ ఉమెన్స్‌కు ఇస్తున్నారు. "Every woman who has been for a period of not less than six months preceding the date of her delivery in continuous employment..." అనే పదాలు రాశారు. అంటే అది ఎగ్జిస్టింగ్ రూలు ఏది అయితే ఉందో దాని క్రింద వచ్చే వేతనం మాత్రమే వస్తుంది. అట్లా కాకుండా ఖచ్చితంగా మూడు మాసాల లీవు మీరు ఏక్టెప్టు చేస్తూ, ఏక్టును ప్రవేశపెట్టారు. ఆ మూడు మాసాలు, ఖచ్చితంగా నెలకు ఎంత వస్తుందో దానిలో ఏమీ కటింగ్స్ లేకుండా, లీవు కాకుండా వర్కింగ్ డేస్ కౌంటు చేయకుండా మూడు మాసాల జీతాన్ని మాటర్నిటీ లీవు ఉన్నవారికి ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. చిన్న చిన్న మార్పులతో మీరు బిల్లును ప్రవేశపెడితే అందరిని కూడా ఆనందింపచేసినవారు అవుతారు. మా పార్టీ తరపున (బిజెపి) పూర్తిగా సమర్థిస్తున్నాను. కాని ఈ మార్పులు అంగీకరిస్తారని, మినిమమ్ వేజెస్‌ను తప్పకుండా ఇన్‌క్లూడ్ చేయడానికి పూర్తిగా ఒప్పుకుంటారని విశ్వాసంతో నేను ముగిస్తున్నాను. సమయము ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

డా॥ ఎస్. చంద్రమౌళి:— అధ్యక్షా, షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్సుకు సంబంధించినటువంటి ఈ బిల్లును కార్మికశాఖామంత్రిగారు ప్రవేశపెట్టారు. నేను పూర్తిగా సమర్థిస్తున్నాను. వారిని కూడా అభినందిస్తున్నాను. ఇది ఈ రోజు సమాజంలో ఉన్న పరిస్థితులను గమనిస్తే, షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్సుకు సంబంధించిన బిల్లు ఎందుకు తీసుకురావలసివచ్చిందో మనకు అర్థమవుతుంది. షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్సు యొక్క గుమాస్తాల యొక్క పరిస్థితులు యాజమాన్యం యొక్క దయాదాక్షిణ్యాలపై ఆధారపడిఉన్నాయి. వారికి తెలియకుండా బయటికి పోవడానికి వీలులేదు. ఒకవేళ పోయినా, వారి జేబులను తడిమి దొంగతనం చేస్తున్నారో ఏమోనని చూడడం జరుగుతున్నది. అయినా వారి అభిమానాన్ని చంపుకుని పనిచేస్తున్నారు. అంతేకాకుండా, వారికి టైమ్ నిబంధన అంటూ ఏమీలేదు. ఉదయం నుంచి రాత్రిదాకా షాపు యజమానులు వెళ్ళేంత వరకూ పనిచేయవలసి ఉంటుంది. అంత కష్టపడి పనిచేసినప్పటికీ కూడా యజమాన్యాన్ని సంతృప్తిపరచలేని పరిస్థితుల్లో ఉన్నారు. మా ప్రాంతంలో చిన్న చిన్న షాప్స్ చాలా వున్నాయి. బీడీ పరిశ్రమలు, సాంబ్రాణి కడ్డీలు తయారుచేసే పరిశ్రమలు, అగ్గిపెట్టెలు తయారుచేసే పరిశ్రమలు, రంగులు వేసే కార్మికులు గాని

జీడిపప్పు పరిశ్రమలుకాని ఇందులో పనిచేసే కార్మికులందరికీ షాప్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంటు ఏక్టు వల్ల చాలా ఉపయోగం కలుగుతుందని నేను మనవి చేస్తున్నాను. ముఖ్యంగా ఈరోజున వీరి పరిస్థితులు గమనిస్తే, ఏ పరిశ్రమల్లో పనిచేస్తున్నారో అక్కడ వారికి తగిన ఆరోగ్య పరిస్థితులు కన్పించవు. అక్కడ వెంటిలేషన్ సరిగా ఉండదు. ఆరోగ్యం దెబ్బ తినడానికి అవకాశం ఉంటుంది సాంబ్రాణి కడ్డీలు తయారుచేసే చోట సరయిన వెంటిలేషన్ ఉండదు. కెమికల్స్ పీల్చి కార్మికులు అనారోగ్యానికి గురిఅవుతున్నారు. ఆ విధంగా వారి ఆరోగ్యం దెబ్బ తినే పరిస్థితుల్లో యాజమాన్యంవారు పట్టించుకోకుండా ఉన్నారు. ఇలాంటి పరిస్థితులలో కార్మికుల సంక్షేమాన్ని, కార్మికుల శ్రేయస్సు కొరకు ఈ బిల్లును తీసుకురావడం ఎంతయినా హర్షణీయమని ప్రశంసించవలసిన అవసరం ఉంది. ఈరోజున వారికి హెల్త్ ఇన్‌స్యూరెన్సు కూడా ఏర్పాటు చేయవలసిన అవసరము ఉంది. కొంతమంది మిత్రులు ప్రతిపక్షంవారు మినిమమ్ వేజెస్ ఏక్టులో పొందు పరచలేదని చెప్పడము జరిగింది. ఇది షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్సుకు సంబంధించిన విషయం. మినిమమ్ వేజెస్ వేరే విషయం. దానికి వేరే ఏక్టు ఉంది దాన్ని కూడా తప్పించుకోడానికి అవకాశం లేదు. గుమాస్తాలు ఏ పరిశ్రమలో, షాపులో, ఎస్టాబ్లిష్‌మెంటులో పనిచేస్తున్నారో ఆ యజమానులకు ఉన్న సత్సంబంధాలను మెరుగుపరచడానికి ఏర్పాటు చేసినటువంటి బిల్లు ఇది అని మనవి చేస్తున్నాను. మినిమమ్ వేజెస్ యజమానులు ఇస్తున్నారా లేదా అని చూడడానికి తగిన అధికారులు ఉన్నారు. తగిన చర్యలు తీసుకోవడానికి అవకాశము ఉంది. ఇది పొందుపరచలేదనీ, దీన్ని సమర్ధించడానికి వీలు లేదని అనుకోవడానికి వీలు లేదు. అలాగే, 240 రోజులు పనిచేసిన వారికి బిల్లులో గమనిస్తే 8 రోజుల ఎన్‌క్యాష్‌మెంటు ఆఫ్ లీవ్ కూడా అవకాశం కల్పించడం నిజంగా చాలా సంతోషకరదాయకమైన విషయం. మామూలుగా ఇతర ఆఫీసుల్లో పొద్దుటినుంచి పని చేయకపోయినా ఓవర్ టైమ్ తీసుకునే పరిస్థితులు కనిపిస్తాయి. కాని, ఇక్కడ ఏక్చ్యువల్‌గా అవసరమైనప్పుడు, లెక్కలు చేయడానికి గాని, ఇన్‌కంటాక్సు లెక్కలు సబ్‌మిట్ చేసేటప్పుడు కాని వారు 14 గంటలు పనిచేయవలసి ఉంటుంది. అటువంటి పరిస్థితుల్లో ఓవర్ టైమ్ ఎలవెన్సు ఇవ్వడం చాలా సమంజసం అయిన విషయమని మనవిచేస్తున్నాను. ఈ బిల్లులో కొందరిని మినహాయించారు. హోటల్స్‌ను సెక్షన్ 4, 11 నుంచి మినహాయించారు. నేను సంతోషిస్తున్నాను. నిజంగా శుభసూచకమైన విషయం. అంతేకాకుండా, దీనిలో రెస్టారెంట్స్, హోటల్స్‌ను కూడా మినహాయించారు. ఎందుకు మినహాయించారు? నాకు అర్ధం కావడంలేదు. వారు ఎంతో లాభాలు గడిస్తున్నారు. ఇన్‌కమ్ వస్తుంది, అటువంటి వాటిని ఎందుకు మినహాయించారు. రిజిస్ట్రేషన్ చేయకుండా మినహాయించారు. ఈ రోజున చేనేత పారిశ్రామికులు చిన్న చిన్న పెద్ద మగ్గాల గుడిసెలు, రూమ్‌లుగా ఏర్పాటు చేసుకుని కార్మికులకు ఉపాధి కల్పిస్తున్నారు. వారిని హాండ్లూమ్ షెడ్ ఓనర్స్ అంటారు. వారు తప్పనిసరిగా రిజిష్టరు చేసుకోవాలని కార్మిక శాఖ వారు కూడా ఇబ్బంది

పెడుతున్నారు వాటిని కూడా మినహాయించవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఎందుకంటే, అవి పెద్ద పెద్ద లాభాలు గడించే సంస్థలు కావు. ఉపాధి కల్పించే సంస్థలు అటువంటి సంస్థలను పోషించాలి. వారికి ఎంకరేజ్ చేయాలి. ఈ బిల్లు నుంచి వాటికి కూడా ఎగ్జంప్షన్ ఇవ్వవలసిన అవసరం ఉందని మనవి చేస్తూ అంటూ దీన్ని సక్రమంగా ఏర్పాటు చేసి ఒక ఎన్‌ఫోర్స్‌మెంటు డైరెక్టరేట్‌ను ఏర్పాటు చేయడం అవసరమని తెలుపుతున్నాను 75 వ క్లాజులో ఒక వేళ ఏ ఆఫీసర్ అయినా దురుద్దేశ్యంతో ఎవరిని అయినా హెరాస్ చేయాలంటే చేయవచ్చు. కాని చట్టప్రకారంగా తప్పించుకోవడానికి అవకాశం కల్పించారు ఇక్కడ. 75. No suit, prosecution or other legal proceeding shall lie against any person for anything which is in good faith done or intended to be done under this Act దానిని మరుగున ఆట్లాంటి గుమాస్తాలను యజమానులు హెరాస్ చేయటానికి అవకాశాలు కూడా ఉన్నాయి. అటువంటి ఉద్యోగస్తులను కాపాడడానికి యజమానును కనిపెట్టి తగిన చర్యలు తీసుకోవడానికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఉండాలి. ఈ క్లాజు 75 డెలీట్ చేయవలసిన అవసరం ఉందని తెలియజేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

7-30 p.m. శ్రీ పి. జనార్ధనరెడ్డి :— అధ్యక్షా, షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ బిల్లు ద్వారా ఈ సంస్థల ఉద్యోగులకు ఎన్నో సౌకర్యాలు కల్గిస్తామనుకున్నారు. కాని కొత్త సీసాలో పాత సారా పోసినట్లు వుంది. మంత్రిగారు కొత్త బిల్లును తీసుకు రావడంకన్న పాత చట్టాన్ని సవరిస్తే బాగుండేదేమో. హైదరాబాదు నగరంలో ఎన్నో షాపులు, హోటల్సు, పెట్రోలు బంకులు ఉన్నాయి. అవి చట్టాన్ని అమలు చేస్తున్నాయా లేదా అని చూడడానికి తగిన సిబ్బంది లేదు ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత సిబ్బందిని తీసివేసిన సంగతిని కూడా బడ్జెటు సందర్భంలో చెప్పి ఉన్నాము కాని ఇప్పటివరకు చర్య తీసుకొనలేదు. హోటల్సులో షాప్స్‌లో 85 రోజులు సర్వీసు చేసిన తరువాత ఆ కార్మికులను తీసివేస్తారు కన్‌ఫర్మేషన్ యివ్వడం లేదు. ఈ కార్మికులకు 240 రోజులు సర్వీసు ఎక్కడనుంచి వస్తుంది ? వారికి లీవ్ ఎక్కడనుంచి వస్తుంది ? కార్మికులు 80 రోజులు పని చేసిన తరువాత వారం రోజులు టెర్మినేట్ చేసి మరల ఉద్యోగంలోకి తీసుకోవడం జరుగుతోంది. ఒకసారి పనిచేసిన తరువాత ఆ కార్మికుల స్థానములో వేరేవారు వచ్చి పని చేస్తున్నప్పుడు వర్క్ లోడ్ వున్నప్పుడు పాతవారిని ఎందుకు కన్‌ఫర్మ్ చేయకూడదు? దాని విషయం ఈ బిల్లులో ఏమీ సూచించలేదు హైదరాబాదులో కొన్ని స్థలాల్లో 14 సంవత్సరాలలోపు పిల్లలు పనిచేస్తూ వుంటారు. పెట్రోలు బంక్స్‌లో, హోటల్స్‌లో, షాప్స్‌లో 14 సంవత్సరాలలోపు పిల్లలు పని చేస్తూ వుంటారు వారి సంసారాన్ని పోషించుకొనే మార్గము లేక చిన్న పిల్లలు పని చేయవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. కాని దీనికి 14 సంవత్సరాలలోపు పిల్లలు పని చేయకూడదన్నారు. ఇది అమలులోకి వచ్చిన తరువాత ఆ పిల్లల కుటుంబ సభ్యులను ఎవరు పోషిస్తారు ? తెలుగు ఆడపడుచులు ఉదయం 6 గంటల నుంచి రాత్రి

8 గంటల మధ్య పనిచేసే అవకాశం కల్పించారు. స్త్రీలు రాత్రి 8 గంటల తరువాత పనిచేయకుండా చూడాలి 240 రోజులు పనిచేస్తే 15 రోజుల లీవ్ అని చెప్పారు. ఫ్యాక్టరీ యాక్టుక్రింద 11 రోజులకు ఒక రోజు చొప్పున 240 రోజులకు 24 రోజులిచ్చే అవకాశం కలుగచేయాలి కార్మికుల వైద్య సౌకర్యాల గురించి ఏమీ సూచించలేదు. పారిశ్రామిక కార్మికులకు ఇ.ఎస్.ఐ. సౌకర్యము వున్నట్లుగా షాపు కార్మికులకు కూడ వైద్య సౌకర్యాలను కల్పించాలని మనవిచేస్తున్నాను. గర్భిణీ స్త్రీలకు డెలివరీకి 3 నెలలు ముందు, తరువాత 3 నెలలు మెటర్నిటీ లీవ్ యిచ్చారు. ఏవిధమైన పే కూడా యివ్వాలని ప్రతిపాదించారు. అట్లా కాకుండా వారికి సరిగా 3 నెల కు ఏ జీతం నిర్ణయించబడుతుందో ఆ జీతమివ్వాలని మనవిచేస్తున్నాను. కొన్ని అధికారాలు కోర్టునుంచి తీసి అధికారులకిచ్చారు. కార్మికుల పక్షాన పనిచేసే వారిపైన పగ సాధించాలనే ఉద్దేశ్యంతో రాజకీయ నాయకుల ఇన్‌ఫ్లూయన్స్‌కి లోనుకాకుండా చూడాలని మనవిచేస్తున్నాను 10 మంది కార్మికులకంటె ఎక్కువ పనిచేసే చోట బోనస్ లభిస్తుంది అని బిలులో వుంది. లాభాలు వస్తున్నప్పుడు కార్మికులకు ఒకనెల జీతము ఎక్స్‌గ్రేషియా యిప్పించడానికి ప్రయత్నం చేయాలి. కొన్ని దుకాణాలు 20 సంవత్సరాలున్న తరువాత నష్టం వచ్చినపుడు మూసివేస్తే కార్మికులకు గ్రాట్యుయిటీ దొరకక యిబ్బంది పడుతున్నారు. ఒక నెల జీతము బ్యాంకులో గాని, పోస్టు ఆఫీసులోగాని డిపాజిట్ చేస్తే షాపు క్లోజ్ అయినప్పటికి గ్రాట్యుయిటీ క్రింద దొరికే పద్ధతిలో బిల్లులో తగిన మార్పులు చేస్తే బాగుంటుంది. జుడీషియల్ పవర్స్ అధికారులకు యిచ్చినంతమాత్రాన పెద్ద మార్పు వచ్చినట్లు కాదు. షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ కార్మికులకు తగినసదుపాయాలను కలుగచేస్తే ప్రభుత్వాన్ని అభినందించగలమని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :—అధ్యక్షా, దుకాణాలు, ఇతర సంస్థలు అనే నూతన బిల్లు మీద గౌరవసభ్యులు అనేక సూచనలిచ్చారు. అందుకు వారికి అభినందనలు తెలియచేస్తున్నాను గౌరవసభ్యులు నరేంద్రగారు, సుబ్బారెడ్డిగారు, మహమ్మద్ జానిగారు, జనార్ధనరెడ్డిగారు, చంద్రమౌళిగారు, చంద్రశేఖర్‌గారు చర్చలో పాల్గొన్నారు. కార్మికుల ప్రయోజనాలను మరింత మెరుగుపరచేవిధంగా సమగ్రముగా పరిశీలించి ఈ నూతన బిల్లును ప్రవేశపెట్టాము. చట్టములో మౌలికమైన ఎన్ని మార్పులు తీసుకవచ్చినప్పటికీ కార్యరూపములో అమలులోకి వచ్చేటప్పటికి సిబ్బంది కొరత వుంటుందని, అధికారులు నిర్మాణాత్మకముగా అమలు చేయడంలో అలక్ష్యము చేయడం జరుగుతోందని గౌరవసభ్యులు అన్నారు. ఈ సంవత్సరం 76 మంది అసిస్టెంటు లేబరు ఆఫీసర్లను, ఇద్దరు లేబరు ఆఫీసర్లను, ఇద్దరు జాయింటు లేబరు కమీషనర్లను ఏర్పాటుచేశాము దుకాణాలు, సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగిని యజమాని తొలగించినపుడు లేబరు కోర్టులో ఆలస్యం జరిగే పరిస్థితి ఇప్పటివరకు వుంది. అందుకు భిన్నంగానే నేడు ఎవరినైనా ఉద్యోగిని యాజమాన్యం తొలగించినప్పుడు, జనార్ధన రెడ్డి గారు తెలియజేసారు. 35 రోజులు నిండకముందే వారిని 7-40 p.m.

తొలగించడం, సర్వీసు రిజిస్ట్రేషన్‌గా సీనియారిటీ మెయిన్‌టెయిన్ చేయక పోవడం మళ్లా అదే ఉద్యోగికి క్రొత్త అప్పాయింట్‌మెంట్ లెటర్ ఇవ్వడం జరుగుతోందని చెప్పారు. అది అక్కడక్కడ జరుగుతున్నట్లుగా ప్రభుత్వం దృష్టిలోకి రావడం జరిగింది కాబట్టి ఇప్పుడు సెక్షన్స్ 47, 49 లలో ఖచ్చితముగా పకడ్‌బందీగా పెట్టడంవల్ల ఏ యజమాని కూడా ఏ ఉద్యోగస్థుని కూడా తన ఇష్టానుసారముగా తొలగించడానికి వీలులేకుండా చేయడం జరిగినదని గౌరవనీయ అధ్యక్షులద్వారా గౌరవనీయ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను. ఏ విధంగా అంటే ఏ ఉద్యోగిని అయినా ఏ యజమాని అయినా తొలగించడానికి వీలు లేకుండా లేబర్ ఆఫీసర్‌కు అపారమైన అధికారాలు సెక్షన్స్, 47, 49ల ద్వారా పకడ్‌బందీగా సవరించడంవల్ల అధికారాలు సంక్రమించుకోవడం జరిగింది. వారిని ఎప్పుడయినా తొలగించినప్పుడు 6 నెలల జీతం డిపాజిట్‌గా యజమాని చెల్లించవలసిన అవసరం ఉంది. ఒకవేళ రెండు నెలల తరువాత కేసు విచారణలో ఉన్న పరిస్థితులలో 75 శాతం వేతనం చెల్లించవలసిన అవసరం ఉంటుంది. ఒకవేళ యాజమాన్యం ఈ ఉన్నటువంటి వివాదంలోపల కార్మిక అధికారుల సమక్షములో తేలనటువంటి పరిస్థితిలో ఒక సంవత్సరం పూర్తి వేతనం కార్మికులకు ఈ చట్టం సవరించడం వల్ల అదనముగా లభ్యం కావడం జరుగుతుంది. దానిలో ఒకవేళ యాజమానులు లేబర్ డిపార్టుమెంటు ఇచ్చిన తీర్పులను కాని విచారణల వల్ల ఇచ్చిన ఆదేశాలను వేజస్‌గా అమలు పరచకుండా హైకోర్టుకు గాని, సుప్రీం కోర్టుకి గాని వెళ్లినప్పుడు వారు కేసు విచారణ జరిపినటువంటి సమయములో పూర్తి వేతనం విధిగా, తప్పనిసరిగా ఎన్ని సంవత్సరాలయినా యాజమాన్యం ఈ విచారణ కొనసాగినన్ని సంవత్సరాలలో తప్పనిసరిగా పూర్తి వేతనం, 100 శాతం వేజెస్ చెల్లించడానికి సవరణలు తీసుకురావడం జరిగింది. ఇంకా ఇప్పుడు గౌరవ సభ్యులు నరేంద్రగారు తెలియజేశారు. అనేక సవరణలు వారు చేశారు. అది ఏమైనా ఈ రోజు మహిళా కార్మికుల విషయం తెలియజేశారు. దీని విషయములో గౌరవ సభ్యులు ఆలోచించవలసిన అంశం ఉంది. మహిళా కార్మిక సోదరీమణుల విషయం గతంలో 1966 లో ఉన్నటువంటి చట్టములో తెలియజేయని పరిస్థితి ఉంది ఇప్పుడు ఈ చట్టంలో, మహిళా రెస్టారెంట్‌లలో పనిచేసేవారు, హోటల్స్ గిల్స్ రాత్రి 12 ఒంటి గంటల వరకు ఉండే పరిస్థితి ఉండేది కాకపోతే ఒక ప్రత్యేకమైన సవరణవల్ల ఈ నాడు ప్రభుత్వ పరంగా ప్రవేశ పెట్టడం జరిగింది. అది ఏమిటంటే ఇప్పుడు 6 గంటలనుంచి 8-30 వరకు మహిళా సోదరీమణి కార్మికులకు సవరణలు చట్టములో పెట్టడం వల్ల ఏమి మేలు కల్పించారని అడిగారు. ఈ రోజు ఒక విషయం ఆలోచించాలి. ఈ రోజు మనము షాప్స్ ఆక్టు ప్రకారంగా 8-30 గంటల వరకు దుకాణాలు కాని వాణిజ్య సంస్థలు కాని పెట్రోలు పంపులు కాని ఉంచుకొనేటువంటి అవకాశం చట్టపరంగా నిర్ణయింపచేయడం జరిగింది. మరి ఏ మాత్రం 8-30 గంటల లోపల ప్రధానంగా మహిళా సోదరీమణుల విషయం పరిశీలించినట్లయితే ఏ ఉపాధి రంగములో ఉపాధికల్పన అవకాశాలు వారికి కలుగుతున్నాయో

తరంగాలలో ప్రధానము 8–30 లోపల చట్టపరంగా అవకాశం కల్పించినప్పుడు ఇందులో మనం రెస్ట్రిక్షన్ కాని, నిబంధనలు కాని చట్టపరంగా పెట్టినప్పుడు సోదరీమణులు ఉపాధి అవకాశం కోల్పోయే ప్రమాదం ఉంటుంది. కాబట్టి మరి చట్టపరంగా అవకాశం ఇచ్చిన సమయంలోనే వారికి అవకాశం కల్పించడం జరిగింది. దీనిలో వేరే విధంగా ప్రభుత్వం ఉద్దేశం కూడకున్నది కాదని గౌరవనీయ అధ్యక్షుల ద్వారా గౌరవనీయ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను. శెలవుల విషయం తెలియజేశారు. ఇప్పటికి జాతీయ శెలవులు పదు రోజులు ఉన్నాయి, మనము దానికి రెండు రోజులు అదనముగా చీఫ్ ఇన్‌స్పెక్టర్ గారి ద్వారా పదు నుంచి దానిని తొమ్మిదికి పెంచడం జరిగింది. ఈ నూతన చట్టములో సవరణ వల్ల అదనముగా రావడం జరిగింది. అదే విధంగా వైద్య సదుపాయాల విషయములో తెలియజేశారు, ఇప్పుడు ఇ. ఎస్. ఐ అక్టు పరిధిలో ఉన్న ఏరియాస్‌లో ప్రభుత్వ పరంగా, లేబర్ డిపార్ట్‌మెంట్ పరంగా నోటిఫై చేయడం జరిగింది. ఆ ప్రాంతాలలో నోటిఫై చేసిన ఇ. ఎస్. ఐ చట్ట పరిధిలోని ప్రాంతాలలో ఉన్న సంస్థలు సుమారుగా ఇప్పటికి 554. ఈ ప్రాంతాలకు దుకాణాల చట్టాన్ని విస్తరింప చేయడం జరిగింది. అక్కడ కొన్ని ప్రాంతాలలో 5 వేల పైన ఉన్నటువంటి కార్మికులు వాణిజ్య మండలులలో పనిచేసే పరిస్థితులు ఉన్నప్పుడు విధిగా వారిని ఇ. ఎస్. ఐ చట్టం పరిధిలోకి తీసుకురావడం జరిగింది. ప్రసూతికి సంబంధించిన విషయాలు తెలియజేసారు. ఇప్పుడు మూడు నెలలు అని గౌరవ సభ్యులు జనార్ధనరెడ్డిగారు తెలియజేసారు. కేవలం చట్టములో మూడు నెలలు మాత్రం సూచించడం జరిగింది అన్నారు. అది కాదు ప్రసూతికి 6 వారాల ముందు కాని అట్లాగే 6 వారాల తరువాత కూడా మహిళా సోదరీమణులకు లీవ్ విత్ వేజెస్ కల్పించడం జరిగింది. అదే ఒకటిన్నర ప్లస్ ఒకటిన్నర మూడు నెలలు. దీని విషయములో ఏమాత్రం సవరణ చేయవలసిన అవసరం లేదని ప్రభుత్వం భావించడం జరిగిందని గౌరవనీయ అధ్యక్షుల ద్వారా గౌరవనీయ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను. అదే విధంగా 240 రోజుల విషయములో వారు తెలియజేసారు. దానిలో మనము స్పష్టముగా తెలుసుకోవలసిన అవసరం ఉంది. సంవత్సరానికి 365 రోజులు ఉన్నప్పుడు 240 రోజుల పని చేసినా ఇంకా శెలవు అధికంగా కాబట్టడం, ఆశించడం సమంజసమైన విషయం కాదు. అన్ని వర్గాలు వాణిజ్య సంస్థలు, వ్యాపారస్తుల నుంచి, ఉద్యోగస్థుల నుంచి సమన్వయంగా రాబట్టిన అభిప్రాయం ప్రభుత్వం చట్టపరంగా అమలు జరుపుతుందని తెలియజేస్తున్నాను. ఇంకా దీనిలో నరేంద్రగారు ఒక సూచన చేశారు. 240 రోజులు స్థానే ఉన్న పరిస్థితిని వారు ఒక వేళ 15 రోజులు శెలవుల విషయం కాకుండా కుటుంబనియంత్రణ పాటించిన వారికి, రెండు సంవత్సరాల సర్వీసు ఉన్న వారికే కాకుండా 6 నెలల సర్వీసు ఉన్నటువంటి వారికి కుటుంబ నియంత్రణకు సంబంధించిన 6 రోజుల స్థానే 12 రోజులు కల్పించాలి అన్నారు. ఇది సమంజసమైన సూచన. ఈ రెండు సంవత్సరాలు అనేది, ఆరు నెలలు సర్వీసు ఉన్న వారికి ఆరు రోజులు శెలవు

ప్రకటించడం కోసం ప్రభుత్వపరంగా దీనిని ఉపసంహరించడం జరుగుతుందని గౌరవనీయ అధ్యక్షుల ద్వారా గౌరవనీయ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను. మరి అనేక నిర్ణయాలు, సూచనలు సిబ్బంది విషయములో, మౌలికమైన సమస్యల విషయములో తెలియజేసారు. ఇప్పుడు ఒకటి ఆలోచించాలి. ఈ చట్టం 1966 దుకాణాల చట్టంలో ఉన్న బలహీనతలను, లూప్‌హోల్స్‌ను తొలగించి 1986 దుకాణాల, సంస్థల చట్టాన్ని బిల్లు రూపములో సభలో ప్రవేశ పెట్టడం జరిగింది. కనీస వేతనాలు అనే అంశాన్ని ఈ బిల్లులో ఎక్కడా తెలియజేయలేదని వారు అసంతృప్తి తెలియజేసారు ఇప్పుడు రాష్ట్రములో కేంద్ర ప్రభుత్వపరంగా కనీస వేతన చట్టం అనేది సెపరేట్‌గా ప్రత్యేకమైన చట్టముగా ఉంది. కనీస వేతనాలను సూచించడం కోసం, ప్రతి రెండు సంవత్సరాలకు వేతనాలను సవరించడం కోసం ఉండి వాటి కార్యక్రమం — కనీస వేతనాలను సక్రమంగా నిర్వహించడం జరుగుతోందని అధ్యక్షుల ద్వారా తెలియజేస్తున్నాను

ఇక పని చేస్తున్నటువంటి బాల కార్మికుల విషయం వారు తెలియజేసారు. ఇందులో ఒకటి ఆలోచించాలి ఈనాడు కేవలం రాష్ట్రప్రభుత్వపరంగా ఆలోచించవలసిన అంశం కాదు. ఈనాడు భారతదేశం యొక్క ఆర్థిక, సామాజిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని మనము ఆలోచించాలని గౌరవనీయ సభ్యులకు అధ్యక్షుల వారి ద్వారా తెలియజేస్తున్నాను అందుకే 14 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాల వరకు ఉన్న వారు సులభతరమైన రంగములో పనిచేసే అవకాశం కల్పించాలి కాని అక్కడ ఉన్న బరువులు మోయడం కోసం కాకుండా, మరి టెక్నికాలిటీస్‌లో లోపభూయిష్టమైనటువంటి విధానాలతో ఉన్న పెద్ద పెద్ద యంత్రాల మధ్య పని కల్పించాలి అన్నది ప్రభుత్వ ఉద్దేశం కాదని ఇక్కడ తెలియచేయడం జరుగుతోంది. ఒకాయన వెంకయ్యగారు చెప్పారు. లోడింగ్, అన్‌లోడింగ్ పనులలో యజమానులు తీవ్రమైన దోపిడీ చేస్తున్నారని చెప్పారు. దానిని కూడా చట్టపరంగా లేబర్ డిపార్టుమెంటువారు సూచించడం జరుగుతోంది. వారి సూచించినటువంటి సూచనలను యాజమాన్యాల వారు పాటించవలసిన అవసరం ఉంటుందని నూతనంగా ప్రవేశపెట్టిన బిల్లులో కూడా పొందుపరచడం జరిగింది. ఈ సామాజిక భద్రత కోసం ప్రవేశపెట్టిన సోషల్ సెక్యూరిటీ స్కీమ్‌లో పూర్తిగా యాజమాన్యం వారే ఉద్యోగి నుంచి, కార్మికుల నుంచి షేర్ ఎమౌంట్ తీసుకుంటున్నారు, అది యాజమాన్యమే భరించాలి అని నరేంద్రగారు కోరారు. అది ఏవిధంగాను నెల జీతములో తీసుకోవలసిన అవసరం ఉంటుంది. అది కూడా సుమారుగా, ఉదాహరణకు ఒక సంవత్సరం లోపల అనేకమైన పరిస్థితులలో మరణం సంభవించినప్పుడు సుమారుగా రూ. 5 వేలు అతనికి వర్తింపచేయడం జరుగుతుంది. దానిని క్రమేణా 25, 30 సంవత్సరాలు కంటిన్యూగా అతను కొనసాగినప్పుడు పూర్తిగా రూ. 35 వేలు, రూ. 40 వేల వరకు ఈ సోషల్ సెక్యూరిటీ స్కీము ద్వారా లభించేటందుకు నూతనంగా ప్రవేశ పెట్టిన బిల్లులో అవకాశం కల్పించడానికి దానిని పొందుపరచడం జరిగిందని అధ్యక్షుల వారి ద్వారా తెలియజేస్తున్నాను.

ఈ సూచన ఉద్యోగి కమిట్‌మెంట్ కోసం అతని నెల జీతం నుంచి కొంత ఇస్తే బాగుంటుందని, ఆ రకంగా ఉంటే ఈ స్కీము నా కోసం ఉంది, స్థిరత్వానికి గాను ఉంది. సామాజిక, ఆర్థిక ఇబ్బందులు వచ్చినప్పుడు దీని నుంచి డబ్బుని వాడుకోవచ్చును అని ఉద్యోగికి ఉంటుంది. సోషల్ సెక్యూరిటీ స్కీముని అందుకే పెట్టడం జరిగిందని మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులు అనేక సూచనలు చేశారు. ఏది ఏమైనా మౌలిక సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వ పరంగా అనేక చర్యలు తీసుకోవడం జరుగుతోంది. లేబర్ డిపార్టుమెంటుకి అనేక చట్టాలను అమలు చేసే భారం ఉంది. సిబ్బంది, అధికారుల నిస్వార్థపూరిత విధానంలో, వారికి అధికంగా అపరిమితమైన అధికారాలు ఉన్నందున, వారు అధికార దుర్వినియోగం జరపడం, హెరాస్‌మెంట్‌కి గురి చేయడం జరుగుతోందన్నారు. ఇక్కడ అనేక కార్మిక సంఘాలకు నాయకత్వం వహించిన సభ్యులున్నారు అధికార్లు అటువంటి దుర్వినియోగానికి తలపడితే, యాజమాన్యం తమ ఇష్టానుసారంగా కార్మికులను ఇబ్బంది పెడుతుంటే, సభ్యులు తెలిపినట్లయితే, తగు చర్య తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. నేను ప్రవేశ పెట్టిన దుకాణాల చట్టం నూతన ప్రయత్నాలను ప్రవేశపెట్టడానికి, విప్లవాత్మకమైన మార్పు తేవడానికి వీలుంటుందని భావిస్తున్నాను. మూడు, నాలుగు లక్షల ఉద్యోగులు, కార్మికులు ఉన్నారు. వారికి చట్టపరంగా న్యాయం కలిగే అవకాశాలు, సూచనలు చేసిన గౌరవ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతూ, ఈ బిల్లును ఆమోదించవలసిందిగా కోరుతున్నాను. 8-00 p. m.

శ్రీ అజ్మీరా గోవింద నాయక్:— అధ్యక్షా, కార్మిక శాఖ మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బిల్లులో రిజర్వేషన్ విధానాన్ని అవలంభిస్తారా? ఏజ్ లిమిట్‌కి పరిమితి ఉందా? నాన్ ఎ.సి., ఎ.సి.లో పని చేసే కార్మికుల వేతనాలలో తేడా ఉంది? నరేంద్రగారు చెప్పినట్లు రు 500 నుండి రు. 800 వరకూ కార్మికుల వేతనం పెంచాలి. అదే రకంగా 24 గంటలూ పని చేసే ఎం.ఎల్.ఎ లకు కూడా రు. 500 లే జీతం అనేది ప్రయత్నిస్తారా?

శ్రీ పి. ఇంద్రారెడ్డి:—ఎ.సి., నాన్. ఎ.సి. అనేది సాంకేతిక పద్ధతి.....

శ్రీ ఎ. నరేంద్ర:—అధ్యక్షా, కార్మిక మంత్రిగారు చాలా క్షుణ్ణంగా ఆలోచించి, కొన్ని సూచనలను అంగీకరించినందుకు వారికి ధన్యవాదాలు సభ్యులంతా అతి ముఖ్యమైన బిల్లు అనే భావన వ్యక్తపరిచారు. కొన్ని సవరణలు దీనిలో చాలా అవసరం. చట్టంలో లేనివి తెచ్చి పెడుతున్నారు. అది తొలగిస్తే బాగుంటుంది. ఎగ్జిస్టింగ్ చట్టంలో లేదు. ఆ క్లాజ్ పెట్టడం జరిగింది. క్లాజ్ 47, సబ్ క్లాజ్ 6 ప్రకారం ఎవరైనా ఒక కార్మికుడిని కోపంతో సస్పెండ్ చేస్తే, ప్రస్తుతం పూర్తి జీతం వచ్చే పరిస్థితి ఉంది. కానీ ఈ నాడు క్రొత్తగా తెచ్చిన బిల్లు ప్రకారం 15 రోజుల వేతనమే వస్తుంది. ఢిల్లీలో హోటల్ ఇంపీరియల్‌లో ఒక ఎంప్లాయిని సస్పెండ్ చేస్తే అతనికి 15 రోజులు జీతం ఇవ్వగా, అతడు సుప్రీంకోర్టుకి వెడితే మొత్తం జీతం ఇవ్వాలని తెలిపారు.

ఉన్న యాక్టుని ఎందుకు మార్చారు ? కార్మికుల ప్రయోజనం ఉంటుంది కనుక దానిని మార్చకుండా, ఉన్నది ఉన్నట్లే ఉంచితే బాగుంటుంది క్లాజ్ 30లో, సబ్ క్లాజ్ 2 లో చాలా కాటగారికల్‌గానే నేను చెప్పాను. దానిని తొలగిస్తే ఏ విధమైన ఇబ్బంది ఉండదు. ఇప్పుడున్న చట్టంలో క్లాజ్ 2 ని తొలగిస్తే మంచిది. ఎరన్డు లీవ్‌లు 15 ఉంటాయి. అవి 5 కంటే ఎక్కువగా ఉపయోగించడానికి అవకాశం ఉంది. తక్కువగా ఉపయోగించుకొనే అవకాశం లేదు. యాక్టులో ఉన్నదానినే తిరిగి పొందుపరిచారు. పన్నెండు నెలల కాలంలో మూడు సార్లకంటే ఎక్కువగా సెలవు వాడుకోరాదని ఉంది. 5 రోజులని కాకుండా, 1, 2 రోజులయినా వాడుకొనే అవకాశం ఇవ్వాలి. దానివల్ల నష్టం లేదు. కార్మికుడికి ఉపయోగం ఉంటుంది. 5 రోజుల కంటే తక్కువ వాడుకొనే వీలు లేదు అనే అంత మంచిది కాదు. దీనిని ఒప్పుకోవడానికి అభిమానం కానీ, అగౌరవం అని భావించడం కానీ అవసరం లేదు. ఇంకా గౌరవంగా ఉంటుంది. మరొక ముఖ్యమైన విషయం. వర్కర్స్ దినము అని "మే డే" అని చేస్తున్నారు తెలుగు దేశం ప్రభుత్వంలో తెలుగు దనం కనుబడుతోంది. ఈ 'మే డే' అనే దానిని కూడా ఏదైనా తెలుగు పేరుగా మారిస్తే బాగుంటుంది. క్లాజు 49 లో ఇందాక మనవి చేశాను. ఎస్టాబ్లిష్ ఓనర్ షిప్ మారితే, పాత వర్కర్లని తీసేసే అధికారం చట్టంలో ఉంది. షాపులో ఉండే అంత సామాగ్రిని కొత్త ఓనర్ అనుభవిస్తుంటే పాత మేనేజిమెంటు క్రింద పని చేసిన కార్మికులను తీసివేయడం జరుగుతోంది. యజమానులకు, వర్కర్లకి బేధ భావం వస్తే, వర్కర్ల మీద కోపంతో నిర్దాక్షిణ్యంగా బినామీ పేరు మీద ఎస్టాబ్లిష్‌మెంటులో ట్రాన్స్‌ఫర్లను చేసి. వర్కర్లని తొలగిస్తున్నారు, ఇది మంచిది కాదు. పాత వర్కర్లు, క్రొత్త మేనేజిమెంటులో కూడా ఉండే అధికారం ఇవ్వాలి. దానిని చేస్తారా ? దాని వల్ల నష్టం లేదు.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:—అధ్యక్షా, నరేంద్రగారు ఎరన్డు లీవ్ విషయం చెప్పారు. కాని చట్టాన్ని సవరించడంవలన ఈ లీవ్‌ని క్యాష్ చేసుకొనే అవకాశం ఉంది. కనుక ఒకటి, రెండు రోజులు సెలవు కావాలంటే సిక్ లీవ్ 12 రోజులు, సి.ఎల్. 12 రోజులు ఉంటుంది. వాటిని వాడుకోవచ్చును సవరణ అవసరం లేదని మనవి చేస్తున్నాను. ఇక 'మే డే' విషయం. అది ప్రపంచానికి సంబంధించిన విషయం. కేవలం మన రాష్ట్రానిదే కాదు. అయినా గౌరవ సభ్యులే పేరు చూపిస్తే, గౌరవిస్తామని తెలియచేస్తున్నాను

శ్రీ ఎ. నరేంద్ర:— 'మే డే' అమెరికాలో పుట్టింది. కానీ వారే పాటించడం లేదు.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— తెలుగు పేరు ఏదైనా పెద్దలు సూచిస్తే, దాని విషయంలో అభ్యంతరం లేదు. సెక్షన్ 47 ప్రకారం సస్పెన్షన్‌లో ఉన్న పీరియడ్ ఆరు నెలలకు జీతం విధిగా యాజమాన్యం డిపాజిట్ చెయ్యాలి. ఆరు నెలలలోగా ఇండస్ట్రియల్ డిస్‌ప్యూట్ తేలకపోతే, 75 శాతం వేజ్ అతనికి

చెల్లించాలి. ఒక వేళ సంవత్సరానికి కూడా తేలకపోతే పూర్తి జీతాన్ని ఇవ్వాలి. కనుక సవరణ చేసే అవసరం లేదని ప్రభుత్వపరంగా భావిస్తున్నాను.

శ్రీ ఎం. గోపాలకృష్ణ:— అధ్యక్షా, మా ప్రాంతంలో చిన్న చిన్న సివిల్ కంట్రాక్టర్లని షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం పరిధిలోకి వస్తారని, హెరాస్ చేస్తూ, డబ్బు కలెక్టు చేస్తున్నారు. ఆ విషయం క్లారిఫై చేయాలి. ఈ చట్టం వారికి కూడా వర్తిస్తుందా లేదా? రెండు సంవత్సరాల నుంచి ఈ మైనర్ పోర్టులలో పని చేస్తున్న కార్మికులపై సమగ్ర చట్టాన్ని తెస్తామని హామీ ఇచ్చారు ఇప్పటి వరకు తేలేదు. నిర్దిష్టంగా ఏ తేదీన తెస్తారో తెలుపుతారా? ఈ సంవత్సరంలో చేస్తారా?

శ్రీ పి. ఇంద్రారెడ్డి — ఈ యాక్టు పరిధిలోకి ఏ సంస్థలు వచ్చి, రిజిస్టర్ చేసుకుంటాయో, ఆయా సంస్థలలో పని చేసే కార్మికులు ఆ పరిధిలోకి వస్తారు. పోర్ట్సు విషయానికి వస్తే, ఆ విషయం ప్రభుత్వ పరిశీలనలో వుంది. ఓనర్‌షిప్ విషయం నరేంద్రగారు ప్రస్తావించారు. ఓనర్‌షిప్ మారినప్పుడు ఎగ్రిమెంటు ద్వారా ఆ సంస్థలో ఆరు నెలలకు తక్కువ కాకుండా అంతరాయం లేని సర్వీసు కలిగిన ప్రతి ఉద్యోగికి కాంపెన్సేషన్ పొందే హక్కు ఉంది. పారిశ్రామిక వివాద చట్టంలో క్రొత్త యాజమాన్యం వచ్చినప్పుడు, అంతకు ముందు ఆ సంస్థలో పని చేస్తూ ఉన్న కార్మికుల భద్రత కోసం సవరణ తీసుకురావడం జరుగుతుంది.

శ్రీ ఎ. నరేంద్ర :— షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ వేరే వుంది. దీనిలో చేరిస్తే తప్పు లేదు. పాత చట్టంలో లేదు. బినామీ ట్రాన్సాక్షన్లు చాలా జరిగి, కార్మికులకి అన్యాయం జరుగుతోంది. ఐ. డి. యాక్టు అంటే, అదెప్పుడు వస్తుంది?

శ్రీ యు. రామచంద్ర రాజు (విజయవాడ-పడమర) — అధ్యక్షా, పేజి 70 సెక్షను 29, క్లాజు 2లో సంస్థలో పనిచేసే వివిధ వర్గాల ఉద్యోగులకు, ఈ విభాగానికి సంబంధించి ప్రభుత్వం వివిధ రకాలైన బరువు గరిష్ట పరిమితులను నిర్ణయించవచ్చును అని వుంది. మోత బరువు అంటే ఉద్యోగి ఎవరైనా ఎత్తడమూ, దించడమూతో సహా మోయవలసిన బరువా? అంటే ఈ హమాలీలు ఎంత బరువు మోయాలి అన్నది ఈ చట్టం క్రిందకు వస్తుందని భావించవలసి వస్తుంది. సహజంగా రవాణా సంస్థలలో హైదరాబాదుతో సహా వివిధ ప్రాంతాలలో సాయంత్రం 4 నుంచి రాత్రి 8 గంటల వరకూ 'నో ఎంట్రీ' ప్రవేశపెట్టారు ప్రవేశించడానికి, బయటకు వెళ్లడానికి లేదు అనే పద్ధతి అమలు చేస్తున్నారు రోజుకి 8 గంటలు పని చేయాలని ఉంది. ఒక షాపు కానీ, ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1—00 గంట వరకూ, తిరిగి ఏ నాలుగు గంటలకో తెరిస్తే రాత్రి ఎనిమిది గంటలకు క్లోజ్ చేస్తారు. అంటే ఉదయం ఒక నాలుగు గంటలు, సాయంత్రం ఒక నాలుగు గంటలూ మొత్తం 8 గంటలు పని జరుగుతుంది. వారానికి 48 గంటలు అవుతుంది. మధ్యలో 1 గంటో, రెండు గంటలో విశ్రాంతి సమయంగా ఉంటుంది, సాయంత్రం 8 గంటల తరువాత

కానీ బళ్ళు రానివ్వరు. అప్పుడు సరుకులు దించడానికి ఉండవలసిన గుమాస్తా, ఉదయం నుంచీ పని చేస్తూ పని కాలం 8 గంటలు అయిన తరువాత కూడా ఏమి పని చేస్తాడు?

చైర్మన్ :— క్లారిఫికేషన్ అడగండి.

శ్రీ యు రామచంద్రరాజు :— మా హమాలీల సమస్యపై 197 లో చట్టం వచ్చినా ఇప్పటి వరకూ అమలు చేయకపోయినా, మరొక రూపంలో అమలు కోసం ప్రయత్నం చేస్తున్నారు కనుక ధన్యవాదాలు. కొంత చెప్ప నివ్వండి. ప్రాక్టికల్ సైడ్‌గా చూస్తే, ఒక షాపులో ఉదయం నుంచి పనిచేస్తున్న వారు సాయంత్రం వరకూ ఉంటారు. సరుకు సప్లయి చేస్తాడు. ఇంకా ఆ సరుకు ఎప్పుడు అన్‌లోడ్ చేస్తారు? చట్టం రూపొందించి 8 గంటల పని అంటున్నామే కానీ, దీని వల్ల ఇంప్లిమెంటేషన్ లేదు. ప్రాక్టికల్‌గా ఎట్లా దీనిని అమలు చేస్తారు?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— అధ్యక్షా, బరువులు మోసే కార్మికులకు పాత చట్టంలో ఏమీ లేదు. సెక్షన్ 29 ప్రకారం ప్రభుత్వపరంగా ఒక నిర్దిష్టమైన విధానాన్ని సమకూర్చడానికి చర్యలు తీసుకోవాలి.

శ్రీ ఎ. ధర్మారావు — ఫస్ట్ అప్పీల్ అథారిటీ ఉంటుందన్నారు సెకండ్ అప్పీల్ అథారిటీకి కూడా ప్రొవిజన్ పెట్టారు. ఎవరిని పెట్టారో నిర్ణయించలేదు. సెక్షన్ 56 క్రింద కోర్టు ఫీజు ప్రొసీడింగ్స్ నిర్ణయించలేదు తరువాత చేస్తామన్నారు. కార్మికులకు కోర్టు ఫీజు లేకుండా చేస్తారా? గవర్నర్ అంగీకారం అయిన తరువాత చేస్తారా? గవర్నర్ నోటిపై చేసిన తరువాత చేస్తారా? వెంటనే అమలు చేస్తారా? డిలే అవుతుందా? పెండింగులో ఉన్నవి క్రొత్త చట్టం ప్రకారం చేస్తారా? దేని ప్రకారం చేస్తారు?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— సెకెండ్ అప్పీల్ అనేది కమీషనర్, లేబర్ అధ్వర్యంలో నిర్ణయించడం జరుగుతుంది. డెప్యూటీ కమీషనర్, లేబర్‌ని నియమించడానికి ప్రభుత్వం పరిశీలిస్తున్నది. కార్మికులకి కోర్టు ఫీజు గురించి అడిగారు. ఏదైనా న్యాయం కోసం వెళ్ళినప్పుడు, వారు అడ్వకేటుని ఏర్పాటు చేసుకోవలసి ఉంటుంది లేబర్ డిపార్టుమెంట్ పరంగా చేయడానికి లేదు రాజ్యాంగం ప్రకారం 254, క్లాజ్ 2 ప్రకారం ఇప్పుడు పాస్ కాబోతున్న బిలుని కేంద్ర ప్రభుత్వం ఆమోదం కోసం పంపుతాము. అది రాగానే అమలులోకి వస్తుంది.

శ్రీ ఎ. ధర్మారావు — కోర్టు ఫీజు విషయం అడిగాను. లీగల్ అస్యూయిష్ కాదు

శ్రీ ఎం. రామకృష్ణారావు :— సెక్షన్ 68 ప్రకారం ప్రభుత్వ నియంత్రణకు లోబడి, రిజిష్టర్లు, రికార్డులు నిర్వహించాలి. 64 - సెక్షన్ రెండవ నిబంధన ప్రకారం యజమానిపై ఫిర్యాదు చేయడంలో మొదటి సారి యజమానికి సంజా

సంజాయిషీ చెప్పడానికి అవకాశం యివ్వాలి. అంటే మొదటిసారి అయితే శిక్ష లేదు. మరి సెక్షన్ 68 క్రింద రిజిష్టర్లను మెయిన్‌టెయిన్ చెయ్యకపోతే శిక్ష లేదా ?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— చట్టం ఆ విధంగా లేదు. ఫస్ట్ అప్పీల్ అఫెన్స్ క్రింద గతంలో రూ. 25 మాత్రమే ఉండేది. దానిని రూ. 100 కి పెంచడం అయింది. సెకెండ్ అఫెన్స్‌కి రూ. 250 కి పెంచడం జరిగింది. థర్డు అఫెన్స్‌కి రూ. 500 నుంచి రూ. 1000 కి పెంచడం జరిగింది. ఇంపోజ్ చేసే విధానం స్పష్టంగా ఇచ్చాము. సభ్యులు ఆందోళన చెందవలసిన పని లేదు.

శ్రీ ఎ. నరేంద్ర :— అధ్యక్షా, నేను బిల్లును సమర్పిస్తున్నాను......

(ఇంటరప్షన్)

చైర్మన్ :— బిల్లు వోటింగ్‌కి పెడుతున్నాను.

శ్రీ ఎ. నరేంద్ర :— ఇంత త్వరపడి లాను ఎమెండ్ చేయాల్సిన పని లేదు. 5 నిముషాలు ఆలోచించి చేస్తే బాగుంటుంది. తొందరపడి బిల్లును పాస్ చేసుకోన వలసిన అవసరం లేదు. మేము ఎట్లాగూ సమర్పిస్తాము ......

Chairman:—Now the question is :

"That the Andhra Pradesh Shops and Establishments Bill, 1986 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

Clauses 2 to 22

Chairman:—There are no amendments to clauses 2 to 22. Now the question is that:

Clauses 2 to 22 do stand part of the Bill.

(Pause)

The motion was adopted and clauses 2 to 22 were added to the Bill.

Clause 23

Sri A. Narendra:—Sir, I beg to move:

"That in clause 23 for 8.30 p.m., substitute 6.00 p.m."

Chairman:—Amendment moved.

(Pause)

Now the question is:

"That in clause 23 for 8.30 p.m. 'substitute 6.00 p.m."

(Pause)

The amendment was negatived.

Chairman:—Now the question is:

"That clause 23 do stand part of the Bill."

The motion was adopted and clause 23 was added to the Bill.

CLAUSE 24

Sri A. Narendra :—Sir, I beg to move that:

"In clause 24 for the words 'maternity benefit —— but not to any wages for any of those periods' substitute 'three months' maternity leave on full wages."

Chairman :—Amendment moved.

(pause)

Chairman :—Now the question is that:

"In clause 24 for the words 'maternity benefit ——but not to any wages for any of those periods' substitute 'three months.' maternity leave on full wages."

The Amendment was negatived.

Chairman :—Now the question is that :

"Clause 24 do stand part of the Bill."

The motion was adopted and clause 24 was added to the Bill.

Clause 25

Sri A. Narendra :—Sir I beg to move that :

"In sub-clause (b) of clause 25 delete the words" such maternity benefit and in such manner as may be prescribed.'

Chairman :—Amendment moved. Now the question is that :

"In sub-clause (b) of clause 25 delete the words 'such maternity benefit and in such manner as may be prescribed."

The Amendment was negatived.

Chairman :—Now the question is that ;

"Clause 25 do stand part of the Bill."

The motion was adopted and clause 25 was added to the Bill.

Clauses 26 to 29

Chairman :—There are no amendments to clauses 26 to 29 Now the question is that :

"Clauses 26 to 29 do stand part of the Bill."

The motion was adopted and clauses 26 to 29 were added to the Bill.

Clause 30

Sri A. Narendra :—Sri I beg to move :

"Add the following proviso to sub-clause (1) of clause 30"

"Provided also that periods of sick leave or E S. I. leave also shall be treated as on duty"

"Delete the proviso to sub-clause (2) of clause 30."

In sub-clause (5) of clause 30 delete the words "on any reasonable ground."

In sub-clause (6) of clause 30 delete the words "after he has put in not less than two years of service under the same employer."

In sub-clause (6) of clause 30 for the words "six days "substitute "twelve days"

Chairman :—Amendments moved.

శ్రీ ఎ. నరేంద్ర :— అధ్యక్షా, క్లాజ్ 30 లో ఆరు సబ్ క్లాజ్‌లు వున్నాయి. సబ్ క్లాజ్ ఆరును సవరించటానికి మంత్రిగారు ఆక్సెప్ట్ చేశారు. 8-10 p. m. ప్రొసీడింగ్స్ ఏమవుతున్నాయో అర్థం చేసుకోవాలి.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— క్లాజు 3 సబ్ క్లాజు 6 లో రెండు సంవత్సరాల కాలపరిమితిని ఆరు నెలల వరకు మనం ఒప్పుకోవడం జరిగినది.

శ్రీ ఎ. నరేంద్ర :—క్లాజు 30 సబ్ క్లాజ్ 6ను నేను ప్రెస్ చేస్తున్నాను. చాలా ముఖ్యమయిన విషయము. అంతా బాగానే చేశారు. క్యాజువల్ లీవులు 12 ఇచ్చినారు. లీవు చూపించి ప్రస్తుత చట్టమునే మరల పెట్టినారు. దీనివలన అనేక ఇబ్బందులను ఇప్పటివరకు మేము ఎదుర్కొన్నాము. క్యాజువల్ లీవులు 12 ఇస్తూ లాస్ట్‌లో ఏమన్నారంటే ఆర్ ఎసీ రీజనబుల్

గ్రౌండ్స్ అని స్పష్టంగా అందులో చెప్పారు. కాపికి కాపి రాస్తే ఏమి లాభం అర్థంకా. ఆర్ ఎనీ రీజనబుల్ గ్రౌండ్స్ అనేది డిలీట్ చేయాలి. దాని వలన అనేక యిబ్బందులు తొలిగిపోతాయి. ఆర్ ఎనీ రీజనబుల్ గ్రౌండ్ అంటే ఏమీ రీజన్ లేదని క్యాజువల్ లీవులు ఇవ్వడం లేదు. అనేకమైన ఇండస్ట్రీస్‌లో, షాపులలో వర్కర్సుకు యిబ్బందులు ఎదురవుతున్నాయి. మంత్రిగారు దీనిని ఆలోచన చేయాలి. ఆ వున్న చట్టంలోని క్లాజ్‌లో వున్న ఆ పదం యిందులో పెట్టవలసిన అవసరం లేదని ప్రెస్ చేస్తున్నాను. అది ఒకటి మాత్రం డిలీట్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. ఇంద్రా రెడ్డి :— క్లాజ్ 30, సబ్ క్లాజ్ 6 లో ఆరు నెలలకు ఒప్పుకొన్నారు. ఆ విధంగా తగ్గించడం అయింది.

శ్రీ ఎ. నరేంద్ర :— రెండు సంవత్సరాలది ఆరు నెలలకు చేస్తామని ఒప్పుకున్నారు. కానీ 12 రోజులు లీవ్ అడిగాను. ఆరు రోజుల లీవు వుంటే 6 రోజులే లీవ్ ఇచ్చారు. 12 రోజుల లీవ్ కూడా ఒప్పుకోవాలి. కార్మికుల చట్టంలో అమెండుమెంట్ చేస్తున్నప్పుడు కొన్ని మార్పులు తీసుకోవడానికి ఏమి అభ్యంతరం ?

Sri P. Indra Reddy:—Sir, I beg to move that:

"In sub-clause (5) of clause 30 for the words 'two years' insert "six months."

Chairman :—Amendment moved.

Now the question is that :

"In sub-clause (6) of clause 30 for the words' "Two years" insert "six months."

The Amendment was carried.

Chairman :—Now the question is that :

"Add the following proviso to sub-clause (1) of clause 30 :

'Provided also that periods of sick leave or ESI leave also shall be treated as on duty.'

"Delete the proviso to sub-clause (2) of clause 30."

"In sub-clause (5) of clause 30 delate the words' on any reasonable ground."

"In sub-clause (6) of clause 30 delate the words "after he has put in not less than two years of service under the same employer"

"In sub-clause (6) of clause 30 for the words 'six days' substitute "twelve days."

The Amendments were negatived.

Chairman :—Now the question is that:

"Clause 30 as amended, do stand part of the Bill."

The motion was adopted and clause 30, as amended, was added to the Bill.

CLAUSES 31 to 33

Chairman :—There are no amendments to clauses 31 to 33. Now the question is:

"That Clauses 31 to 33 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and clauses 31 to 33 were added to the Bill.

CLAUSE 34

Sri A. Narendra:— Sir, I beg to move that :

"In sub-clause (1) of clause 34 delete the words "and recover the same from the wages payable to the employee."

Chairman :— Amendment moved.

శ్రీ ఎ. నరేంద్ర:—అధ్యక్షా, మేము మూవ్ చేస్తున్నా ప్రతి సవరణకు వారు నోనో అనుకుంటూ పోతే ఎట్లా చెప్పండి. కార్మికుల కొరకు తీసుకువచ్చిన బిల్లు యిది. వారికి వుపయోగపడే కొన్ని సవరణలపైనా ప్రభుత్వం అంగీకరించడం మంచిది. అసలు బిల్లు ప్రవేశ పెట్టకముందు ప్రతిపక్షం వారిని, కార్మిక నాయకులను, ఆయా సంస్థలకు సంబంధించిన వారిని మీరు పిలిచి, వారి సలహాలు తీసుకుని ఆ తరువాత బిల్లును ప్రవేశపెట్టి వుంటే బాగుండేది. ఎవరి అభిప్రాయాలూ తెలుసుకోకుండా, తీసుకువచ్చారు, ఇప్పుడు సవరణలు చేస్తున్నప్పుడు, కనీసం యిప్పుడయినా కార్మికుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని కొన్నింటినైనా ఒప్పుకుని పొందుపరిస్తే కార్మికులపై మీకు గల అభిమానం ఏమిటో ప్రకటింపబడేది. కాని, ఏమీ వినకుండా నోనో అనడం సరి కాదు.

Chairman :—Now the question is that :

"In sub-clause (1) of clause 34 delete the words 'and recover the same from the wages payable to the employee."

(pause)

The amendment was negatived.

Chairman :—Now the question is :

"That clause 34 do stand part of the Bill."

(pause)

The motion was adopted and clause 34 was added to the Bill.

CLAUSES 35 to 46

Chairman :—There are no amendments to clauses 35 to 46. Now the question is :

"That clauses 35 to 46 do stand part of the Bill."

(pause)

The motion was adopted and clauses 35 to 46 were added to the Bill.

CLAUSE 47

Sri A. Narendra :—Sir, I beg to move :

' That add the following, at the end of sub-clause (1) of clause 47 'in addition to whatever the employees is entitled to under Section 25 A of I.D. Act."

"In sub-clause (6) of clause 47 for 'fifty per cent......as on duty', substitute the words 'full wages."

Chairman :—Amendments moved.

(pause)

Chairman :—Now the question is :

"That Add the following at the end of sub-clause (1) of clause 47 'in addition to whatever the employees is entitled to under Section 25 A of I. D. Act."

"In sub clause (6) of clause 47 for 'fifty per cent..........as on duty', substitute the words "full wages."

The Amendments were negatived.

Chairman :—Now the question is:

"That Clause 47 do stand part of the Bill."

The motion was adopted and clause 47 was added to the Bill.

CLAUSE 48 TO 79, 1, ENACTING FORMULA AND LONG TITLE

Chairman :—There are no amendments to clauses 48 to 79. Now the question is that :

"Clauses 48 to 79, clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

The motion was added and clauses 48 to 79, clause 1, Enancting Formula and Long Title were added to the Bill.

శ్రీ ఎ. నరేంద్ర:— అధ్యక్షా, సవరణ చెయ్యడానికి చట్టం చేస్తున్నప్పుడు ఆ సవరణలను పూర్తిగా చెయ్యాలని, లేకపోతే కార్మికులు క్షమించరని నేను చెబుతున్నాను. ఈవిధంగా నిరంకుశంగా చెయ్యడంమాత్రం సరియైనపద్ధతి కాదు.

Sri P Indra Reddy :—Sir, I beg to move:

"That the Andhra Pradesh Shops and Establishments Bill, 1986 be passed."

Chairman :—Motion moved.

(pause)

Now the question is :

"That the Andhra Pradesh Shops and Establishments Bill, 1986 be passed."

The motion was adopted and the Bill was passed.

ANNOUNCEMENT

re : The Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 1986.

Chairman :—The Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 1986 will be taken up on Monday, the 28th July, 1986.

Now the House stands adjoured to meet again at 8-30 a.m. tomorrow.

(Then the House adjourned at 8-24 P.M. to meet again at 8-30 a.m. on Thursday, the 24th July, 1986.)